సంపుటము–XVI
సమావేశము–IX
నంబరు. 1

వెల : రూ. 29-00
21 మార్చి, 2017
మంగళవారము
(శక సంవత్సరము, 1938
ఫాల్గుణ -24)

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక
## OFFICIAL REPORT
## విషయ సూచిక


| క్రమ సంఖ్య | విషయం | పేజీ సంఖ్య |
|---|---|---|
| 1. | సభ ప్రారంభం (ఉ. గం. 9.00లకు) | .... 01-01 |
| 2. | సభా కార్యక్రమం | .... 01-07 |
| 3. | వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు | .... 08-55 |
| 4. | సభ సమక్షంలో ఉంచిన పత్రములు | .... 56-56 |
| 5. | ప్రభుత్వ తీర్మానాలు<br>1) తిరుపతి విమానాశ్రయం పేరు మార్పు గురించి<br>2) విజయవాడ విమానాశ్రయం పేరు మార్పు గురించి | .... 57-57 |
| 6. | బడ్జెట్ 2017-18 పై చర్చ | .... 57-222 |
| 7. | సభ వాయిదా (సాయంత్రం గం. 6.16 ని.లకు) | ....222-222 |

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | : | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి |
| | | శ్రీ కె.రాజకుమార్ |
| | | శ్రీమతి ఆర్.వనితారాణి |
| | | శ్రీ పి.నరసింహ |
| | | శ్రీ బి.కమలాకర్ |
| | | శ్రీమతి డా.వై.కామేశ్వరి |
| | | శ్రీ ఇ. సంజీవరావు |
| | | శ్రీ కె.వెంకటేశ్వరరావు |
| | | శ్రీ డి.జగన్‌మోహన్‌రావు |
| | | శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**వెలగపూడి**

**అమరావతి**

* * *

**మంగళవారం 21వ తేది, మార్చి 2017.**

**(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

* * *

(సభ ప్రారంభంకాగానే ప్రతిపక్షపార్టీ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి) మాట్లాడుతూ "సార్, రాష్ట్రంలో కరవు పరిస్థితులు ఘోరంగా ఉన్నాయి. కరవు పరిస్థితిపై ఆలోచన చేయండి సార్. దయచేసి చర్చకు అనుమతించండి" అని అన్నారు.)

**MR. SPEAKER:** Question Hour. Question No. 3085. Minister for Irrigation.

(ఆ సమయంలో ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి, సి.హెచ్.రామచంద్రారెడ్డి, వై.విశ్వేశ్వరరెడ్డి, వై.ఐజయ్య, కె.శ్రీధర్ రెడ్డి, కె.శ్రీనివాసులు, ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎం. గౌతమ్ రెడ్డి, కోడాలి శ్రీ వెంకటేశ్వరరావు, జె.వెంకటరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కె.గోవర్ధన్‌రెడ్డి, దాడిశెట్టి రాజ, బి.ముత్యాల నాయుడు, నారాయణ స్వామి, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, శ్రీమతి గిడ్డి ఈశ్వరి, శ్రీమతి పాముల పుష్ప శ్రీ వాణి, శ్రీమతి వి.కళావతి తదితరులు " వడ్డీ లేని రుణం లేదు, ఇన్‌పుట్ సబ్సిడీ లేదు" "త్రాగునీరు లేదు సాగుబోరూ లేదు" "కరువుపై చర్చించాలి" "బాబు వచ్చారు, కరువు తెచ్చారు" "పంటకు బీమా ఏది, రైతన్నకు ధీమా ఏది" "రాష్ట్రంలో కరవు కనిపించదు, కానీ సింగపూర్ కంపెనీలు మాత్రం కనిపిస్తాయి" అని వ్రాసి ఉన్న ప్లకార్డ్స్ చేబూని పోడియం దగ్గరకు చేరి "కరవుపై చర్చించాలి, చర్చించాలి, చర్చించాలి, కరవుపై చర్చించాలి" అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

(ప్రతిపక్ష పార్టీ సభ్యులచేత సభకు అంతరాయం)

**శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి):** సార్, ఇంపార్టెంట్ సబ్జెక్ట్ ఇది. చర్చకు అనుమతించండి. వాయిదా తీర్మానాన్ని అనుమతించండి సార్.

**మిస్టర్ స్పీకర్:** క్వశ్చన్ అవర్ తరువాత అడ్జార్న్‌మెంట్ మోషన్ గురించి మాట్లాడదాం. No, please..........

(ప్రతిపక్ష పార్టీ సభ్యులచేత సభకు అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:** క్వశ్చన్ అవర్ ఇంపార్టెంట్. దయచేసి కూర్చోండి.

**శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి:** క్వశ్చన్ అవర్ ఇంపార్టెంట్ కాదని మేం అనడం లేదు సార్. రైతుల సమస్యలను కూడా చూడండి సార్.

**శ్రీ టి.రాజ (తుని):** వాయిదా తీర్మానాన్ని అనుమతించండి సార్.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత సభకు అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:** ప్లీజ్, దయచేసి కూర్చోండి. క్వశ్చన్ అవర్ ఇంపార్టెంట్. మనం బి.ఏ.సి.లో నిర్ణయం తీసుకున్నామండి. ముందు క్వశ్చన్ అవర్, ఆ తరువాత అడ్జార్న్‌మెంట్ మోషన్ అని నిర్ణయించుకున్నాం. మీరు ఏదైనా చెప్పదలచుకున్నది ప్రశ్న రూపంలో చెప్పండి. ప్లీజ్, కూర్చోండి. ఈ విధంగా అడ్డుకోవడం మంచిదికాదండి. దయచేసి కూర్చోండి. No, please......

(ప్రతిపక్షపార్టీ సభ్యులు పోడియం వద్ద నిల్చొని ప్లకార్డ్స్ చేబూని మాట్లాడసాగారు)

**శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి:** సార్, దీన్ని బైపాస్ చేయకండి. చాలా ఇంపార్టెంట్ సబ్జెక్ట్ సార్ ఇది.

**శ్రీ సి.హెచ్.రామచంద్రారెడ్డి (పీలేరు):** అత్యంత ప్రాధాన్యత కల్గిన సబ్జెక్ట్ సార్ ఇది.

**మిస్టర్ స్పీకర్:** క్వశ్చన్ అవర్ ఇంపార్టెంట్ శ్రీకాంత్ రెడ్డి గారు, దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. అన్ని అంశాలు ఇపార్టెంటే. ఈ విధంగా సభను అడ్డుకోవడం మంచిది కాదు.

**శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి:** రైతులకంటే ఇంపార్టెంట్ ఏదీ లేదు సార్, ఇది అసెంబ్లీ సార్. రైతులు ఎదుర్కొంటున్న కష్టాలపైన సభలో చర్చించాల్సి ఉంది సార్.

**మిస్టర్ స్పీకర్** ఇరిగేషన్ కూడా రైతులకు సంబంధించిందే . దయచేసి కూర్చోండి.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు పోడియం వద్ద నిల్చొని ప్లకార్డ్స్ చేబూని మాట్లాడసాగారు)

క్వశ్చన్ అవర్ అయిన తరువాతనే అడ్జార్న్‌మెంట్ మోషన్ గురించి మాట్లాడదాం. ప్లీజ్, కూర్చోండి. ఫస్ట్ క్వశ్చన్ అవర్ అని మీరే ఒప్పుకున్నారు. శ్రీకాంత్ రెడ్డి గారు, మీరే ఒప్పుకున్నారు.

**శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి:** లేదు సార్.

**మిస్టర్ స్పీకర్:** Yes, మీరే ఒప్పుకున్నారు. మా లీడర్ ఒప్పుకున్నారని మీరే చెప్పారు. మళ్లీ మీరు ఎప్పటికప్పుడు మారుస్తారు? మళ్లీ మీరు ఎందుకు మారుస్తున్నారు? ఎప్పటికప్పుడు మీరే మారుస్తామంటే ఎట్లాండి?

**శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి:** క్వశ్చన్ అవర్ ఇంపార్టెంటే, కాదనం సార్. కానీ, కరవుపై చర్చించాల్సి ఉంది సార్. దయచేసి అమమతించండి. బి.ఏ.సి.లో మేం ఒప్పుకోలేదు.

**మిస్టర్ స్పీకర్:** నో, బి.ఏ.సి.లోనే ఒప్పుకున్నారు. బి.ఏ.సి.లోనే ఒప్పుకున్నారు. ఎట్లాండి? మీరు ఒప్పుకున్న ప్రకారమే, బి.ఏ.సి.లో తీసుకున్న నిర్ణయం ప్రకారమే హౌస్ నడుస్తోంది.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు పోడియం వద్ద నిల్చొని ప్లకార్డ్స్ చేబూని మాట్లాడసాగారు)

**శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి:** రైతులకన్నా ఇంపార్టెంట్ ఏదీ లేదు సార్.

**మిస్టర్ స్పీకర్:** నో, ఇది కూడా రైతులదే.

**శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి:** కరవు తీవ్రంగా ఉంది కాబట్టి రైతాంగం వలసలు పోతున్నారు సార్.

(ఆ సందర్భంగా ప్రతిపక్షపార్టీ సభ్యులు పోడియం దగ్గర నిల్చొని "కరవుపై చర్చించాలి" అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

**MR. SPEAKER:** No subject is taken before Question Hour. No........

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత నినాదాలు కొనసాగింపు)

చర్చిద్దాం. ప్రాపర్ ఫార్మ్‌లో రండి, తప్పకుండా చర్చిద్దాం. దయచేసి కూర్చోండి. కూర్చోండి మీరూ.......

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత నినాదాలు కొనసాగింపు)

No.......... Please go back to your seats.... కాలువ శ్రీనివాసులు గారూ...........

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత నినాదాలు కొనసాగింపు)

**శ్రీ కాలువ శ్రీనివాసులు (రాయదుర్గం):** అధ్యక్షా, శాసనసభా వ్యవహారాల కమిటీ సమావేశంలో స్పష్టంగా ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. దాని ప్రకారం వాయిదా తీర్మానమైనా, లేదా సభలో అత్యవసరంగా చర్చించాల్సిన ఏ ఇతర అంశమైనా ప్రశ్నోత్తరాల సమయం తరువాతనే చర్చకు తీసుకోవాలనేది చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. కాబట్టి దయచేసి ఆలోచించండి. ఆరోజున గౌరవ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి గారే బి.ఏ.సి. సమావేశానికి వచ్చారు. తమరు చాలా స్పష్టంగా అడిగారు. "మీరు ఈ నిర్ణయానికి కట్టుబడి ఉంటున్నారా ? మీ నాయకుడిని అడిగి మళ్లీ వస్తారా ? " అని శ్రీకాంత్ రెడ్డి గారిని అడిగినప్పుడు," లేదు, ప్రశ్నోత్తరాల సమయం చాలా విలువైనది, కాబట్టి మా నాయకుడి అభిప్రాయం కూడా ఇదే, ప్రశ్నోత్తరాల సమయం తరువాతనే ఏమైనా ఇతర కార్యక్రమాలను చేసుకుందాం తప్ప ప్రశ్నోత్తరాల సమయాన్ని ఎవరు కూడా అడ్డుకోకూడదు" అని వారే చెప్పడం జరిగింది. ఆ విధంగా సాఫీగా ప్రశ్నోత్తరాల సమయాన్ని నిర్వహించుకోవాలని చాలా నిర్ధిష్టంగా బి.ఏ.సి.లో నిర్ణయం తీసుకున్న తరువాత మళ్లీ ఈరోజున ప్రతిపక్షపార్టీ సభ్యులు సభా కార్యకలాపాలను ముఖ్యంగా ప్రశ్నోత్తరాల సమయాన్ని డిస్టర్బ్ చేయడమనేది కరెక్టు కాదు. దయచేసి నేను మీ ద్వారా వాళ్లకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత నినాదాలు కొనసాగింపు)

బి.ఏ.సి. సమావేశంలో ఇతర అంశాలపైన కూడా సభలో చర్చించాలని అనుకున్నాం. తెలుగు దేశం పార్టీ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో కూడా కరవుపై సభలో చర్చించాలని కోరింది. వై.ఎస్.ఆర్.సి.పి. కూడా ఇదే అంశంపై చర్చించాలని బి.ఏ.సి.లో కోరిన నేపథ్యంలో 344 నిబంధన క్రింద తమరికి మేం నోటీస్ ఇవ్వడం కూడా జరిగింది. దయచేసి ఎప్పుడు అవకాశమున్నా కరవుకు సంబంధించిన అంశంపైన సభలో చర్చిద్దాం. కావాలంటే, రేపే సభలో కరవుపై చర్చిద్దాం. మాకెలాంటి అభ్యంతరం లేదు. కాబట్టి ప్రతిపక్షపార్టీ సభ్యులు ప్రశ్నోత్తరాల సమయాన్ని దుర్వినియోగం చేయవద్దని, అడ్డుకునే ప్రయత్నం చేయొద్దని మీ ద్వారా గౌరవ ప్రతిపక్షపార్టీ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. థ్యాంక్యూ.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత నినాదాలు కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి. జగన్మోహన్ రెడ్డి గారూ, please call back your Members.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత నినాదాలు కొనసాగింపు)

No...... Please go back to your seats. బి.ఏ.సి.లో ఒక మాట చెప్పి అక్కడ ఒప్పుకుని, ఇక్కడ ఈ విధంగా ప్రవర్తించడం మంచిది కాదండి. Don't interrupt the business. Question Hour కు అడ్డుపడబాకండి.

("చర్చించాలి, చర్చించాలి, కరవుపై చర్చించాలి" అంటూ పోడియం వద్ద నిల్చొని ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత సభకు అంతరాయం)

Please....... please..........

**MR. SPEAKER:** Minister for Legislative Affairs...........

**శ్రీ యనమల రామకృష్ణుడు:** అధ్యక్షా, కరవుపై చర్చించాలని చాలా స్పష్టంగా ప్రభుత్వ ఆలోచన ఉంది. ఎందుచేతనంటే, కరవుపై సభలో చర్చించాలనే ఉద్దేశంతో మేం రూల్ 344 క్రింద నోటీస్ ఇవ్వడం కూడా జరిగింది. ప్రతిపక్షపార్టీ కూడా వాయిదా తీర్మానం ఇచ్చింది. అదే విధంగా రూల్ 344 క్రింద నోటీస్ కూడా ఇచ్చారు. ఇరువురు అంటే ప్రభుత్వం మరియు ప్రతిపక్షపార్టీకూడా కరవుపై చర్చించాలని అనుకుంటున్నాం. దాన్నిపోస్ట్ చేయండి. పోస్ట్ చేసిన తరువాత కరవుపై సభలో తప్పకుండా చర్చిద్దాం. రూల్ 344 క్రింద అయినా సరే, లేదా షార్ట్ డిస్కషన్ క్రింద నైనా మీరు పోస్ట్ చేయండి. మాకు ఏ విధమైనటువంటి అభ్యంతరం లేదనేది మొదటి అంశం.

("చర్చించాలి, చర్చించాలి, కరవుపై చర్చించాలి" అంటూ పోడియం వద్ద నిల్చొని ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత సభకు అంతరాయం)

రెండవ అంశానికొచ్చేటప్పటికి, గౌరవ ప్రతిపక్షపార్టీ సభ్యులందరు కూడా రోజూ ఇదే పనిగా పెట్టుకుని సభలో కార్యకలాపాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. క్వశ్చన్ అవర్‌లో, సప్లిమెంటరీలో ఇదే విధంగా గొడవ చేస్తున్నారు. ఆ తరువాత డిస్కషన్‌లో చేస్తారు, రిప్లైలో చేస్తారు. చివరకు వాళ్లు మాట్లాడేటప్పుడు కూడా డిస్టర్బ్ చేసుకునే సందర్భాలు కనిపిస్తున్నాయి. అందుచేత ప్రతిపక్షపార్టీ సభ్యుల యొక్క conduct ను ఒకసారి చూస్తే, చాలా భయంకరమైనటువంటి conduct వాళ్లలో కనిపిస్తోంది. అటువంటి conduct ఉన్న ప్రతిపక్షపార్టీ సభ్యులపైన మీరు తప్పనిసరిగా చర్యలు తీసుకోవాల్సినటువంటి అవసరం కూడా ఉంది. అందుకనే మనకు ఎథిక్స్ కమిటీని ఏర్పాటు చేశారు. సభ్యుల యొక్క conduct గురించి, వాళ్ల యొక్క behaviour గురించి మీరు ఎథిక్స్ కమిటీకి రెఫర్‌చేస్తే బాగుంటుందనేది ఒకటి.

మూడవ అంశం దగ్గరకువచ్చేసరికి, House of Parliament లో automatic suspension అనేది ఉంది. Even Parliament లో కూడా ఈ automatic suspension ఉంది. ఎందుకంటే హౌస్ ప్రొసీడింగ్స్‌ను ఎప్పుడైతే గౌరవ సభ్యులు disrupt చేశారో, హౌస్ ప్రొసీడింగ్స్‌కు ఎప్పుడైతే గౌరవ సభ్యులు అడ్డుపడుతున్నారో, అదే విధంగా హౌస్‌లో సభ్యులు ఎప్పుడైతే ప్లకార్డ్స్ ప్రదర్శిస్తున్నారో, వీళ్లంతా హౌస్ జరగకుండా ఉండాలి, కరవు గురించి చర్చ హౌస్ ముందుకు రాకుండా ఉండాలి, ప్రధాన ప్రజా సమస్యలేవీ హౌస్ ముందుకు చర్చకు రాకుండా ఉండాలనే విధానంతో వీళ్లు ఎప్పుడైతే ఒక పద్ధతి ప్రకారం కార్యక్రమాలను చేపడుతున్నారో, disorderly behaviour ఏదైతే ఉందో, Un-Parliamentary behaviour ఎప్పుడైతే ఉందో అప్పుడు వీళ్లు automatic suspension కు కూడా గురౌతారు. దానికి పార్లమెంట్ లోనే "ఆటోమెటిక్ సస్పెన్షన్" అనే ప్రొవిజన్‌ను పెట్టడం జరిగింది. అందుచేత, మనం కూడా అటువంటి ప్రొవిజన్‌ను పెట్టినట్లైతే ప్రభుత్వం మోషన్‌ను మూవ్ చేయకుండా automatic గా వెల్‌లోకి వచ్చినటువంటి సభ్యులను సస్పెండ్ చేసేటటువంటి, వెల్ లోకి అంటే disorderly behaviour, వాళ్ల బిహేవియర్ అంతా కూడా disorder మాత్రమే కాకుండా పార్లమెంటరీ ప్రొసీడింగ్స్‌ను అగౌరపర్చే విధంగా ఉంది. అదే విధంగా సభ్యులు వెల్‌లోకి రావడం, డిస్‌రప్ట్ చేయడం వంటివి కూడా అన్‌పార్లమెంటరీ సిస్టమ్‌లోకి వస్తాయి. అదే విధంగా disorderly behaviour క్రిందకు వస్తాయి. పార్లమెంటరీ సిస్టమ్‌ను అడ్డుకున్నటువంటి వాళ్లవుతారు. నేను గతంలో స్పీకర్‌గా ఉన్న కాలంలో కూడా ఇటువంటి వాళ్ల విషయంలో ఒక రెడ్ టేప్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.

("చర్చించాలి, చర్చించాలి, కరవుపై చర్చించాలి" అంటూ పోడియం వద్ద నిల్చొని ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత సభకు అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి.

**శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసన వ్యవహారాల శాఖా మంత్రి):** ఆ రెడ్ టేప్ దాటి ఎవరైనా సభ్యులు వచ్చినట్లైతే ఆటోమెటిక్‌గా సస్పెండ్ అయ్యే సిస్టమ్ ఉండేది. మళ్లీ ఆ సిస్టమ్‌ను ఇప్పుడు మీరు ఇంట్రడ్యూస్ చేస్తే బాగుంటుంది. పార్లమెంట్ నందు ఏ విధంగా ఆటోమెటిక్ సస్పెన్షన్ సిస్టమ్ ఉందో, ఆ సిస్టమ్‌ను కూడా ఇంట్రడ్యూస్ చేస్తే బాగుంటుంది.

అదే విధంగా మరో అంశం, వీళ్లు చేస్తున్నటువంటి బిహేవియర్‌కు తప్పకుండా మీరు ఎథిక్స్ కమిటీకి పంపించి తగు చర్యలు కూడా తీసుకోవాల్సినటువంటి అవసరముంటుంది.

("చర్చించాలి, చర్చించాలి, కరవుపై చర్చించాలి" అంటూ పోడియం వద్ద నిల్చోని ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత సభకు అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:** ప్లీజ్....... దయచేసి కూర్చోండి.

(ఆ సమయంలో పోడియం వద్ద నిల్చోన్న సభ్యులు "బాబు వచ్చే – కరవు వచ్చే' అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు.)

ప్లీజ్....... దయచేసి కూర్చోండి.

Now, the House is adjourned for Ten minutes.

(Then the House adjourned at 09.10 a.m. for Ten minutes).

**9.20 am**

(స్వల్ప విరామానంతరం సభ తిరిగి 09.21నిమి. లకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు.)

(ఈ సందర్భంలో ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి తమ స్థానం నుండి మాట్లాడుతూ కరవు పై చర్చించేందుకు టైం ఎప్పుడిస్తారో చెప్పండి సార్ అన్నరు.)

**MR.SPEAKER:** There is no issue of Adjournment Motion though it will not be answered now, క్వశ్చన్ అవర్ తరువాతనే ఏదైనా మాట్లాడేది. క్వశ్చన్ అవర్ ముందు ఏదీ మాట్లాడటానికి లేదు. As per the BAC decision nothing will be discussed before Question Hour. Now, Question No. 3085. Yes, Minister for Irrigation.

**ప్రశ్న నం. 3085 (61)**

**సభ్యులు సర్వశ్రీ**

**ఆలపాటి రాజేంద్ర ప్రసాద్**

**బి.కె. పార్థసారథి**

**జి. శంకర్**

**ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ – ఎమ్మెల్యేలు.**

గౌరవ నీయులైన జలవనరుల నిర్వహణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరాః

అ) రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలలో సాగునీటి ప్రాజెక్టుల వారీగా నిర్మాణ పురోగతి వివరములు ఏవి ?

ఆ) సాగునీటి రంగంపై సంవత్సరం వారీగా చేసిన ఖర్చు ఎంత ?

ఇ) కొత్తగా సాగులోకి వచ్చిన ఆయకట్టు ఎంత స్థిరీకరించిన ఆయకట్టు ఎంత ?

**<u>జలవనరుల నిర్వహణా శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు) గారి సమాధానం.</u>**

ఎ) వివరాలను అనుబంధము–1గా సభా సమక్షంలో ఉంచడమయింది.

బి) సాగునీటి రంగంపై సంవత్సరం వారీగా ఖర్చుచేసిన వ్యయం వివరాలను ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| వరుస సంఖ్య | ఆర్థిక సంవత్సరం | బడ్జెట్ రూ.కోట్లలో | వ్యయం రూ.కోట్లలో |
|---|---|---|---|
| 1 | 2014–15 | 3210.49 | 3910.87 |
| 2 | 2015–16 | 4678.13 | 8964.66 |
| 3 | 2016–17 | 7325.21 | 8757.20 |
| **మొత్తం వెరశి ః** | | **1521.83** | **2163.73** |

సి) సంవత్సరం వారీగా తాజాగా సాగు క్రిందికి తేబడిన ఆయకట్టు విస్తీర్ణం వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| వరుస సంఖ్య | సంవత్సరం | ఆయకట్టు (ఎకరాలు లక్షలలో) |
|---|---|---|
| 1 | 2014-15 (ఖరీఫ్, రబీ రెండింటికీ) | 109.40 |
| 2 | 2015-16 (ఖరీఫ్, రబీ రెండింటికీ) | 100.21 |
| 3 | 2016-17 (ఖరీఫ్, రబీ రెండింటికీ) వర్షపాతం (-27.6 శాతం తక్కువ) | 101.53 ఇందులో ఈ క్రిందివి చేరివుంటాయి.<br>(ఎ) 26,000 ఎకరాల క్రొత్త ఆయకట్టును సృష్టించడమయింది.<br>(బి) హెచ్.ఎన్.ఎస్.ఎస్ జి.ఎన్.ఎస్.ఎస్ తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్టుల ద్వారా 560 చిన్న తరహా సాగునీటి చెరువులకు నీరు అందించడం (2,40,942 ఎకరాలను స్థిరీకరించడమయింది)<br>సి) అనంతపురం జిల్లాలో 36,000 బోరు బావుల రీచార్జింగ్ ద్వారా 1,08,000 ఎకరాల ఉద్యానవన పంటలను కాపాడటం జరిగింది. |

27.6 శాతం తక్కువ వర్షపాతంతో తీవ్ర కరవు పరిస్థితి ఉన్నప్పటికీ, చక్కటి నీటి నిర్వహణ పద్ధతులను పాటిస్తూ, ఈ సంవత్సరంలో అంటే 2016-17లో ఈ క్రింది విజయాలను సాధించడం జరిగింది.

- తోటపల్లి ప్రాజెక్టు నుండి, 64,000 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడంతో పాటుగా 1 లక్ష కొత్త ఆయకట్టును సృష్టించడం జరిగింది. దాదాపు 444 చిన్నతరహా సాగునీటి చెరువులను నింపి, 12,215 ఎకరాల ఆయకట్టును సాగు చేయడమయింది.
- పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా, 55.62 టీఎంసీల గోదావరి నదిని కృష్ణానదికి మళ్ళించి కృష్ణా డెల్టాలో 13.08 లక్షల ఎకరాల విస్తీర్ణం గల ఖరీఫ్ పంటకు అదనంగా నీరు అందించడమయింది.
- గుండ్లకమ్మ ప్రాజెక్టు ద్వారా 80,000 ఎకరాల ఆయకట్టుకు నీటిని సరఫరా చేయడమయింది.
- మొట్ట మొదటి సారిగా గోరకల్లు రిజర్వాయరులో 3.30 టీఎంసీల నీటిని నిల్వచేయడమయింది, 1.88 టీఎంసీల నీటిని అవుకు రిజర్వాయరులో నిలవ చేయడమయింది. అవుకు రిజర్వాయరు నుండి సుమారు 7.00 టీఎంసీల నీటిని గండికోట డ్యాంకు సరఫరా చేయడమయింది. జికెఎల్ఐ పథకం, గండికోట-సిబిఆర్ ఎత్తిపోతల పథకాలను ప్రారంభించి, మైలవరం రిజర్వాయరు, పైడిపాలెం రిజర్వాయరు మరియు వామికొండ రిజర్వాయరుకు నీటిని సరఫరా చేయడమయింది. పులివెందుల బ్రాంచి కెనాల్ నుండి 0.34 టీఎంసీల నీటిని సరఫరా చేసి, రూ. 354.00 కోట్ల పంట దిగుబడి గల 18,000 ఎకరాల బత్తాయి (చీని) అరటి తోటలను కాపాడడమయింది.



(ఈ దశలో సభలో నవ్వులు చప్పట్లు)

- హెచ్.ఎన్.ఎస్.ఎస్ నుండి రికార్డు స్థాయిలో 37.32 టిఎంసిల నీటి పరిమాణాన్ని ఎత్తిపోయడమయింది. టిబిపి హెచ్.ఎల్.సి సిస్టమ్ క్రింద 30.000 ఎకరాల నేరుగా ఆయకట్టుకు నీటిని సరఫరా చేయడమయింది. 35.000 ఎకరాలకు అదనంగా నీటిని అందించడమయింది. 36,000 బోరు బావుల రీచార్జింగ్ తో పాటుగా చిన్నతరహా సాగునీటి చెరువులు క్రింద 2.00.000 ఎకరాలకు అదనంగా నీటిని అందించడమయింది. కెసి కెనాల్ కు 5.255 టిఎంసిల నీటిని అదనంగా అందించడమయింది.
- 28.25 టిఎంసిల నీటిని వినియోగిస్తూ, కెసి కెనాల్ క్రింద 2.90.379 ఎకరాలను సాగు చేయడమయింది.
- జీడిపల్లి రిజర్వాయరు నుండి గొల్లపల్లి రిజర్వాయరుకు నీటిని విడుదల చేసి, 33 చిన్నతరహా సాగునీటి చెరువులకు సరఫరా చేయడమయింది.
- ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి, 0.95 టిఎంసిల నీటిని ఎత్తిపోసి, కెసి కెనాల్ ఆయకట్టుకు సరఫరా చేయడమయింది.
- పోతిరెడ్డిపాడు రెగ్యులేటరు నుండి రికార్డు స్థాయిలో 67.43 టిఎంసిల పరిమాణంగల నీటిని విడుదల చేయడమయింది.

  టిజిపికి 36.096 టిఎంసిలను సరఫరా చేయడమయింది.

  కెసి కెనాల్ కు 10.615 టిఎంసిలను సరఫరా చేయడమయింది.

  ఎస్ ఆర్ బి సి / జి ఎన్ ఎస్ ఎస్ కు 20.720 టిఎంసిలను సరఫరా చేయడమయింది.
- వెలిగోడు రిజర్వాయరులో రికార్డు స్థాయిలో 16.20 టిఎంసి పరిమాణం గల నీటిని నింపడం. కర్నూలు జిల్లాలో టిజిపి క్రింద 96.961 ఎకరాలను సాగు చేయడమయింది. కడప జిల్లాలో ఎస్.పి.వి.బి.ఆర్ క్రింద 32.200 ఎకరాలకు సాగు చేయడమయింది. ఎస్.ఆర్-1 రిజర్వాయర్ క్రింద 18.000 ఎకరాలు, ఎస్.ఆర్-2 రిజర్వాయరు క్రింద 12.500 ఎకరాలను సాగు చేయడమయింది.
- టిబిపి ఎల్.ఎల్.సి సిస్టమ్ క్రింద 25.000 ఎకరాలను సాగు చేయడమయింది.
- గాజులదిన్నె ప్రాజెక్టు క్రింద 13.600 ఎకరాలను సాగు చేయడమయింది. వరదరాజస్వామి గుడి ప్రాజెక్టు క్రింద 8.950 ఎకరాలను సాగు చేయడమయింది.

మిగతా వివరాలను కూడా సభా సమక్షంలో ఉంచడం అయినది.

అనుబంధం - I

రూ. కోట్లలో

| వరుస సంఖ్య | ప్రాజెక్టు పేరు | 2014-15 సంవత్సరం లో అయిన వ్యయం | 2015-16 లో అయిన వ్యయం | 2016-17 లో అయిన వ్యయం (01-04-2016 నుండి 10-03-2017) | 2014-15, 2015-16 మరియు 2016-17 (10-03-2017 వరకు) అయిన మొత్తం వ్యయం |
|---|---|---|---|---|---|
| | భారీ సాగునీటి ప్రాజెక్టులు | | | | |
| 1 | బి.ఆర్.ఆర్. వంశధార స్టేజ్ II-ఫేజ్-I | 16.15 | 34.57 | 435.74 | 486.46 |
| | బి.ఆర్.ఆర్. వంశధార స్టేజ్ II-ఫేజ్-II | | | | |
| 2 | ఎ) తోటపల్లి బ్యారేజ్ | 22.47 | 84.85 | 86.74 | 194.06 |
| | బి) గజపతినగరం బ్రాంచ్ కెనాల్ | | | | |
| 3 | పోలవరం ప్రాజెక్టు | 374.63 | 1781.71 | 1215.37 | 3371.71 |
| 4 | పోలవరం ఆర్.ఎం.సి (పట్టిసీమ) లిఫ్ట్ | | 1262.21 | 384.59 | 1646.80 |
| 5 | భాగల్ నాడు ఎల్.ఐ.ఎస్ | 0.00 | 0.00 | 2.71 | 2.71 |
| 6 | పుష్కరం ఎల్.ఐ స్కీం | 38.44 | 34.25 | 28.71 | 101.40 |
| 7 | వెంకటనగరం పంపింగ్ స్కీం | 0.47 | 5.60 | 0.43 | 6.50 |
| 8 | తాడిపూడి ఎల్.ఐ స్కీం | 10.70 | 37.52 | 12.98 | 61.20 |
| 9 | చింతలపూడి ఎల్.ఐ.ఎస్ | 27.99 | 291.99 | 124.84 | 444.82 |
| 10 | ఉత్తరాంధ్ర సుజల స్రవంతి | 0.00 | 0.00 | 0.00 | 0.00 |
| 11 | డా. కె.ఎల్.రావ్ సాగర్ పులిచింతల | 222.27 | 74.89 | 121.10 | 418.25 |
| 12 | నాగార్జునసాగర్ ఆధునీకరణ | 179.72 | 673.86 | 495.29 | 1348.87 |
| 13 | గుండ్లకమ్మ రిజర్వాయర్ | 14.79 | 17.96 | 11.12 | 43.87 |
| 14 | పూల సుబ్బయ్య వెలిగొండ | 229.12 | 315.49 | 243.43 | 788.04 |
| 15 | రామతీర్థం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ | 0.00 | 0.00 | 0.00 | 0.00 |
| 16 | తెలుగు గంగ | 173.58 | 173.13 | 80.46 | 427.17 |
| 17 | సోమశిల - స్వర్ణముఖి లింక్ కెనాల్ | | | | |
| 18 | సిద్ధపురం ఎల్.ఐ.ఎస్ | | | | |
| 19 | సోమశిల | 85.84 | 259.97 | 188.83 | 534.64 |
| 20 | సోమశిల హై లెవెల్ లిఫ్ట్ కెనాల్ | | | | |
| 21 | జి.ఎన్.ఎస్.ఎస్ (ఫేజ్-I & ఫేజ్-II) | 75.28 | 542.44 | 641.75 | 1259.47 |
| 22 | జి.కె.ఎల్.ఐ.ఎస్ | | | | |
| 23 | హెచ్.ఎన్.ఎస్.ఎస్ (ఫేజ్-I & ఫేజ్-II) | 478.85 | 640.03 | 1227.39 | 2346.27 |
| 24 | చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ రైట్ కెనాల్ (లింగాల కెనాల్) | 2.77 | 40.91 | 61.52 | 105.20 |
| 25 | గండికోట - సి.బి.ఆర్. లిఫ్ట్ సిస్టమ్ | | | | |
| 26 | పులివెందుల బ్రాంచ్ కెనాల్ | | | | |
| 27 | పులికనుమ్మ ఎల్.ఐ.ఎస్ తో కలుపుకొని గురు రాఘవేంద్ర | 15.45 | 20.32 | 18.92 | 54.69 |
| 28 | ఎస్.ఆర్.బి.సి | 34.07 | 51.88 | 50.20 | 136.15 |
| 29 | పిఏబిఆర్ - స్టేజ్ II | 35.31 | 29.64 | 22.97 | 87.92 |
| 30 | మైలవరం ఆధునీకరణ | 4.35 | 4.56 | 4.28 | 13.18 |

| వరుస సంఖ్య | ప్రాజెక్టు పేరు | 2014-15 సంవత్సరం లో అయిన వ్యయం | 2015-16 లో అయిన వ్యయం | 2016-17 లో అయిన వ్యయం (01-04-2016 నుండి 10-03-2017) | 2014-15, 2015-16 మరియు 2016-17 (10-03-2017 వరకు) అయిన మొత్తం వ్యయం |
|---|---|---|---|---|---|
| | మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టులు | | | | |
| 31 | మద్దువలస స్టేజ్-I | 1.79 | 3.25 | 2.17 | 7.21 |
| 32 | మద్దువలస స్టేజ్-II | | | | |
| 33 | మహేంద్రతనయ ఆఫ్ షోర్ రిజర్వాయర్ | 5.67 | 4.87 | 40.42 | 50.96 |
| 34 | జంఝావతి రిజర్వాయర్ | 0.36 | 0.06 | 0.79 | 1.22 |
| 35 | తారకరామ తీర్థ సాగరం | 42.98 | 23.27 | 6.25 | 72.50 |
| 36 | పెద్దగెడ్డ రిజర్వాయర్ | 1.10 | 0.02 | 0.00 | 1.12 |
| 37 | పెద్దేరు | 0.00 | 0.00 | 0.00 | 0.00 |
| 38 | సూరంపాలెం | 0.03 | 0.18 | 0.09 | 0.30 |
| 39 | ముసురుమిల్లి | 0.20 | 1.79 | 1.78 | 3.77 |
| 40 | భూపతిపాలెం రిజర్వాయర్ | 0.23 | 0.65 | 6.49 | 7.37 |
| 41 | కొవ్వాడకాల్వ | 0.10 | 0.10 | 0.31 | 0.51 |
| 42 | కెసి కెనాల్ లిఫ్ట్ | 0.00 | 0.72 | 0.00 | 0.72 |
| 43 | పాలేరు రిజర్వాయర్ | 0.21 | 2.53 | 0.94 | 3.68 |
| 44 | యర్రం చిన్నపోలి రెడ్డి కొరిసపాడు ఎల్.ఐ.ఎస | 0.00 | 8.93 | 0.08 | 9.01 |
| 45 | పులికనుమ ఎల్.ఐ.ఎస (గురు రాఘవేంద్ర క్రింద) | 0.00 | 0.00 | 0.00 | 0.00 |
| 46 | వెలిగల్లు | 1.07 | 0.00 | 0.06 | 1.13 |
| 47 | స్వర్ణముఖి | 0.07 | 0.01 | 0.02 | 0.10 |
| | ఆధునీకరణలు | | | | |
| 48 | నాగావళి ఆధునీకరణ (తోటపల్లి క్రింద) | | | | |
| 49 | ఏలేరు డెల్టా ఆధునీకరణ | 7.73 | 27.59 | 15.98 | 51.30 |
| 50 | గోదావరి డెల్టా ఆధునీకరణ | 218.84 | 161.35 | 106.26 | 486.45 |
| 51 | కృష్ణా డెల్టా ఆధునీకరణ | 216.43 | 309.87 | 250.40 | 776.70 |
| 52 | పెన్నా రివర్ కెనాల్ ఆధునీకరణ | 27.62 | 85.14 | 79.64 | 192.40 |
| | సంగం బ్యారేజ్ | | | | |
| | నెల్లూరు బ్యారేజ్ | | | | |
| | కానూర్ కెనాల్ సిస్టం ఆధునీకరణ | 6.77 | 6.81 | 1.00 | 14.58 |
| 53 | (ఎ) టిబిపి-హెచ్.ఎల్.సి ఆధునీకరణ | 18.02 | 16.67 | 20.73 | 55.42 |
| | ఎం.పి.ఎస్.సి ఆధునీకరణ | | | | |
| | (బి) టిబిపి ఎల్.ఎల్.సి ఆధునీకరణ | 4.19 | 3.95 | 0.72 | 8.85 |
| | వరద గట్లు | | | | |
| 54 | వంశధార & నాగావళి వరద గట్లు | 200.34 | 209.13 | 388.65 | 798.12 |
| 55 | (ఎ) గోదావరి వరద గట్లు | | | | |
| | (బి) కృష్ణా వరద గట్లు | | | | |
| 56 | కర్నూలు వరద గట్లు | | | | |
| | నంద్యాలలో వరద గట్లు | | | | |
| 57 | నెల్లూరు జిల్లాలో వరద గట్లు | | | | |
| మొత్తం | | 2796.00 | 7244.68 | 6382.16 | 16422.84 |
| | ఇతర హెచ్.ఓ.డీలు (మొత్తం) | | | | |
| 1 | ఆయకట్టు ప్రాంతాభివృద్ధి సంస్థ | 70.97 | 92.06 | 84.30 | 247.33 |
| 2 | భూగర్భ జల శాఖ | 4.75 | 10.61 | 2.16 | 17.52 |
| 3 | మైనర్ ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ ఎపిఎస్.ఐ.డి.సి | 575.27 | 1032.87 | 1636.48 | 3244.62 |
| 4 | జీత భత్యాలు, వ్యయంతో కలుపుకొని ఇతర హెచ్.ఓ.డి, ప్రాజెక్టులు | 463.88 | 584.44 | 652.10 | 1700.42 |
| వెరసి మొత్తం | | 3910.87 | 8964.66 | 8757.20 | 21632.73 |

**మిస్టర్ స్పీకర్ :** ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గారూ..

**శ్రీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ (తెనాలి):** అధ్యక్షా ధన్యవాదాలు, మంత్రి గారు సాగునీటి మీద చాలా చక్కగా అన్ని ప్రాజెక్టుల గురించి చెప్పడం జరిగింది. నేను వారు చెప్పిన దాని జోలికి వెళ్లను. ఈ రాష్ట్రంలో సాగునీటిని అందించే ప్రక్రియలో.. ముఖ్యమంత్రి గారి సంకల్పం గాని, మంత్రి గారియొక్క నైపుణ్యం గాని, రైతుల కలలు సాకారం కావడానికి పులివెందులకు కూడా నీళ్లు అందించామని మంత్రి గారు చక్కగా చెప్పారు సంతోషం.

**9.30AM.**

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం) (సభ్యులు శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ నవ్వుతూ) నా సమస్య అలా... అయ్యా అయ్యా, ఏమీ అనుకోవద్దు, చెబుతా, ఎందుకన్నానో ఆ మాట, దానికి కూడా చెబుతాను. నా సమస్య అంతా, కృష్ణా డెల్టా మోడ్రనైజేషన్ ఎప్పటినుంచో అనుకునే అంశం. అదేవిధంగా నాగార్జునసాగర్ కుడి కాలువను కూడా బాగుచేయాలని చెప్పి ఎప్పటినుంచో అనుకొంటున్న అంశం, ఎందుకంటే ఆంధ్రుల అన్నపూర్ణగా పిలవబడే ఈ ప్రాంతం. ఒక కొత్త అధ్యయనానికి సృష్టి పట్టిసీమ ద్వారా జరిగినా, ప్రతీ నీటి బొట్టుని కూడా చేతపట్టుకోవాలని చెప్పే గౌరవ ముఖ్యమంత్రిగారి యొక్క నినాదాన్ని వాస్తవానికి తీసుకురావాలంటే, ఇవాళ కృష్ణా డెల్టా మోడ్రనైజేషన్ జరగాల్సిన అవసరం, ఆవశ్యకత ఉందని చెప్పి మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఆ నేపథ్యంలో ఎంతవరకు జరిగిందనేది మంత్రిగారు తెలియజేయాల్సిన అవసరం ఒకటి, రెండవది ఈ on going projects కాకుండా, కొత్త ప్రాజెక్టులు ఈ రాష్ట్రంలో రాబోతున్నాయా? ఈ కొత్త ప్రాజెక్టుల ద్వారా ఎంత ఆయకట్టుని పెంచబోతున్నాం? ఎంత స్థిరీకరించబోతున్నామనేది కూడా తెలియజేస్తే బాగుంటుందని నా ఆలోచన.

ఇంకో అంశం ఏమంటే, గత ప్రభుత్వంలో బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్‌లో మనకు రావలసిన మిగులు జలాలు వచ్చేవిధంగా ఏదైనా జరిగిందా? జరగకపోతే అలాంటి పరిస్థితిలు ఈరోజున ఏరకంగా ఉన్నాయని, ఈ రాష్ట్రపరిస్థితులు ఏరకంగా ఉన్నాయో తెలియజెప్పాల్సిన అవసరం ఉంది.

ఇంకో అంశం ఏమంటే, ఇదే సందర్భంగా కృష్ణా ట్రైబ్యునల్‌లో మన రాష్ట్ర పరిస్థితి, మన విధానం, మన ఆలోచన, మన రాష్ట్ర రైతులను కాపాడేందుకు ఎంతవరకు మన ప్రయత్నం జరుగుతుందనేది కూడా రైతాంగానికి తెలియజేస్తే బాగుంటుంది.

అదేవిధంగా "నావిగేషన్" అని ఈమధ్య కొత్తగా మాట్లాడుతున్నారు. గతంలో ఎప్పుడో మా చిన్నప్పుడు మా ప్రాంతంలో పడవల కాలువ అని అంటూ ఉండేవాళ్లు. బకింగ్‌హాం కెనాల్ అని చెప్పుకుండేవాళ్లు, అది ఇప్పుడు పూర్తిగా మరుగున పడిపోయింది. మళ్లీ National Water Way అని చెప్పి అంటున్నారు. దానిమీద ఏమైనా చర్చ జరిగిందా? ఆ మేరకు ప్రభుత్వ పరిశీలనలో ఏదైనా ప్రతిపాదన ఉందా అని ఈ సందర్భంగా కోరుకుంటూ, అదేవిధంగా మరీ ముఖ్యంగా ఈ పులిచింతల, ప్రకాశం బ్యారేజీ మధ్యలో ఆనకట్టకు సంబంధించిన ప్రతిపాదన గురించి అంటున్నారు. ఇదే కాకుండా ఆనకట్ట దిగువన సముద్రం మధ్యలో ఉన్న ప్రాంతంలో ఒక చెక్‌డ్యాం లాగా కట్టడం జరిగితే వాటర్ లెవెల్స్.. ఎందుకంటే ఎక్కడికక్కడ వాటర్‌ని ప్రిజర్వ్ చేసుకోవాలనే ఒక నినాదాంతో ఈ ప్రభుత్వం ఎన్నో అంశాలు "పంట సంజీవని", "ఇంకుడు గుంతలు" అని రకరకాలైన ఆలోచనలతో ప్రతీ నీటి బొట్టునూ ఒడిసిపట్టుకోవాలని చెప్పే ప్రయత్నంలో భాగంగా డ్యాం కింద, ఎందుకంటే ఆరోజుల్లో సర్ ఆర్థర్ కాటన్‌గారు ధవళేశ్వరం డ్యాం ను కట్టడం జరిగింది. ఈ రెండు డ్యామ్‌ల వల్ల ఎంతోమంది రైతాంగం ఈనాడు జీవనం కొనసాగిస్తున్నారు. ఆ జీవనాన్ని మనం స్థిరీకరించుకోవాలంటే మన ప్రభుత్వ పరంగా ఏ రకంగా ప్రయత్నాలు చేయదలుచుకున్నారని మీద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

**మిస్టర్ స్పీకర్:** వర్మగారు.

**శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ (పిఠాపురం):** అధ్యక్షా, మరి ఈరోజు మా తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి ఇరిగేషన్ ప్రాజెక్టులు అనేవి ఇప్పటివరకూ కూడా ఒక చుక్క నీరు గత ప్రభుత్వాల్లో రాలేదని, చంద్రబాబునాయుడుగారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు (ఈ సందర్భంలో ప్రతిపక్షసభ్యులు శ్రీ దాడిశెట్టి రామలింగేశ్వరరావు మాట్లాడుతూ చెరువుల్లో మట్టి తవ్వకుంటే నీరు ఎలా వస్తుందని అన్నారు) మా ఆవేదన వినాలి. మాకు తెలుసమ్మా. మీరు మాట్లాడినప్పుడు ఏం తెలుస్తాయి, కూర్చో, వెళ్లి బంగారం అమ్ముకో. (ఈ సందర్భంలో ప్రతిపక్షసభ్యులు శ్రీ దాడిశెట్టి రామలింగేశ్వరరావు మళ్లీ మాట్లాడుతూ చెరువుల్లో మట్టి తవ్వకుంటే నీరు ఎలా వస్తుందని అన్నారు) వస్తాది, దోచుకుని తినేశారు. చుక్క నీరు ఇచ్చారేటి మీరు?

**MR SPEAKER:** Please address the Chair.

**శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ:** అధ్యక్షా, అటువంటి ఏలేరు మెట్ట ప్రాంతం, తూర్పు గోదావరి జిల్లా అంటే.. (ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు శ్రీ వి. జోగేశ్వరరావు మాట్లాడుతూ ధనయజ్ఞం అని అన్నారు.) (ప్రతిపక్ష సభ్యులు శ్రీ దాడిశెట్టి రామలింగేశ్వరరావుగారినుద్దేశించి) శ్రీలంక పోయి కూర్చుంటే తెలియదు, ప్రజలతో తిరిగితే తెలుస్తుంది నీకు. అటువంటి తూర్పు గోదావరి జిల్లాలో కొబ్బరి చెట్లు ఉంటాయి, కోనసీమ అంటారు తప్పితే,

మెట్ట ప్రాంత రైతాంగమంతా కూడా మేము గత 10 సంవత్సరాలుగా చాలా ఇబ్బంది పడుతున్నాము. పాదయాత్రలు ఇద్దరు నాయకులూ చేశారండి. చంద్రబాబునాయుడుగారూ చేశారు, రాజశేఖరరెడ్డిగారూ కూడా చేశారు. ఆయన పాదయాత్ర చేసి మా జిల్లాలో రైతుల భూములన్నీ, పండిన భూములన్నీ దోచుకున్నారు. (ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ ఆళ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దొంగ యాత్ర అని అన్నారు) వినండీ, మా ప్రాజెక్టులకు సంబంధించి క్వశ్చన్ అడుగుతున్నాం, వినండి. వినకుండా వెళ్లిపోతారు. మీరు చెప్పినట్టు ఇక్కడ నడవదు. చంద్రబాబునాయుడిగారి పాదయాత్రలో రైతులయొక్క గోడు విని, ఈ రైతాంగం సంవత్సరానికి రూ.200 కోట్లు నుంచి రూ.300 కోట్లు అప్పుల ఊబిలో ఉంటుంటే, గత 10 సంవత్సరాలు పట్టించుకోకపోతే, వాళ్ల గోడు విని చంద్రబాబునాయుడుగారు అధికారంలోకి వచ్చాక ఏలేరు ఆయకట్టుకింద చేస్తామని అన్నారు. అటువంటి ప్రాజెక్టు అయిన పురుషోత్తపట్టణం లిఫ్టును ఎన్ని రోజుల్లో పూర్తిచేస్తారు? మరి అటువంటి పురుషోత్తపట్టణం లిఫ్ట్‌కు చంద్రబాబునాయుడుగారు అధికారంలోకి రాగానే శంఖుస్థాపన చేయడం జరిగింది, శంఖుస్థాపన చేసిన పురుషోత్తపట్టణం లిఫ్టును ఇప్పటికి మూడు నెలలు అవుతోంది, జగన్మోహన్‌రెడ్డిగారి పుణ్యమా అంటూ రైతులను రెచ్చగొట్టి, land acquisition అవ్వకుండా, ప్రాజెక్టును వెనక్కి తీశారు.

**MR SPEAKER:** Put your question please.

**శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ:** అడుగుతున్నా ఉండండి సర్. అటువంటి దానిమీద మంత్రిగారు ఏవిధమైన చర్యలు తీసుకొంటున్నారు? అదేవిధంగా ఈ పురుషోత్తపట్టణం లిఫ్ట్ మీద మొత్తం ఆయుకట్టు 200 లక్షలని చెప్పి ప్రభుత్వం చెబుతుంది. 200 లక్షల ఎకరాల ఆయకట్టుకు ఎన్నిరోజుల్లో నీళ్లు ఇస్తారు? పురుషోత్తపట్టణం లిఫ్టును త్వరితగతిన పూర్తిచేయాలని, దీనికి సంబంధించి ఇదివరకూ కూడా చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం దిగేముందు పుష్కర ఎత్తిపోతల పథకం ఇచ్చారు. ఆ ప్రాజెక్టు కూడా మొన్నటివరకు పూర్తవ్వలేదు. ఇంకా 50,000 ఎకరాల ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలని, దానిని ఎప్పటిలోపు పూర్తి చేస్తారని, ఏదిఏమైనా తూర్పు గోదావరి జిల్లాకు సబంధించి ఇప్పటి వరకూ గత ప్రభుత్వాల్లో చుక్క నీరు ఇవ్వలేదు. కానీ, ఇవాళ పట్టిసీమ చేశారు. పట్టిసీమ ఎంత స్పీడుగా చేసి 8 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చి రూ.2,800 కోట్లు ఆదా చేశారో, అదేవిధంగా ఈ పురుషోత్తపట్టణాన్ని కూడా దానికంటే ఎక్కువ స్పీడ్‌లో పరిగెత్తించి మా రైతులను ఆదుకోవాలని, అదేవిధంగా ఏలేరు ప్రాజెక్టుకు సంబంధించి.. ఈ పురుషోత్తమపట్టణం లిఫ్ట్ ద్వారా విశాఖపట్టణానికి సాగునీరు, డ్రింకింగ్ వాటర్ ఇస్తున్నారు, అంటే ప్రతిపక్షం వాళ్లంతా కూడా పురుషోత్తపట్టణం లిఫ్ట్ వద్దు అంటున్నారు. అంటే విశాఖపట్టణ ప్రాంత ప్రజలకు సాగునీరు ఇవ్వడం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, జగన్మోహన్‌రెడ్డిగారికి ఇష్టం లేదా? అదేవిధంగా 2,10,000 ఎకరాలకు సాగునీరు ఇస్తుంటే ప్రతిపక్షం వాళ్లకు ఇబ్బందా? పట్టిసీమకు కేసు వేశారు, పురుషోత్తపట్టణ లిఫ్ట్‌ని అడ్డుకుంటున్నారు, పోలవరాన్ని అడ్డుకుంటున్నారు.

**MR SPEAKER:** Put your question Varma.

**శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ:** ఉండండి సర్, అదే వస్తాది లైన్‌గా. రాజశేఖరరెడ్డిగారి టైంలో ఏలేరు నుంచి ఇచ్చిన నీటికి రూ.70కోట్లు, స్టీల్ ప్లాంటుకు గాని, డ్రింకింగ్ వాటర్‌కు విస్కో గాని, డిపార్ట్‌మెంట్ గాని వసూలు చేయలేదు. ఆ రూ.70 కోట్లు వసూలు చేసి ఏలేరు ప్రాజెక్టు మెయింటెనెన్స్‌కు ఉపయోగిస్తారా లేదా అని గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

**మిస్టర్ స్పీకర్:** రఘురామిరెడ్డిగారు.

**శ్రీ శెట్టిపల్లి రఘురామి రెడ్డి (మైదుకూరు):** అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో ఎస్.ఆర్.1 నుంచి, ఎస్.ఆర్.2 నుంచి ఆయకట్టుకు నీళ్లు ఇచ్చామని అన్నారు. ఇంతవరకూ distributors కూడా పూర్తి చేయలేదు. మరి కాలువలే లేకుండా ఆయకట్టుకు నీళ్లు ఎలా ఇస్తారో నాకైతే అర్థం కావడం లేదు.

అధ్యక్షా, ఇంకో అంశం, తెలుగు గంగకు వచ్చేసి... బ్రహ్మంసాగర్‌కు పూర్వం రాజశేఖరరెడ్డిగారి టైంలో 12 టింఎసీలు నీళ్లు నిల్వ ఉంచారు. మరి ఈ సంవత్సరం ఎన్ని నీళ్లు ఉంచారో, మళ్లీ దానికింద ఎన్ని ఎకరాల ఆయకట్టు డెవలప్ అయ్యిందో చెప్పలేదు. ఈ సంవత్సరం బ్రహ్మంసాగర్ నుంచి దాదాపు 4 టింఎసీలు ఒక RTPP water supply కే సరిపోతుంది. మరి దాదాపు 1,50,000 ఆయకట్టు ఉండే తెలుగు గంగ కింద, ఒక్క ఎకరా ఆయకట్టుకు కూడా నీళ్లు ఇవ్వలేని పరిస్థితిలో ఈరోజు ప్రభుత్వం ఉంది.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు షేమ్ షేమ్ అన్నారు)

అంతేకాకుండా, రాజోలు దగ్గర లోకల్ క్యాచ్‌మెంట్‌తోనే కుందు నది మీద 2.9 టిఎంసీలతో రిజర్వాయర్‌కు ఇంతకుముందు రాజశేఖరరెడ్డిగారు శంఖుస్థాపన చేశారు. అప్పటినుంచీ ఇంతవరకూ కూడా కనీసం దానిమీద ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం దురదృష్టకరం. కెసి కెనాల్.. ఈ సంవత్సరం లోకల్ వర్షాలతో కుందు నది బాగా నిండి 60 నుంచి 70 టిఎంసీలు సోమశిలకు పోయింది. అది ఉంటేగనుక ఈరోజు రబీకు కూడా కెసి కెనాల్ కింద నీళ్లు ఉండేవి. కడప జిల్లాలో దాదాపు లక్ష ఎకరాలకు నీళ్లు ఉండేవి. దయచేసి వీటన్నిటిమీద గౌరవ మంత్రిగారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్:** మినిష్టరుగారు

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ గడికోట శ్రీకాంత్‌రెడ్డికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకపోవడంతో ఇది అన్యాయం సర్, దుర్మార్గం సర్ అని అన్నారు)

**శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు (మైలవరం):** అధ్యక్షా, సభ్యులు శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌గారు చెప్పిన కృష్ణా డెల్టా మోడ్రనైజేషన్ పనులన్నీ కూడా ఈ సంవత్సరం పూర్తి చేస్తున్నాము. ఎందుకంటే, కృష్ణా డెల్టాలో చివరి ప్రాంతానికి కూడా నీళ్లు వెళ్లటానికి అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నాము. అట్లాగే నాగార్జునసాగర్ ఆయకట్టు, ఇవాళ ఏదైతే గుంటూరు, ప్రకాశం జిల్లాలలో రైట్ కెనాల్ కింద ప్రతీ ఒక్క ఎకరాకి నీళ్లు ఇవ్వాలని, గోదావరి-పెన్నా నదుల అనుసంధానానికి కూడా Central Government Organization, VAPCOs కు ఆదేశాలిచ్చారు. VAPCOs ను కూడా రెండు నెలల్లో Detailed Project Report చేయమన్నాం. గోదావరి- కృష్ణా నదులను పట్టిసీమ ద్వారా ఏవిధంగా అనుసంధానం చేశామో, అదేవిధంగా గోదావరి-పెన్నా నదులను కూడా అనుసంధానం చేసి సోమశిల - కండలేరుకు, అదేవిధంగా నాగార్జునసాగర్ ఆయకట్టుతో గుంటూరు, ప్రకాశం, నాగార్జునసాగర్ కాలువల కింద వెలిగొండ కాలువకు కూడా బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా గ్రావిటీతో నీళ్లు తీసుకొచ్చే అవకాశాన్ని ఇవాళ ప్రభుత్వం ముందు ఉంచారు.

9.40 AM

డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు, సంబంధిత సర్వేలన్నీ కూడా ఈ రెండు నెలల్లో పూర్తి చేసి, దానికనుగుణంగా మెట్ట ప్రాంతాలైన గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ఏదైతే నాగార్జునసాగర్ ఆయకట్టు కింద ఉన్నవి కానీయండి, నాగార్జునసాగర్ ఫేజ్-2 కింద కూడా 5, 6 లక్షల ఎకరాలు మిగిలిపోయాయి. అవన్నీ కూడా గ్రావిటీతో గొల్లపల్లితో తేవాలని ఆలోచన చేస్తున్నాం. నాగార్జునసాగర్, ఏదైతే లెఫ్ట్ కెనాల్ కృష్ణా జిల్లాలో ఉందో, వెస్ట్ గోదావరిలో, నందిగామలో గానీ, మైలవరం, తిరువూరు, నూజివీడు, గన్నవరం, దెందులూరు, ఏలూరు (మంత్రిగారూ, తెలుగుగంగకి ఎంతిచ్చారో చెప్పండి) 7 లక్షల ఎకరాలు 7 నియాజకవర్గాల్లో వెస్ట్‌గోదావరి జిల్లా, కృష్ణా జిల్లాలోని ఈ మెట్ట ప్రాంతం ఆయకట్టు అంతాగూడా గోదావరి జలాలు చింతలపూడి లిఫ్ట్ ఎత్తిపోతల పథకం ద్వారా టెండర్లు పిలిచి ఆ కార్యక్రమానికి కూడా,

(వైఎస్సార్‌సీపీ సభ్యులచే సభకు అంతరాయం)

**మిస్టర్ స్పీకర్ :** (వైఎస్సార్‌సీపీ సభ్యులతో) ఉండండీ. ప్లీజ్ వెయిట్.

**శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు:** మెట్ట ప్రాంతానికి నీళ్ళు ఇవ్వబోతున్నాం అధ్యక్షా. అంతేకాకుండా బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ కూడా, ఇవాళ ఏదైతే ఈ ట్రిబ్యునల్ ముందు వాదనలు జరుగుతున్నాయో, అదేవిధంగా

దానిమీద సుప్రీంకోర్టులో కూడా స్పెషల్ లీవ్ పిటిషన్ నమోదయ్యింది. దానిమీద నాలుగు రాష్ట్రాలు కూడా వాళ్ళ వాదనలు వినిపిస్తున్నాయి. తప్పకుండా మన రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడానికి ట్రైబ్యునల్ ముందు, సుప్రీమ్ కోర్టు ముందు అన్నివిధాలా వాదనలు వినిపిస్తామని తెలియజేస్తున్నాం.

ఇన్‌ల్యాండ్ వాటర్‌లో తడ నుండి కాకినాడ వరకు కూడా, ఏదైతే నేషనల్ హైవే, అటు కేంద్ర ప్రభుత్వం గానీ, ఇటు రాష్ట్ర జలవనరుల శాఖ, Infrastructure Department కూడా Inland water system లో, జలరవాణాలో కూడ పెద్ద ఎత్తున ఈ రెండు సంవత్సరాల్లో డబ్బు ఖర్చుపెట్టబోతున్నాం. అదేవిధంగా పులిచింతల నుంచి ప్రకాశం బ్యారేజి వరకు Inland water dredging పనులు, ఏదైతే రేపు అమరావతికి సిమెంటు గానీ, అటువంటివన్నీ తెచ్చుకోవడానికి ఆ కార్యక్రమాలు కూడా జరుగుతున్నాయి.

అదేవిధంగా, ఈరోజు మన సోదరుడు వర్మగారు చెప్పిన విధంగా, ఇవాళ పట్టిసీమ, సంవత్సర కాలంలో పూర్తి చేస్తామని చెప్పి, ఐదున్నర నెలల్లో 8 టి.ఎం.సి.లు తెచ్చాం అధ్యక్షా. రెండవ సంవత్సరం, సంవత్సరం పూర్తి కాకుండానే 55 టిఎంసిలు తెచ్చాము. అదే రికార్డుస్థాయిలో పురుషోత్తపట్నం కూడా 9 నెలల్లో.., 9 నెలల్లో..., 9 నెలల్లో విశాఖకి గోదావరి జలాలు ఏలేరు రిజర్వాయరు ద్వారా ఏలేరు ఆయకట్టు అయిన ప్రత్తిపాడు, తుని, పెద్దాపురం, జక్కంపూడి గానీ ఈ బెల్టు అంతా, ఈ మెట్టప్రాంతమంతా కూడా రెండవ పంటకు చాలా ఇబ్బంది పడుతున్నారు. మొదటి పంటకు కూడా ఇబ్బంది వస్తోంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఏలేరు రిజర్వాయరుకి లక్షయాభైవేల ఎకరాలు నీళ్ళిచ్చే అవకాశముంది. దానికి కూడా పెద్ద ఎత్తున నీళ్ళు తీసుకెళ్తున్నాం.

తెలుగుగంగ కింద రాయలసీమలో 811 టిఎంసీల కృష్ణా జలాలు రావాలి. కానీ, వచ్చింది 345 టిఎంసీలు. తెలంగాణ రాష్ట్రానికీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికీ. ఇంత క్లిష్టపరిస్థితుల్లో కూడా, నాయకుడు చంద్రబాబునాయుడు గారి ముందుచూపు వల్ల, విజన్ వల్ల, పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాను కాపాడి, ఆ నీళ్ళు పులివెందులకి, కడప జిల్లాకి, రాయలసీమకి ఇవ్వడం జరిగింది.

వర్షపాతం విషయంలో కూడా చాలా ఇబ్బంది వచ్చింది అధ్యక్షా. –27.6 శాతం. 670 మండలాల్లోని 20 మండలాల్లోనే వర్షం పడింది. 217 మండలాల్లో సాధారణంగా, 380 మండలాల్లో తక్కువగా, 53 మండలాల్లో అతి తక్కువగా వర్షపాతం పడింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో కూడ తంగభద్రకు కూడా 66 టిఎంసీలకి 20 టీఎంసీలే వచ్చాయి. అయినప్పటికీ కూడా కె.సి. కెనాల్ ద్వారా 13 టిఎంసీలు, ఇటు పోతిరెడ్డి పాడు గానీ, తెలుగుగంగ సిస్టమ్ కింద నీళ్ళిచ్చి కాపాడాము. అదేవిధంగా తెలుగుగంగ కింద కూడా రికార్డుస్థాయిలో ఎస్.ఆర్.–1 కింద గానీ, ఎస్.ఆర్.–2 కింద గానీ బ్రహ్మసాగరంలో కూడా నీళ్ళు నిలబెట్టి పంటలు కాపాడాం. గౌరవ సభ్యులు చెప్పిన సూచనలు కూడా తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటాం. ఏది ఏమైనప్పటికీ కూడా రాయలసీమ ప్రాంతంలోని నాలుగు జిల్లాల్లో

కూడా చాలా అతితక్కువ వర్షపాతం, -40 శాతం, -30శాతం, ఆ విధంగా వర్షం పడినప్పటికీ కూడా, ఇవాళ -27.6 శాతం తక్కువ వర్షం పడ్డ పరిస్థితుల్లో రాయలసీమను కాపాడుకోవడమే కాకుండా మంచినీటి అవసరాలు, వేసిన పంటను కాపాడే అవసరాలు, అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. అంతేకాకుండా, ముఖ్యమంత్రిగారు, ఈ రెండు మూడు నెలలు కూడా ఈ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుంది, వేడి గాలులుంటాయి కాబట్టి ఇరిగేషన్ డిపార్ట్‌మెంటుని, పంచాయితీరాజ్ డిపార్టుమెంటుని, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంటుని రిజర్వాయర్లల్లో ఉన్న నీళ్ళని, ఎక్కడ నీళ్ళుంటే అక్కడ, ఆ నీటిని పంపించి, తాగునీటి అవసరాలు, పంటను కాపాడే అవసరాలు, అన్నివిధాలా కూడా జాగ్రత్తలు తీసుకుంటాం.

**మిస్టర్ స్పీకర్ :** క్వశ్చన్ నెం.3058, డిప్యూటీ ఛీఫ్ మినిస్టర్ ఫర్ హోమ్.

(తమ నాయకుడికి మాట్లాడే అవకాశమివ్వాలని ప్రతిపక్ష సభ్యులు కోరగా గౌరవ సభాపతి ప్రతిపక్ష సభ్యునికి మాట్లాడే అవకాశమిచ్చారు)

one minute Minister garu, please wait for a minute. జగన్మోహన్‌రెడ్డి గారూ....

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల):** అధ్యక్షా, గౌరవనీయ మంత్రిగారు సుదీర్ఘంగా ఉపన్యాసం చేశారు. వాస్తవమేందంటే అధ్యక్షా, కృష్ణా బేసిన్‌లో..., ఇది మీరు ఇచ్చిన జవాబులో ఉన్నది. 2016-17 సంవత్సరంలో కృష్ణా బేసిన్‌లో 40శాతం ఇన్‌ఫ్లోస్ తగ్గాయి. తుంగభద్ర బేసిన్‌లో 67 శాతం ఇన్‌ఫ్లోస్ తగ్గాయి. పెన్నా బేసిన్‌లో 60 శాతం ఇన్‌ఫ్లోస్ తగ్గాయి. దీనివల్ల ayacut under Nagarjuna Sagar, ayacut under Tungabhadra Branch Canal, ayacut under High Level Canal, ayacut under Tungabhadra Canal (LLC), అన్ని చోట్లా కూడా విపరీతంగా తగ్గిన పరిస్థితి.

ఒకవైపున ఇది ఉంటే, మరొక వైపున మన ఘనకార్యం ఎలా ఉందంటే, పట్టిసీమ నుంచి 136 కోట్లు కరెంటు బిల్లులు వెచ్చించి, అదే నూరు రోజుల్లోనే, అదే 110 రోజుల్లోనే 42 టిఎంసీలు అక్కడినుంచి లిఫ్ట్ చేసి, ప్రకాశం బ్యారేజ్ నుంచి 55 టిఎంసీలు అదే వందరోజుల్లోనే అదే 110 రోజుల్లోనే, ప్రకాశం బ్యారేజ్ నుంచి 55 టిఎంసీలు సముద్రం పాలు చేశాము. నేను ఒక్కటే ఒక్కటి మంత్రిగారిని అడుగుతున్నాను. అధ్యక్షా, ఇదే మంత్రిగారు 121 కోట్ల రూపాయలు ఆర్ అండ్ ఆర్ కింద తెలంగాణ ప్రభుత్వానికి డబ్బు కట్టి ఉండుంటే, వాళ్ళు రెండు సంవత్సరాల నుంచి అడుగుతూ ఉన్నారు, కట్టి ఉండుంటే, ఈ ప్రభుత్వంలో పులిచింతల్లో 45 టిఎంసిలు స్టోర్ చేసే అవకాశమున్నప్పటికీ, మంత్రిగారు తాను చెప్తూ ఉన్నట్లుగా 45 టిఎంసీలు నీళ్ళు స్టోర్‌చేసి ఉండుంటే, ఇవాళ ఇంత దారుణమైన పరిస్థితి ఉండేది కాదు. కృష్ణా డెల్టాను ఆదుకునే వాళ్ళం. మిగిలిన చోట్ల కూడా పరిస్థితి బాగుండేది.

అధ్యక్షా, ఇక్కడ ఇంకొకటి కూడా వెరీ వెరీ ఇంపార్టెంట్ అధ్యక్షా. శ్రీశైలంలో 884 అడుగుల పైచిలుకు నీళ్ళు, దాదాపుగా 180 రోజుల పైచిలుకు ఉన్నా కూడా రాయలసీమకు నీళ్ళు ఇవ్వలేని అధ్వాన్నమైన పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. వీళ్ళ ప్రాజెక్టుల గురించి వీళ్ళు చెప్తూ ఉన్నారు. Flood Flow Canal is very important అధ్యక్షా. జి.ఎన్.ఎస్.ఎస్. కింద Flood Flow Canal తయారు కాకపోవడం వల్ల, నీళ్ళు ఇవ్వలేని పరిస్థితిలో..., గండికోట కెపాసిటీ 26 టీఎంసీలు. నీళ్ళు స్టోర్ చేసింది 6 టిఎంసీలు. ఎక్కువ స్టోర్ చేయలేని పరిస్థితి.

**MR.SPEAKER :** Please put your question.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి :** అధ్యక్షా, ఇది very, very important అధ్యక్షా. నేను చెప్పినట్టుగా ఈ Flood Flow Canal ను గత ఈ మూడు సంవత్సరాలల్లో పూర్తి చేసి ఉంటే, గండికోటలో 26 టిఎంసీలు స్టోర్ చేసే అవకాశముండేది. పైడిపాలెంలో 20 టిఎంసీలు స్టోర్ చేసే అవకాశముండేది. (బెల్) చిత్రావతిలో స్టోర్ చేసే అవకాశముండేది, సరళా ప్రాజెక్టులో స్టోర్ చేసే అవకాశముండేది,

**MR.SPEAKER :** Please conclude.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి :** వామికొండ ప్రాజెక్టులో స్టోర్ చేసే అవకాశముండేది. ఇవేవీ కూడా చేయలేదు అధ్యక్షా. చెయ్యక పోగా, గండికోటకు నీళ్ళు తీసుకువచ్చామని అంటున్నారు. గండికోటకు నీళ్ళు తీసుకువచ్చిన 5 టిఎంసీలు, 6 టిఎంసీలు చాలా గొప్పగా ఇవాళ వీళ్ళు చెప్తున్న కార్యక్రమం, 2012లోనే అప్పటి కలెక్టరు శశిధర్ గారు, ఇదే గండికోట ప్రాజెక్టుకు వేరే రూట్‌లో తీసుకువచ్చి 4 టిఎంసీల నీళ్ళు అక్కడ చూపించి ఫోటో దిగారు. (మైకు నిలుపుదల చేయబడింది)

**MR.SPEAKER :** OK. Right.

Minister garu

(తమను పూర్తిగా మాట్లాడనివ్వలేదంటూ ప్రతిపక్ష నాయకుడు తమ స్థానంలో కూర్చున్నారు)

**శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు:** అధ్యక్షా, ఇవాళ రాష్ట్రంలో గానీ, దేశంలో గానీ పట్టిసీమ ఫలాలు, గోదావరి జిల్లాల్లో వెస్ట్ గోదావరి జిల్లా, కృష్ణా, గుంటూరు, ప్రకాశం..., 50 బస్తాలు, 55 బస్తాలు, 60 బస్తాలు కూడా..., ఇవాళ గ్రామాల్లో వాస్తవాలు ఈ విధంగా ఉంటే, ఇవాళ పట్టిసీమ నీళ్ళు తీసుకువచ్చి సముద్రంలో పారబోశారని

మాట్లాడుతూ ఉన్నారంటే, గౌరవ ప్రతిపక్ష నాయకులు, అసలు ఆయనకు విజ్ఞత గానీ, అవగాహన గానీ, అసలు నీటి మీద అతనికి ఆలోచన ఉందా.

అధ్యక్షా, పులిచింతల ప్రాజెక్టు గురించి చెప్పాలి. 3 సంవత్సరాల్లో పూర్తి చేస్తామని చెప్పి, 10 సంవత్సరాల్లో కూడా..., 2014లో విజయవాడ పి.డబ్ల్యు.డి. గ్రౌండ్‌లో జాతికి అంకితం చేశారు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత, చంద్రబాబునాయుడుగారు, గౌరవనీయులు యనమల రామకృష్ణుడు గారు రూ. 465 కోట్లు ఇచ్చారు. రూ. 465 కోట్లివ్వడం వల్ల, ఇవాళ మనం 30 టిఎంసీల నీళ్ళు నిలబెట్టాం.

**9.50 am**

మొదటి సంవత్సరం 13 నుంచి 16 టీఎంసీలు, రెండవ సంవత్సరం 30 టీఎంసీలు..

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

ఈ నీళ్లు మనం తెలంగాణ ప్రాంతానికి, గుంటూరు జిల్లాకు నీరు నిలబెట్టడానికి ఆర్ అండ్ ఆర్ క్రింద చేస్తే పులిచింతలలో నీళ్లు నిలబెట్టడం జరిగింది. ఎప్పుడైతే అటు పల్నాడు నుంచి గానీ, ఇటు తెలంగాణ ప్రాంతం నుంచి గానీ, ప్రకాశం బ్యారేజీకి వరద వచ్చినపుడు, పులిచింతల ద్వారా గానీ నీళ్లు వచ్చినపుడు పట్టిసీమ పంపులు ఆపి, ఆ నీళ్లు సముద్రంలోకి వెళ్లిన తరువాత, పులిచింతల నీళ్లను ఆ డ్యాంలో పెట్టుకొని, మళ్లీ పంపులు ఆన్ చేసి, గోదావరి జలాలు డిసెంబర్ దాకా వస్తాయి.

('మీ నాయకుడు ప్రాజెక్టులు వేస్ట్ అన్నారు' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు)

డిసెంబర్ దాకా పట్టిసీమ జలాలను వాడుకొని, దాని తరువాత పులిచింతల నీళ్లు వాడుకొని, ఈవాళ కృష్ణా డెల్టాలో పది లక్షల డెబ్బై నాలుగు వేల ఎకరాలలో పంట కాపాడుకుంటే, నేను రూ.140 కోట్లు ఖర్చు పెట్టి కరెంటు బిల్లు పెట్టి, సముద్రంలో నీళ్లు పారబోశానని చెబుతున్నానంటే ఈయన (ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) విజ్ఞత, ప్రతిపక్ష నాయకుడు గారు ఏమి మాట్లాడుతున్నాడో..

('మాకు మైక్ ఇస్తే 20 పాయింట్స్ మేమూ మాట్లాడతాము స్పీకర్ సార్' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు)

అదేవిధంగా తుంగభద్రలో 66 టీఎంసీలకు 20 టీఎంసీలు, కృష్ణాకు 811 టీఎంసీలకు 345 టీఎంసీలు..

('హంద్రీ–నీవాకు 5 టీఎంసీలను ఎవరు కుదించారు' అని ప్రతిపక్ష సభ్యులు శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు)

రెండు రాష్ట్రాలకు 345 టీఎంసీలు వస్తే రాయలసీమకు ఇంత పెద్దఎత్తున..

(మా నాయకుడు మాట్లాడడానికి మైక్ ఇవ్వాలని ప్రతిపక్ష సభ్యులు గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

గండికోట రిజర్వాయర్‌లో నీళ్లు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) కనీసం ఆర్ అండ్ ఆర్ డబ్బులు కట్టకపోతే రూ.429 కోట్లు చంద్రబాబునాయుడుగారు నిధులను విడుదల చేస్తే ఈవాళ గండికోటలో పెద్దఎత్తున నీళ్లను నిలబెట్టాం. ఈ వాస్తవాలన్నింటినీ పక్కన పెట్టి, ఈవాళ పులివెందుల నియోజక వర్గానికి నీళ్లు వెళితే అక్కడి రైతులు ఫోన్ చేసి ఎకరానికి 6, 7 లక్షలు చీని చెట్లు, బత్తాయి ఫలాలు చేతికొచ్చాయని ఆనందంగా, గర్వంగా పులివెందుల రైతులు, కడప జిల్లా రైతులన్నారు. పులివెందులకు గానీ, జమ్మలమడుగుకు గానీ, కమలాపురానికి గానీ ఆ బెల్టు మొత్తం గండికోట క్రింద ఈ ఐదు లిఫ్టులు కూడా సీబీఆర్ దాకా పని చేసి, ఈవాళ పులివెందులకి, కడపకు నీళ్లు వెడితే...

('మైక్ మాకు ఇవ్వు, ఏకపక్షంగా మాట్లాడం కాదు, మీ నాయకుడి మనసులో ఉన్నది బయటికి చెప్పు' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు)

ఈవాళ పులివెందుల ఫ్యాక్షన్ రాజకీయాలకు చరమగీతం పాడి కృష్ణా జలాలను పారిస్తున్నాం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

('ఫ్యాక్షన్ రాజకీయాలు మీరు చేస్తున్నారు' అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

కృష్ణా జలాలలతో పులివెందుల, కడప జిల్లా ఈవాళ ఏవిధంగా సస్యశ్యామలం అయ్యిందో బ్రహ్మసాగర్ గానీ, ఎస్సార్ 1 గానీ, ఎస్సార్ 2 గానీ, వామికొండ సాగర్ గానీ, సర్వారాయసాగర్ గానీ మొత్తంగా రాయలసీమలో తెలుగుగంగా, ఎహెచ్ఎన్ఎస్ఎస్ ఫేజ్ –ఐ, ఫేజ్ –ఐఐ ఈ సంవత్సరం పూర్తి చేస్తాం.

(వైఎస్సార్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

గాలేరు-నగరి ఫేజ్ - I, పులివెందుల, కడపకు నీళ్లు తీసుకెళ్లాం. జీఎన్ఎస్ఎస్ ఫేజ్-II, వచ్చే సవంత్సరంలో చిత్తూరు జిల్లా నగరికి తీసుకువెళుతాం. అదేవిధంగా ఎచ్ఎన్ఎస్ఎస్ ఫేజ్ - II ఏప్రెల్, మే లో ఇటు మడకశిర, చిత్తూర్, తంబళ్లపల్లి, పలమనేరు, కుప్పంనకు ఈ సంవత్సరం నీళ్లు తీసుకువెళుతాం.

('ఏకపక్షంగా మాట్లాడం కాదు, మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి, మేమూ మాట్లాడతాం' అని ప్రతిపక్ష సభ్యులు శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు)

ఈవాళ జీఎన్ఎస్ఎస్ కెనాల్ పనులు పది సంవత్సరాలలో పూర్తి చేసి ఉంటే గండికోటకు పూర్తి స్థాయిలో నీరు ఎందుకు నింపలేకపోయారు. మీ (ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) నాయన 70 పైసలు, 80 పైసలు చేస్తే, ఎందుకు పులివెందులకు నీళ్లు తీసుకోలేకపోయారు?

(అంతరాయం)

ఎందుకు పులివెందులకు నీళ్లు ఇవ్వలేకపోయారు? మీ తల్లి గారు శాసనభ్యులుగా ఉన్నారు. మీరు పార్లమెంట్ సభ్యులుగా ఉన్నారు. పార్లమెంట్ సభ్యులుగా ఉండి, శాసనసభ్యులుగా మీ కుటుంబం ఉండి పులివెందులకు నీళ్లు ఇవ్వలేదు. మీకు చేత కాలేదు. మేము చేసి చూపించాం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

సంవత్సరం క్రితం చంద్రబాబునాయుడుగారు చాలా స్పష్టంగా చెప్పారు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

కుప్పం నియోజకవర్గం కన్నా ముందు పులివెందుల నియోజక వర్గానికి నీళ్లు ఇస్తామని చెప్పారు.

(అంతరాయం కొనసాగింపు)

అన్న మాట నిలబెట్టుకొని పులివెందులకు నీళ్లు ఇచ్చిన చరిత్ర నారా చంద్రబాబునాయుడుగారిది, తెలుగుదేశం ప్రభుత్వానిదని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

**MR.SPEAKER :** Question No:3058 Deputy Chief Minister for Home.

**ప్రశ్న నెం. 3058(62)**

**శ్రీమతి**

**ఈశ్వరి గిడ్డి,**

**గౌరు చరితా రెడ్డి,**

**విశ్వాసరాయి కళావతి,**

**పాముల పుష్ప శ్రీవాణి – ఎమ్మెల్యేలు.**

గౌరవనీయులైన ఉప–ముఖ్యమంత్రి (హోం వ్యవహారాలు) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని మహిళలపై ఇటీవల జరుగుతున్న దాడులు మరియు అత్యాచారాలు ప్రభుత్వం దృష్టికి తీసుకొనిరావడమయిందా;

ఆ) అయితే, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి;

ఇ) మహిళల సంరక్షణ కోసం ప్రభుత్వం ఏవైనా ప్రణాళికలను రూపొందించిందా; అయితే, ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**ఉప–ముఖ్యమంత్రి, హోం వ్యవహారాలు (శ్రీ నిమ్మకాయల చిన రాజప్ప) గారి సమాధానం ః**

అ) ప్రభుత్వం మహిళలపై నేరాల విషయంలో నివారక, అలాగే అత్యంత క్రియాశీలక చర్యలను తీసుకోవడంలో నిరంతరం అప్రమత్తంగా ఉంది.

ఆ) శాంతి భద్రతల సమర్థ నిర్వాహణ కోసం చర్యలు తీసుకోవడంతోపాటు ఉమెన్ హెల్ప్‌లైన్ 1090ను ప్రాచుర్యంలోనికి తీసుకొనిరావడమవుతున్నది. సత్వర పరిష్కారం కోసం కేసులను క్రమం తప్పకుండా సమీక్షించడమవుతున్నది. అన్ని జిల్లాలలోన ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మహిళలపై అమానుష నేరాలను విచారిస్తాయి. పోలీసు సిబ్బంది మరియు అధికారులందరికీ వారి శిక్షణలో భాగంగా లింగ అవగాహనను కల్పించడమవుతున్నది.

ఇ) సత్వర స్పందన కోసం పట్టణాలు, నగరాలన్నింటిలో 'షీ' బృందాలను ఏర్పాటుచేయడంతోపాటు మహిళా సంక్షేమ శాఖ సమన్వయంతో అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. మహిళలపై అమానుష నేరాలు, అపరాధానన్నింటినీ 2012, నిర్భయ చట్టం పి.ఓ.సి.ఎస్.ఓ చట్టం క్రింద (లైంగిక నేరాల నుండి పిల్లల సంరక్షణా చట్టం) వ్యవహరించడమవుతున్నది. సదరు చట్టాల క్రింద విధించిన శిక్షలు, అట్టి నేరాలకు పాల్పడే నేరస్తులను నేరం చేయకుండా నివారిస్తాయి.

('నిదానంగా చదవమనండి సార్, ఆయన చదువుతున్నది మాకు అర్థం కావడం లేదు' అని ప్రతిపక్ష సభ్యులు శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు అన్నారు)

('సత్యదూరమైన మాటలు ఉప ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నారు. వారిపై 'ప్రివిలేజ్ మోషన్' నోటీస్ ఇస్తామని ప్రతిపక్ష సభ్యులు శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి గారు నవ్వుతూ అన్నారు)

**మిస్టర్ స్పీకర్ :** ఈశ్వరి గారూ.

**శ్రీమతి గిడ్డి ఈశ్వరి (పాడేరు):** అధ్యక్షా ధన్యవాదాలు. ఈరోజు రాష్ట్రంలో మహిళలపై ఇటీవల జరుగుతున్న దాడులు మరియు అత్యాచారాలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం అయ్యిందా అంటే మంత్రివర్యులు చాలా మంచి సమాధానం ఇచ్చారు. మహిళలపై నేరాల విషయంలో నివారక, అత్యంత క్రియాశీలక చర్యలు తీసుకోవడం నిరంతరం ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది అని అన్నారు. అప్రమత్తంగా ఉన్నప్పుడు గత మూడు సంవత్సరాలుగా చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం వచ్చిందో ఆరోజు నుంచి తహసీల్దారు వనజాక్షిపై ఇసుక మాఫీయా దాడి (న్యూస్ పేపర్స్ క్లిప్పింగ్స్ చదువుతూ), సంబంధిత ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దాడి నుండి..

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

తహసీల్దారు నారాయమ్మపై టీడిపి సర్పంచ్ దాడి వరకు..

(ఈ సందర్భంలో ప్రతపక్ష సభ్యులు శ్రీమతి విశ్వాసరాయి కళావతి, శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి, శ్రీమతి వంతల రాజేశ్వరి 'నేరం చేస్తే 4 వారాల్లోనే శిక్ష' 'చట్టాలు ఘనం, భద్రత ప్రశ్నార్థకం!', 'దుష్ట పాలన రోదన' న్యూస్ పేపర్ క్లిప్పింగులను సభకు చూపిస్తూ ఉండిపోయారు)

అలాగే ర్యాగింగ్‌కు బలైన రిషికేశ్వరి మరణానికి కారకుడైన ప్రిన్సిపాల్ బాబురావు వ్యవహారాల శైలి నుండి కార్పోరేట్ కళాశాలల్లో ముఖ్యంగా, మంత్రి నారాయణ గారి కళాశాలల్లో విద్యార్థుల ఆత్మహత్యలకు బలైన సంఘటనల వరకు.

.

(ఈ సందర్భంలో 'షేం.. షేం..' అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

అదేవిధంగా మొన్నకుమొన్న తేదిః ఫిబ్రవరి 15, 2017 లో గుంటూరు జిల్లా, క్రోసూరు మండలం, వువ్వందన గ్రామానికి 13 సంవత్సరాల ఒక మైనర్ బాలికపై నరేంద్ర అనే అబ్బాయి ప్రేమించానంటూ వెంటపడుతూ, ఆమె

అంగీకరించకపోవడంతో కక్ష పెట్టుకొని ఆమెపై అత్యాచారం చేసిన వ్యక్తికి టీడీపి నేత అండగా ఉండడం వరకు, విజయవాడ నడిబొడ్డున కాల్‌మని కాళనాగులైనటువంటి కాల్‌మని సెక్స్ రాకెట్‌లో మహిళలు ముఖ్యంగా దళిత, గిరిజన, బలహీన బడుగు వర్గాల మహిళలు బలైపోతున్నా...

**MR.SPEAKER :** Now, put your question. ప్రశ్న అడగండి.

**శ్రీమతి గిడ్డి ఈశ్వరిః** ఒక్క నిమిషం అధ్యక్షా. వారు ఇచ్చిన సమాధానానికే చెబుతున్నాను.

**MR.SPEAKER :** Please ask your question.

**శ్రీమతి గిడ్డి ఈశ్వరి :** దానిలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అండదండలతో కాల్‌మనీ సెక్స్ రాకెట్‌లో వారు చేసిన చర్యలు, అక్కడ నుంచి తుందూరులో ఆక్వా ఫుడ్ పార్క్‌ను వ్యతిరేకించినందుకు టీడీపి ఎమ్మెల్యే శ్రేణులు మహిళలను హింసించే వరకు...

(అధికారపక్షం నుంచి అభ్యంతరాలు)

అదేవిధంగా దివీస్ ఫ్యాక్టరీ కాలుష్యంలో వేలాది మంది ప్రజలు ఉద్యమిస్తున్న మహిళలను..

(బెల్)

పోలీసు జులుంతో ఇబ్బందిపెట్టినంత వరకు..

**MR.SPEAKER :** Now, put your question.

**శ్రీమతి గిడ్డి ఈశ్వరి :** ప్రధానంగా, ఇదే చంద్రబాబు నాయుడు గారు..

(బెల్)

చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ మహిళలకు ఉండాలని వారే జాతీయ పార్లమెంట్ సదస్సులో మాట్లాడారు.

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

అటువంటి చట్టసభలకు వచ్చిన మహిళలుగా శ్రీమతి రోజా గారిపై గానీ, నాపై గానీ ఎందుకు.. దేశ చరిత్రలోనే ఒక మహిళపై ఏడాదిపాటు సస్పెన్షన్ ఉండడం చాలా బాధాకరం.

(అంతరాయం కొనసాగింపు)

పైగా మరలా ఏడాదిపాటు చేస్తాననడం చాలా బాధాకరం. పైగా నాపై..

(ఈ సందర్భంలో శ్రీమతి వంగలపూడి అనిత తాను మాట్లాడడానికి మైక్ కావాలని గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

నేను ఒక గిరిజన జాతి కోసం, మా ప్రాంతంలో ఉన్న అటవీ సంపద బాక్సైట్ కోసం ఉద్యమం చేస్తే, నాపై కూడా దేశద్రోహం వంటి కేసులు పెట్టడం.. అంతేకాకుండా మొన్నకుమొన్న ఒక ఎస్సీ మహిళా సర్పంచ్ గోళ్లపాడులో ఆమె సభకు రావలసి ఉంటే అక్కడే ఆమెను పోలీసులతో నిర్బంధించారు.

(షేం.. షేం.. అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

ఇంతేకాదు, ఇది కేవలం కొన్ని మాత్రమే. ఇలా మహిళలు ఏ రంగంలో పనిచేస్తున్నా...

(మైక్ కట్ చేయబడింది)

**మిస్టర్ స్పీకర్ :** అనితా..

(ఈ సమయాన తాను మాట్లాడడానికి ఇంకా సమయం ఇవ్వాలని శ్రీమతి గిడ్డి ఈశ్వరి గారు గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

**శ్రీమతి వంగలపూడి అనిత (పాయకరావు పేట):** అధ్యక్షా, మహిళా సాధికారత గురించి గానీ, మహిళలపై జరుగుతున్న అత్యాచారాల గురించి..

(మైక్ కట్ చేయబడింది)

(ప్రశ్న మేము వేశామని, దాని గురించి మాట్లాడుతున్నామని ప్రతిపక్ష సభ్యులు చెబుతూ పోడియంలోకి వచ్చారు)

**మిస్టర్ స్పీకర్ :** ప్రశ్నకు సప్లిమెంటరీస్ ఎంత పరిధి ఉంటుందో... you are going on giving speeches. Please be seated.

(తమ సభ్యులు పూర్తిగా మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని ప్రతిపక్ష సభ్యులు గౌరవ సభాపతి గారిని కోరాసాగారు. ఈ సందర్భంలో సభలో గందరగోళం నెలకొంది)

**శ్రీమతి వంగలపూడి అనిత :** అధ్యక్షా, మహిళలపై జరుగుతున్న అత్యాచారాల గురించి రకరకాలుగా మాట్లాడుతున్నా, ప్రతిపక్షం వాళ్లకు నేనిచ్చే సమాధానం ఒక్కటే అధ్యక్షా.

(సభ గందరగోళం మధ్య శ్రీమతి వంగలపూడి అనిత గారి స్పీచ్ సాగింది)

**MR.SPEAKER :** Please be seated.

**శ్రీమతి వంగలపూడి అనిత :** ఈరోజు వీళ్లు మాట్లాడుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అత్యాచారాలు ఎన్ని రకాలుగా జరిగాయి.

('సిగ్నేటరీస్‌ను మాట్లాడనీయండి సార్' అని ప్రతిపక్ష సభ్యులు శ్రీమతి గిడ్డి ఈశ్వరి, శ్రీమతి గౌరు చరితా రెడ్డి, శ్రీమతి విశ్వాసరాయి కళావతి మరియు శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి గార్లు అన్నారు)

ఈ రోజు ఎన్ని రకాలుగా జరుగుతున్నాయో బేరీజు వేసుకోవాలి.

('మహిళల గొంతు నొక్కుతున్న ప్రభుత్వం నశించాలి', అని వెల్‌లో, పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయసాగారు)

('సాక్షాత్తు, మీ కోడలు, టీవీలల్లో, ప్రెస్‌లో మీకు వ్యతిరేకంగా చెప్పింది' అని గౌరవ సభాపతి గారిని ఉద్దేశించి వెల్‌లో ఉన్న ప్రతిపక్ష సభ్యులు శ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి అన్నారు)

('మీ ప్రభుత్వం చెబుతున్న ఘన కార్యాలను చెబుతుంది' మాట్లాడటానికి అవకాశం ఇవ్వండని ప్రతిపక్ష సభ్యులు శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి అన్నారు)

**మిస్టర్ స్పీకర్ :** మీరు అడిగి సప్లిమెంటరీస్ అన్నీ అడిగారు కదా!

**శ్రీమతి వంగలపూడి అనిత:** కాంగ్రెస్ వాళ్ల గురించి మాట్లాడుతుంటే వీళ్లు భుజాలు తడుముకుంటున్నారు, నాకు అర్థం కావడం లేదు. కొత్తగా పార్టీ పెట్టి ఇప్పుడు మొట్టమొదటిసారిగా ప్రతిపక్షంలోకి వచ్చారు.

(ప్రతిపక్షంచే సభకు తీవ్ర అంతరాయం)

**MR.SPEAKER :** Go back to your seats.

**ఉ.10.00**

(దుష్ట పాలన-మహిళ రోదన, నేరం చేస్తే 4వారాల్లోనే శిక్ష, చట్టాలు ఘనం- భద్రత ప్రశ్నార్థకం అని ప్లకార్డులు చేబూని వుయ్‌వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేస్తూ పోడియం వద్ద వైఎస్సార్‌సీపీ సభ్యులు బైఠాయించారు)

**శ్రీమతి వంగలపూడి అనిత:** అధ్యక్షా, వీళ్లు సాక్షి పేపర్ క్లిప్పింగ్స్ అన్నీ తీసుకువచ్చి వరుసగా చదువుతున్నారు. ముందు సాక్షి పేపర్ చూడడం మానేస్తే, నిజనిజాలు బయటికి వస్తాయి.

(శ్రీమతి గిడ్డి ఈశ్వరి మరియు మిగతా ప్రతిపక్షసభ్యులు క్వశ్చన్‌పై మాట్లాడేందుకు పూర్తిగా అవకాశం ఇవ్వాలని పోడియం వద్ద అంతరాయం కలిగించసాగారు)

**మిస్టర్ స్పీకర్:** మీరు అడగాల్సింది అడిగారు కదా, మిగతా వాళ్లని మాట్లాడనివ్వండి.

**శ్రీమతి వంగలపూడి అనిత:** సాక్షి పేపర్‌తోపాటు, మిగతా పేపర్లు చదవమనండి.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్:** మిగతా వాళ్లని మాట్లడనివ్వండి. దయచేసి కూర్చోండి.

**శ్రీమతి వంగలపూడి అనిత:** ఈరోజు రిషితేశ్వరి కేస్ గురించి మాట్లాడుతున్నారు. రిషితేశ్వరిని రెండు సంవత్సరాలుగా రోజుకి రోజు చంపుతున్నది వీళ్లు అధ్యక్షా, ఎందుకంటే ఈరోజు వాళ్ల తల్లిదండ్రులు కూడా రిషితేశ్వరి గురించి మర్చిపోతున్నారు. అంటే కన్నబిడ్డ చనిపోయినప్పుడు, కొన్నిరోజులుగా మర్చిపోయి జ్ఞాపకం లేకుండా చూసుకుందామనుకున్నారు. అలాంటిది వీళ్లు మాట్లాడితే రిషితేశ్వరి కేసు, మాట్లాడితే వనజాక్షి కేసు. ఆ అమ్మాయిని ఉద్యోగం చేసుకోనివ్వట్లేదు. ఇక్కడ వీళ్ల తల్లిదండ్రులని ప్రశాంతంగా బ్రతకనివ్వట్లేదు. వనజాక్షి కేసులో ఏమైందో వీళ్లకి తెలియదా? రిషితేశ్వరి కేసులో ఏమైందో తెలియదా? రిషితేశ్వరి కేసుని బేస్ చేసుకుని Anti-ragging Act పెట్టి సుమారుగా 178 యువతలని, విద్యార్థులని ఆరోజు దర్యాప్తు చేసి దానికి సంబంధించి సరైన న్యాయం చేశారు.

(మహిళా వ్యతిరేక ప్రభుత్వం నశించాలి, మహిళలపై అన్యాయాలు నశించాలి అని ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద నినాదాలు చేయసాగారు)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి.

**శ్రీమతి వంగలపూడి అనిత:** మాకు సరైన న్యాయం జరిగిందని రిషితేశ్వరి తల్లిదండ్రులే గంటా శ్రీనివాసురావుగారికి మెసేజ్ పెట్టిన దాఖలాలు ఉన్నాయి. ఇదే రిషితేశ్వరి తల్లిదండ్రులు నారాచంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగారి దగ్గరికి వచ్చి మాకు న్యాయం జరిగిందని చెప్పి వెళ్లిన పరిస్థితులు ఉన్నాయి. వీళ్లా అధ్యక్షా, మాట్లాడుతున్నారు. వీళ్ల ఇంట్లోనే మహిళా సాధికారత లేదు. ఈ పణంగా నేను ఒకటి డిమాండ్ చేస్తున్నాను. ఎంతో ప్రతిష్టాత్మకంగా జాతీయ మహిళా పార్లమెంట్ సమావేశం మీ అధ్యక్షతన జరిగింది.

(ప్రతిపక్షసభ్యులచే పోడియం వద్ద నినాదాలు కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి.

**శ్రీమతి వంగలపూడి అనిత:** చాలా ప్రతిష్టాత్మకంగా జరిగింది. స్ఫూర్తి పొందిన మహిళల దగ్గర నుంచి, సాధికారిత సాధించిన మహిళల దగ్గర నుంచి స్ఫూర్తి పొందుదాం అని ఒక మంచి event ని మీరు రెడీ చేస్తే, మీరు ఇచ్చిన ప్రెస్‌మీట్‌ని కూడా వాళ్లు వక్రీకరించి కట్ అండ్ పేస్ట్ చేసి ప్రజలందరికీ సోషల్ మీడియాల ద్వారా విపరీతంగా ప్రచారం చేశారు.

(ప్రతిపక్షసభ్యులచే పోడియం వద్ద మహిళా వ్యతిరేక ప్రభుత్వం నశించాలి అని నినాదాలు చేయసాగారు)

నేను చెప్పేది ఏమిటంటే.... డిమాండ్ చేస్తున్నాను. ఈరోజు మీరు ఏదైతే మాట్లాడారో మాకందరికీ కూడా తెలియాలి. చాలామందికి తెలియట్లేదు. మనం ఏదో తప్పు చేశామనే అపోహలో చాలామంది ఉన్నారు. ఈపణంగా నేను డిమాండ్ చేస్తున్నాను. వీళ్లు ఆటలు కట్టాలంటే, వీళ్లు చెబుతున్న అబద్ధాలు నిజాలు కావు అని జనాలకి తెలియాలంటే, నేను డిమాండ్ చేస్తున్నాను. మీరు ఆరోజు ఏం మాట్లాడారో కూడా మేమందరం వినాలి. ఎందుకంటే (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) వీళ్లు చెప్తున్న అబద్ధాలు, వీళ్లు చేస్తున్న సోషల్‌మీడియాలో జరుగుతున్న ప్రచారం కూడా జనాలు చూసి నిజమేమో అని అనుకునే పరిస్థితి ఉంది. మనం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేసి మహిళా సాధికారిత సాధిద్దామని ఎక్కడా లేని విధంగా పవిత్ర సంగమం దగ్గర ఒక మంచి కార్యక్రమం తలపెడితే దానిని కూడా వక్రీకరించారు వీళ్లు. వీళ్లా మహిళల గురించి మాట్లాడేది.

(వుయ్ వాంట్ జస్టిస్ అని ప్రతిపక్షసభ్యులు నినాదాలు చేయసాగారు)

వీళ్ల ఇంట్లోనే సాధికారత లేదు. మహిళల సహకారంతో రాజకీయ రంగ ప్రవేశం చేసిన ప్రతిపక్షనాయకుడు కూడా ఈరోజు మాట్లాడుతున్నారు. ఈ విషయాల గురించి, మహిళల గురించి.... ఈరోజు బ్యాక్సైట్ గురించి మాట్లాడినందుకు నా మీద కామెంట్ చేశానన్నారు.

(వుయ్ వాంట్ జస్టిస్ అని ప్రతిపక్షసభ్యులు నినాదాలు చేయసాగారు)

వీళ్లందరికీ ప్రతిపక్షనాయకుడు ఏమి చేస్తున్నారంటే, వీళ్ల మహిళా సభ్యులను ముందు పెట్టి సి.ఎం.గారిని టార్గెట్ చేసి మాట్లాడుతున్నారు.

(మహిళా వ్యతిరేక ప్రభుత్వం నశించాలి అని ప్రతిపక్షసభ్యులు నినాదాలు చేయసాగారు)

ఒకానొక టైమ్‌లో గిడ్డి ఈశ్వరి గారు సి.ఎం.గారిని తల నరుకుతా అని అంది. మొన్నటికి మొన్న రోజా గారు ఇష్టానుసారంగా మాట్లాడారు. దానికి సంబంధించి, బాధ్యతాయుతమైన సి.ఎం. సీట్లో ఉన్న చంద్రబాబునాయుడుగారిని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చర్యలు తీసుకోకుండా ఉంటే మనం సమాజానికి ఎటువంటి మెసేజ్ పంపిస్తున్నామో మనం అర్థం చేసుకోవాలి.

(వుయ్ వాంట్ జస్టిస్, మహిళలపై దౌర్జన్యాలు నశించాలి అని (ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద ప్లకార్డులతో నినాదాలు చేయసాగారు)

వీళ్లకి నచ్చినట్టు ఇలా రౌడీయిజం చేస్తూ, ఏదైనా ఉంటే ఇలా నినాదాలు చేస్తూ, పోడియం దగ్గరకు వస్తారే తప్ప నిజనిజాలు మాట్లాడడానికి ముందుకు రమ్మనండి. మేము కూడా సిద్ధంగా ఉన్నాం. విషయమేమిటంటే అత్యాచారాల గురించి, అరాచకాల గురించి వీళ్లు మాట్లాడతున్నారు.

(నినాదాల కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి.

**శ్రీమతి వంగలపూడి అనిత:** అదేవిధంగా మొన్న మీరు చెబుతున్నారు. ...వీళ్లు కావాలని మహిళలని రెచ్చగొట్టి మహిళా దినోత్సవం రోజున ధర్నాలు చేయించారు. వీళ్లా అధ్యక్షా, మహిళల గురించి మాట్లాడేది.

(మహిళలపై దౌర్జన్యాలు నశించాలి అని (ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద ప్లకార్డులతో నినాదాలు చేయసాగారు)

ముందు వీళ్ల ఇంట్లో పరిస్థితి చూసుకోమనండి. ఈ పణంగా మేము డిమాండ్ చేస్తున్నాం. ఏదైతే మహిళా పార్లమెంట్‌కి సంబంధించి మాకోసం మీరు (ప్రెస్‌లో మాట్లాడారో, జనాల్లో ఒక రకమైన రాంగ్ మెసేజ్ వెళ్తోంది. అది ఏమి జరిగిందో మేమందరం చూడాలనుకుంటున్నాం. ఇక్కడ ఉన్న మహిళా ఎంఎల్ఏలు అందరం, ఇక్కడున్న అందరం చూడాలనుకుంటున్నాం. దీని ద్వారానే నిజాలు తెలియాలని మేము డిమాండ్ చేస్తున్నాం.

(మహిళలపై దౌర్జన్యాలు నశించాలి అని (ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద ప్లకార్డులతో నినాదాలు చేయసాగారు)

**మిస్టర్ స్పీకర్:** చింతమనేని (ప్రభాకర్.

((ప్రతిపక్షసభ్యులచే తీ(వ అంతరాయం)

మెంబర్‌ని మాట్లాడనివ్వండి. దయచేసి కూర్చోండి.

**శ్రీ చింతమనేని ప్రభాకర్ (దెందులూరు):** అధ్యక్షా, ఈ కొత్త శాసనసభా భవనంలో మొట్టమొదటిసారి నా గురించి నేనే సమాధానం చెప్పేటటువంటి అవకాశాన్ని కల్పించారు.

(వుయ్ వాంట్ జస్టిస్ అని ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద ప్లకార్డులతో నినాదాలు చేయసాగారు)

ముఖ్యంగా జగన్మోహన్‌రెడ్డి గారికి, వాళ్ల సభ్యులకి మీ ద్వారా... వాళ్ల సభ్యులు మాట్లాడితే కూర్చోవడం, వాళ్లకి మైకు ఇవ్వకపోతే పోడియంలోకి వచ్చి అల్లరి చెయ్యటం. ఈ దుష్టసాంప్రదాయానికి తెరతీస్తున్నటువంటి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులందరి మీద చర్యలు తీసుకోవాలి. క్వశ్చన్ అవర్‌లో కనీసం మా మీద ఆరోపణ చేస్తే, మేము చెప్పే సమాధానాన్ని కూడా వినే అవకాశం లేకుండా .....

(ప్రతిపక్షసభ్యులచే తీవ్ర అంతరాయం )

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి

**శ్రీ చింతమనేని ప్రభాకర్:** దయచేసి సభను ఆర్డర్‌లో పెట్టవలసిందిగా స్పీకర్ గారిని కోరుతున్నాను.

(అంతరాయం కొనసాగింపు)

**MR.SPEAKER:** Please, go back to your seats.

**శ్రీ చింతమనేని ప్రభాకర్:** ఈరోజు వాళ్లు శాసనసభ్యులు అయ్యుండి, ఈరోజున ఒక ఆరోపణ చేసి, మరి నాయొక్క సమాధానాన్ని కూడా వినాల్సినటువంటి అవసరం ఉంది. గత హైద్రాబాద్‌లో ఉన్న సభలో కానీ, మరియొక ఇతర సందర్భాలలో కానీ అనేక పర్యాయాలు ఈ ఆరోపణ మీద నేను సుదీర్ఘమైనటువంటి వివరణ ఇవ్వడం జరిగింది.

(వుయ్ వాంట్ జస్టిస్ అని ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద ప్లకార్డులతో నినాదాలు చేయసాగారు)

ఈరోజు గిడ్డి ఈశ్వరి గారు మళ్లీ వనజాక్షి విషయాన్ని తెరమీదకి తీసుకువచ్చారు. వనజాక్షి విషయం డ్వాక్రా సంఘాలకి, అక్కడ ఉన్నటువంటి వనజాక్షి గారికి జరిగిన సంఘటన. దానిని వక్రీకరిస్తూ మహిళలకి ప్రభాకర్ అన్యాయం చేశాడు,

తహసిల్దారుని ఇబ్బంది పెట్టాడు అని చెప్పి నామీద బురద జల్లే కార్యక్రమం చేస్తున్నారు. ఇది పారదర్శకమైన ప్రభుత్వం కాబట్టి నామీద కూడా ఆరోజు కేసు నమోదు చెయ్యడం జరిగింది.

(అంతరాయం కొనసాగింపు)

**MR.SPEAKER:** Please, go back to your seats.

**శ్రీ చింతమనేని ప్రభాకర్:** ప్రభుత్వం ఎంక్వైరీ వేసింది. ఆ ఎంక్వైరీలో నిజానిజాలు బయటికి రావడం జరుగుతాయి. కానీ, అయినప్పటికీ కూడా చెప్పిన దాన్ని పదే పదే చెబుతూ ఒక అబద్ధాన్ని నిజం చెయ్యాలని చూడడం జగన్మోహన్‌రెడ్డిగారికి, వారి పార్టీ సభ్యులకి ఇదొక అలవాటుగా మారిపోయింది.

(మహిళా వ్యతిరేక ప్రభుత్వం నశించాలి అని ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద నినాదాలు చేయసాగారు)

ఈరోజు వాళ్లు చేస్తున్నటువంటి ఆరోపణలలో ఏమైనా చిత్తశుద్ధి కానీ, నిజాయితీ కానీ ఉంటే రమ్మనమనండి. నేను శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటాను. వనజాక్షి మీద నేను దాడి చేసినట్టుగా కనుక మీరు ఎక్కడైనా రుజువు చెయ్యగలిగితే, ఈనాడు సాక్షాత్తు వాళ్ల నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారి మీద 11దేశద్రోహం కేసులు ఉన్నాయి. 420కేసు, చీటింగ్ కేసు ఉంది.

(అధికార పక్షసభ్యులు బల్లలు చరచగా, ప్రతిపక్షసభ్యులు అంతరాయం కలిగించసాగారు)

ఈరోజు ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో అవినీతిపరుడైన చక్రవర్తి ఎవరైనా ఉన్నారంటే జగన్మోహన్‌రెడ్డి అని ఈనాడు దేశం అంతా కూడా కోడై కూస్తోంది. కానీ ఆయనకి సిగ్గు అనేది లేకుండా ఈనాడు ఉత్తినే ఒక వనజాక్షి గారిని ఏమి అనకపోయినా సరే దానిని నామీద ఆపాదించి నేనేదో వనజాక్షి గారిని ఇబ్బంది పెట్టినట్టు, వనజాక్షి గారిని నేనేదో చేసినట్టు, దానిని నామీద పెట్టాలని చూస్తున్నారు. కానీ జరిగినటువంటి యదార్థం వనజాక్షిగారు, అక్కడ ఉన్నటువంటి డ్వాక్రా సంఘాలు, పంపు దగ్గర ఆడపిల్లలు గొడవ వస్తే ముష్టియుద్ధం ఎట్లా పడతారో అలా పడినటువంటి సంఘటన ఉంది. అవన్నీ పక్కన పెట్టి, నామీద ఆపాదించడం ఎంతమటుకూ ధర్మమని చెప్పి ఈ సందర్భంగా నేను ప్రశ్నిస్తున్నాను.

(మహిళలపై అన్యాయాలు నశించాలి, మహిళలపై అరాచకాలు నశించాలి, స్పీకర్ వైఖరి నశించాలి, అని నినాదాలు చేయసాగారు)

ఈరోజు ఆ నాయకుడు అవినీతి సామ్రాజ్యానికి ఒక అధిపతి. ఈనాడు రూ.43వేల కోట్లు ఈయన దోపిడీ చేశారని చెప్పి సాక్ష్యాలు, ఆధారాలు కోర్టులో సాక్షిగా ఉన్నటువంటి వ్యక్తి, ఈనాడు ఈ రాష్ట్రానికి ఒక ప్రతిపక్షనాయకుడిగా ఉన్నాడంటే మేము శాసనసభ్యులు అయినందుకు సిగ్గు పడుతున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరచగా, వుయ్‌వాంట్ జస్టిస్ అంటూ ప్రతిపక్షసభ్యులు నినాదాలు చేయసాగారు)

ఈనాడు సభలో ఒక గౌరవం, మర్యాద, హుందాతనం లేకుండా ఒక శాసనసభ్యులుగా కాకుండా ఒక వీధి రౌడీల్లాగా వీళ్లు ప్రవర్తిస్తున్నారంటే వాళ్లకి మీ ద్వారా ఆ భగవంతుణ్ణి జ్ఞానం ప్రసాదించమని చెప్పి చేతులెత్తి వేడుకుంటున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఒక క్వశ్చన్ అవర్‌లో కూడా ఈశ్వరి గారు మాట్లాడుతున్నారు. సాక్షాత్తు ఒక గౌరవ ముఖ్యమంత్రి గారిని ఈ సభా నాయకుడిని పీక నరుకుతాను అని అంటే తప్పులేదు.

(మహిళలపై దౌర్జన్యాలు నశించాలి అని ప్రతిపక్షసభ్యులచే నినాదాలు)

అటువంటి మహిళ ఈరోజు వచ్చి అక్కడ ధర్నా చేస్తుందంటే ఈ రాష్ట్రం ఎటు పోతుందో కూడా... మీరే కాపాడాలి. మీరు చేసే అన్ని పనుల్ని ఈ ప్రజలు చూస్తున్నారు.

(వెల్‌లోనున్న వైఎస్సార్‌సీపీ సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

మీ దగ్గర దమ్ము, ధైర్యం, నీతి, నిజాయితీ ఉంటే మీ శాసనసభ్యులు నలుగురో, అయిదుగురో ఒక కమిటీగా నా నియోజకవర్గానికి రండి. దమ్ముంటే మీరేంటో, నేనేంటో రుజువు చేసుకుందాం అంతే తప్ప. గిడ్డి ఈశ్వరిగారికి నా గురించి ఓనమాలు తెలియదు కానీ..

(వెల్‌లోనున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు "వుయ్ వాంట్ జస్టిస్" అంటూ నినాదాలు చేయసాగారు)

**మిస్టర్ స్పీకర్‌:** దయచేసి కూర్చోండి.

**శ్రీ చింతమనేని ప్రభాకర్ః** మీనాయకుడు జగన్మోహన్‌రెడ్డికి పసిపిల్లవాడితో సహా వీడు ఒక అవినీతిపరుడు, వీడు ఒక దోపిడిదారుడు, వీడొక నల్ల సమాజానికి ఒక అధిపతి అని ఈ రాష్ట్రం, ఈ దేశం కోడైకూస్తోంది. ఈ రాష్ట్రం అవినీతిలో ముందుందని చెప్పి నిన్న మాటల్లో అంటున్నాడు. ఈ రాష్ట్రం అవినీతిలో ముందుందని చెప్పేది నువ్వు. నీ తండ్రిని అడ్డం పెట్టుకొని, నీ తండ్రి అధికారాన్ని ఉపయోగించుకొని ఈరాష్ట్రాన్ని ఏవిధంగా దోపిడి చేశావో ఆనాడు అవినీతిలో మొదటిస్థానంలో ఉందని చెప్పి ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

**10.10am**

(వెల్‌లోనున్న వైఎస్సార్‌సీపీ సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్ః** దయచేసి కూర్చోండి.

**శ్రీ చింతమనేని ప్రభాకర్ః** అధ్యక్షా, ఈనాడు అభివృద్ధిలో ముందున్న విషయాన్ని మరచిపోయి, అవినీతిలో ఈరాష్ట్రం ముందు ఉందని చెప్పి, నువ్వు లేనిపోని మాటలను, అభూతకల్పలను, ఈ శాసనసభను ఈరాష్ట్రప్రజానీకాన్ని పక్కదోవ పట్టించడానికి నువ్వు ప్రయత్నం చేస్తున్నావే తప్ప నీదగ్గర చిత్తశుద్ధి ఉంటే ఒక ప్రతిపక్షనాయకుడిగా నువ్వు ఉండి ఉంటే... సభా సంప్రదాయలకు అనుగుణంగా ఉండాల్సిన అవసరం ఉంది... ఒక్క నాయకుడు కూడా సరైన నాయకుడు లేడు, సరైన సలహాలు ఇచ్చే వారు లేరు. ఈరోజున ఆయన చేసే ప్రతీ పనిలోనూ తప్పుందనే విషయాన్ని ఆయన గ్రహించాలి. ఇప్పుడు కాదు, నువ్వు బ్రతికున్నంతకాలం నీపద్దతి మారకపోతే నీకు ఆ ప్రతిపక్ష పాత్ర కూడా నువ్వు రాబోయే రోజుల్లో పోషించలేవు. నువ్వు దానికి కూడా అనర్హుడవన్న విషయాన్ని ఈ ప్రజలు నీకు ఓట్లు ద్వారా బుద్ది చెబుతారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(వెల్‌లోనున్న వైఎస్సార్‌సీపీ సభ్యులుశ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి మరి కొంతమంది "వుయ్ వాంట్ జస్టిస్" అంటూ నినాదాలు కొనసాగింపు)

వీళ్లకు ధైర్యం ఉంటే వనజాక్షి గారిని రమ్మనండి... శాసనసభ కమిటీ వేయండి. నిజాలను నిర్ధారణ చేయండి. నేను తప్పు చేశాను. నేను వనజాక్షిగారిని కొట్టానని, తిట్టానని నువ్వు రుజువు చేయగలిగితే నేను శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటాను. నీకు మళ్లే ఆరోపణలు చేసేటువంటి వారు ఎవరైనా మీరు ఒప్పుకోగలరా? మీకు దమ్ము, ధైర్యం ఉందా అని ఈనాడు అడుగుతున్నాను. (ఆ సందర్భంలో అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు) ఈనాడు నేను ఒక మహిళ కోసం.. మహిళలు ఇబ్బంది పడుతుంటే నేను ఒక శాసనసభ్యుడిగా నేను కల్పించుకున్నానే తప్ప నాకు ఏ పాత్ర దాంట్లో లేదని చెప్పి కూడా మరొక్కసారి మీద్వారా ఈ సభ్యులందరికీ తెలియపరుస్తున్నాను.

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు శ్రీమతి విశ్వాసరాయి కళావతి (మైకు లేకుండా) అర్హత లేని వాళ్లకు గౌరవం అని అన్నారు)

ఈ రకమైనటువంటి సంప్రదాయం ఏదైతే ఆరోపణ వేశారో.. దానిని వినేటువంటి ఓర్పు, సహనం వీళ్లకు లేనందుకు, మరి ఈరకంగా వాళ్లు ప్రవర్తిస్తున్నందుకు మీకే వదిలిపెడుతున్నాను. వారిపైన ఏ రకమైన చర్యలను మీరు సిఫారసు చేస్తారో మీకు, శాసనసభ వ్యవహారాలమంత్రివర్యులు ఈవిషయాలను క్షుణ్ణంగా వ్యవహరించాల్సినవసరం ఉంది.

(వెల్‌లోనున్న ప్రతిపక్ష పార్టీ సభ్యులు "కౌరవసభలో దుశ్శాసనుడు" అని పెద్ద ఎత్తున నినాదాలు చేయసాగారు)

**మిస్టర్ స్పీకర్ :** ఓకే

**శ్రీ చింతమనేని ప్రభాకర్:** ఒక క్రమ శిక్షణ లేదు. ఒక పద్దతి లేదు.(బెల్)

(వెల్‌లోనున్న ప్రతిపక్ష పార్టీ సభ్యులు ***, **** " ప్రభుత్వం", " షేం, షేం" అంటూ నినాదాలు చేయసాగారు)
బాధ్యతారాహిత్యంతో శాసనసభలో వ్యవహరిస్తున్నారు తప్ప ఇక్కడ ఒక ప్రజాస్వామ్య పద్ధతిలో వారు నడువడం లేదని మీదృష్టికి తీసుకువస్తున్నాను.

**శ్రీ కొరముట్ల శ్రీనివాసులు (మైకు లేకుండా):** ఇది మహిళల సబ్జెక్టు సార్.. ఆయనతో మాట్లాడిస్తున్నారు. ఆయన మహిళా వ్యతిరేకి అని అన్నారు.

(వెల్‌లోనున్న ప్రతిపక్ష పార్టీ సభ్యులు "కౌరవసభలో దుశ్శాసనుడు" అని నినాదాలు కొనసాగింపు)
మరి వాళ్లమీద చర్య తీసుకోవాలని కోరుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

**మిస్టర్ స్పీకర్ :** దయచేసి కూర్చోండీ... ప్లీజ్ గో బ్యాక్ టు యువర్ సీట్స్.. దయచేసి కూర్చోండి.

(వెల్‌లోనున్న ప్రతిపక్ష పార్టీ సభ్యులు "కౌరవసభలో దుశ్శాసనుడు" అని పెద్ద ఎత్తున నినాదాలు చేయసాగారు)

*** Expunged as ordered by the Chair

కూర్చోరా మీరూ... కూర్చోండి..

MR. SPEAKER: The House is adjourned for 10Minutes

**(The House then adjourned at 10.12am for 10Minutes)**

**10.40 am**

**(The House Reasembled at 10-47 AM with Hon'ble Speaker in the chair)**

MR. SPEAKER: The remaining questions are deemed to have been answered.

6 **L.A.Q.No.3084 ( Starred)** (65)

Notice given by
Sri Tenali Sravan Kumar
Sri Bonda Uma Maheswara Rao,
Smt.Tangirala Sowmya, MLAs

Will the Chief Minister be pleased to state:

**QUESTION**

a. whether the Government is aware that large number of people are visiting Pavithra Sangamam at Ibrahimpatnam, Krishna District;
b. whether there is any proposal with the Government to develop said Pavithra Sangamam into a tourism spot; and
c. if so, the details thereof ?

**YOUTH ADVANCEMENT, TOURISM & CULTURE (T) DEPARTMENT**

**ANSWER**

a. Yes sir.
b. Yes sir.
c. (1) Government developed the following infrastructure at a total cost of Rs.53.90 Crore , during Krishna Pushkaram 2016 at Pavitra Sangamam.
   (i) R&B road at a cost of Rs.7.70 Crore
   (ii) PR levelling and CC road at a cost of Rs.6.75 Cr.
   (iii) Irrigation river front and ghat at a cost of Rs.39.45 Crore.
   (2) Greening of Pavitra Sanghamam area was done during National Womens Parliament event.
   (3) Amaravati Music and Dance Festival was started as an annual tourism and Cultural event to attract tourists every year.
   (4) Proposals are sent to Government of India for sanction of a cultural convention at a cost of Rs.320 Cr.under Tagore Cultural Complex Scheme of Ministry of Culture, Government of India , with a 50% subsidy normally limited to Rs.60 Cr.
   (5) Endowments department is organising 'Haarati' daily which is viewed by hundreds of visitors.

Question No. 3060 (Starred) (64)

Given Notice by:
Sri Mekapati Goutham Reddy
Sri Buggana Rajendranath
Sri Anil Kumar Poluboina
Sri Audimulapu Suresh

Will the Hon'ble Chief Minister be pleased to State:

Department: General Administration

| Question | Answer |
|---|---|
| a. Whether any National Organisation / Institute has made any study and published report with regard to the level of corruption in the State; and | No Government National Organization / Institute has made any specific study and published report with regard to the level of corruption in the State. |
| b. If so, the details thereof? | Does not arise. |

L.A.Q. No.3082 (Starred) (65)

Notice given by:
Sri B.K Partha Sarathi,
Sri G.Shanker,
Dr.Dola Sree Bala Veeranjaneya Swamy, MLAs

**Will the Minister for Water Resources Management be pleased to state:**

**QUESTIONS**

(a) Whether the Government is aware of shortage of water in various parts of the State especially in drought affected Districts, if so, the details thereof and the reasons therefor;

(b) The availability of water in the State in different water bodies at present and the quantity utilized out of it annually;

(c) Whether there is a big gap between the availability and utilisation of water, if so, the details thereof and the reasons therefor; and

(d) the concrete measures taken/ to be taken for augmenting, conserving and utilising the water in the State?

**WATER RESOURCES (WRG-GRC) DEPARTMENT**

**ANSWERS**

(a) Yes Sir, During this water year of 2016-17, Krishna basin received 40% less inflows, Tungabhadra basin received about 67% less inflows and Penna basin received about 60% less inflows. Due to less inflows, the ayacut under NSP, TBP HLC and TBP LLC suffered. The decrease in inflow is mainly due to less rainfall in these basins in A.P. as well as in other basin states. The state has received 27.9% less rainfall in the water year 2016-17.

(b) Statement showing the availability of water in the State in different major and medium water bodies at present and the quantity of water utilized during the water year 2016-17 is enclosed vide Annexure I & II.

(c) No Sir.

(d) Conserving and optimum utilization of the water is the main motto of the Government. By interlinking of rivers Godavari and Krishna, 55.62 TMC of surplus water from Godavari could be diverted to Krishna River on the upstreams of Prakasam Barrage and supplied to ayacut under Krishna Delta. The water thus saved is supplied to Rayalseema region from Srisailam reservoir. The Government has taken up Neeru Chettu programme on mission mode with the objective of mitigating drought, improve ground water levels and capture every rain drop without getting waste. A massive programme of digging Farm ponds under Panta Sanjeevani is being taken up with size of ponds as 5x5x2 mts, 8x8x2 mts, 10x10x2 mts which helped in recharge of ground water and water could be supplemented during water shortage and dry spells. Also, measures like using rain guns, adopting drip and sprinkler irrigation are implemented by the Government to save ayacut.

5

ANNEXURE – I for Question (b)

Present capacity of reservoirs as on 10.03.2017

| S.No | Common Reservoirs<br>Name of the Reservoir | Present utilisable stotage in TMC |
|---|---|---|
| 1 | Nagarjuna Sagar | 16.040 |
| 2 | Srisailam | 17.120 |

Reservoirs in A.P

| S.No | Name of the Reservoir | Present storage in TMC |
|---|---|---|
| 1 | Gotta barrage | 0.030 |
| 2 | Madduvalasa Project | 1.690 |
| 3 | Thotapalli Regulator / Barrage | 1.650 |
| 4 | Thatipudi Reservoir | 2.410 |
| 5 | Andra Reservoir | 0.290 |
| 6 | Peddagedda Reservoir | 0.440 |
| 7 | Vengalraya Sagaram | 0.850 |
| 8 | Vattigedda Reservoir | 0.150 |
| 9 | Tandava Reservoir | 1.350 |
| 10 | Varaha Reservoir | 0.310 |
| 11 | Pedderu Reservoir | 0.150 |
| 12 | Konam Reservoir | 0.320 |
| 13 | Raiwada Reservoir | 2.128 |
| 14 | Mehadrigadd Reservoir | 0.370 |
| 15 | NTR Reservoir | 0.080 |
| 16 | Sir Aurthur Cotton Barrage | 2.930 |
| 17 | Yeleru Reservoir | 6.140 |
| 18 | Surempalem Reservoir | 0.040 |
| 19 | Bhupatipalem Reservoir | 0.390 |
| 20 | Pampa Reservoir | 0.010 |
| 21 | Subbareddy Sagar | 0.070 |
| 22 | Jalleru Reservoir | 0.160 |
| 23 | Yerrakalva Reservoir | 1.730 |
| 24 | Tammileru Reservoir | 0.190 |
| 25 | Prakasam Barrage | 2.610 |

Contd.. 2.

6

| | | |
|---|---|---|
| 26 | Muniyeru Project | 0.040 |
| 27 | Gonelavagu | 0.460 |
| 28 | Pulichinthala Project | 0.300 |
| 29 | Gundlakamma Reservoir | 1.170 |
| 30 | Rama Thirtham | 0.550 |
| 31 | Mopadu Reservoir Project | 0.120 |
| 32 | Somasila | 16.610 |
| 33 | Kandaleru Reservoir | 7.030 |
| 34 | Gandipalem Reservoir Project | 0.010 |
| 35 | Kanigiri Reservoir | 1.300 |
| 36 | Sarvepalli Reservoir | 0.480 |
| 37 | Kalangi Reservoir | 0.010 |
| 38 | Araniar Reservoir | 0.430 |
| 39 | Krishnapuram Project | 0.090 |
| 40 | Kalyani Dam | 0.350 |
| 41 | Gandikota Reservoir | 2.890 |
| 42 | Chitravati Balancing Reservoir | 0.400 |
| 43 | Buggavanka Reservoir | 0.090 |
| 44 | Veligallu Reservoir | 1.940 |
| 45 | Annamayya (Cheyyeru) Reservoir | 0.660 |
| 46 | Penna Ahobilam Balancing Reservoir | 2.390 |
| 47 | Mid Pennar Reservoir | 0.170 |
| 48 | Yogi Vemana (Maddileru) Reservoir | 0.280 |
| 49 | Sunkesula Barrage | 0.130 |
| 50 | Alaganuru Balancing Reservoir | 1.830 |
| 51 | Velogodu Balancing Reservoir | 5.640 |
| 52 | Varadarajaswamy Gudi Project | 0.010 |
| 53 | Zurreru Reservoir | 0.190 |
| 54 | Owk Reservoir | 1.360 |
| 55 | Gajuladinne Project | 1.510 |

**ANNEXURE-II for Question (b)**

**Utilization of water in Reservoirs**

| S.No | Name of the Reservoir | Utilization of water in TMC |
|---|---|---|
| 1 | Nagarjunasagar Right canal | 53.100 |
| 2 | Nagarjunasagar Left canal | 5.410 |
| 3 | Handri Neeva Sujala Sravanthi | 37.330 |
| 4 | Pothireddypadu Head regulator | 67.430 |
| 5 | Krishna delta system | 122.000 |
| 6 | Thotapalli barrage | 4.062 |
| 7 | Vamsadhara Stage I & Stage II | 18.016 |
| 8 | Godavari delta system | 270.000 |

LAQ (Starred) No.2922 (66)

Given by:
Sri Y.Visweswara Reddy,
Sri G.Srikanth Reddy,
Sri P.Ravindranath Reddy, M.L.As.,

Will the Deputy Chief Minister (Home & DM) be pleased to state:

a) the number of drought hit mandals identified by the State Government till November,2016 in the State;

b) whether the Government has taken up any loss control measures in the identified drought hit mandals ;

c) whether any compensation has been paid to the ryots in the drought hit mandals till now; and

d) if so, the details thereof ?

REVENUE (DM.II) DEPARTMENT

ANSWER

a) 268 mandals in 7 districts have been declared as drought affected during Kharif-2016.

b) Yes sir. Government has taken up soil and moisture conservation works, dry spells mitigation by deploying rain guns, sprinklers and water carrying pipes, supply of seed under contingency plan etc., Further, Horticulture Department has taken up supplying of mulching sheet, vegetable seeds and encouraging green manure crops for moisture retention.

c) & d) No sir. Drought Memorandum has been submitted to Govt. of India, among others, requesting for an input subsidy of Rs. 1762.70 Crores for Agriculture Sector and Rs. 25.35 Crores for Horticulture Sector. The Inter Ministerial Central Team visited the drought affected districts. Sanction order from Govt. of India is awaited.

L.A.Q.No.3083 (STARRED) (67)

Given Notice by
Sri Bandaru Madhava Naidu, M.L.A.

Will the Minister for Environment, Forests, Science and Technology be pleased to State:

a. whether the Government has noticed that the irrigation canals and drains in Narsapuram Assembly Constituency are being polluted with chemical wastage;

b. whether the Government has noticed that the farmers are facing much problems by utilizing the water for irrigation and drinking purposes; and

c. if so, the action by the Governemnt to protect the interest of the farmers?

EVIRONMENT, FORESTS, SCIENCE & TECHNOLOGY (SEC.V) DEPARTMENT

ANSWER

a) No Sir.

b) No Sir.

c) Does not arise.

**L.A.Q.No.2960 (Starred)** (68)

**Notice given by:**

**Hon'ble Members:**
**Sri Buggana Rajendranadh Reddy,**
**Sri Koramutla Srinivasulu,**
**Sri Mekapati Goutham Reddy,**
**Sri Rjanna Dora Peedika**
**Smt. Gowru Charitha Reddy**

10

**Will the Chief Minister be pleased to state:**

a. Whether all the assurances/ promises made in AP Re-organisation Act have been implemented in total ; and

b. If not, the details thereof and the reasons therefor ?

**GENERAL ADMINISTRATION (SR) DEPARTMENT**
**ANSWER**

a) The assurances / promises made in A.P. Reorganisation Act are at various stages of implementation.

b) Detailed note enclosed.

**NOTE ON IMPLEMENTATION OF ASSURANCES / PROMISES IN A.P. REORGANISATION ACT, 2014**

11

(1) The Andhra Pradesh Reorganisation Act 2014 (Act 6 of 2014) was notified on the first of March, 2014. 2nd June 2014 was notified as the Appointed Day, the day on which the State of Andhra Pradesh was bifurcated into the State of Telangana and the residuary State of Andhra Pradesh.

(2) Provisions in the AP Reorganisation Act in the form of assurances / promises are as follows:

**I. Support to the Police Department:**

(a) Under Section 9(1),(2),(3),(4) of the A.P. Reorganization Act, 2014, the State has been assured of financial assistance by the Central Government for raising of additional police forces and setting up of state- of-the-art Greyhounds Training Centre, as well as new operational wings for Greyhounds.

(b) A detailed proposal was sent to Ministry of Home Affairs, New Delhi for sanction of Rs.1095.50 crores for replication of the existing Greyhounds infrastructure by Director General of Police, Andhra Pradesh. Later, a revised proposal was sent with an estimated cost of Rs.858.37 crores as per the MHA's observations. The matter is under active consideration by the Ministry of Home Affairs.

(c) Four I.R. Battalions have been sanctioned.

**II. Rectification of inconsistency in respect of Legislative Council Seats:**

Under Section 23 of Andhra Pradesh Reorganization Act, 2014, the inconsistency in the matter of allotment of number of seats in the Legislative Council has been removed by the order of Ministry of Home Affairs, dated 29.04.2015, read with Andhra Pradesh Reorganization (Amendment) Act, 2015, dated 30.03.2015. The total number of seats to the Andhra Pradesh Legislative Council has been increased to 58 from 50 and the seats in respect of Local Authorities Constituencies have been kept as 20.

**III. Increase of seats from 175 to 225 in the Legislative Assembly:**

Under Section-26 of the Act, the number of seats in Legislative Assembly has to be increased from 175 to 225. A Letter has been addressed to Ministry of Home Affairs, Govt. of India for enhancement of number of MLA seats from 175 to 225 and it is under its consideration and further action is being pursued with Govt. of India.

**IV. Grant to bridge the Resource Gap:**

(a) As per Section- 46(1) of the Act, *the award made by the Thirteenth Finance Commission to the existing State of Andhra Pradesh shall be apportioned between the successor States by the Central Government on the basis of population ratio and other parameters:*

*Provided that on the appointed day, the President shall make a reference to the Fourteenth Finance Commission to take into account the resources available to the successor States and make separate awards for each of the successor States.*

13 The Fourteenth Finance Commission defined the financial relationship between Centre and the States for the five year period ending 2019-20. The Commission did not make a distinction between Special and General Category States. Its approach was to fill the resource gap of each State to the extent possible through tax devolution. Accordingly, the Commission recommended an enhanced devolution of 42% of the Central Government's tax revenues to States. If devolution alone could not cover the assessed gap, for certain States, a revenue deficit grant was provided. Andhra Pradesh was one of the States determined to be a revenue deficit State, and the Commission recommended that the Centre would provide revenue deficit grant for the period of the Fourteenth Finance Commission. The amount of deficit for each year was mentioned in the report itself and a total of Rs.22,113 crores is to be paid to Andhra Pradesh as revenue deficit grant for the 5 year period.

(b) The Section 46 (2) of APR Act 2014 has ordained that the *"Notwithstanding anything in sub-section (1), the Central Government may, having regard to the resources available to the successor State of Andhra Pradesh, make appropriate grants and also ensure that adequate benefits and incentives in the form of special development package are given to the backward areas of that State"*

(c). State Government received an adhoc grant of Rs.3,980 Crores, though the Accountant-General of Andhra Pradesh certified that the revenue deficit for the period from June 02, 2014 to March 31, 2015, was Rs.16,079 crores. Action is being pursued with the Govt. of India for the release of remaining amount.

V. **Package for the Development of Backward Areas**

Section 46 (3): *"The Central Government shall, while considering the special development package for the successor State of Andhra Pradesh, provide adequate incentives, in particular for Rayalaseema and north coastal regions of that State".*

(a). Govt. of India has released Rs.1050 crores so far (Rs.50 crores for each 7 of these backward districts i.e.Rs.350 crores in 2014-15, 2015-16 and 2016-17).

(b). Government of India announced its commitment to continue this assistance. Another Rs.1050.00 crores is expected in the coming years.

VI. **Polavaram Project**

Section 90: *"The Polavaram Project is hereby declared to be a National Project".*

(a) The Govt. of India have notified the transfer of 7 Mandals located in Telangana State to Andhra Pradesh by bringing amendment to Section-3 of the Act to facilitate early completion of Polavaram Project.

(b) The Ministry of Water Resources (MOWR), Government of India (GOI) issued a notification vide F.No.15/4/2014 dated 28.05.2014, constituting the Governing Body (GB) to Polavaram Project Authority (PPA) and the Polavaram Project Authority and the same were published in the Gazette of India dated 28.05.2014.

(c) Ministry of Finance issued order vide F.No. 1(2)/PF-I/2014 (Pt) Dt. 30.09.2016 informing that:

- It will provide 100% of the remaining cost of the irrigation component of the project for the period starting from 01.04.2014, to the extent of the cost of the Irrigation component on that date.
- In view of the recommendations of the Vice Chairman, NITI Aayog that it will be appropriate for the State of Andhra Pradesh to execute this project (as it is an important project and the state Government is keen to complete it at the earliest), the Government of India agreed to the States request for the execution of the Project by the State Government on behalf of the Government of India.

(d) Govt. of India have approved the above package in the Union Cabinet resolution Dt: 15.03.2017.

**VII. Assurances in Schedule - XIII:**

> *Section-93: "the Central Government shall take all necessary measures as enumerated in Thirteenth Schedule for the progress and sustainable development of the successor States within a period of ten years from the appointed day."*

There are 12 assurances relating to Andhra Pradesh made in Schedule-XIII to the A.P. Reorganisation Act, 2014. The status of implementation is as follows:

| Sl. No. | ASSURANCE | STATUS |
|---|---|---|
| 1 | To establish institutions of National importance in the 12th and 13th Plan period | |
| 1 (a) | Indian Institute of Technology (IIT) | Started functioning at Tirupati. Rs.40 crores provided in the Union Budget 2016-17 Financial Year; An Amount of Rs.18 crores in 2015-16 & Rs.10 crores in 2016-17 (so far Rs.28 crores) are released. 566.61 Acs land is selected for establishment of IIT at Tirupati & compound wall work has started. |
| 1 (b) | National Institute of Technology (NIT) | Started functioning at Tadepalligudem. Rs.40 crores provided in the Union Budget 2016-17. 172.8 Acs. land is selected at Tadepalligudem in West Godavari District. Rs.7.10 crores is released & work started. |
| 1 (c) | Indian Institute of Management (IIM) | Started functioning at Visakhapatnam. Rs.30 crores provided in the Union Budget 2016-17. Rs.13 crores in 2015-16 & Rs.5 crores in 2016-17 is released. 241.5 Acs. land selected in Visakhapatnam District & work started with compound wall. |
| 1 (d) | Indian Institute of Scientific Education and Research (IISER) | Started functioning at Tirupati. Rs. 40 crores provided in the Union Budget 2016-17. Amount of Rs.23 crores in 2015-16 & Rs.6.50 crores in 2016-17 is released. 255.09 Acs. selected in Chittoor District and work started. |
| 1 (e) | Central University | Rs. 1 crore provided in 2016-17 Union Budget. 491.23 Acs. selelcted in Ananthapur District. Construction of compound wall started. |

| | | |
|---|---|---|
| 1 (f) | Petroleum University | Started functioning at Visakhapatnam. Rs. one crore provided in the Union Budget 2016-17. 150 Acs land selected by District Collector, Vizag and another 50 Acs. is requested by Govt. of India adjacent to 150 Acs and it is being allotted. Meanwhile Govt. of India proposed to start the functioning of Indian Institute of Petroleum & Energy with admission of students at the temporary campus provided by College of Engineering, Visakhapatnam. |
| 1 (g) | Agricultural University | Govt. of Andhra Pradesh sent a Project Report for establishment of Agricultural University with an estimated cost of Rs.1505.82 crores at Lam, Guntur Dist in an extent of 494 Acs. Hon'ble Union Minister for Agriculture and Hon'ble Chief Minister laid foundation stone in 11/2015 and started the construction. Construction of Administrative block is in progress. Govt. of India, so far released Rs. 122.50 crores. |
| 1 (h) | Indian Institute of Information Technology (IIIT) | Started functioning at Kurnool. Rs. 20 crores provided in the 2016-17 Union Budget. Rs.7.10 crores released. 151.51 Acs. land is selected in Kurnool District. Work started. |
| 2 | All India Institute of Medical Sciences (AIIMS) | Govt. of India sanctioned AIIMS and it is proposed to be located at Mangalagiri to balance regional inequalities in health care in India. An amount of Rs.1618 Crs sanctioned for establishment of AIIMS at Mangalagiri. Govt. of Andhra Pradesh handed over 185 Acs. land to Govt. of India for AIIMS at Mangalagiri and construction of its boundary wall is under progress. |

| | | |
|---|---|---|
| 3 | Tribal University | Rs. 1 crore provided in the Union Budget 2016-17. 526.24 Acs land selected in Vizianagaram District. Work started. |
| 4 | National Institute of Disaster Management (NIDM) | Govt. of India has approved the establishment of NIDM (Southern Campus) in Krishna District with a total cost of Rs. 70.87 crores.<br>Govt. of Andhra Pradesh sanctioned an amount of Rs.23.07 crores for land acquisition. |
| 5 | Major Port at Duggirajapatnam | The Govt. of India has requested Vizag Port Trust to undertake feasibility study for development of the Port. |
| 6 | Examination of feasibility of establishing an integrated steel plant in YSR Kadapa District | The Govt. of India has reconstituted the task force to consider the feasibility issue. |
| 7 | Examination of feasibility for establishment of a Green Field Crude Oil Refinery and Petrochemical Complex by IOC or HPCL | An MoU has been entered into by HPCL and GAIL during the partnership summit held on 27th & 28th January, 2017 with State Govt. of Andhra Pradesh to set up a Cracker Unit of 1.5 MMPPA at Kakinada SEZ. |
| 8 | Examining the feasibility of establishment of Vizag-Chennai industrial Corridor | A detailed Project Report (DPR) is being prepared with the assistance of Asian Development Bank and is at an advanced stage of progress |
| 9 | Examination of the feasibility of expanding the existing Visakhapatnam, Vijayawada and | For Vijayawada and Tirupati airports, new terminals have been constructed and runways are being expanded. In respect of Visakhapatnam, steps are being taken to set up new airport. |

| | | |
|---|---|---|
| | Tirupati Airports to International standards | |
| 10 | Examination of establishment of new Railway Zone | A letter has been addressed by the Hon'ble Chief Minister to the Hon'ble Minister for Railways requesting for formation of a new Railway Zone at Vizag. The Railway Board has constituted a Committee to examine the feasibility. This is being followed up regularly. |
| 11 | Establishing rapid rail and road connectivity from the new capital to Hyderabad and other important cities of Telangana | This is under examination of Govt. of India |
| 12 | Feasibility Metro Rail facility in Visakhapatnam and Vijayawada-Guntur-Tenali Urban Development Authority | Govt. of India has accorded in principle approval for Vijayawada Metro Rail Project. The Project estimated cost is Rs.6769 crores including land and R&R cost. Govt. of Andhra Pradesh has released Rs.300 crores for land acquisition. Necessary proposals have been submitted to Govt. of India for development of Visakhapatnam Metro under PPP mode. The estimated cost of the Project is Rs.13488 crores. |

**VIII. Fiscal Measures & Incentives for Industrial Development**

Section 94 (1): *"The Central government shall take appropriate fiscal measures, including offer of tax incentives, to the successor States, to promote industrialization and economic growth in both the States".*

The Government of India has sanctioned 15 per cent additional accelerated depreciation; and 15 per cent additional investment allowance for five years.

### IX. Financial Assistance to the New Capital City

౨౦

<u>Section 94 (3):</u> *"The Central Government shall provide special financial support for the creation of essential facilities in the new capital of Andhra Pradesh State, including, the Raj Bhawan, High Court, Government Secretariat, Legislative Assembly, Legislative Council, and such other essential infrastructure".*

Govt. of India indicated that Rs. 3500 crores will be provided. Govt. of India has released Rs. 500 crores in 2014-15 and Rs. 550 crores in 2015-16 for capital city. Govt. of India has also released another Rs.1,000 crores for drainage system in Guntur and Vijayawada. Govt. of India has also approved release of Rs.450 crores in 2016-17 and actual releases are yet to be made by Govt. of India. Government of India announced its commitment to release another Rs. 1000 crores in the coming year.

(3). The State Government is fully engaged with the Central Government and other Central Government Institutions to ensure all provisions of the A.P. Reorganisation Act, 2014 and assurances are implemented at an early date.

L.A.Q.No.3086 (STARRED) (69)

Given by
Sri Gonugguntla Suryanarayana, MLA

Will the Minister for Municipal Administration and Urban Development be pleased to State:

QUESTION

a) Whether there is any proposal to provide under ground drainage facility to Dharmavaram Town; and

b) If so, the time by which sanction will be accorded and the said drainage works will be completed?

MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT (UI) DEPARTMENT

ANSWER

a) Yes Sir.

b) The proposal is under active consideration in Government.

LAQ No.3042 (Starred Question) Notice given by (70)
Sri Kodali Sri Venkateswara Rao, MLA

Will the Chief Minister be pleased to state:

22

**QUESTION**

a) the steps taken by the Government on the agitation of local Ryots against surrendering their lands for the construction of Port & Industrial Corridor at Krishna District head quarters;

b) the details pertaining to the above project along with the requirement of land; and

c) whether the land required for the said Port and Industrial Corridor will be acquired under Land Acquisition Act, 2013 or under land pooling?

**MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT DEPARTMENT**

**ANSWER**

a) The lands required for construction of Port & Industrial Corridor are being acquired under Land Pooling Scheme (Implementation & Formulation) Rules, 2016 with the consent of ryots. Hence, there is no scope for any agitation of ryots

b) A notification was issued under Land Pooling Scheme for an extent of 33,177.78 Acres out of which 14,620.23 Acres is Patta Land, 9,117.20 Acres is Assigned Land and 9440.35 Acres is Government Land. Out of this an extent of Ac.5292.75 cts is for Port in which Ac.2360.52 cts Government Land and Ac.653.91 cts Assigned Lands. Only Ac.2278.32 cts is Patta Land.

c) The land required for construction of Port & Industrial Corridor will be mobilized under Land Pooling Scheme (Implementation & Formulation) Rules, 2016 with the consent of Land Owners.

MR.SPEAKER: All the papers included in the agenda are deemed to have been on the table of the House.

**PAPERS TO BE LAID ON THE TABLE:**

1. "A copy of the 16th Annual Report of Eastern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2015-16, as required under section 394 of the Companies Act, 2013."

2. "A Copy of the 41st Annual Report of Andhra Pradesh State Film Television and Theatre Development Corporation Limited for the year 2015-16 as required under section 394 of the Companies Act, 2013."

3. "A copy in each of Annual Reports of Andhra Pradesh State Minorities Finance Corporation Limited for the years 2010; 2011; 2012 and 2013 as required under Section 619 (A) (3) of the Companies Act, 1956 and Article 99 (A) & (B) of the Memorandum and Articles of Association of Andhra Pradesh State Minorities Finance Corporation Limited."

**MR SPEAKER:** Now, Government Resolutions to be moved.

**GOVRENMENT RESOLUTIONS:**

**SRI K. ATCHANNAIDU, (Minister for Labour & Employment): (on behalf of the Chief Minister.)** Sir, I beg to move.

1. “That the House resolves unanimously to request the Government of India, Ministry of Civil Aviation to change the name of Tirupathi Airport as SRI VENKATESHWARA AIRPORT, TIRUPATHI.”

2. “That the House resolves unanimously to request the Government of India, Ministry of Civil Aviation to change the name of Vijayawada Airport as NANDAMURI TARAKA RAMARAO AIRPORT, AMARAVATHI.”

**MR. SPEAKER:** Government Resolution moved.

Now, the question is:

1 “That the House resolves unanimously to request the Government of India, Ministry of Civil Aviation to change the name of Tirupathi Airport as SRI VENKATESHWARA AIRPORT, TIRUPATHI.”

2 “That the House resolves unanimously to request the Government of India, Ministry of Civil Aviation to change the name of Vijayawada Airport as NANDAMURI TARAKA RAMARAO AIRPORT, AMARAVATHI.”

(Pause)

**MR. SPEAKER:** Government Resolutions were adopted.

**MR. SPEAKER: Now, general discussion on Annual Financial Statement (Budget) for 2017-18. Buggana Ragendranath Reddy garu….**

**ఉ.** 10.50

(ప్రతిపక్ష సభ్యులనుంచి అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి.

(మా గొంతు నొక్కుతున్నారని శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి అన్నారు)

విలువైన సమయాన్ని మీరే అడ్డుకున్నారు. చర్చలో అడ్డు తగిలారు, ప్రశ్నోత్తరాలలో అలాగే చేశారు. జీరో అవర్‌లో కూడా అలాగే చేశారు.

(అంతరాయం)

శాసనసభ జరగకుండా అడ్డుకుంటున్నది మీరు. బ్రతిమలాడినా మీరు వినడంలేదు. మీ ఇష్టప్రకారం నడవాలంటే కష్టం. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిగారూ, మీరు మాట్లాడండి.

**SRI B.RAJENDRANATH REDDY (Dhone) :** Speaker Sir, I raise to participate in this debate on the budget of Andhra Pradesh for the year 2017-18. ఈరోజు అందరం ఇక్కడ, ఈ కొత్త తాత్కాలిక శాసనసభా భవనంలో సమావేశమై ఉన్నాం.

(తాత్కాలికం కాదు ట్రాన్సిట్ అసెంబ్లీ అని అధికారపక్ష సభ్యులు అన్నారు)

సరే, తాత్కాలికం కాదు ట్రాన్సిట్ అసెంబ్లీ అనుకుందాం. ఇక్కడ సమావేశమైన మీకు, ముఖ్యమంత్రిగారికి, మంత్రివర్యులకు, సభ్యులకు, ముఖ్యంగా ప్రతిపక్షనాయకుడికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. 1953 నుంచి ఎంతో మంది మహనీయులు అనగా ప్రకాశం పంతులుగారు, పుచ్చలపల్లి సుందరయ్యగారు, తరిమెల నాగిరెడ్డిగారు, గౌతు లచ్చన్న గారు, అయ్యదేవర కాళేశ్వరరావు, నీలం సంజీవరెడ్డిగారు, చంద్ర రాజేశ్వరరావుగారిలాంటి మహానుభావులందరూ కూడా ఈ సభ నడవడి గానీ, వ్యవహారాలను గానీ బాగా ప్రభావితం చేశారు. I am honoured to be a part of this House that consisted of such stalwarts and statesmen and at the same time, I profusely thank the Leader of Opposition Mr. Jaganmohan Reddy garu and the people of Dhone Constitutuency. ఉమ్మడి మద్రాసు నుంచి ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తర్వాత మద్రాసు నుంచి కర్నూలుకు, కర్నూలు నుంచి హైదరాబాదుకు, హైదరాబాదు నుంచి అమరావతికి 60 సంవత్సరాలలో మన ప్రయాణం జరిగింది. మన ఆంధ్ర రాష్ట్రప్రజల అన్వేషణ ఇక్కడితో ముగుస్తుందని నేను ఆశిస్తున్నాను. ఈ రోజు ఏది మాట్లాడినా కూడా మనం ప్రజాప్రతినిధులుగా ఉన్నాం కాబట్టి మనం ప్రజల తరపున మాట్లాడంతోబాటు వాస్తవాలు తెలియజేయడం జరుగుతుంది. ఈ సభలో మేం ప్రతిపక్షంగా ఉన్నాం కాబట్టి ఎన్నో ప్రశ్నలు ప్రభుత్వానికి వేయడం మా బాధ్యత, కర్తవ్యం. అదే విధంగా ప్రజాసేవలో ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి అది మాకు సంక్రమించిన బాధ్యత.

ముఖ్యంగా ఈరోజు నేను కొన్ని విషయాలు చెప్పక తప్పదు. జగన్మోహన్‌రెడ్డిగారు మా అందరికీ కూడా రాజకీయం అన్న తర్వాత కేవలం ఎన్నికలు మాత్రమే కాదు, పరిపాలనను కూడా అర్థం చేసుకోవాలనే ఉద్దేశంతో

సుపరిపాలన గురించి మా అందరికీ కూడా ప్రోత్సాహం అందించి అన్ని రకాల అనుకూలమైన వాతావరణం కల్పించి సరైన శిక్షణ కల్పించినందుకు, ఈరోజు ఎన్నో క్లిష్టమైన అంశాల మీద మాకు అవగాహన వచ్చింది. కాబట్టి వచ్చే రెవెన్యూతోబాటు కేపిటల్ ప్రైమరీ డెఫిసిట్ లాంటివి ఉంటాయి. Terms that are there in a normal Budget which are normally not understood by most of the common man ఇవన్నీ మేం అర్థం చేసుకోగలిగాం అంటే I profusely thank him. అదే సమయంలో ఇంత చిన్న వయసులో చాలా మంది సభ్యులం యువకులుగా ఉన్నాం కాబట్టి అందరం కాన్ఫిడెంట్‌గా ఈ రాష్ట్ర పరిపాలనా వ్యవహారాలలో పాల్గొనగలుగుతున్నాం. ఈ రోజు ఈ సభలో చర్చలో పాల్గొనడం ద్వారా ఈ రాష్ట్రంలోని యువతకు ప్రోత్సాహంగా మారుతుందని ఆశిస్తున్నాను. దీనితోబాటు ఈరోజు మనం గమనించినట్లయితే బడ్జెట్ కేటాయింపులలో 2014-15 కు సంబంధించి యాక్చువల్స్, 2016-17కు సంబంధించిన బడ్జెట్ అంచనాలు, సవరించిన అంచనాలు, 2017-18 బడ్జెట్ అంచనాలున్నాయి. ఈ రోజున కోర్ డ్యాష్‌బోర్డు గురించి మన రాష్ట్ర ప్రభుత్వం చాలా గొప్పగా, గర్వంగా, మాది రియల్ టైం గవర్నెన్స్ అని చెబుతున్నది. ఆ కోర్ డ్యాష్‌బోర్డు నుంచి తేదిః 20.2.2017న తీసుకున్న ఫిగర్స్ చూస్తే అప్పటివరకు ఖర్చు చేసిన మొత్తం రూ.1,06,187కోట్లు. ఇది ఒకవేళ పూర్తి చేయాలంటే అంటే రూ.1,35,688కోట్లకు చేరాలి. ఇది 2016-17 సంవత్సరానికి సంబంధించిన ప్రాజెక్టెడ్ బడ్జెట్ అంచనాలు మరియు సవరించిన అంచనాలు. అంటే దాదాపు రూ.26వేల కోట్లు ఈ నెల లోపు ఖర్చుపెట్టాలి. అంటే రూ.26వేల కోట్లు ఈ నెలాఖరులోపు ఏవిధంగా ఖర్చు చేయడం జరుగుతుందనేది ప్రశ్నగా ఉంది.

మన రాష్ట్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ తర్వాత రూ.100కోట్లు, రూ.150 కోట్లు ఉంటే 2016-17లో రూ.1,32,000కోట్లకు పెరిగింది. 2017-18కి ఆ మొత్తం రూ.1,57,000కోట్లకు చూపిస్తున్నారు. అంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కంటె వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో 18శాతం పెరుగుదల ఉంది. మంచిదే, సంతోషం. అదే విధంగా పన్నులు గానీ, రాబడి గానీ చూస్తే పన్నులు, పన్నేతర ఆదాయంతోబాటు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు కూడా చూసినట్లయితే దాదాపు మనకు పది శాతం పెరుగుదల కనిపిస్తున్నది. ఇక్కడ ఇంకొక ప్రశ్న ఏమిటంటే, గ్రాంట్-ఇన్-ఎయిడ్‌గా దాదాపు రూ.10వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తుందని చూపిస్తున్నారు. అందులో పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.7వేల కోట్లు ఉంది. ఇంతకు ముందు, అంటే ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రూ.2931కోట్లు ఇచ్చినట్లుగా తెలియజేశారు. అదే విధంగా రూ.1500కోట్లు అమరావతి రాజధాని నిర్మాణానికి, మరో రూ.2500కోట్లు ఇచ్చినట్లు తెలిపారు. రూ.3100కోట్లు పోస్ట్ రెవెన్యూ డెఫిసిట్ కింద బడ్జెట్ బ్రిడ్జింగ్‌కోసం కేంద్ర ప్రభుత్వంనుంచి గ్రాంట్-ఇన్-ఎయిడ్‌గా వస్తుందని చెబుతున్నారు. ఇప్పటికే దాదాపు రూ.3979కోట్లు 2014-15లోనే వచ్చిందని చెబుతున్నారు. ఇది గాక రూ.3500కోట్లు ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టు కింద చూపిస్తున్నారు. ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టులు ఏవైతే ఉన్నాయో అవి ఎక్కడ ఉన్నాయో, ఎందుకోసం ఉన్నాయో మాకు కనపడడంలేదు. If at all it is provided later we will be happy and thankful for that. కాకపోతే

ఇక్కడ సమస్య ఏమిటంటే, రూ.3100కోట్లు రెవెన్యూ డెఫిసిట్ బ్రిడ్జింగ్ కోసం ఇచ్చారో దానిని ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్‌గా అంచనా వేస్తున్నారు. రెండు కలిపినట్లయితే దాదాపు రూ.6600కోట్లు వస్తుంది. ఈ రూ.6600కోట్లు మనం లెక్క వేసినట్లయితే ఇప్పటికే ఫిస్కల్ డెఫిసిట్ రూ.23వేల కోట్లుగా ఉంది. రూ.6600కోట్లను రూ.23వేల కోట్లకు కలిపితే సుమారు రూ.30వేల కోట్లు అవుతుంది. ఫిస్కల్ డెఫిసిట్ రూ.30వేల కోట్లు దాటుతుంది కాబట్టి రాష్ట్ర అప్పులు రూ.2,16,000కోట్ల నుంచి రూ.2,22,000కోట్లకు చేరుతుంది. ఇది చాలా అసాధారణ పెరుగుదల.

అదే విధంగా నీటిపారుదల శాఖ కేటాయింపులు చూస్తే ఎక్కువ శాతం అనగా రూ.3500కోట్లు ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టులు, అదే విధంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.7000కోట్లు వస్తుందని బేస్ చేసుకొన్నారు. మిగిలిన అన్ని శాఖలు అనగా రెవెన్యూ, గృహనిర్మాణ శాఖలు చూసినా కూడా బడ్జెట్ అంచనాలలో పది శాతం పెరుగుదల కనిపిస్తుంది. నేను వాటి పూర్తి వివరాలలోకి వెళితే రెవెన్యూవైపు ఖర్చు పెరిగింది తప్ప కేపిటల్‌వైపు అంత ఖర్చు కనపడడంలేదు.

ఉదాహరణకు వ్యవసాయరంగం చూసినట్లయితే రాష్ట్రంలోని జనాభాలో 62శాతం వ్యవసాయరంగంపై ఆధారపడుతున్నారు. ఆ శాఖకు గత సంవత్సరం అంచనాల కంటె కేవలం రూ.600కోట్లు మాత్రమే పెంచారు. అంటే లక్షా 56వేల కోట్ల బడ్జెట్‌లో కేవలం రూ.600కోట్లు మాత్రమే వ్యవసాయరంగానికి పెంచారు. ఆ రూ.600కోట్లు కూడా రెవెన్యూ వైపు ఖర్చుకే ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన తర్వాత 2014-15 సంవత్సరం బడ్జెట్ చూస్తే మనకు ప్రధానంగా రెండు ప్రశ్నలు వస్తాయి. 2014-15లో కాగ్ రిపోర్టును మనం చూసినట్లయితే ఫిస్కల్ డెఫిసిట్, జిఎస్‌డిపిలో 6.1శాతం రికార్డు అయింది. మనకు గవర్నర్‌తోబాటు భారత రాష్ట్రపతి ఆమోదించిన ఎఫ్ఆర్‌బిఎం చట్టం ప్రకారం ఫిస్కల్ డెఫిసిట్ లోటు మూడు శాతానికి మించడానికి వీలులేదు. కానీ 2014-15 బడ్జెట్ చూస్తే ఫిస్కల్ డెఫిసిట్ లోటు రూ.6.1 శాతం ఉంది, అంటే 3.1 శాతం ఎక్కువగా ఉంది. కాబట్టి దానికి సంబంధించి చట్ట ఉల్లంఘన జరుగుతుందనేదే మా అభ్యంతరం.

**11.00 am**

2014-15లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లానును గమనించినట్లైతే, ఇది కూడా కాగ్ రిపోర్టులో మెన్షన్ అయింది. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాను యాక్టు ప్రకారం ఎస్సీలకు రూ.4779 కోట్లు, అంటే 17.1 శాతం కేటాయింపు చేయవలసిన అవసరముంది. కానీ రూ.4280 కోట్లు, అంటే 16 శాతం కేటాయించారు. అంటే 1.1 శాతం తక్కువ కేటాయించారు. అంతటితో అయిపోలేదు. వాస్తవంగా ఖర్చు పెట్టింది మాత్రం రూ.1504 కోట్లు మాత్రమే. అంటే కేటాయింపులో కేవలం 31 శాతం మాత్రమే ఖర్చు పెట్టారు. ఇది కచ్చితంగా violation of Act. ఎస్టీలకు సంబంధించి రూ.1886 కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉంటే, రూ.1394 కోట్లు మాత్రమే కేటాయించారు. దాంట్లో రూ.1126 కోట్లు ఖర్చు పెట్టారు,

అంటే 60 శాతం మాత్రమే ఖర్చు పెట్టారు. ఈ రెండూ they are clear cut violations of the Act. ఈరోజు మనం ఒక చట్టం చేసుకున్న తరువాత, ఎఫ్ఆర్‌బిఎం చట్టం, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం... ఈ చట్టాల్లో ఉల్లంఘన జరిగిన తరువాత శాసనసభ ఆమోదం తీసుకున్నారా? లేక retrospective effect తో చేసేందుకు ratification కొరకు లెజిస్లేచర్‌కు పంపించారా అనేది చూడాల్సిన అవసరముంది. కాగ్ రిపోర్టు చదివినట్లైతే State Government could not achieve the fiscal reforms targets during the year after eight years of consecutive revenue surplus. అంటే 2014-15 కంటే ముందర 8 సంవత్సరాలు consecutive revenue surplus ఉన్న తరువాత మొట్ట మొదటి సారిగా revenue deficit వచ్చింది. కానీ ఆ fiscal deficit Rs.31,717 crores ఏదైతే ఉందో అది 6.1 శాతం చేరుకుంది. ఇది కచ్చితంగా violation of the Act అని తెలియపరుస్తున్నాను. దీనికి సహజంగా ప్రభుత్వం చెప్పే సమాధానం స్టాండర్డ్‌గా లోటు బడ్జెట్ అని చెబుతారు. ఈ లోటు బడ్జెట్ స్టోరీ కూడా మనం ఒకసారి గమనించాలి. తేదీః 02.06.2014 నుంచి 31.03.2015 వరకు రెవెన్యూ చూసినట్లైతే ఆంధ్ర, తెలంగాణ రెండు భాగాలు కలిపినట్లైతే రూ.1,16,737 కోట్ల రెవెన్యూ ఉంది. దానికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాగం రూ.65,695 కోట్లు, తెలంగాణ రాష్ట్ర భాగం రూ.51,042 కోట్లు అంటే ఒకవేళ రేషియోలో చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు మొత్తం రెవెన్యూలో 56 శాతం రెవెన్యూ వచ్చింది. 44 శాతం రెవెన్యూ తెలంగాణకు వెళ్లింది. మొట్ట మొదటి నుంచి మన ప్రభుత్వం 58 శాతం మా జనాభా ఉంది, 42 శాతం తెలంగాణ జనాభా ఉంది కాబట్టి ఈ జనాభా ప్రకారం లెక్కేసినట్లైతే రేపొద్దున రాష్ట్ర విభజన జరిగిన తరువాత విపరీతమైన లోటు పడబోతుంది అనేది వాదన. కాకపోతే ఇక్కడ ఉన్న ఫ్యాక్ట్స్ చూసినట్లైతే మనకు 58 శాతానికి గాను 56 శాతం రెవెన్యూ వచ్చింది. 42 శాతానికి గాను తెలంగాణకు 44 శాతం అంటే 2 శాతం వాళ్లకు ఎక్కువ ఆదాయం వెళ్లింది. అది కూడా రూ.2012 కోట్లు ఏదైతే ఉందో that was made good. ఆల్‌రెడీ మనకు కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రీఆర్గనైజేషన్ యాక్టులోభాగంగా, ఆ హామీలో భాగంగా వాళ్లు రూ.2012 కోట్లు మాత్రమే కాకుండా, ఇంకా కొంచెం ఎక్కువగానే ఆల్‌రెడీ ఇవ్వడం జరిగింది.

అధ్యక్షా, అప్పు అనేది అవసరమే, కానీ మనకు అప్పు ఒక భయం కూడా క్రియేట్ చేస్తుంది. 2014-15కు గాను రాష్ట్రం అప్పు దాదాపుగా రూ.97,123 కోట్లు ఉంది. 2015-16 కు రూ.1,73,853 కోట్లకు చేరింది. 2016-17కు వచ్చే సరికి రూ.1,92,883 కోట్లకు అప్పు చేరింది. 2017-18 కి సంబంధించి చూసినట్లైతే రూ.2,16,026 కోట్లకు చేరింది. అంటే ఆంధ్ర రాష్ట్ర అవతరణ జరిగి 60 సంవత్సరాలు అయిన తరువాత క్యుములేటివ్ అప్పు అంతా కలిసి రూ.97,000 కోట్లయితే ఈ 3 సంవత్సరాలలో రూ.97,000 కోట్ల నుంచి రూ.2,16,000 కోట్లకు చేరుకుంది. అంటే రూ.1,20,000 కోట్ల అప్పు ఈ 3 సంవత్సరాల్లోనే రాష్ట్రంలో పెరిగింది. అప్పు చేయకుంటే అభివృద్ధి ఎట్లా అని ఎవరైనా అడగొచ్చు. కాకపోతే అప్పు చేసినప్పుడు ఎంత శాతం చేస్తున్నాము, దేనికోసం చేస్తున్నాము, దేనికోసం ఖర్చు పెట్టబోతున్నాము అనేది ముఖ్యం. ఎందుకంటే సహజంగా అభివృద్ధి, అప్పు అనేది మన రాష్ట్ర ప్రజలకు.... రాష్ట్ర అప్పు అంటే మాకు సంబంధం లేదని ప్రజలు అనుకుంటారు. కానీ ఈరోజు మనం అర్థం చేసుకోవలసింది మన 175 మంది ఎంఎల్ఏలే కాకుండా రాష్ట్ర ప్రజానీకం 5 కోట్ల మందికి కూడా, అప్పు పెరిగే కొద్దీ ప్రపోర్షన్‌గా per head అప్పు పెరుగుతుంది.

ఈ సందర్భంలో నేను ప్రపంచ రాజకీయాల్లో very popular and famous Reformist, ఫార్మర్ మెక్సికన్ ప్రెసిడెంట్ Carlos Salinas చెప్పిన మాట చెబుతాను. He was a graduate from Harvard University. He was the President of Mexico. 1988 నుంచి 1994 వరకు ఈయన మెక్సికో ప్రెసిడెంట్‌గా చేశారు. చాలా ఎకనమిక్ రిఫార్మ్స్ తీసుకుని వచ్చారు. ఒకరోజు ఆయన I.M.F. కు సంబంధించిన కాన్ఫరెన్సులో పాల్గొన్నప్పుడు ఆయన మాట్లాడుతూ సార్, "మేమంతా థర్డ్ వరల్డ్ కంట్రీస్... వెనుకబడిన దేశాలకు చెందిన వాళ్లం. మా వెనుకబడిన దేశాల మంతా IMFను గానీ, వరల్డ్ బ్యాంకును గానీ మేమందరం ఒకటి కోరుతున్నాం. మాకు ఒకే ఒక సహాయం చేయండి. మేము వచ్చి మిమ్మల్ని అడుక్కున్నా కూడా మాకు అప్పివ్వొద్దు చాలు అంతే" అన్నారు. అంటే మీరు మాకు అప్పివ్వొద్దు, మాకు అప్పు పెరగడమొద్దు, మేము దానిని దిద్దలేక ఇబ్బంది పడేది వద్దు అని చెప్పారు. ఇది చాలా ఫేమస్ కోట్. ఈరోజుకి కూడా ఎక్కడైనా ప్రపంచ వ్యాప్తంగా దేశాల్లో అప్పుకు సంబంధించిన విషయమొస్తే... అధ్యక్షా, ఒకటి గమనించండి. గ్రీస్ దేశాన్ని చూస్తే అప్పుతో పోయింది. స్పెయిన్ అప్పుతో పోయింది. పోర్చుగల్ కేవలం అప్పుతో పోయింది. యూరప్ దేశాలన్నీ చూసినట్లైతే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంటు పేరు మీద ఏదైతే అప్పు చేసి ఉన్నారో ఆ అప్పు తీర్చలేక, డిఫంక్ట్ అయిపోయి, ఇన్‌సాల్వెన్సీ స్టేజ్‌కు చేరి, ఇన్‌సాల్వెన్సీకి ఎప్పుడైతే వెళ్లారో European Union Bailout చేసేందుకు చేతకాక బయటపడే పరిస్థితి ఏర్పడిందని సవినయంగా గుర్తు చేస్తున్నాను. మనకి పాత రికార్డు కూడా ఉంది. పాత రికార్డును ఒకసారి చూసినట్లైతే debt to GSDP rate ఒకసారి తీసుకుందాం. ఆంధ్ర రాష్ట్రానికి 1991 లో 21 శాతం అప్పు ఉంది. అంటే జిఎస్‌డిపికి రేషియో చూస్తే 21 శాతం ఉంది. 2004 కు చూస్తే 32.4 శాతం, 2014కు చూస్తే 22 శాతానికి తగ్గింది. అంటే 1991లో 21 శాతం ఉన్నది 2004కు వచ్చే సరికి 32 శాతానికి వెళ్లిపోయింది. 2004 నుంచి 2014 కు వచ్చేసరికి 22 శాతానికి పడిపోయింది. ఆంధ్ర రాష్ట్రంలో రెవెన్యూ సర్‌ప్లస్ ఉందా, రెవెన్యూ డెఫిసిట్ ఉందా అనేది ఒకసారి చూస్తే 1994 నుంచి 2004 సంవత్సరాల్లో ఇంతకు ముందు తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనలో, ఆ పది సంవత్సరాలు లెక్కేసినట్లైతే ఎప్పుడూ సుభిక్షంగా ఉండే ఆంధ్ర రాష్ట్రం 2004కు వచ్చేసరికి రూ.21,994 కోట్లు రెవెన్యూ డెఫిసిట్‌లో పడిపోయాం. తరువాత 2004 నుంచి 2014కు చూసినట్లైతే రూ.11,568 కోట్లు రెవెన్యూ సర్‌ప్లస్ వచ్చింది. ఆ ప్రాంతంలో ఇండస్ట్రియల్ గ్రోత్ 1984 నుంచి 1994కు చూసినట్లైతే 8.2 శాతం పెరుగుదల ఉంది. 1994 నుంచి 2004 కు చూస్తే 6.5 శాతం ఉంది. అంటే 1984 నుంచి 1994 మధ్యలో ఉన్న 8.2 శాతం పెరుగుదల కూడా 1994 నుంచి 2004 మధ్య రీచ్ కాలేదు. 2004 నుంచి 2009 ఆ 5 సంవత్సరాల్లో చూసినట్లైతే 10.9 శాతం అంటే ఇంచుమించుగా 11 శాతానికి చేరుకున్నాం. 2004 నుంచి 2014 మధ్య చూసినట్లైతే 7.9 శాతం అంటే ఇంచుమించుగా 8 శాతానికి చేరుకున్నాం. Asset Liability ratio, అంటే ఆస్తి ఎంతుంది, అప్పు ఎంతుంది రేషియో చూసినట్లైతే 1994కు వచ్చేసరికి మనకు ప్రతీ వంద రూపాయల అప్పుకు రూ.101 రూపాయల ఆస్తి కూడా మన దగ్గర ఉంది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి 1994 లో వచ్చాక, 2004కు వచ్చేసరికి ప్రతీ వంద రూపాయల అప్పుకు కేవలం రూ.45 రూపాయలు మాత్రమే ఆస్తి ఉంది. తరువాత 2004 నుంచి 2014 తరువాత ప్రతీ వంద రూపాయల అప్పుకు 103 రూపాయల ఆస్తి వచ్చింది.

(ఈ సందర్భంలో వైకాపా సభ్యులు బల్లలు చరిచారు)

అంటే అప్పు, ఆస్తి ఏ విధంగా పెరిగింది, తగ్గిందనేది ఇక్కడ క్లియర్‌గా కనబడుతున్నది. Plan Expenditure విషయానికొచ్చినట్లైతే 1994 నుంచి 2004కు వచ్చేసరికి పది సంవత్సరాల total cumulative plan expenditure చూసినట్లైతే రూ.67,111 కోట్లు. అదేవిధంగా 2004 నుంచి 2014 మధ్య చూసినట్లైతే ఒకటేసారి రూ.67,000 కోట్ల నుంచి రూ.3,26,866 కోట్లకు చేరుకుంది. Of course take into consideration inflation and other issues also. ఓవరాల్‌గా ర్యాంకింగ్స్ కూడా చూద్దాం. ఎందుకంటే అప్పట్లో ఆ పర్టిక్యులర్ డికేడ్‌లో 2005 నుంచి చూసినట్లైతే 7 వ స్థానం నుంచి 3వ స్థానానికి వచ్చేశాం.

***11.10 am***

ఇవి గమనించినట్లయితే ఒకటి క్లియర్‌గా అర్థమవుతుంది. అప్పు అనేది చాలా జాగ్రత్తగా డీల్ చేయాల్సిన విషయం. అనవసరంగా దుబారా ఖర్చుల కొరకు అప్పుచేస్తే, రేప్పొద్దున ఇబ్బందిపడేది మనము కాదు రాష్ట్ర ప్రజలు. ఎందుకంటే అప్పు అనేది రాష్ట్ర ప్రజానీకం తల మీద మోపేదని, మనం చాలా జాగ్రత్తగా చూడాల్సిన విషయం.

ఎందుకంటే అప్పు విషయానికొస్తే, విద్యుత్ శాఖ ఉంది. విద్యుత్‌శాఖ is a typical case. అప్పు అనేది ఏ విధంగా తీసుకుపోతుందనేది. ఈ రోజు మనం గమనించినట్లయితే, రెండు డిస్కామ్‌లు ఉన్నాయి. ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ మరియు సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ. ఈ రెండు కంపెనీలు 2014-15 సంవత్సరంలో అమ్మిన పవర్‌ని చూస్తే 40,515 మిలియన్ యూనిట్లను అమ్మారు. మరి ఆ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ రూ.3124 కోట్లు ఇచ్చింది. అయినా ఇపిసిపిడిసిఎల్, ఏపీఎస్‌పిడిసిఎల్ రెండు డిస్కామ్‌లను కలిపినట్లయితే రూ.2400 కోట్ల అప్పు 2014-15కు రికార్డు అయ్యింది. 2015-16కు లెక్కేసినట్లయితే ఇదే రెండు కంపెనీలు 43,678 మిలియన్ యూనిట్లను అమ్మడం జరిగింది. ఆ రోజు కూడా ఆ సంవత్సరానికి సబ్సిడీ పరంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.3185 కోట్లను సబ్సిడీగా ఇచ్చింది. ఆ విధంగా ఇచ్చిన తర్వాత కూడా రూ.3900 కోట్లు నష్టం వచ్చింది. 2016-17 రివైజ్డ్ ఎస్టిమేట్స్‌ని చూసినట్లయితే, 45845 మిలియన్ యూనిట్లను అమ్మకాలు జరుగుతాయని తెలియపరుస్తున్నాయి. సేల్స్ పరంగా గ్రోత్ అనేది 2014-15, 2015-16 వరకు చూసినట్లయితే 7.8 శాతం ఉంది. 2015-16, 2016-17 వరకు సేల్స్ పరంగా గ్రోత్ చూస్తే 4.96 శాతం ఉంది. మనం ఒకవేళ వచ్చే సంవత్సరం 2016-17, 2017-18 వరకు అబ్-నార్మల్ గ్రోత్ 10 శాతమని ఒకవేళ వేసుకున్నా కూడా, మనం ఎంత అమ్మగలుగుతాము? 50 వేల మిలియన్ యూనిట్లను మాత్రమే అమ్మగలుగుతాము. ఈరోజు మనకు ఏపీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ మనకు ఇచ్చిన ఏఆర్‌ఆర్ ప్రకారం ఈ రెండు డిస్కమ్‌లు మొత్తం 67 వేల మిలియన్ యూనిట్లను అమ్మబోతున్నామని తెలుపుతున్నాయి. అంటే మనము అమ్మాలనుకునే దానికి, మనకు ఉన్న ఇన్‌స్టాల్డ్ కెపాసిటీకి, మనము యాక్చువల్‌గా అమ్ముకునే దానికి దాదాపు 17 వేల మిలియన్ యూనిట్లు తేడా వస్తుంది. ఒకవేళ 50 వేల యూనిట్లు ఏదైతే అబ్-నార్మల్ గ్రోత్ తర్వాత చూసుకున్నా దానికి టి అండ్ డి లాసెస్‌ను కూడా

కలపండి. ఒక అయిదు పర్సెంటు టి అండ్ డి లాసెస్‌ని కలిపినా కూడా 55 వేల మిలియన్ యూనిట్లు వస్తుంది. అట్లా లెక్కేసినా కూడా 12 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ ఏదైతే ఉందో, దానిని అమ్మలేకపోతూ ఆగాల్సి వస్తుంది. మరి ఈ ఆగాల్సిన విద్యుత్తును మనం ఏమి చేయాలి? బ్యాక్‌డౌన్ చేయాల్నా? ప్రొడక్షన్ స్టాప్ చేయాల్నా? ఎందుకంటే ఈరోజు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కూడా పవర్ సప్లై ఉంది, ఏ ఒక్క రాష్ట్రంలో కూడా పవర్ డెఫిసిట్ అనేది ఎక్కడా లేదు. మరి ఈ పరిస్థితుల్లో ఇది కూడా ఒక స్టాండర్డ్ అప్పు. ఎక్కడైనా గానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒక్కటే పవర్‌లో సర్‌ప్లస్ ఉందనేది, 29 రాష్ట్రాలు పవర్ పరంగా సర్‌ప్లస్‌లో ఉన్నాయి, అది కూడా చెబుతాను. ఎందుకంటే, చాలా మందికి తెలియక ఈ రాష్ట్రంలో మాత్రమే పవర్ సర్‌ప్లస్ ఉందని అనుకుంటున్నారు. ఈరోజు మనము తెలంగాణ రాష్ట్రానికి అమ్మేదామన్నా కొనే పరిస్థితుల్లో వాళ్లు లేరు.

ఈరోజు మిలియన్స్ టన్స్ ఆఫ్ కోల్ ఇండియా దగ్గర కాలరీస్‌లో ఉండిపోయింది. ఎవరూ లిఫ్ట్ చేయడం లేదు. ఎందుకు లిఫ్ట్ చేయడం లేదంటే, ఎవరికీ అవసరం లేకుండా పోయింది. డిమాండ్ సప్లై రేషియే మారిపోయింది. ఈరోజు డిమాండ్ అనేది సప్లై కంటే చాలా తక్కువ ఉంది. ఈరోజు ఈ 12 వేల మిలియన్ యూనిట్లు ఏదైతే మనము ఒక వేళ బ్యాక్‌డౌన్ చేయాల్సి వస్తుందో, బ్యాక్‌డౌన్ కాస్ట్ ఎవరు భరిస్తారు? ఇంచుమించు 12 వేల మిలియన్ యూనిట్లను మనం లెక్కేస్తే అయిదు రూపాయలు చొప్పున లెక్కించినా కూడా ఇంచుమించు ఆరు వేల కోట్లు అయిపోతుంది. సరే, ఆరు వేల కోట్లను మనం కట్టాలని నేను అనను. కాకపోతే that is the cost involved అన్నమాట. ఈరోజు మనము ఆ కాస్ట్ బ్యాక్‌డౌన్ చేసినప్పుడు ఏమవుతుందంటే, ఉత్పత్తి ఎప్పుడైతే ఆగిపోతుందో ఫిక్స్‌డ్ ఛార్జెస్ పెరుగుతాయి. ఫిక్స్‌డ్ ఛార్జెస్ పెరిగినప్పుడు, ఎవరి మీద పెరుగుతాయి? ఫిక్స్‌డ్ ఛార్జెస్ ఆటోమేటిక్‌గా వినియోగదారుడి మీద పెరుగుతాయి. ఇదేకాకుండా రేప్పొద్దున జనరేటింగ్ కంపెనీలన్నింటికీ కూడా బ్యాంకుల్లో వాళ్లు తీసుకున్న అప్పులు మరియు ఆస్తుల మీద కూడా ఈ కాస్ట్ ఎఫెక్ట్ అనేది ఆటోమేటిక్‌గా పడుతుంది. అందుకని మనం ఎప్పుడూ కూడా ఎంతైతే డిమాండు ఉందో, అంతే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను క్రియేట్ చేసుకోవాలి. ఎంతైతే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అవసరమవుతుందో అంతమేరకే పెట్టుబడి పెట్టాలి. ఎంతైతే పెట్టుబడి పెట్టాలో అంత మేరకే అప్పు చేయాలి. కానీ అబ్-నార్మల్‌గా మనం చేసుకుంటూపోతే ఏ రోజుకైనా ఇబ్బందవుతుంది. దీనికి ప్రపంచంలో ఉన్న అన్ని యురోపియన్ కంట్రీస్‌ని మనం నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

సెంట్రల్ గవర్నమెంటు గైడ్‌లైన్స్ ప్రకారం మనకు రెన్యూవబుల్ ఎనర్జీ అనేది చాలా ఇంపార్టెంటు. ఫేజ్డ్ మ్యానర్‌లో చేసుకుంటూ పోవాలి. రెన్యూవబుల్ ఎనర్జీ మనకు 8 శాతం దాటి అవసరం లేదు. మినిమమ్ 8 శాతం చేయండంటే మనము గొప్పగా చాలా ప్రోగ్రెసివ్ స్టేట్ అని 18 శాతం చూపిస్తున్నాము. చేస్తాం బాగానే ఉంది సంతోషమే. 18 శాతం పెరిగినప్పుడు ఆటోమేటిక్‌గా ఆ ఎక్స్‌ట్రా కాస్ట్‌ని ఎవరు భరిస్తారు? ఆటోమేటిక్‌గా అది వినియోగదారుడి మీదకే వస్తుంది. దాని తర్వాత పెనాల్టీస్ పరంగా కూడా, ఎప్పుడైతే ప్రొడక్షన్ అండ్ సేల్స్‌లో డిఫరెన్సెస్

వస్తాయో, ఆటోమ్యాటిక్‌గా పెనాల్టీస్ కూడా దానికి అప్లై అవుతాయి. ఈరోజు మనము ఇష్టం వచ్చినట్లు రకరకాల అగ్రిమెంట్లను, విండ్, సోలార్, మంచి చెడ్డ చేసుకుంటున్నాము. సాధారణంగా, ఎవరైనా సామాన్య మానవుడు ఎప్పుడైనా, విద్యుత్ అనేది కొన్ని ఏళ్ల పాటు కొరత అనేది ఉంది. కాబట్టి విద్యుత్ అంటే అందరికీ అవసరమే, ట్రాన్స్‌పోర్టు అంటే అందరికీ అవసరమే. ఏవైతే మౌలిక వసతులు ఉన్నాయో, ఇవన్నీ కావాలని కోరుకుంటారు. కాబట్టి ఎక్కువ విద్యుత్ ఉంటే మంచిదని అనుకుంటారు కానీ, ఎక్కువ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేసకున్న తర్వాత ఇన్ని ఇబ్బందులు వస్తాయన్నది చాలా కొద్ది మందికి, ఎవరైతే స్టడీ చేస్తారో వాళ్లకే అర్థమవుతుంది. ఈరోజు దేశవ్యాప్తంగా చెబుతున్నారు. దేశ వ్యాప్తంగా మనం గమనించినట్లయితే, 2008-09లో లక్షా 75 వేల మెగావాట్ల ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ భారతదేశంలో ఉంది. 2015-16కి వచ్చేసరికి ఇంచుమించు 3 లక్షల 15 వేల మెగావాట్లకు ఆరు నుండి ఏడు సంవత్సరాల్లో చేరుకుంది. రాబోయే పది సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా ఎటువంటి కొరత ఉండదని ఏ ఒక్కరిని అడిగినా చెప్పేస్తారు. ఈ పరిస్థితుల్లో మనం ఏమి చేశాము? క్రొత్తగా 800 **x 2** మెగావాట్లు. కృష్ణపట్నం ఒకటి, రెండు విజయవాడ దగ్గర థర్మల్ పవర్ ప్లాంట్. ఆల్‌రెడీ ఎక్సెస్ పవర్ ఉంది. దేశవ్యాప్తంగా ఎక్సెస్ పవర్‌ని కొనే వాళ్లు లేరు. ఈరోజు అడపాదడపా జీరో ట్రేడింగ్ కూడా జరుగుతోంది. కేంద్ర మంత్రి పియూష్ గోయల్ గారు తరచుగా చెబుతున్నారు. అయినా ఈరోజు మనము **800 x2** అంటే, ఏమన్నా అంటే ఇది అభివృద్ధి, మీకు నచ్చలేదా అంటారు. అభివృద్ధి ఎందుకు నచ్చదు. అందరికీ నచ్చుతుంది. కాకపోతే అభివృద్ధి అనేది **at what cost?** ఏ ఖర్చు మీద? ఆ ఖర్చును ఎవరు భరించబోతున్నారు? ఈ రోజు మనము 1600 మెగావాట్లు అది కూడా ఏ పరిస్థితులో అధ్యక్షా? **Rs.2 crore per megawat extra.** రెండు కోట్ల మెగావాట్ అంటే మూడు వేల చిల్లర కోట్లు ప్రక్కన ఉన్న ఏ ఒక్క దానితో పోల్చుకున్నా ఎక్స్‌ట్రాతో చేసేటప్పుడు, ఈరోజు చూడండి, తెలంగాణాలోని కొత్తగూడెంలో పర్ మెగావట్ రూ.4.76 కోట్లు, యాదాద్రి తెలంగాణ రూ.4.48 కోట్లు, వనక్‌పూరి గుజరాత్, పూర్తి తక్కువ రూ.4.36 కోట్లు, ఎన్‌టిపిసీ బరాయితీ రూ.3.94 కోట్లు, కానీ మనం మాత్రం రూ.6.3 కోట్లలో కృష్ణపట్నం అండ్ విజయవాడ ఎన్‌టిపిఎస్ రూ.5.85 కోట్లు అంటే రూ.3400 కోట్లు ఎక్కువ ఇచ్చి మనం చేపిస్తున్నాం. ఆల్‌రెడీ అవసరం లేని పవర్, అంటే ఎవరికైనా అనుమానం రాదా? ఈ పని ఎందుకు చేస్తున్నారనేది అనుమానం వస్తుంది. ఎవరికైనా ఏ ఒక్క ప్రజాస్వామ్య పద్ధతుల్లో గానీ అవసరం లేనిది క్రియేట్ చేసుకుంటున్నాం. ఎక్స్‌ట్రా కాస్ట్‌లో క్రియేట్ చేస్తున్నామంటే దీంట్లో **kick back** అనేది ఉందా లేదా అనేది ఎవరికైనా సామాన్య మానవుడికి కూడా అనుమానం వచ్చేందుకు ఖచ్చితంగా అవకాశం ఉంటుంది.

ఈరోజు మనం గమనించినట్లయితే, ఈరోజు బ్యాంకులను చూడండి. పవర్ ప్రాజెక్టులు ఏవైతే నడపలేక పోతున్నారో, ఏవైతే పవర్ ప్రాజెక్టులకు సంబంధించిన అప్పులు కట్టలేక ఎన్‌పి అకౌంట్స్ అయి, బ్యాంకులైతే కొన్ని లక్షల కోట్లు ఇబ్బందులు పడుతున్నాయి. ఈరోజు మనము సిఐఐ ప్రకారం చూస్తే ఇన్వెస్ట్‌మెంట్లు కూడా దాదాపు మూడవ భాగం. ఇవన్నీ కూడా ఏవైతే రాష్ట్రంలో పెట్టుబడులు వస్తున్నాయో దాదాపు మూడవ భాగం మనకు కనబడుతూ

ఉండేది. Confederation of Indian Industry ఇచ్చిన వివరాల ప్రకారం, మనకు అన్నీ కూడా రెన్యూవబుల్ ఎనర్జీ, సోలార్ పవర్, విండ్ పవర్, వగైరా, ఏమన్నా అంటే ఖచ్చితంగా ఒకటి, పవర్ మేనేజ్‌మెంటు టి అండ్ లాసెస్‌ని తగ్గించాము, ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్‌ని తగ్గించాము అని చాలా గర్వంగా గొప్పగా చెబుతారు. పవర్ మేనేజ్‌మెంటు అనేది ఇది కూడా ఒక స్టోరీ. ఎందుకంటే మనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్-మీటర్డ్ సేల్ అంటే, మీటర్లు లేకుండా, కొలతలు లెక్కలు లేకుండా జరిగే సేల్ అగ్రికల్చర్‌కు 20 శాతం ఉంది. ఇరవైముప్పై శాతం అన్-మీటర్డ్ సేల్ అగ్రికల్చర్ సెక్టార్‌కు ఉన్నప్పుడు, దాంట్లో ఒకటి రెండు శాతం అన్-మీటర్డ్ సేల్‌లో నుండి, ఇది ఆల్‌రెడీ సేల్ జరిగిందని చూపించుకునేది పెద్ద సమస్య కాదు. దాని గురించి చాలా ఎక్కువగా చెప్పుకునేది అంత కరెక్టు కాదనిపిస్తుంది. ఈరోజు మనము గమనించినట్లయితే, అంతకు ముందు చేసిన లాసెస్‌ని గమనించినట్లయితే, ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలో మనకు 2015వ సంవత్సరానికి "B+" వచ్చింది. సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీకి వచ్చేసరికి 2015వ సవత్సరానికి "B" వచ్చింది. ఇంతకు ముందు మన ప్రతిపక్ష నాయకులు గారు కూడా ఆల్‌రెడీ దీని గురించి చెప్పడం జరిగింది. ఆ రోజు జరిగిన లాసెస్ ఏవైతే ఉన్నాయో ఆ లాసులకే "B+", " B " వచ్చిందంటే, ఈ రోజు 2016-17కు ఆ లాసెస్ ఇంకా విపరీతంగా పెరుగుతున్నాయి.

**11.20 a.m.**

ఆ విధంగా పెరిగినప్పుడు ఏవైతే లాసెస్ గురించి వాళ్లు చెప్పకుండా మనకొచ్చిన అవార్డ్స్ గురించి చెబుతున్నారో వాటి గురించి ఏ విధంగా బేరీజు వేసుకోవాలో మాకైతే అర్థం కావడం లేదు. మామూలుగా లాస్ అనేది ఎక్కడైనా వచ్చినప్పుడు, performances of companies తో మనం ఎప్పుడైనా ట్యాలీ చేసుకున్నప్పుడు renewable energy కి మారినారా, లేదా? సి.ఐ.ఎఫ్.ఎల్. లైట్లు పెట్టినారా, లేదా? కానీ, సి.ఐ.ఎఫ్.ఎల్. లైట్లు పెట్టడం మంచిదే. మనం కరెంటు ఖర్చును తగ్గించుకోవడం మంచిదే. దానికి ఏదో ఒకటి ఇస్తారు గానీ, దాన్ని అధికారపక్షం ఏ విధంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందంటే, కంప్లీట్‌గా అసలు పవర్ సెక్టారే రిఫార్మ్ అయి, ఆ రిఫార్మ్స్ వల్లే మనకు ఇన్ని అవార్డ్స్, రివార్డ్స్ వచ్చాయనే విధంగా చెప్పడమనేది ఏ విధంగా సబబు. మనకు ఒకసారి అవార్డ్ వచ్చినప్పుడు ఎందుకు గానూ అవార్డ్ వచ్చిందనే విషయాన్ని కూడా ఒకసారి ఆలోచన చేసుకోవాల్సిన అవసరముంది.

అధ్యక్షా, ఈ రకంగా మేం క్వశ్చన్ చేస్తే, వాళ్లు మా క్వాలిఫికేషన్స్ గురించి మమ్మల్ని క్వశ్చన్ చేస్తారు. క్వాలిఫికేషన్ ఏమి, మీరేమి అని ప్రశ్నిస్తారు. 1995 నుంచి 2005 సంవత్సరాల మధ్య కాలాన్ని మనం ఒకసారి చూద్దాం. ఆ కాలాన్ని మనం పరిగణనలోకి తీసుకున్నట్లైతే, రెండు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు రూ.25 వేల కోట్ల accumulated losses ఉండటం జరిగింది. అంటే ఆ కాలంలో పనిచేసిన పాత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి లాసెస్ ఉన్నాయి. 1989 నుంచి 1994 వ సంవత్సరం అంటే తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ హయాం కంటే ముందు కాలాన్ని చూస్తే

కాంగ్రెస్ పార్టీ హయాంలో రెండు కంపెనీలకు సంబంధించిన ఆపరేషన్ విషయంలో ప్రాఫిట్‌లో ఉండేవి. అంటే, అప్పుడుండే ఎ.పి.ఎస్.ఇ.బి. మరి ఈరోజున Andhra Pradesh Electricity Supply Act, 1948 ఏదైతే ఉందో, ఆ యాక్ట్ ప్రకారం చూస్తే fixed cost మీద కచ్చితంగా మూడు శాతం రిటర్న్ అనేది ఉండాలి, ఆ విధంగా రిటర్న్‌లో ఉండే టైప్‌లోనే మనం దానికి టారీఫ్ ఫిక్స్ చేయాలనేది ఒక రూల్ ఉంది. ఈరోజున నేను ఏమి caution ప్రభుత్వానికి చేస్తున్నానంటే, విపరీతమైన installed capacity పెడితే, automatic గా fixed cost మీద 3% return అనేది కానీ, ఇంకో పర్సంట్ రిటర్న్ అనేది కానీ రాదు. రానప్పుడు automatic గా ఒక ప్రక్కన డబ్బు ఇచ్చిన బ్యాంకులు, మరో ప్రక్కన కంపెనీలు ఇబ్బందులు పడతాయి. అన్నింటికంటే ముఖ్యంగా కస్టమర్ ఎవరైతే ఉన్నాడో, సామాన్య మానవుడు ఎవడైతే ఉన్నాడో ఆయనకు అదంతా add-on అవుతుంది. ఆ విధంగా సామాన్య మానవుడికి ఇబ్బంది ఉండకూడదనే ఉద్దేశంతో మేం ప్రభుత్వాన్ని caution చేస్తున్నాం . ఈరోజున power consumption విషయాన్ని కూడా మనం గమనించినట్లైతే, ఏదైతే విద్యుత్ వాడకం ఉందో, అది 5% కంటే ఎక్కువగా ప్రతి సంవత్సరం ఉండదనే సత్యాన్ని దేశవ్యాప్తంగా అందరూ చెబుతున్నారు. ఇది ఏదైనా సరే ఈ విధంగా ఎక్కువగా చేసుకుంటూ పోతే రాబోయే కాలంలో రాష్ట్రం అప్పుల్లోకి పోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే రాష్ట్రానికి అప్పు ఎక్కువైంది. ఇప్పటికే రాష్ట్రానికి లక్ష ఇరవై వేల కోట్ల అప్పు ఎక్కువ అయింది. మళ్లీ ఆ అప్పును ఎక్కువ చేసుకుంటూపోతే అనవసరమైన అప్పు ఎక్కువ అవుతుంది. అవసరమైన అప్పు కాదు, అనవసరమైన అప్పు ఎక్కువ అవుతుంది. రాబోయే రోజుల్లో మనం ఇబ్బంది పడబోతున్నామని ప్రభుత్వాన్ని caution చేస్తున్నాం. వీటన్నిటి గురించి మేం ప్రభుత్వాన్ని అడిగితే, మీరు అడుగుతారు అసలు "మీ క్వాలిఫికేషన్ ఏమి? మీరు చదువుకున్నారా, లేదా? మీరు ఏమి చదివినారని" వాళ్లు మమ్మల్ని అడుగుతారు. కానీ, ఆ విషయంలో నేనైతే ఒకటి చెప్పగల్గుతాను. ఇప్పుడు ప్రతి ఒక్క ఫోరంలో, ప్రతి ఒక్క ప్లాట్‌ఫారంలో, ప్రతి ఒక్క చోట కూడా, ప్రతి ఒక్కరూ గర్వంగా చెప్పుకుంటారు. మన ముఖ్యమంత్రి గారు గానీ, మన మంత్రివర్యులు గానీ చెప్పుకుంటుంటారు. "నేను ఎం.ఎ. ఎకనామిక్స్" అని చెప్పుకుంటుంటారు. సంతోషమే, మేం కూడా గర్వంగా చెప్పుకుంటుంటాం. మా ముఖ్యమంత్రి గారు, మా మంత్రివర్యులు బాగా చదువుకున్నారని చెప్పుకుంటుంటాం. అయితే, ఇంకొకటి నేను చెప్పగల్గుతాను. చదువుకున్నవాళ్లు ఇక్కడ కూడా ఉన్నారు. same ముఖ్యమంత్రి గారి తాలూకానే, ముఖ్యమంత్రి గారి ప్రక్క ఊరే, ఎం.ఎ. పి.జి. డిగ్రీనే కాకుండా, ఆ తరువాత ఎల్.ఎల్.బి. కూడా చేసి, ఎల్.ఎల్.బి. తరువాత పి.హెచ్.డి. డాక్టరేట్ కూడా చేసిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గారు కూడా ఇక్కడే ఉన్నారు. మళ్లీ చేసిన ఆ పి.హెచ్.డి. డిగ్రీ కూడా ఎక్కడంటే శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ నుంచే తీసుకోవడం జరిగింది. మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి కాదు అధ్యక్షా, శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ నుంచి వారు పి.హెచ్.డి. చేశారు.

**శ్రీ కింజారపు అచ్చెన్నాయుడు (టెక్కలి)** : అధ్యక్షా...........

**మిస్టర్ స్పీకర్:** One minute, please...........రాజేంద్రనాథ్ రెడ్డి గారు........ Yes, అచ్చెన్నాయుడు గారూ మాట్లాడండి.

**శ్రీ కింజారపు అచ్చెన్నాయుడు:** అధ్యక్షా, రాజేంద్రనాథ్‌రెడ్డిగారు బడ్జెట్ గురించి ప్రతి సంవత్సరం మాట్లాడుతున్నారు. బడ్జెట్ స్పీచ్‌ను మనం వింటున్నాం. ఈ సభలో మనం మూడు సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టుకోవడం మరియు గవర్నర్ గారి ప్రసంగాన్ని నిర్వహించుకున్నాం. ఆ తరువాత వాటిపైన సభలో చర్చించుకున్నాం. కానీ, చర్చ సందర్భంగా రాజేంద్రనాథ్‌రెడ్డిగారు ప్రతిపక్షం తరఫున చర్చలో పాల్గొనడం జరిగింది. ఆ విధంగా జరిగే ప్రసంగంలో మాత్రం కొత్తగా ఏమీ తేడా లేదు. మనం మొత్తం రికార్డులను పరిగణనలోకి తీసుకుంటే, గవర్నర్‌గారి స్పీచ్ మీద జగన్మోహన రెడ్డి గారు గత మూడు సంవత్సరాల నుంచీ అదే మాట్లాడుతున్నాడు. ఇంకెవరూ లేనట్టుగా బడ్జెట్ స్పీచ్ మీద రాజేంద్రనాథ్‌రెడ్డి గారు అవే పిట్ట కథలన్నీ మాట్లాడుతున్నాడు. నేను అడుగుతున్నాను. పవర్ మీద ఇంతసేపు ఆ లెక్కలు, ఈ లెక్కలు అన్నీ కూడా మీరు మాట్లాడారు.

(ఆ సమయంలో ప్రతిపక్షపార్టీ సభ్యులు శ్రీ కె.శ్రీనివాసులు మైక్ లేకుండా "ఆ విషయం మీకు అర్థం కాలేదు" అని అన్నారు)

అర్థం అయింది. నేను చూస్తున్నాను. మీరు చెప్పింది మేం విన్నాం. కానీ, నేను చెప్పేది కూడా మీరు వినాలి కదా !

అధ్యక్షా, గత పది సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మనమందరం కూడా ఉన్నాం. మనమందరం ప్రత్యక్ష సాక్షులం. ఈరోజున ఇన్ని కథలు చెప్పినటువంటి రాజేంద్రనాథ్‌రెడ్డి గారు ఒకసారి గత పది సంవత్సరాల చరిత్రను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. మనం ఎక్కడి నుంచో వచ్చిన వాళ్లం కాదు. పది సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముగ్గురు ముఖ్యమంత్రులు పనిచేశారు. అందులో ఒకరు రాజశేఖరరెడ్డి గారు, రెండవ ముఖ్యమంత్రిగా రోశయ్య గారు, మూడవ ముఖ్యమంత్రిగా కిరణ్ కుమార్ రెడ్డి గారు రాష్ట్రాన్ని పాలించారు. 2003వ సంవత్సరానికి ముందు.

(ఆ సమయంలో ప్రతిపక్షపార్టీ సభ్యులచేత సభకు అంతరాయం)

ఇది రికార్డ్‌లో ఉంది. ఒకసారి మీరు నా రూమ్‌కు రండి. లేకుంటే మీరు ఎక్కడకు రమ్మంటే నేను అక్కడడి వస్తాను. నేనేమి సొంతంగా కవిత్వమేమి చెప్పను. రికార్డ్స్ అన్నీ ఉంటాయి. ప్రభుత్వాలు మారినా సరే అధికారులు మారరు, వ్యవస్థ మారదు, అన్నీ రికార్డెడ్‌గా ఉంటాయి.

2003వ సంవత్సరానికి చంద్రబాబునాయుడుగారి నుంచి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి ఈ రాష్ట్రం సర్‌ప్లస్ విద్యుత్‌తో ఒక వ్యవస్థను బాగా పటిష్టం చేసి మీకు అప్పగించడం జరిగింది. మీకు అప్పజెప్పితే దాన్ని మీరేమి చేశారు? పది సంవత్సరాల కాలంలో మీరు ఆ వ్యవస్థను టోటల్‌గా భ్రష్టు పట్టించారు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గారు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో సర్‌ప్లస్ విద్యుత్ ఉన్నట్టుగా మాట్లాడుతున్నారు. కానీ, ప్రక్కనున్న కర్ణాటక రాష్ట్రానికి వెళ్లండి. ఆ రాష్ట్రంలో వ్యవసాయానికి ఎంత విద్యుత్ ఇస్తున్నారో చూడండి. ఇండస్ట్రీస్‌కు ఏ మేరకు విద్యుత్‌నందిస్తున్నారో చూడండి. ప్రతి నిత్యం ఎన్ని గంటలు పవర్ కట్స్ ఉన్నాయో మన ప్రక్కనున్న రాష్ట్రాల్లో చూడండి. ఏదో మేం గొప్పలు చెప్పుకుంటున్నామనే రీతిలో మాట్లాడుతున్నారు. కానీ, గొప్పలు చెప్పుకునే అవకాశం, అవసరం మాకు లేదు. రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి విద్యుత్ మీద ప్రత్యేకమైన శ్రద్ధ ఉండటం వల్ల, ఆ సబ్జెక్ట్ మీద పూర్తిగా అవగాహన ఉండటం వల్ల ప్రతి రోజు ఆ వ్యవస్థ పైన ఒక గంట పర్యవేక్షణ చేయడం వల్ల, మీరు పది సంవత్సరాల కాలంలో చేయని పనిని ఒక నెలలో చేశారంటే అందుకు మీరు గర్వపడాలి. ఈరోజున మీరు ఏరకంగా మాట్లాడుతున్నారంటే, "బి ప్లస్ ఉండే రాష్ట్రం ఈరోజున బి గ్రేడ్‌కు ఎందుకు వచ్చిందని" మాట్లాడుతున్నారు. అదే విధంగా గతంలో ఉన్నటువంటి రూ. 3,500.00 కోట్ల లాస్ ఎందువల్ల వచ్చిందని కూడా మాట్లాడుతున్నారు. కానీ, అందుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు నిన్న సభకు చెప్పారు. ఆ లాస్‌లో కొంత మేరకు ఇంట్రస్ట్ క్రింద పే చేయడం జరిగింది. మనకు కొంతవరకు కోల్ అవసరం ఉన్న కారణంగా కోల్ కొనుగోలుకు కొంత మొత్తాన్ని వెచ్చించడం జరిగింది. ఆ రకంగా కొన్ని additional burdens రావడం వల్ల ఆ ఖర్చు అయింది తప్ప, ఇదేదో బి ప్లస్ నుంచి బి గ్రేడ్‌కు పడిపోవటం వల్లే ఇంత లాస్ వచ్చిందని చెప్పి ఆ అంశాన్ని మీరు వక్రీకరిస్తున్నారు.

ఇంకో విషయం అధ్యక్షా, ఈ రోజున తెలంగాణ రాష్ట్రంలో 4,500 మెగావాట్ల విద్యుత్ మాత్రమే ఉంది, ఇక్కడ 6,000 మెగావాట్ల విద్యుత్ కృష్ణపట్నం వంటి వాటి గురించి కూడా మీరు మాట్లాడుతున్నారు. ఎక్కడ కూడా మేం ఏదో రాసి ఇవ్వడం లేదు. మేం ఓపెన్ బిడ్స్‌ను పిలుస్తున్నాం. ఎవరైనా రండి, వచ్చిన తరువాత బిడ్స్‌లో పార్టిసిపేట్ చేయండి. నేను ఒకటే అడుగుతున్నాను. రాజేంద్రనాథ్ రెడ్డి గారి దగ్గర డబ్బు ఉందో, లేదా నాకు తెలియదు కానీ, జగన్మోహన్‌రెడ్డి గారి దగ్గర పుష్కలంగా డబ్బు ఉంది. లక్ష కోట్ల రూపాయలున్నాయి. ఈరోజున మీరు ఏదైతే రేటు చెబుతున్నారో, మీరు ఏదైతే తెలంగాణ రాష్ట్రంలో ఈ రేటుకు విద్యుత్‌ను ఇస్తున్నారు, ఇక్కడ ఎందుకు ఈ విధంగా చేస్తున్నారని మీరు చెబుతున్నారో, తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చే రేటుకే మీరూ బిడ్ వేయండి. మీకు ఇవ్వడానికి మేం సిద్ధంగా ఉన్నాం. ఇప్పటికైనా సరే, బిడ్ వేయండి. ఎవరికో ఇవ్వాలనేది మాకు లేదు. దానికి ఇంకా "క్విడ్‌ప్రోకో" ఉందని మీరే అంటున్నారు. కానీ, క్విడ్‌ప్రోకొ అనేది ఎవరి అలవాటు? క్విడ్‌ప్రోకొ అనేది ఈ రాష్ట్రంలో గత పది సంవత్సరాల కాలంలో వచ్చిందంటే, అది మీ హయాంలో, రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా, జగన్మోహన్ రెడ్డిగారు ఈ రాష్ట్రంలోకి క్విడ్‌ప్రోకొ అనే పేరును తీసుకువచ్చిన మహానుభావులు మీరైతే, ఈరోజున దానికి విపరీత అర్థాలను

తీసుకువచ్చి సభలో మాట్లాడుతున్నారు. పది సంవత్సరాల కాలంలో మీరు చేయనటువంటి దాన్ని రెండు మాసాల్లోనే పూర్తిచేయడం జరిగింది. ఇప్పటికైనా సరే, ఏదో విమర్శించడం కాదు. నేను స్పష్టంగా చెబుతున్నాను. మేం ఎక్కువ రేట్లకు కట్టబెట్టామనే భావన మీకు ఉంటే, ఈరోజుకైనా సరే నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ఏ రాష్ట్రంలో తక్కువ రేటుకు ఉందో, ఆ రేటుకే మీకు బిడ్ ఇవ్వడానికి మేం సిద్ధంగా ఉన్నాం. మీరు తీసుకోవాలనుకుంటే, దానికి మీరు సిద్ధంగా ఉండాలే తప్ప మరోకటి కాదు. ఈరోజున విద్యుత్ శాఖను, ఈరోజున విద్యుత్ వ్యవస్థను చూసి దేశమంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మెచ్చుకుంటోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మిగతా ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని తోడ్పాటునందిస్తుంటే, దానిపైన కూడా మీరు విమర్శలు చేస్తున్నారంటే మిమ్మల్ని ఏమని అనాలో, మీరు అసలు ఏ రకంగా మాట్లాడుతున్నారో నాకైతే అర్థం కావడం లేదు.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల)**: అధ్యక్షా ..........

**మిస్టర్ స్పీకర్**: Yes, Jaganmohan Reddy garu...........

**శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి**: అధ్యక్షా, ఈ మంత్రి గారు ఇప్పుడు ఏదైతే చెబుతున్నారో ఆ ప్రాజెక్టులన్నీ కూడా ఆల్‌రెడీ 2014-15 and 2015-16 సంవత్సరాల్లోనే అయిపోయినాయి. చంద్రబాబునాయుడుగారి హయాంలో ఆల్‌రెడీ ఖర్చు చేయడం జరిగింది. చేసిన తరువాత ఇప్పుడు మళ్లీ నీవు....... నీవు టెండర్లల్లోకి రా, నీవు టెండర్లల్లోకి రా అని ఇప్పుడు నీవు చెప్పడమేమిటి సార్? ఆల్‌రెడీ అవన్నీ అయిపోయినాయండి. ప్రక్కనున్న తెలంగాణ రాష్ట్రంలో 4.46 కోట్లు పర్ మెగావాట్‌కు చేశారు. గుజరాత్ రాష్ట్రంలో 4.76 కోట్లు పర్ మెగావాట్‌కు చేశారు. ఇంకా వేరేచోట 3.96 కోట్లు పర్ మెగావాట్‌కు ఆల్‌రెడీ ప్రాజెక్టు చేసిన చరిత్ర ఉంటే, ఇక్కడ మాత్రం మీ హయాంలో 6.35 కోట్లు పర్ మెగావాట్ from Krishnapatnam, 5.86 కోట్లు పర్ మెగావాట్ from V.T.P.S. మీ హయాంలో కిక్‌బ్యాక్స్ పర్ మెగావాట్ దాదాపుగా రూ. 2.00 కోట్లు పర్ మెగావాట్ ఉంది. అంటే, రూ. 3,000.00 కోట్లు పర్ మెగావాట్ కిక్‌బ్యాక్స్. ఆల్‌రెడీ అయిపోయినాయి. మళ్లీ పిలిచేదేమిటి సార్?

మంత్రి గారు ఇంకొకటి కూడా అన్నారు. క్విడ్‌ప్రోకొ అంటే అర్థమేమిటి? అదేదో నా దగ్గర్నుంచి వచ్చిందని వారు చెబుతున్నారు. ఇక్కడ నేను ఒకటి చెప్పాలి.

నేనే అధ్యక్షా, బ్లాక్‌మనీ తీసుకుని, సూట్‌కేసుల్లో పెట్టుకుని, ఆడియో టేపుల్లో, వీడియో టేపుల్లో దొరికేటట్టుగా ఎమ్మెల్యేలను కొనుగోలు చేసింది నేనే అధ్యక్షా...........

(ఆ సమయంలో ప్రతిపక్షపార్టీ సభ్యుల వైపు నుంచి "షేమ్, షేమ్" అనే మాటలు వినిపించాయి)
బ్లాక్ మనీతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసింది నేనే ..........

**శ్రీ కింజారపు అచ్చెన్నాయుడు**: అధ్యక్షా ...............

**మిస్టర్ స్పీకర్**: అచ్చెన్నాయుడు గారు మాట్లాడండి.

**11.30 am**

**శ్రీ కె.అచ్చెన్నాయుడు :** అధ్యక్షా క్విడ్ ప్రోకో గురించి, సూట్ కేసులు గురించి జగన్మోహన్ రెడ్డి గారు ఈరోజు మాట్లాడుతున్నారంటే, అసలు ప్రతి ఒక్కరూ నవ్వుకుంటున్నారు. ఈ రాష్ట్రంలో తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని క్విడ్ ప్రోకో అనే పదం..

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం )

ఇదేదో అచ్చెన్నాయుడుగా నేను చెప్పడం లేకపోతే తెలుగుదేశం పార్టీ చెప్పడం కాదు. ఈరోజు సీబిఐ లో 11కేసులు పెట్టుకొని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ 47 వేల కోట్ల రూపాయల ఆస్తులను జప్తు చేసిన విషయాన్ని మర్చిపోయి ఈ రోజున మాటాడుతున్నావు. నేను ఎందుకన్నానంటే...

ఆ రోజు పవర్‌లో నువ్వు కూడా.. పవర్ ప్రాజెక్టులు పెట్టిన వ్యక్తిపై ఉండి కూడా ఎందుకు పార్టిసిపేట్ చేయలేదు. ఆరోజు ఓపెన్‌గా మేము బిడ్స్ పిలిచాం, ఒకసారి కాదు, నాలుగు సార్లు పిలిచి ఎవరూ రాకపోతే ఫైనల్ చేశాం. ఆరోజు పవర్‌లో నీకు అనుభవం ఉంది కదా, ఇతర రాష్ట్రాల్లో నీకు కూడా పవర్ ప్రాజెక్టులు ఉన్నాయి కదా, ఒకవేళ నీవు రాష్ట్ర ప్రభుత్వానికి డబ్బులు మిగిలించాలనుకుంటే, మేలు చేయాలని అనుకుంటే, ఆరోజు మీరు పార్టిసిపేట్ చేయాలి. మేమేదో నామినేషన్ మీద ఇవ్వలేదు. ఓపెన్ బిడ్స్ పిలిచాం. పిలిచిన తరువాత అది ఫైనలైజ్ చేస్తే.. దానిని వక్రీకరిస్తున్నారు.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం )

**MR. SPEAKER :** Please...

**శ్రీ కె.అచ్చెన్నాయుడు :** ఈరోజు అవినీతి గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదు. ఈరోజు ప్రతి ఒక్క కేసులో ఇరుక్కొని, లక్షల కోట్లు దోచుకొని, రాష్ట్రంలోని వ్యవస్థలను భ్రష్టు పట్టించి, ఎంతోమంది అధికారులను జైలుకు పంపించి రాష్ట్రం పరువు తీసిన మీరు, ఇవాళ అవినీతి గురించి మాట్లాడుతుంటే ఏమని సమాధానం చెప్పాలో నాకు అర్థం కావడం లేదు. ఇప్పటికైనా సరే, నేను రాజేంద్రనాథ్‌రెడ్డి గారికి చెబుతున్నాను. ఎప్పుడైనా, ఎక్కడైనా సరే మీరు facts and figures తో రమ్మంటే మేము వస్తాం. గతంలో జరిగిన పొరపాట్లు ఈరోజున సరిచేసిన విషయాలు మీకు చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని కూడా మీకు తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంలో భారతీయ జనతాపార్టీ శాసన సభ్యులు శ్రీ పి.విష్ణుకుమార్ రాజు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాల్సిందిగా కోరుతూ తమ స్థానం నుండి నిలుచున్నారు. )

(ఈ సందర్భంలో ప్రతిపక్ష పార్టీ నాయకులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తమ స్థానంలో కూర్చొని ఇది ఏ రకంగా న్యాయమో నాకు అర్థం కావడం లేదు అన్నారు. )

**మిస్టర్ స్పీకర్ :** ప్లీజ్.. వెయిట్ చేయండి.. విష్ణుకుమార్ రాజు గారూ..

**శ్రీ పి. విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం):** అధ్యక్షా.. గౌరవ మంత్రి వర్యులు శ్రీ కె. అచ్చెన్నాయుడు గారు మాట్లాడుతూ ప్రతిపక్ష నేత శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారిని నువ్వూ, నువ్వూ అని మాట్లాడుతున్నారు, అది కరెక్ట్ కాదు. ఎందుకంటే సభా సంప్రదాయాన్ని మనం పాటించాల్సిన అవసరం ఉంది. అట్లాగే జగన్మోహన్‌రెడ్డి గారు గౌరవ ముఖ్యమంత్రి గారి గురించి మాట్లాడేటప్పుడు కూడా మర్యాదపూర్వకంగా మాట్లాడితే సభా సంప్రదాయాలు బాగుంటాయి. తమరిద్వారా అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా.

(ఈ సందర్భంలో మంత్రి శ్రీ కె.అచ్చెన్నాయుడు తమ స్థానం నుండి లేచారు.)

ఇంకా క్లోజ్ చేయలేదు, ఇంకొక్క విషయం అధ్యక్షా. గౌరవ మంత్రి వర్యులు దయచేసి..

**శ్రీ కె.అచ్చెన్నాయుడు:** వ్యక్తిగతంగా జగన్మోహన్‌రెడ్డి గారికి నాకు ఏమీ లేదు అధ్యక్షా. నేను గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు అని సంభోదిస్తాను. ఒకవేళ స్పీడ్‌లో నువ్వూ అని వస్తే, అది తప్పు అధ్యక్షా, నేను ఎప్పుడూ అలాగు అనను. నాకు ఆ అలవాటు కూడా లేదు. నేను గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకుడు అనే సంభోదిస్తాను, ఇప్పుడు కూడా.. ఒకవేళ స్పీడ్‌లో ఏదైనా వస్తే ఆ మాటను వెనుకకు తీసుకుంటున్నాను. అందులో పొరపాటు ఏమి లేదు అధ్యక్షా.

**శ్రీ పి. విష్ణుకుమార్ రాజు:** అది విజ్ఞత అధ్యక్షా, చాలా హుందాతనం ప్రదర్శించారు. ఇంకొక్క విషయం ఏమిటంటే జగన్మోహన్‌రెడ్డి దగ్గర చాలా డబ్బు ఉందని, చాలా పుష్కలంగా ఉన్నట్లు చెప్పారు. ఆయన దగ్గర ఉన్నట్టు మంత్రి వర్యులు ఏమన్నా చూశారా? అదొకటి క్లారిఫికేషన్..

(ఇరు పక్షాలచే అంతరాయం. )

( ప్రతిపక్ష సభ్యులు పార్టీ మారారా అని అన్నారు.)

నేను పార్టీ మారలేదు అధ్యక్షా, ఈ సీటు నాకు ఇక్కడే ఇచ్చారు. రాష్ట్రం అంధకారంలో ఉన్నప్పుడు రాష్ట్రానికి వెలుగులు నింపిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు చేసిన మంచిపనిని కూడా రాజేంద్రనాథ్‌రెడ్డి గారు వ్యతిరేకంగా మాట్లాడటం అనేది కరెక్ట్ కాదు. అందరికీ తెలిసిన విషయమే.

(ఈ సందర్భంలో శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డి తమ స్థానం నుండి లేచారు. )

22.25 మిలియన్ యూనిట్స్ షార్ట్‌ఫాల్‌లో ఉన్నప్పుడు ఈరోజు ఆయన ఇంట్లో కానీ, ఆయన ఆఫీసుల్లో కాని, జగన్మోహన్‌రెడ్డి గారి ఇంట్లో కాని, ఆఫీసుల్లో కాని కరెంట్‌తోటి, ఎయిర్ కండిషన్ల రూమ్స్ తోటి ....

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం )

ఎయిర్ కండిషన్స్ పెట్టుకొనే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి గారికి అందరం కూడా, ప్రతిపక్ష నేత, ప్రతిపక్ష సభ్యులు కూడా, మనం అందరం కూడా వారికి ధన్యవాదాలు తెలుపుకోవలసిన అవసరం ఉంది. మంచి పనులు చేస్తున్నప్పుడు ప్రతిపక్షం కూడా జాగ్రత్తగా మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

(ఈ సందర్భంలో శ్రీ బి.రాజేంద్రనాథ్‌రెడ్డి తమ స్థానం నుండి లేచారు. మంత్రి శ్రీ కె. అచ్చెన్నాయుడు గారు కూడా తమ స్థానం నుండి లేచారు. )

**MR.SPEAKER;** Pleased be seated.

**శ్రీ కె.అచ్చెన్నాయుడు :** ఒక క్లారిటీ అధ్యక్షా, విష్ణుకుమార్‌రాజుగారు జగన్మోహన్ రెడ్డి గారి దగ్గర లక్ష కోట్లు మీరు చూశారా అని అన్నారు, నేను చూడలేదు అధ్యక్షా. కాని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రూ.43వేల కోట్లు రూపాయల విలువైన ఆస్తులను జప్తు చేసింది. ఇదేదో నేను చేసింది కాదు, నేను కేసులు పెట్టింది కాదు కదా అధ్యక్షా..

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు బల్లలు చరుచగా, ప్రతిపక్ష సభ్యులచే ఓటుకు నోటు అంటూ కామెంట్, ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ కోరుముట్ల శ్రీనివాసులు తమ స్థానం నుండి లేచారు. )

ఈ రోజు సీబిఐ 11 కేసులు పెట్టిన తరువాత ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రూ.43వేల కోట్లు విలువైన ఆస్తులను జప్తు చేసిన మాట వాస్తవమా కాదా ఆయనే చెప్పాలి అధ్యక్షా.. ఈ విషయం ఎక్కడా మాట్లాడలేదు. నేను ఆవిషయం చెబుతున్నాను అధ్యక్షా.. ఏదో నేను చూశాను, నేను లెక్క పెట్టాను అనడం లేదు అధ్యక్షా.. నేను స్పష్టంగా ఈ రోజు ఒక్కవిషయం అడుగుతున్నాను.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు తమ స్థానం నుండి లేచారు. అంతరాయం )

**మిస్టర్ స్పీకర్ :** ప్లీజ్.. కూర్చోండి..

**శ్రీ కె.అచ్చెన్నాయుడు :** నేను స్పష్టంగా ఒక్క విషయం అడుగుతున్నాను, 2004లో రాజశేఖర రెడ్డి గారు ఈ రాష్ట్రంలో పోటీ చేసినప్పటికి వారియొక్క పరిస్థితి ఏంటి, అయిదు సంవత్సరాలలోనే ఈ ఆస్తులన్నీ ఎలా వచ్చాయంటే దానికి సమాధానం లేదు. బెంగళూరులో ప్యాలెస్ ఎలాగు కట్టారు? లోటస్‌పాండ్‌లో ప్యాలెస్ ఎలా కట్టారు? ఈ ఆస్తులన్నీ ఎలా వచ్చాయంటే ఎక్కడా సమాధానం రాలేదు, సమాధానం చెప్పడానికి ఎక్కడా వీలు లేదు అధ్యక్షా. ఆ విషయాలే నేను చెప్పాను అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : ఓ.కే..

(ఈ సందర్భంలో ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డి, మరికొందరు తమ స్థానం నుండి లేచారు. సభకు అంతరాయం )

( ఈ సందర్భంలోనే ప్రతిపక్ష నాయకులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తమ స్థానం నుండి లేచి నిలబడగా, ప్రతిపక్ష పార్టీ సభ్యులు అందరూ లేచి పోడియం వద్దకు రాసాగారు. ప్రతిపక్ష నాయకులు శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారిని allegation చేశారు అంటూ పోడియం వద్దకు వచ్చారు. )

**MR.SPEAKER:** This is not correct . Please be seated. Yes, రాజేంద్రనాథ్ రెడ్డి గారూ..,

(అనంతరం ప్రతిపక్ష సభ్యులు పోడియం వద్ద నుండి వెను తిరిగి తమతమ స్థానాలకు వెళ్లసాగారు. )

మీ లీడరు మాట్లాడితే కూర్చుంటారు, ఇంకెవరు మాట్లాడినా కూర్చోరు, ఈ కల్చర్ మారాలండి. ఇది మంచి సంప్రదాయం కాదండి.. Please listen, జనన్మోహన్‌రెడ్డిగారూ, మీ సభ్యులకు చెప్పాలి మీరు. మీరు మాట్లాడితే కూర్చుంటారు, ఎవరు మాట్లాడినా వినరు ఇక.. Please stop it I say. It is not correct. Yes, కూర్చోండి.. దయచేసి కూర్చోండి.

(వెను తిరిగి తమ తమ స్థానాలకు వెళ్లి నిలుచొన్న ప్రతిపక్ష పార్టీ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం. )

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి :** అధ్యక్షా.. నోరు తెరిస్తే అబద్దాలు.. నేను ఇదే....

(ప్రతిపక్ష పార్టీ సభ్యులచే అంతరాయం )

**MR.SPEAKER:** Please stop it I say.

(అనంతరం ప్రతిపక్ష పార్టీ సభ్యులు తమతమ స్థానాల్లో కూర్చున్నారు. )

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి :** నేను అచ్చెన్నాయుడు దగ్గర నుండి చంద్రబాబునాయుడు వరకు అందరికీ ఛాలెంజ్ చేస్తున్నాను. రూ.43వేల కోట్లు అని మీరు అంటున్నారు కదా, దాంట్లో పది పైసాలు భాగం మీరిస్తారేమో చెప్పండి, నా ఆస్తులు, ఎక్కడ కావాలంటే అక్కడ సంతకాలు పెడుతాను రెడీనా.. ఏం మాట్లాడుతారు.. ఊరికే...

( ఇరు పక్షాలచే సభలో అంతరాయం )

రెండవది సీబిఐ ఛార్జిషీట్ అన్నారు అధ్యక్షా.. నామీద కేసులు ఎప్పుడు పెట్టారు అధ్యక్షా? రాజశేఖరరెడ్డి గారు బ్రతికి ఉన్నంత వరకూ రాజశేఖరరెడ్డి గారు మంచోడే.. రాజశేఖరరెడ్డి గారు చనిపోయిన తరువాత జగన్మోహన్‌రెడ్డి అనే వ్యక్తి ఎప్పుడైతే కాంగ్రెస్‌ను వదలిపెట్టి వెళ్లాడో అప్పడు నామీద కేసులు పెట్టారు. పెట్టింది ఎవరు అధ్యక్షా.. కాంగ్రెస్ పార్టీ వాళ్లు, చంద్రబాబునాయుడు గారికి సంబంధించిన తెలుగుదేశం పార్టీ వాళ్లు.

(ఈ సందర్భంలో అదికారపక్ష సభ్యులు శ్రీ ఎ.ఆనందబాబు తమ స్థానం నుండి లేచారు. )

ఇద్దరూ కలసి ఒక్కటై... అవునూ... ఇదే అచ్చెన్నాయుడుగారి అన్న యర్రంనాయుడు గారు... కేసులు పెట్టింది ఎవరు అధ్యక్షా? వీళ్లిద్దరూ కలిసి నామీద కేసులు పెట్టి.. వీళ్లిద్దరూ... అంతవరకూ రాజశేఖరరెడ్డి గారు, జగన్మోహన్‌రెడ్డి గారు మంచోళ్లు. కాంగ్రెస్ పార్టీ వదిలేసిన తరువాత, కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కై వీళ్లు నామీద కేసులు పెట్టారు.

**11.40AM.**

అధ్యక్షా, రెండవది అధ్యక్షా, రూ.43,000 కోట్లు అంటున్నారు. మొత్తం 11 చార్జిషీట్లకు కూడా లెక్క కడితే తేలేదెంత తెల్సా? మీరు మొత్తం ఆరోపణల కింద మీరు చూపించింది... ప్రూవ్ అయ్యింది కాదు, ఆరోపణల కింద చూపించింది కేవలం రూ.1200 కోట్లు. ఆ రూ.1200 కోట్లల్లో కూడా క్రైం పీరియడ్‌కు సంబంధం లేని విషయాలు. క్రైం పీరియడ్ అనేది 2004 నుంచి 2009 వరకు. 2009కు సంబంధించింది కాకుండా, 2009 తర్వాత కూడా "సాక్షి" అనే సంస్థ ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఈ సంస్థ దేశంలో నెం.8 అనే సంస్థ. "సాక్షి" దేశంలోనే నెం.8. (ప్రతిపక్షసభ్యులు టేబుల్స్‌ను చరిచారు) (అధికార పార్టీ సభ్యులు "ఆ" అన్నారు) IRS Records,

ABCD Records చెక్ చేసుకోండి. అటువంటి సంస్థ. "ఈనాడు" అనే సంస్థ రూ.100ల షేర్‌ను రూ.5.26 లక్షలకు అమ్మారు. ఆ పరిస్థితుల్లో రూ.1800 కోట్లు accumulated losses ఉన్న "ఈనాడు" సంస్థ ఆ రోజుల్లో ఆ షేర్‌లను అమ్మితే అటువంటి పరిస్థితుల్లో ఈనాడు valuation కన్నా సగం ధరకే "సాక్షి" పెట్టుబడిదారులకు షేర్లు place చేసింది. ఎక్కడా దీంట్లో స్కాము లేదు, Invest చేసిన వాళ్లంతా మంచోళ్లు. ఖర్చుపెట్టచేసినవాళ్లంతా లాభాల్లోనే పయనిస్తున్నారు, దానికి ఆ value ఉంది. ఎవరి దగ్గరా ఎవరూ నష్టపోయిన పరిస్థితులు ఎక్కడా లేవు, "సాక్షి" అనేది ఇవాళ దేశంలో నెం.8వ స్థానంలో ఉంది. IRS Records, ABCD Records ప్రకారం దేశంలో "సాక్షి" నెం.8వ స్థానంలో ఉంది. కాబట్టి, "ఈనాడు" లో Invest చేసినవాళ్లూ ఎవరూ నష్టపోలేదు, "సాక్షి" లో invest చేసిన వాళ్లు ఎవరూ నష్టపోలేదు. కాబట్టి దయచేసి మీ రికార్డులన్నీ మొదట పూర్తిగా మార్చుకునే కార్యక్రమం చేసుకోండి. "సాక్షి" వి అయితే నేను తప్పుదోవ పట్టించేదానికోసం ఎక్కడికక్కడో తీసుకొని పోయి... (మైకు కట్ చేయబడింది.)

(ఈ సందర్భంలో గౌరవ మంత్రివర్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడుగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

**మిస్టర్ స్పీకర్:** అచ్చెన్నాయుడుగారు.

**శ్రీ కె. అచ్చెన్నాయుడు:** అధ్యక్షా, జగన్మోహన్‌రెడ్డిగారు అన్నీ చెబుతున్నారు. నేను ఒక మాట అడుగుతున్నాను, దానికి కూడా చెప్పాలి. ఎందుకంటే సందర్భం వచ్చింది కాబట్టి, అది కూడా నోరు విప్పాలి. మీ నాన్నగారి పరిపాలనలో, ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతమంది IAS అధికారులు జైలుకు వెళ్లారో, ఎందుకెళ్లారో దానిమీద ఒకటి చెప్పాలి. రెండు, ఈ రాష్ట్రంలో ఉన్న పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలందరూ కూడా మీ నాన్నగారు ముఖ్యమంత్రిగారు ఉండేటప్పుడు quid pro quo జరిగిందని నేను చెప్పడం కాదు అధ్యక్షా, CBI చేయడం వల్ల అందరూ జైలుకెళ్లారు. వాళ్లందరూ వ్యాపారాలు చక్కగా చేసుకుంటే జైలుకు ఎందుకెళ్లారో అది కూడా చెబితే బాగుంటుంది.

(ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం)

అధ్యక్షా, నేను ఎక్కడా సొంతంగా ఒక మాట చెప్పలేదు. 11 కేసులు CBI పెట్టింది, నిజమా కాదా? ఆయనే చెప్పారు పెట్టారని. అదేంటీ తెలుగుదేశం కాంగ్రెస్ అట.. తెలుగుదేశం, కాంగ్రెస్‌తో కలవవలసిన అవసరం లేదు. నేను అడుగుతున్నాను. జగన్మోహన్‌రెడ్డిగారు 17 నెలలు జైల్లో ఉన్న తర్వాత బెయిల్ వచ్చిందంటే శ్రీమతి సోనియాగాంధీ దగ్గరకు వెళ్లి మీరు పాదాభివందనం చేయకపోతే మీకు బెయిల్ వస్తుందా అడగండి. ఒకసారి దాని గురించి చెప్పండి. ఒక మాట చెప్పమనండి.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులంతా తమ స్థానాల్లోంచి లేచి నిలబడ్డారు.)

17 నెలలు జైల్లో ఉన్న తర్వాత మీకు బెయిల్ వచ్చిందంటే, ఆ కాంగ్రెస్ పార్టీ. కుట్రపూరితంగా జగన్మోహన్‌రెడ్డికి బెయిల్ ఇప్పించి జైలు నుంచి బయటకు తెచ్చి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విడదీసి తెలంగాణలో, ఆంధ్రాలో ఏదో లబ్ధి పొందాలని ప్రయత్నం చేశారు. అవన్నీ కూడా అడియాశలు అయిపోయాయి. ఇప్పటికైనా సరే నేను ఒకటే చెబుతున్నాను. వాస్తవాలు ఒప్పుకోవాలి. ఇదేదో కావాలని మేము మాట్లాడటం కాదు. ఉన్న వాస్తవాలు. ఈ రెండు మూడు సంవత్సరాల్లో జరిగిన పరిణామాలే చెప్పాము. ఇవన్నీ కూడా అర్థం చేసుకోమని కోరుతున్నాము.

**మిస్టర్ స్పీకర్‌:** రాజేంద్రనాథ్‌రెడ్డి గారు..

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకులు పోడియంలోకి వచ్చి, మా నాయకుడు ధైర్యంగా ఎదుర్కొన్నాడని, ఆరోపణలు చేశారని, సిగ్గులేని ప్రభుత్వం అని అన్నారు.)

(పోడియంవద్దనున్న ప్రతిపక్షసభ్యులనుద్దేశించి) No, please, no more. దయచేసి కూర్చోండి.. Please listen.. దయచేసి కూర్చోండి. వాదోపవాదాలు అయిపోయాయి. బడ్జెట్ మీద డిస్కషన్ పెట్టండి. వాదోపవాదనలు అయిపోయాయి. రాజేంద్రనాథ్‌రెడ్డిగారు బడ్జెట్ మీద మాట్లాడండి.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

వారూ మాట్లాడారు, మీరూ మాట్లాడారు. ఓకే, రాజేంద్రనాథ్‌రెడ్డిగారూ బడ్జెట్ మీద మాట్లాడండి.. (పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) please go back.. Please go back to your seats.. బుచ్చయ్య చౌదరిగారు.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు.)

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడంతో ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాల్లో నిలబడి అభ్యంతరం తెలుపసాగారు)

**శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి గ్రామీణం):** అధ్యక్షా, ఉదయం నుం। చూస్తున్నాం. దురదృష్టం ఏంటంటే అనేక ప్రజా సమస్యల మీద డిబేట్ జరగాల్సిన అవసరం ఉంది. *** ఎలా సరిచేయలేమో, (ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం తెలియజేశారు) మరలా ప్రతిపక్షపాత్ర అలాగే తయారయ్యింది. క్వశ్చన్ అవర్‌ను నడవనీయలేదు. అంటే వాళ్లు మాట్లాడితేనే మాట్లాడాలి, ఎవరూ మాట్లాడకూడదు. అందర్నీ తీసుకొచ్చి డయాస్ దగ్గర నిల్చోబెట్టడం, ఎప్పుడు మారతారయ్యా మీరు? ఎప్పుడు మారతారయ్యా? మేము పెట్టామా? ఇవాళ అవినీతి అక్రమాల్లో కూరుకుపోయారని మీరు జైలుకు వెళ్లారు. మేము పంపించలేదు. మీరు మాట్లాడకండి. మాకూ ఉన్నాయి. (మైక్ కట్ చేయబడింది).

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:** బుచ్చయ్య చౌదరిగారూ కూర్చోండి. (ప్రతిసభ్యులనుద్దేశించి) దయచేసి కూర్చోండి. రాజేంద్రనాథ్‌రెడ్డిగారూ..

(ఈ సందర్భంలో అధికార ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.)

దయచేసి కూర్చోండి.

(సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి గారు "షటప్" అన్న మాట సభ్యులు శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు గారితో అనడం వినపడింది. )

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

దయచేసి కూర్చోండి.

బుచ్చయ్య చౌదరిగారు.

**శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి:** సభ్యులు శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు గారి మీద చర్యలు తీసుకోవాలని, మీరు డైరెక్టుగా యాక్షన్ తీసుకోవలసిన అవసరముంది. ఇది సంప్రదాయానికి మించిపోతూ ఉంది. గతంలో జరిగాయి. ఇవాళ ***అని తిట్టిన మనిషి మీద చర్యలు తీసుకోవలసిన అవసరముంది. గతంలో సభ్యులు ఎర్రన్నాయుడిని

*** Expunged as ordered by the Chair

ఇట్లానే తిట్టారు. ఇప్పటిదాకా.. మీరు ఫిర్యాదుగా తీసుకోవలసిన అవసరముంది. డైరెక్టుగా ప్రివిలేజ్‌లోకి తీసుకోవలసిన అవసరముంది. సభలో ఒక శాసనసభ్యున్ని పట్టుకొని ఇష్టారాజ్యంగా *** అని తిట్టినప్పుడు యాక్షన్ తీసుకోవలసిన అవసరముంది. ఇలాంటి సంస్కారహీనులను మీరు సభలో లేకుండా చేయాల్సిన అవసరముంది.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావుగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

(ఈ సందర్భంలో అధికార, ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాల్లో నిలబడి వాగ్వాదం చేసుకున్నారు.)

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులైన శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు గారిని సస్పెండ్ చేయాలని, ఆయనపై మీరు యాక్షన్ తీసుకోవల్సిందేనని, నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్న వారిని సభ నుంచి బయటకు పంపించేయాలని, క్షమాపణ చెప్పించాలని, మర్యాదగా మాట్లాడటం నేర్పండని అధికార పార్టీ సభ్యులు అన్నారు.)

(ఈ సందర్భంలో ప్రభుత్వ విప్ శ్రీ కూన రవికుమార్ గారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

11.50 AM

(అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసిన శ్రీ కొడాలి శ్రీవేంకటేశ్వర రావు గారిపై చర్యలు తీసుకోవాలంటూ అధికారపక్ష సభ్యులందరూ ఒక్కసారిగా గౌరవ సభాపతిని కోరుతూండడంతో సభకు అంతరాయం కలుగసాగింది)

**మిస్టర్ స్పీకర్ :** దయచేసి కూర్చోండి. మాట్లాడతాను. దయచేసి కూర్చోండి.

(సార్, నోటికొచ్చినట్లు మాట్లాడిన వాళ్ళపై మీరు యాక్షన్ తీసుకోవాలి అంటూ గౌరవ సభాపతిని కోరుతోన్న అధికార పక్ష సభ్యులచే సభకు అంతరాయం కలుగసాగింది)

కూర్చోండి. చెప్తాను కూర్చోండి.

(సభకు అంతరాయం కొనసాగింపు)

*** Expunged as ordered by the Chair

వెంకటేశ్వర రావు గారూ, లిజన్..., ప్లీజ్... లిజన్.

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

మీరు కూడా కూర్చోవాలండీ. దయచేసి కూర్చోండి. ప్లీజ్.. లిజన్ టు మి. నేను మాట్లాడతాను, కూర్చోండి.

కొడాలి వెంకటేశ్వరరావు గారూ, ఇంతకు ముందు అచ్చెన్నాయుడు గారు మాట్లాడుతూ, గౌరవ ప్రతిపక్షనాయకుడిని "నువ్వు" అన్నందుకు విష్ణుకుమార్ రాజు గారు అబ్జెక్ట్ చేశారు. వెంటనే వారు విత్‌డ్రా చేసుకుంటున్నాను అని అన్నారు. ఇవాళ బుచ్చయ్య చౌదరిగారిని మీరు అన్న మాట నిజమైతే, నిజమైతే..., సభ్యత ఏమిటంటే, విత్‌డ్రా చేసుకొని, పశ్చాత్తాపం చెందడం పద్ధతి. అదీ పద్ధతి.

**శ్రీ కొడాలి శ్రీవేంకటేశ్వర రావు (గుడివాడ):** అధ్యక్షా, నేను వ్యక్తిగతంగా ఆయన్ను ***అని తిట్టలేదు. ఆయనే, మమ్మల్ని *** అంటే, నేను "మీరు బురదలో పొర్లిన *** వ్యవహరించొద్దు" అని చెప్పాను.

**మిస్టర్ స్పీకర్ :** అదేమైనా సభ్యత అని మీరనుకుంటున్నారా?

**శ్రీ కొడాలి శ్రీవేంకటేశ్వర రావు:** ఒకవేళ ఆయన బాధపడుంటే నేను విత్‌డ్రా చేసుకుంటున్నాను, ఆయన్ను కూడా విత్‌డ్రా చేసుకోమనండి.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారు తమకు మైకివ్వాల్సిందిగా కోరారు)

**మిస్టర్ స్పీకర్ :** ఎస్...

(అదే సమయంలో సభ్యులు శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు గారు కూడా వారి స్థానంలో లేచి నిలబడి తమకు మైకివ్వాల్సిందిగా కోరారు)

రాజు గారూ...

(శ్రీ కొడాలి శ్రీవేంకటేశ్వర రావు గారినుద్దేశిస్తూ) ఇది సభ్యతగల చట్టసభ. ***అనేది ఒక సామెతగా వాడుతుంటారు. (సార్, ఇది కూడా సామెతే సార్ – వైఎస్సార్‌సీపీ సభ్యులు) దానికి ప్రత్యామ్నాయంగా మీరు మాట్లాడడం, కరెక్టని

*** Expunged as ordered by the Chair

చెప్పి మీరు అనుకుంటే, మీరు విత్‌డ్రా చేసుకోవడం, చింతించడం కరెక్టే గానీ, *** అనే సామెతను ఉపయోగించినందుకు వారిని విత్‌డ్రా చేసుకోమనడం కరెక్టు కాదు. మీరు విత్‌డ్రా చేసుకుంటే అది కరెక్టు అవుతుంది.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారికి మైకివ్వబడింది)

**శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ (తెనాలి)ః** అధ్యక్షా,

(ఇదే సమయంలో శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు గారు కూడా వారి స్థానంలో లేచి నిలబడి మాట్లాడే ప్రయత్నం చేశారు)

(శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు గారినుద్దేశిస్తూ) కూర్చోండి.

**మిస్టర్ స్పీకర్ ః** రాజేంద్ర ప్రసాద్ గారూ, ఇది కరెక్టు పద్ధతి కాదు.

**శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ః** కాదు సార్, మీరు నాకు అవకాశమిచ్చారు.

**మిస్టర్ స్పీకర్ ః** నో.

**శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ః** మీరు నాకు అవకాశమిచ్చిన తరువాత మాట్లాడాను.

**మిస్టర్ స్పీకర్ ః** అడ్రస్ ది ఛైర్.

**శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ః** నేను మిమ్మల్నే అడుగుతున్నాను సర్.

**మిస్టర్ స్పీకర్ ః** ఎస్.

**శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ః** నేనసేది ఒక్కటే. సభ జరుగుతూ ఉంది. మీరు అచ్చెన్నాయుడు గారికి అవకాశమిచ్చారు. అదేవిధంగా ప్రతిపక్ష నాయకుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి అవకాశమిచ్చారు. ఆ తరువాత పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని మిమ్మల్ని అడిగితే, మీరు అవకాశమిచ్చారు.

(వారి స్థానాల్లో కూర్చొని ఉన్న ప్రతిపక్ష సభ్యులు "పాయింట్ ఆఫ్ ఆర్డర్" అని మేమడగలేదన్నారు)

**మిస్టర్ స్పీకర్ ః** ఇట్స్ నాట్ ది పాయింట్ ఆఫ్ ఆర్డర్.

*** Expunged as ordered by the Chair

**శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్:** మిమ్మల్ని అడిగి రిప్రజెంట్ చేశారు. మధ్యలో సభ్యులెవ్వరు సార్, అనవసరమైన పదజాలాన్ని వాడడానికి ఈ సభలో. మళ్ళీ 'ఆయన *** అన్నాడని, "నేను" పదజాలం వాడాడని చెప్పి" చెప్పడానికి, నేను చాలా సిగ్గుపడుతున్నాను సర్ సభ్యుడిగా ఉన్నందుకు. ఈ సభలో సభ్యుడిగా ఉన్నందుకు నేనూ సిగ్గుపడుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అభ్యంతరం వ్యక్తం చేయబడింది)

సార్, సభ్యుడిగా ఉన్నందుకు నే..ను.. సిగ్గుపడుతున్నాను, ఈ రకమైన సంభాషణ ఇక్కడ జరుగుతున్నందుకు... ఈరోజు బడ్జెట్ సమావేశాలు జరుగుతూ ఉంటే, అత్యున్నతమైన సభలో చెప్పుకోవాల్సిన అంశాలు అనేకమైనవి ఉంటే, వాటిని చర్చించకుండా, అనవసరమైన అంశాలకు తావిస్తూ, వాళ్ళు మాట్లాడుతూ రెచ్చగొట్టుకుంటూ మాట్లాడే విధానం వాళ్ళు మానుకోవాలి.

**మిస్టర్ స్పీకర్ :** ఎనీథింగ్ టు సే. రాజు గారూ? మీరు చెప్పేది ఏమైనా ఉందా?

**శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు :** అధ్యక్షా, ఈ వివాదాన్ని ఇక్కడితో క్లోజ్ చేస్తే బాగుంటుంది సార్.

**మిస్టర్ స్పీకర్ :** రైట్, దట్స్ గుడ్. రాజేంద్రనాథ్ రెడ్డి గారూ..

(అధికార పక్ష సభ్యులు శ్రీ బుచ్చయ్యచౌదరి గారు గౌరవ సభాపతితో మాట్లాడే ప్రయత్నం చేశారు)

నో, బుచ్చయ్య చౌదరి గారూ, ప్లీజ్ లిజన్. దయచేసి వినండి. వెంకటేశ్వర రావు గారు రిగ్రెట్స్ చెప్పిన తరువాత, దేర్ ఈజ్ నో యూజ్ ఆఫ్ ప్రొలాంగింగ్.

(అధికార పక్ష సభ్యులు శ్రీ బుచ్చయ్యచౌదరి గారు మాట్లాడేందుకు గౌరవ సభాపతిని అనుమతి అడిగారు)

ఎస్. నో కన్‌ఫ్రాంటేషన్స్.

**శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :** నో కన్‌ఫ్రాంటేషన్స్ సర్. ప్లీజ్ హియర్ మి. నేను చెప్పింది సర్ 'ఈ సభ ఉదయం నుంచీ కూడా, మొత్తం ఎప్పటికప్పుడు సాలు అయిపోతోంది. బల్లల దగ్గరికి వస్తున్నారు. మరలా గత శాసనసభలాగే

*** Expunged as ordered by the Chair

జరుగుతోంది. కాలమంతా వృధా అవుతోంది. ప్రజా సమస్యల మీద చర్చించడానికి వీలు లేకుండా పోతోంది. ఇది ఎలా ఉందంటే, ఏదైతే ఉందో, ***ను ఎలాగైతే సరిచేయలేమో, ఆ విధంగా విధానముందంటే, దానికి *** అనుకోవలసిన అవసరమేముంది అధ్యక్షా.

**మిస్టర్ స్పీకర్ :** ప్లీజ్, డు నాట్ గో బ్యాక్.

**శ్రీ బుచ్చయ్య చౌదరి :** ఎలా గో బ్యాక్ సార్... (మైకు కట్ చేయబడింది)

**మిస్టర్ స్పీకర్ :** ప్లీజ్, కోఆపరేట్...

ఎస్, రాజేంద్రనాథ్ రెడ్డిగారూ...

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి:** అధ్యక్షా, ఈరోజు ఇంకొక అంశం. మనకు రాష్ట్ర ప్రభుత్వం గర్వంగా చెప్పుకుంటోంది. రాష్ట్ర స్థూల ఉత్పత్తి 2016-17కు గాను మొదట్లో 12 పైచిలుకు శాతం చెప్తూ, ఇప్పుడు దానిని సవరించి 11.6 శాతం అని చెప్తూ ఉన్నారు. దీనిమీద ఇంతకుముందే చాలావరకు చర్చ కూడా జరిగింది. అయితే, అడిషన్ టు దట్. ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ ఏమి చెప్తోంది. ప్రపంచవ్యాప్తంగా జిడిపి గ్రోత్, స్థూల ఉత్పత్తి పెరుగుదల 3.1 శాతమని, దానిలో భారతదేశ స్థూల ఉత్పత్తి పెరుగుదల 7.1 శాతమని, వాస్తవానికి భారత దేశంలో ఉండే ఇనిస్టిట్యూషన్స్ ఏమైతే ఉన్నాయో, ఆ 7.1 శాతాన్ని ఒక్కసారి డౌట్‌తో చూస్తున్నారు, ఎందుకంటే ఇవన్నీ అంచనాలు కాబట్టి ఇది నిజమేనా, కాదా అని.

మరి, ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా స్థూల ఉత్పత్తి 3 శాతం, దేశ వ్యాప్తంగా స్థూల ఉత్పత్తి 7 శాతం ఉండగా, మనం ఆల్రెడీ 11.6 శాతం మనం ఇంతవరకు సాధించామని ఏదైతే రాష్ట్ర ప్రభుత్వం చెప్తోందో, అది ఒకవేళ నిజమైతే... ఇంక అయిపోయింది కదా అధ్యక్షా... ఇంక ప్రపంచంలో మనదే బెస్ట్ రాష్ట్రము. మరలా మనము ఇంకో 20 సంవత్సరాలో, 30 సంవత్సరాలో వెయిట్ చేయాలి... అంతవరకు వెయిట్ చేయాల్సిన అవసరం కూడా ఏముంది అధ్యక్షా, 2029 వరకు, 2050 వరకు. ఆల్రెడీ బెస్ట్ అని మనం చాలా గర్వంగా చెప్పుకోవచ్చు. చాలా 'మాడెస్'గా ఉన్నారు కాబట్టే, ఇంతవరకు చెప్పలేకుండా ఉన్నారు. మనకు 2016-17 చూసినట్లైతే, భారత దేశ స్థూల ఉత్పత్తి 7 శాతం పెరుగుదల ఉంటే, ఆంధ్రప్రదేశ్ 11.6 శాతం. అంటే అంతకు ముందు సంవత్సరం మీద 4.3 శాతం ఆల్రెడీ పెరిగిందని చెప్తున్నారు. 2015-16లో భారతదేశ స్థూల ఉత్పత్తి 7.5 శాతమైతే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 10.9 శాతం, ఇంచుమించు 11 శాతం. అంటే 3.4 శాతం. ఇవన్నీ నిజమైతే ఇక అయిపోయె కదా, లక్షణంగా, హ్యాపీగా చెప్పేసుకోవచ్చు. ఒకటి అధ్యక్షా, దానికి సపోర్టివ్ ఫిగర్స్ ఎక్కడా కూడా కనబడడం లేదు. భారతదేశానికి సంబంధించిన స్థూల ఉత్పత్తి

*** Expunged as ordered by the Chair

పెరుగుదలకు వాళ్ళ పన్ను చూస్తే, నాన్ ట్యాక్స్ రెవిన్యూ ఒక్కటే. పన్నేతర ఆదాయం ఒక్కటే ఇంచుమించు 29 శాతం, 30 శాతం పెరుగుదల కనబడుతూ ఉంటే, మనది చూస్తే ఇక్కడ 10 శాతం కూడా లేదు అధ్యక్షా. ఎట్లా ట్యాలీ అవుతుంది? ఇది ఎట్లా ఉందంటే, వ్యాపారమేమో బాగా జరుగుతుంది, బ్రహ్మాండంగా జరుగుతుంది, కానీ ఆదాయం మాత్రం లేదు అన్నట్లు ఉంది. ఒకటి, ఈరోజు I would like to quote Abraham Lincon, అబ్రహం లింకన్ ఏమన్నారు? ఒక వ్యక్తిని we can fool one person all the time, we can fool everybody once, we can not fool all the persons all the time. ఒక్కసారే అందర్నీ మనం ఫూల్ చేయొచ్చు, అందర్నీ అన్ని సార్లు ఫూల్ చేసేందుకు కుదరదు. అసలు ఈ విషయం చూస్తూ వుంటే, స్థూల ఉత్పత్తి మీద, ఇంత చర్చ జరిగిన తరువాత, ఎందుకంటే ఇవన్నీ తెలిసిన వాళ్ళే, తెలియక కాదు. నాకైతే "కీలు గుర్రం" కథ గుర్తుకు వస్తోంది.

**మిస్టర్ స్పీకర్ :** యు ఆర్ లెఫ్ట్ విత్ అనదర్ ఫైవ్ మినిట్స్.

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి :** సర్, దాన్నెలాగూ కట్ చేయాలి కదా.

**మిస్టర్ స్పీకర్ :** దాన్ని కట్ చేయగానే, 45 మినిట్స్ మాట్లాడారు. ఐ హ్యాడ్ రికార్డెడ్ ద టైమ్.

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి (డోన్):** "కీలు గుర్రం" కథ మాదిరి ఉంది అధ్యక్షా. ఒకరోజు ఒక ఖైదీకి ఒక రాజు మరణ శిక్ష విధిస్తాడంట. మరణ శిక్ష విధించిన తరువాత ఆయన రాజు దగ్గరికి పోయి ఏమని చెప్తాడు? రాజా, నేనొకవేళ చనిపోతే, నా దగ్గర ఒక మంత్రముంది, ఆ మంత్రం మళ్ళీ నీకు తెలియకుండా పోతుంది అనంటే, ఏమా మంత్రమని రాజడిగితే, గుర్రాన్ని గాలిలో ఎగిరించేది నాకు తెలుసు అని చెప్తాడు. రాజు ఆలోచిస్తాడు. ఒకవేళ, ఉరి వేస్తే, ఈయన చనిపోతే మళ్ళీ నాకు తెలీయకుండా పోతుందని, ఆ మంత్రం చెప్పేందుకు టైమ్ ఇస్తాడు. ఒకరోజు పోతుంది, రెండు రోజులు పోతుంది, మూడు రోజులు పోతుంది. లాస్ట్‌కి ఖైదీ పక్కన కారాగారంలో తోడుండే అతను, 'ఎన్ని రోజులని నాయనా ఈ అబద్ధాలు చెప్పకుంటూ మనము, నిజం ఎప్పుడోకప్పుడు తెలుస్తుందని అంటే, ఉరిశిక్ష పడే ఖైదీ ఏమి చెప్తాడంటే, ఏమో నాయనా అదృష్టం, చెప్పలేము కదా. ప్రక్క దేశం యుద్ధానికి రావచ్చు, నేను బయటపడొచ్చు. ఇది ఎట్లుందంటే, ఈ ఫిగర్స్ అన్నీ కూడా, ఎట్లోగట్ల 2019 వరకు దొబ్బుకొని, నూక్కొని, నెట్టుకొని పోతేగానీ,

(ప్రతిపక్ష సభ్యులు నవ్వుతూ కనిపించారు)

దాని తరువాత 2019లో పనైపోతుందనేది ఉంది తప్ప, లేకుంటే నాకైతే, దీనిలో ఏమీ కనబడడం లేదు అధ్యక్షా. ఈరోజు మనం గమనించినట్లైతే, వ్యవసాయరంగంలో 14 శాతం పెరుగుదల అనంటున్నారు. 14 శాతం పెరుగుదల నిజమైతే, ఈరోజు సోషియో ఎకనామిక్ సర్వే చూసినట్లైతే, ఫర్టిలైజర్ కన్‌సమ్షన్ చూడండి, 2015-16 కు 35.9 లక్షల టన్నుల ఫర్టిలైజర్ వాడితే, 2016-17కు కేవలం 15.6 లక్షల టన్నులు మాత్రమే వాడినారు. ఒకవేళ రబీ కలుపుకున్నా కూడా దాదాపు 20, 25 మధ్య కంటే దాటదు. ఫర్టిలైజర్ వాడకం అనేది ఎటువంటి విధానంగా మనకు ట్యాలీ కానప్పుడు, ఏవిధంగా వ్యవసాయం 14 శాతం పెరిగిందనేది ఒక్కసారి గమనించాలి. ఇదిగాక మాట మాట్లాడితే, మనకు అన్ని రకాలుగా వ్యవసాయ అభివృద్ధి అంటారు. మూడు సంవత్సరాల నుండి చూస్తూ ఉన్నాము అధ్యక్షా, ఒకప్రక్క అతివృష్టి, మరొక ప్రక్క అనావృష్టి. పోయిన సంవత్సరం లెక్కేసినట్లైతే 24 లక్షల హెక్టార్లు రబీ కింద సాగులోకి రావాల్సి ఉండగా, కేవలం 19 లక్షల హెక్టార్లు మాత్రమే వచ్చింది. ఇదిగాకుండా మనకు అసలు ఒక ప్రక్క మనకు వర్షాలు ఫెయిల్యూర్ అయ్యింది. ఒక ప్రక్క రాష్ట్ర ప్రభుత్వమే చెప్తూ ఉంది అధ్యక్షా, 2014-15లో 664 మండలాలకు గాను, 238 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించినారు.

**12.00 pm**

2015-16 సంవత్సరంలో 359 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారు. కానీ ఈరోజు మాత్రం అన్ని రకాలుగా వ్యవసాయాభివృద్ధి అంటారు. ఏమైనా అంటే రిపోర్ట్స్ అంటారు. ఏదో ఒకటి ట్యాలీ కావాలి కదా! బయట చూస్తే విపరీతమైన అడ్వర్‌టైజ్‌మెంట్. కరవు పారద్రోలాం, కరవును జయించాం, ఇది ఏవిధంగా జయించామంటే రెయిన్‌గన్స్ అంటారు. రెయిన్ గన్ స్టోరీ ఎలా ఉందంటే, నిజంగా చెప్పాలంటే "బాహుబలి" స్టోరీ మాదిరిగానే ఉంది. పది లక్షల ఎకరాలు జలధారలతో చేశారంటా. ఇది ఏవిధంగా నమ్మశక్యమని అడుగుతున్నాను.

పరిపాలన గురించి చూసినట్లైతే మనకు చెప్పేవన్నీ low hanging fruits, real time governance, internet of things, hand holding, level flying field, command control centre, data analytics, predict analytics, latest గా uberization, Uber cabs మాదిరి Uberization. కాకపోతే ఇన్ని Command Control Centres, ఇన్ని Real Time Governance ఉన్నప్పుడు 2015 ఖరీఫ్‌కు సంబంధించి యాక్చువల్‌గా ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద రూ.605 కోట్లు ఇచ్చేది ఉంటే మార్చి 2016కే ఆల్‌రెడీ కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.300 కోట్లు వచ్చింది. ఇంతవరకు రైతులకు ఇంకా రూ.605 కోట్లు రైతులకు చేరలేదన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. Real Time Governance, Command & Control Centre అంటే ఏమిటి అధ్యక్షా! నాకు అర్థం కావడం లేదు. బయటి ఎవరైనా విన్నారంటే ఆ ఇంగ్లీష్ పదజాలం చూసి బ్రహ్మాండంగా ఉందని అంటారు.

ఇండస్ట్రీస్ విషయానికి వస్తే, మనకు Central Statistical Organization (CSO) ఏమని చెబుతుందంటే ఎక్కడే గానీ మే 2014కు గాను 183 పాయింట్లు మాత్రమే కనపరుస్తుంది. నవంబర్ 2016కు వచ్చినట్లైతే 181 పాయింట్లు మాత్రమే కనపరుస్తుంది. మనకు ఎక్కడైనా గానీ Index of Industrial Production చూస్తే 5 శాతం కంటే ఎక్కువగా ఎక్కడా కనపడడం లేదు. ఏవిధంగానైనా సపోర్టివ్‌గా Indirect Tax Revenue Growth చూసినట్లైతే పరిశ్రమలు పెరుగుతాయి. అవి ఎక్కడైనా కనపడాలి. భారతదేశానికి 7.5 శాతానికి indirect tax 29 శాతం పెరుగుతుంటే ఆంధ్ర రాష్ట్రానికి మాత్రం 10.99 శాతానికి 10% కూడా కనపడదు. అయినా కూడా మనం బెస్ట్ అంటారు.

ఫిషరీస్ గురించి, గవర్నర్ ప్రసంగంలో రెండవ పేజీలో చేపల గురించి చెప్పారో, అది మాకు something is fishy అని అర్థమైంది.

(సభలో నవ్వులు)

ఎందుకంటే చేపలు ముఖ్యమే, వెనుకాల నుంచి రాస్తారు గానీ, రెండవ పేజీలో రాశారంటే మాకు ఏదో చేప వాసన వస్తుందని లోపలికి త్రవ్వాం. త్రవ్వుకుంటూ పోతే బయట పడింది ఏమంటే, ఎక్కడైనా... 14 శాతం కంటే పెరుగుదల ఎక్కడా రికార్డ్ కావడం లేదు. కానీ ఇక్కడ చూస్తేనేమో 33, 40 శాతం చెబుతున్నారు. ఏమన్నా అంటే socio economic survey అంటున్నారు. అది చూసినా కూడా tallying అంతంత మాత్రమే. రెండు సంవత్సరాలు అయ్యింది. ఈ చేపల పంచాయితి నాకు తెలుసు, ఇంతటితో ఆపి...

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

ఎందుకంటే రేపు బయటికి పోయామంటే.. ఇంతకు ముందు తప్పు లెక్కలు, గారడి లెక్కలు చెబితే కాకి లెక్కలు చెప్పొద్దు అని అంటుండేవారు. కానీ ఇప్పటి నుంచి చేప లెక్కలు చెప్పొద్దు అనే ప్రమాదం ఉంది. చేప లెక్కలు అని చెప్పి జాగ్రత్తగా ఉండాలి.

Industrial sector లో growth rate చూసినట్లైతే 10 శాతం, సంతోషం.. బ్రహ్మాండంగా ఉంది. దానితోపాటు Partnership Summit లో.. సమ్మిట్ల మీద సమ్మిట్లు, నిన్న మొన్న సుదీర్ఘమైన చర్చ జరిగింది. అందుకనే దాని మీద నేను లోతుగా పోదల్చుకోలేదు. LAQ 2892 ఒకసారి మొన్న ఇచ్చిన రిప్లై చూద్దాం. వైజాగ్‌లో జరిగిన సమ్మిట్‌లో మనకు వచ్చిన రూ.10 లక్షల కోట్లు ఏదైతే ఉందో దానికి సంబంధించిన వివరాలు; (బెల్)

**Employment** ఎలా చూపించారో **SL Infra Projects** లో 27600 మందికి **employment,** ఇంకోచోట **SL Infra Projects** 72000 లో మందికి **employment,** **Vyas Research Centre** లో 12000 మందికి **employment.** మనం గమనించినట్లైతే **Spot Health Services** లో 15000 మందికి, **Cancer Research Centre** కు ఎక్కడైనా గానీ 12000 మందికి **employment** ఉంటుందా? నాకు డౌట్ ఏమంటే పేషెంట్ లెక్కలను **employment** లెక్కల క్రింద తీసుకుంటున్నారా అని.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

**SL Infra Projects etc.** అందరికీ కలిపి లక్ష మందికి ఎంప్లాయ్‌మెంటా? ఈరోజు భారతదేశంలో అతి పెద్ద ప్రయివేటు రంగ సంస్థ రిలయన్స్ వాళ్లు మూడు లక్షల యాభై వేల కోట్ల రెవెన్యూస్ ఉన్నాయి, ఆదాయం ఉంది. అందులో మొత్తం కలిపి 25000 మంది ఉద్యోగులున్నారు. **SL Infra** రెండు చోట్ల ఎంట్రీలు కొట్టుకొని లక్ష మందికి ఉద్యోగాలంటారు. వైజాగ్ స్టీల్ ప్లాంటులో 1700 మంది మాత్రమే పని చేస్తున్నారు. **HPCL** ఎంత పెద్ద పెట్రోలియం కార్పోరేషన్, దాంట్లో 1100 మంది పనిచేస్తున్నారు. కానీ దీనిలో చూపించే లెక్కలు చూడండి, అసలు ఏవిధంగా ఉన్నాయో 10,000 12,000, 13,000 ఇవన్నీ **responsible answers** క్రింద చూపించినట్లైతే దానికి **sanctity** ఏముంటుందో నాకు అర్థం కావడం లేదు. ఇది చాలా బాధాకరమైన పరిస్థితి అని నేను తెలియజేస్తున్నాను. (బెల్)

**MR SPEAKER:** Yes, please conclude..

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్:** ఎక్కడైనా గానీ **Labour Bureau Report** చూస్తే ట్యాలీ కావడం లేదు, **gross fixed capital** చూస్తే ట్యాలీ కావడం లేదు. **14th Finance Commission Recommendation** లో క్లియర్‌గా ఏమి చెప్పారంటే **Revenue Deficit** ఏదైతే ఇవ్వబోతున్నారో, అది ఇచ్చేటప్పుడు మాత్రం మేము ప్రత్యేక హోదా రాష్ట్రాలకు, ప్రత్యేక హోదా లేని రాష్ట్రాలకు **differentiation** లేదన్నారు. దాన్ని తీసుకొని వచ్చి వారు వద్దన్నారని చెబుతారు.

(ఈ సందర్భంలో సమాచార, ఐటీ శాఖా మంత్రి శ్రీ పల్లె రఘునాథ రెడ్డి గారు తాను మాట్లాడడానికి మైక్ కావాలని గౌరవ సభాపతి గారిని కోరారు)

ఇంతకుముందు కూడా సెంటర్‌కు ఏదైతే **divisible pool funds** ఉందో, 62 శాతంలో 32 శాతం రాష్ట్రాలకు వస్తాయి, 30 శాతం కేంద్రం దగ్గర పెట్టుకొని **CSS** ద్వారా..

(మైక్ కట్ చేయబడింది)

**శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (పుట్టపర్తి):** అధ్యక్షా, రెండు, మూడు విషయాలు రాజేంద్రనాథ్‌రెడ్డి గారికి చెప్పి సెట్‌రైట్ చేస్తాను. ఒకటి రెయిన్ గన్స్ గురించి మాట్లాడారు. అనంతపురం జిల్లాలో భయంకరమైన కరవు వచ్చింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా వర్షపాతం కూడా తగ్గింది. చాలామంది రైతులు దాదాపు పది లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయే పరిస్థితి వచ్చింది. ఆరోజు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు అనంతపురం జిల్లాకు వచ్చి, ఆ రైతులను ఆదుకోడానికి చేసిన భగీరథ ప్రయత్నాన్ని కూడా వీరు (ప్రతిపక్షాన్ని ఉద్దేశించి) అపహాస్యం చేస్తున్నారంటే నిజంగా బాధాకరం. ఆరోజు రెయిన్ గన్స్, మోటార్లు, ట్యాంకర్లు వాడాము.

(ఈ సందర్భంలో 'బాబు వస్తే కరవు వస్తుంది, నీళ్లు వస్తాయా?' అని ప్రతిపక్ష సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు)

రాత్రింబవళ్లు ముఖ్యమంత్రిగారు, మంత్రులు, అధికారులు కష్టపడి ఆ రైతుల కష్టాల్లో, నష్టాల్లో భాగం పంచుకోవాలని చేసిన ప్రయత్నాన్ని కూడా అపహాస్యం చేస్తున్నారు. వీళ్ల మాదిరి దుర్వినియోగం చేయాల్సిన అవసరం మాకు లేదు. మేఘమథనం చేశారు, దానికి రూ.120 కోట్లు ఖర్చు చేశారు. 120 చినుకులు కూడా పడలేదు, దుర్వినియోగం చేశారు, దాని గురించి మాట్లాడరు. ఆ ప్రయత్నాన్ని అపహాస్యం చేస్తే అనంతపురం జిల్లా రైతులందరినీ అవమానం చేసినట్లు భావించాలని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను.

అంతేకాదు అధ్యక్షా, ఎంత అన్యాయం అంటే, జగన్మోహన్‌రెడ్డిగారు పట్టిసీమకు వ్యతిరేకంగా మాట్లాడారు. ఉభయ గోదావరి జిల్లాలకు పోయి, మీ నీళ్లు వారు తీసుకోపోతున్నారని చెప్పి, ఆయన రాయలసీమ వాసి, రాయలసీమలో పుట్టాడు, ప్రతిపక్ష నాయకుడికి కొంతమంది ఓట్లు వేశారు.

(ఈ సమయంలో 'ఏకపక్షంగా మాట్లాడుతున్నారు – **Oneway traffic**' అని ప్రతిపక్ష సభ్యులు శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు)

అటువంటి పరిస్థితులలో అక్కడ త్రాగునీరు కూడా రాకూడదని, పట్టిసీమకు వ్యతిరేకంగా మాట్లాడిన వ్యక్తులు.. అది అన్యాయం.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

అధ్యక్షా, రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలి. దాని కోసం విశాఖలో రెండుసార్లు సీఐఐ సదస్సులు జరిగాయి. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి దావోస్ పోయి, ఆ చలిలో న్యూయార్కులో ఫైళ్లు పట్టుకొని తిరిగి, ఈ విధంగా రాష్ట్రంలో ప్రజలు తనపై నమ్మకం, విశ్వాసం, గౌరవం ఉంచారు. ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిని చేశారు. ఈ రాష్ట్ర ప్రజల రుణం తీర్చుకోవాలని అహర్నిశలు కృషి చేసి CII Investment పెడితే దానిని కూడా వక్రమార్గంగా మాట్లాడతారు. ఆరోజున 665 ఎంఓయూలు అయ్యాయి.

**మిస్టర్ స్పీకర్ :** మినిష్టర్ గారూ, తరువాత మాట్లాడండి. Please be seated. Please co-operate.

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ :** అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సంఘం ద్వారా వచ్చే fund transfer ఏదైతే ఉంటుందో 62 శాతంలో ఇంతకు ముందు 32 శాతం autonomy తోపాటు independence తోపాటు రాష్ట్రానికి direct devaluation జరిగేది. 30 శాతం centrally sponsored schemes, Normal Centrally Assistance, Special Centrally Assistance, Additional Centrally Assistance ద్వారా వచ్చేది. "ప్రత్యేక హోదా" రాష్ట్రాలకు ప్రత్యేకంగా వచ్చేది. దానిపై ఎన్నోసార్లు చర్చ జరిగింది. అందరికీ తెలిసిపోయింది. ఈరోజు 14 వ ఆర్థిక సంఘం ఏమి చేసింది, 42 శాతం రాష్ట్రాలకు ఇచ్చింది. అంటే 10 శాతం పెంచింది. అయినా ఇంకా కేంద్రం దగ్గర ఉంది. ఈరోజు "ప్రత్యేక హోదా" ఇచ్చిన రాష్ట్రాలకు డబ్బులు లెక్కేసినట్లైతే దాదాపు మనకు పాత సిస్టంలో ఏదైతే ప్రత్యేక హోదాలకు ప్రత్యేకంగా వస్తున్నదో అది కంటిన్యూ అవుతూ ఉంది కొద్దిగా ఎక్కువ తక్కువ తప్పితే. ఈరోజు ఏవిధంగా చిత్రీకరిస్తున్నారూ, ప్రతిచోట క్రమక్రమంగా ప్రత్యేక హోదా వల్ల లాభం లేదు, అది పచ్చి తప్పు, ఎందుకంటే fund transfer list చూసినట్లైతే ఖచ్చితంగా క్లియర్‌గా కనపడుతూ ఉంది. GST వస్తుందని జీఎస్‌టీ కౌన్సిల్‌లో "ప్రత్యేక హోదా" రాష్ట్రాలకు మాత్రము ప్రత్యేక పన్ను విధించడానికి కౌన్సిల్‌కు ఎందుకు ఈ పవర్ ఇచ్చినట్లు?

**మ.12.10**

ఈరోజున మనం గమనించినట్లైతే మూడు సంవత్సరాల క్రితం ఎలక్షన్ల ముందర "ప్రత్యేక హోదా" అవసరమని ఒకరు, ఎక్కువ కావాలని ఒకరు, (బెల్) ఇంకా ఎక్కువ కావాలని ఒకరు, ఈరోజు చూస్తే, ప్రత్యేక హోదా అనేది "సంజీవిని" కాదు అని అంటున్నారు.

**MR.SPEAKER:** Your time is over.

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి:** ఈ విధంగా కేటాయింపులకు వచ్చినట్లైతే, అసలు రైతు రుణమాఫీ ఒక్కసారి చూడండి. కట్టవలసిన రుణమాఫీ రూ.87వేల కోట్లు. దానికిగాను ఇంతవరకూ సంవత్సరానికి రూ.3వేలకోట్లు ఇక్కడ కేటాయింపులు కనపడుతున్నాయి. రూ.3వేలకోట్లు అసలు దానిమీద ఉన్న వడ్డీలకు కూడా సరిపోదు. అది చూసుకుని, రైతు రుణమాఫీ చేసేశాము, అయిపోయిందని పండగ చేసుకుంటున్నారు అంటే దీనికి ఎవరు ఏమి చెప్పగలుగుతారు.

**MR.SPEAKER:** Please conclude....

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి :** ముందు వచ్చిన డ్వాక్రా రుణాలకు కూడా అదే పరిస్థితి. డ్వాక్రా రుణాలు లక్షణంగా వాళ్లు పొదుపు చేసి కట్టుకుంటుంటే, కట్టేవాళ్లను కూడా అనవసరంగా ఆపి ఈరోజు వాళ్లవన్నీ NP accounts అయ్యే పరిస్థితికి వచ్చి, దానికి అసలు వీళ్లు ఏదైతే అడపాదడపా సంవత్సరానికి రూ.1000కోట్లు చిల్లర కేటాయిస్తున్నారో అది వడ్డీలకు కూడా సరిపోని పరిస్థితుల్లో.... ఈరోజు ఇవన్నీ చూసుకుని మళ్లీ మేము చేసేశాము...

ఒక్కటి అధ్యక్షా, ప్రత్యేక హోదా కానీ, రైతు రుణమాఫీ కానీ, డ్వాక్రా రుణమాఫీ కానీ, నిరుద్యోగ భృతి కానీ మేము చెయ్యము, మేము పెట్టము అని డైరెక్ట్‌గా చెప్పేస్తే ఒక పని అయిపోతుంది. అంతేకానీ మాకు చెయ్యబుద్ధి కాలే..., అవును ఆరోజు చెప్పాము, ఈరోజు చెయ్యబుద్ధి కాలే అని చెబితే సరిపోతుంది, కానీ దానిని ఆపి పెట్టి ఊరికే మధ్యలో మార్చడం తప్పు.

**MR.SPEAKER:** Please conclude...

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి:** ఒక్క నిమిషం అధ్యక్షా, ఇంకొక అయిదు నిమిషాలు..

**MR.SPEAKER:** No, please conclude.

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి:** ప్లాన్ అండ్ నాన్ ప్లాన్ ఎక్స్‌పెండీచర్‌ను ఈరోజు బడ్జెట్ బుక్‌లో చూసినట్లైతే అసలు structural reform అట. దాంట్లో ఏముంది? structural reform, ప్లాన్ అండ్ నాన్‌ప్లాన్ ముందునుంచే ఉండేదే, అది ఒక్కటి పదాలు పోతే Revenue Capital retain అవుతాయి. structural reform ఇంకొకటి balancing అట. అంటే ఇంతకముందు balancing లేదా? దాని తరువాత fresh focus on Capital Expenditure. ఇంతకముందు కూడా ఉంది Capital Expenditure. దాని తరువాత future generations burden on long term loan will come down అట, అంటే భావితరాలకు అప్పు burden తక్కువ అవుతుందట.

మూడు సంవత్సరాలుగా రూ.1,20,000 కోట్లు అప్పు **burden** పెరిగింది. మళ్లీ తక్కువ అవుతుందంటే దీంట్లో ఒకటే అర్థమవుతుంది. **Jargon English** పదాలన్నీ దాంట్లో (బడ్జెట్లో) వాడి రకరకాలుగా చెబుతున్నారు కానీ, **actual** కారణం ఏమిటంటే కేంద్రప్రభుత్వం దీనిని మానెయ్యండి అని చెప్పింది. కేంద్రప్రభుత్వం మానెయ్యండి అని ఎందుకు చెప్పింది? 50, 60 సంవత్సరాలుగా **Nehru cane system** లో మానెయ్యాలని చెప్పి క్లియర్‌గా చెప్పవచ్చు కానీ.......

MR.SPEAKER: Ok please conclude...

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిః** ఇంతకుముందు 2014-15 లో అయితే **Zero Based Budge** ఉండేది. మండల స్థాయిలో కూడా **Zero Based Budget** ఉండేది. అది ఇప్పుడు ఎక్కడైనా వినపడుతోందా? అసలు అన్నిటికంటే **last topic is that** ఈరోజు ఖర్చు చూసినట్లైతే **Flagship programmes** ఒకసారి చూద్దాం. **Flagship programmes** పట్టిసీమ ప్రాజెక్టుకు రూ.1300కోట్లు అని గర్వంగా ప్రతీరోజూ చెప్పకుంటున్నారు. రూ.1300కోట్లకి ఇంకా పెరిగినట్లు కూడా ఉంది. **excess** అంతా లెక్కేస్తే రూ.1500-1600కోట్లు. **Next Flagship** లెక్కేస్తే, వెలగపూడి సెక్రటేరియట్ ఇది టెంపరరీ. పోలవరం వస్తోంది కదా పట్టిసీమను ఎందుకు కడుతున్నారు అంటే ఇది టెంపరరీ అన్నారు.

**MR.SPEAKER:** Ok, please conclude...

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిః** అసెంబ్లీ బిల్డింగ్ టెంపరరీ..

**MR.SPEAKER:** Last one minute please.

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిః** లాస్ట్‌కి పురుషోత్తపట్నం టెంపరరీ......

**MR.SPEAKER:** Please conclude.

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిః** ఇది చూసిన తరువాత నిన్న రాత్రి హోటల్‌లో ఉంటే, ఎందుకంటే మాకు కూడా టెంపరరీ **accommodation** కదా. హోటల్‌లో ఉంటే పక్క టేబుల్‌లో ఇద్దరు కూర్చుని మాట్లాడుకుంటున్నారు. ఏమని మాట్లాడుతున్నారంటే ఏందయ్యా ఇది చుట్టుపక్కల అన్నీ తయారవుతున్నాయి మనకు ఒక పక్క రాజధాని లేదు. అన్నీ టెంపరరీనా అంటే పక్కన ఉన్న అతను ఏమన్నాడో తెలుసా అధ్యక్షా, పట్టిసీమ టెంపరరీ, పురుషోత్తపట్నం టెంపరరీ, వెలగపూడి టెంపరరీ, అసెంబ్లీ టెంపరరీ టి.డి.పి అంటే **temporary development party** అని చెప్పారు..... (మైకు కట్ చేయబడింది)

(ప్రతిపక్షసభ్యులు బల్లలు చరిచారు)

**మిస్టర్ స్పీకర్:** కాలవ శ్రీనివాసులు గారు....

(నీటిపారుదల శాఖామాత్యులు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు)

మినిష్టర్ గారు...

**శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు:** శాసనసభ్యులుగా వచ్చి, ఈరోజు పట్టిసీమ ద్వారా సుమారు 5,000కోట్ల పంటతో నాలుగు జిల్లాల్లో బ్రతికితే కనీస జ్ఞానం లేకుండా, రాయలసీమకి నీళ్లు ఇచ్చి కాపాడితే, బాధ్యత లేకుండా, బుద్ధి, జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారు.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

దీనిని చాలా తీవ్రంగా ఖండిస్తున్నాం. దయచేసి ఈరోజు పురుషోత్తపట్నం ద్వారా విశాఖపట్టణానికి కెనాల్‌ను తీసుకువెళ్తున్నాం. పట్టిసీమ ద్వారా నీళ్లు తీసుకువెళ్తున్నాం. ఈ నిండు అసెంబ్లీలో, ఈరోజు అసెంబ్లీలో కూర్చోని ఆ విధంగా మాట్లాడుతున్నారంటే, బాధ్యతగల శాసనసభ్యులకు ప్రజలే బుద్ధి చెబుతారు.

(ఏంది భాషా, భాషా మార్చుకో, రౌడీలంతా కేబినెట్‌లో ఉన్నారు అని ప్రతిపక్షసభ్యుల స్థానాల నుండి సభ్యులు లేచి అన్నారు)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి. శ్రీనివాసుల గారు..

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

ప్లీజ్...

**శ్రీ కాలవ శ్రీనివాసులు (రాయదుర్గం):** అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అమరావతి రాజధానిగా మనం నడిపిస్తున్న ప్రభుత్వం ఈ రాష్ట్రానికి సంబంధించి 2017-18 ఆర్థిక సంవత్సరానికి గౌరవ ఆర్థిక శాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు గారు ప్రవేశపెట్టిన సంక్షేమ బడ్జెట్ పేదల బడ్జెట్. అంటే ఈ రాష్ట్ర ప్రగతిని బలోపేతం చేసే

బడ్జెట్, రెట్టింపు చేసే బడ్జెట్. ఈ బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు మనస్ఫూర్తిగా మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

(ప్రతిపక్షసభ్యులు తమ సభ్యునికి మాట్లాడడానికి మరో రెండు నిమిషాలు అవకాశం ఇవ్వాల్సిందిగా పోడియం వద్ద నిలబడి సభాపతిని కోరసాగారు)

**MR.SPEAKER:** Please go back to your seats. Yes, continue...( కాలవ శ్రీనివాసులనుద్దేశించి)

**శ్రీ కాలవ శ్రీనివాసులుః** ఇంకొకరు ఉన్నారు....

(మూడు నిమిషాలు అధ్యక్షా, కంక్లూడ్ చెయ్యనివ్వండి అని ప్రతిపక్షసభ్యులు అన్నారు)

12.20pm

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు మాకు రెండు నిమిషాలు ఇవ్వండి సార్ అని అరవసాగారు)

**మిస్టర్ స్పీకర్ ః** ప్లీజ్ గో బ్యాక్ టు యువర్ సీట్స్.. Deemed to have been concluded. దయచేసి కూర్చోండి.

**శ్రీ కాలవ శ్రీనివాసులుః** అధ్యక్షా, ఇంకొకరు ఉన్నారు. ఇంకొకరు మాట్లాడతారు. వారిని మాట్లాడించండి.

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు మాకు రెండు నిమిషాలు ఇవ్వండి సార్ అని అడుగసాగారు)

**మిస్టర్ స్పీకర్ ః** తరువాత ఇంకొకరికి వస్తుంది అవకాశం. మీ మెంబర్స్‌కి అవకాశం వస్తే కంక్లూడ్ చేయవచ్చు.

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు మాకు రెండు నిమిషాలు ఇవ్వండి సార్ అని స్పీకర్‌గారిని కోరసాగారు)
నో, ప్లీజ్ ...

**శ్రీ కాలవ శ్రీనివాసులుః** అధ్యక్షా, వైండింగప్ మీరే.

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు మాకు రెండు నిమిషాలు ఇవ్వండి సార్ అని అరవసాగారు)

**మిస్టర్ స్పీకర్ ః** గౌరవసభ్యులు మాట్లాడటం మొదలు పెట్టిన తరువాత మీరు వచ్చి మళ్లా వెనక్కి పోవడమనేది ఎక్కడి సంప్రదాయమండీ. కంక్లూడ్ చేయమని నాలుగుసార్లు చెప్పాను. మీరు కంక్లూడ్ చేయరూ. నెక్ట్స్ సభ్యుడు మాట్లాడుతారులెండి. నెక్ట్స్ సభ్యుడు కంక్లూడ్ చేసుకోవచ్చు..

(ఆసందర్భంలో వెల్‌లోనున్న జి. శ్రీకాంత్‌రెడ్డి ఎప్పుడు సార్, మేము కంక్లూడ్ చేయలేదు సార్ అని అన్నారు )

One more Member you will get. మీరు కంక్లూడ్ చేయకపోతే నాదా బాధ్యత. నో ప్లీజ్...

**శ్రీ కాలవ శ్రీనివాసులుః** అధ్యక్షా, లక్షయాభై ఆరువేల తొమ్మిది వందల తొంభై ఎనిమిది కోట్ల రూపాయలుగా ప్రతిపాదించిన ఈ బడ్జెట్‌లో సామాన్యుడికి సరైన వాటా లభించిందనేది మా అభిప్రాయం సార్..

(వెల్‌లోనున్న వైకాపా సభ్యులు స్పీకర్‌సార్ అని అరవసాగారు)

ఎందుకంటే అనేక ప్రభుత్వాలు చూశాం. అనేక రాష్ట్రాల్లో బడ్జెట్లు ఇప్పుడే ప్రవేశపెడుతున్నారు. కొన్ని ప్రవేశపెట్టారు. ఆయా అసెంబ్లీల్లో చర్చలు జరుగుతున్నాయి.

**మిస్టర్ స్పీకర్ ః** గో బ్యాక్ టు యువర్ సీట్స్.. నో...

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు మాకు రెండు నిమిషాలు ఇవ్వండి సార్ అని శ్రీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు)

One more Member you will get.

**శ్రీ కాలవ శ్రీనివాసులుః** కానీ ఏరాష్ట్రంలోనూ, ఏ ప్రభుత్వమూ సామాన్యుడి సంక్షేమానికి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఇంత పెద్ద ఎత్తున నిధులు కేటాయించిన సందర్భం లేనే లేదు. ఈరాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఈబడ్జెట్‌లో పెద్దపీట వేయడమనేది చాలా సంతోషించదగ్గ విషయం. ప్రధానంగా మనం చూసుకుంటే, దేశంలో ఎక్కడా లేని విధంగా వెనుకబడిన వర్గాలకు సబ్‌ప్లాన్ అమలుచేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్

రాష్ట్రం. సార్ ఇట్లా మాట్లాడనివ్వకపోతే ఎలా సార్. ప్రశాంతంగా వినండి. మీరు మళ్లీ మాట్లాడవచ్చు. winding up మీదే..

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ కొంతమంది సభ్యులు మరియు శ్రీ పి. అనిల్ కుమార్ సార్ సార్ అని బిగ్గరగా అరవసాగారు)

మీ సభ్యుడే దీనికి ముగింపు వాక్యం పలుకుతాడు. బ్రహ్మాండంగా మాట్లాడవచ్చు. ఇట్లా మీరు.. (మైకు కట్ అయింది)

**మిస్టర్ స్పీకర్:** మీరు చాలా సార్లు ఎజెండానుంచి వెనక్కి వెళ్లదామని చెప్పారు. ఇది కరెక్టుకాదండీ. No question of going back to Agenda. Please go back to your seats. మీ నెక్స్ట్ సభ్యులు మాట్లాడతారు కూర్చోండి. ప్లీజ్ గో బ్యాక్.. నో...

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు మాకు రెండు నిమిషాలు ఇవ్వండి సార్ అని అరవసాగారు)

**శ్రీ కాలవ శ్రీనివాసులు:** మీ సభ్యుడే winding up .. బీసీ సబ్‌ప్లాన్ కింద మొట్టమొదటి సారిగా పదివేల కోట్ల రూపాయలు కేటాయించిన ప్రభుత్వం చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే..

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు మాకు రెండు నిమిషాలు ఇవ్వండి సార్ అని అరవసాగారు)

నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. బలహీనవర్గాలకు సంబంధించిన అంశాలు మాట్లాడేటప్పుడు దయచేసి సహకరించండి. జగన్మోహన్‌రెడ్డిగారు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిగారు, ఆళ్ల రామకృష్ణ రెడ్డిగారు, తిప్పారెడ్డిగారు, విశ్వేశ్వరరెడ్డిగారు, రామచంద్రారెడ్డిగారు దయచేసి మీఅందరికీ కూడా చేతులు ఎత్తి నమస్కరిస్తున్నాను. బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన అంశాలు సభలో మాట్లాడించడానికి కూడా మీకు ఓపిక లేకపోతే ఎట్లా సార్. దయచేసి సభను ఆర్డర్‌లో పెట్టండి సార్.. ఇది మంచి పద్ధతి కాదు. వీళ్లకు సపోర్ట్ శ్రీకాంత్‌రెడ్డిగారు, ఆ వెనుక గౌతమ్‌రెడ్డిగారు ఎంతమంది సార్.. ఏమిటి సార్ ఇది..

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి. It is not fair. దయచేసి కూర్చోండి. Please, co-operate చేయండి. నో...

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు స్పీకర్ సార్ అని అరవసాగారు)

Please go back to your seats. Please... దయచేసి కూర్చోండి. ప్లీజ్ .. చాలా విలువైన సమయం బడ్జెట్ మీద చర్చ.. దయచేసి కూర్చోండి. మీరు మాట్లాడారు. మీ సభ్యులు 60నిమిషాలు మాట్లాడారు. ఇంకా మీరు కంక్లూడ్ చేయకపోతే... extensionకి కష్టమండి. దయచేసి కూర్చోండి. ప్లీజ్ . ప్లీజ్ గో బ్యాక్ .. నో...

(ఆ సందర్భంలో మా డిమాండ్స్ కూడా కొంచెం చెబుతాం సార్ అని వైకాపా సభ్యులు
శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి మరియు కొంతమంది సభ్యులు అన్నారు)

You will get one more opportunity, లేకపోతే క్లారిఫికేషన్‌లో మాట్లాడుదురు. ప్లీజ్ గో బ్యాక్ టు యువర్ సీట్స్. నో ..

(ఆసందర్భంలో శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి అరచి అరచి గొంతు పోతోంది సార్ అని అన్నారు)

జగన్మోహన్‌రెడ్డిగారూ మీ సభ్యులను వెనక్కి పిలవండి. ప్లీజ్, వెనక్కి పిలవండి. No, we cannot give any more time. That is for true. 60 నిమిషాలు మాట్లాడారు. దయచేసి సహకరించండి. శ్రీకాంత్‌రెడ్డిగారూ మీకు టోటల్ టైమ్ 60నిమిషాలు అని చెప్పాం. నో... అవన్నీ పోను...

(ఆ సందర్భంలో వెల్‌లోనున్న వైకాపా సభ్యులు సార్ రెండు నిమిషాలు ఇవ్వండి సార్ కంక్లూడ్ చేస్తారని అన్నారు).

దయచేసి కూర్చోండి. ప్లీజ్ కోపరేట్.. Please, don't dictate the Chair. Please... దయచేసి కూర్చోండి. కష్టమండి. దయచేసి మీ సీట్లలో కూర్చోండి. దయచేసి కోపరేట్ చేయండి... నో...

(ఆ సందర్భంలో వెల్‌లోనున్న వైకాపా సభ్యులు సార్ రెండు నిమిషాలు ఇవ్వండి సార్ కంక్లూడ్ చేస్తారని అన్నారు.

You can't get a chance.

**శ్రీ కాలవ శ్రీనివాసులుః** అధ్యక్షా, బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన అంశాలు మాట్లాడుతుంటే వినే ఓపిక లేకపోతే ఎట్లా సార్ వీళ్లకి. దయచేసి ప్రతిపక్ష సభ్యులు సహకరించాలి. ఎందుకంటే చాలా ప్రాధాన్యమున్న అంశం ఇది. మీరు గంట సేపు మాట్లాడారు. మళ్లీ ఇంకొక సభ్యుడు అవకాశం పొందుతారు. ఇంకా మీకు ఏమైనా అసత్యాలు మిగిలిపోయి ఉంటే అవి కూడా చెప్పవచ్చు. దయచేసి సభా సంప్రదాయాలను గౌరవించండి. వేరే

సభ్యులకు కూడా మాట్లాడే అవకాశమివ్వండి. మీరు మాట్లాడితేనే మాట్లాడినట్లు.. లేకపోతే సభ జరగకూడదనే ఇట్లా అంతరాయాలు సృష్టించడం కరెక్టు కాదు. దయచేసి మీ ద్వారా ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారిని కోరుతున్నాను. దయచేసి మీ సభ్యులను వెనక్కి పిలుచుకోండి. మంచి సంప్రదాయం కాదు.

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి. ప్లీజ్...

(వెల్‌లోనున్న వైకాపా సభ్యులు మరియు శ్రీమతి విశ్వాసరాయి కళావతి ప్లీజ్ సార్, సార్ సార్ రెండు నిమిషాలు సార్ అని అన్నారు)

It is not fair. ఇది మూడవసారో, నాల్గోవసారో మీరు.. ఎజెండాలో తరువాత ఐటెమ్‌కు వెళ్లిన తరువాత, తరువాత సభ్యులు మాట్లాడిన తరువాత.. మేము వెనక్కి పోతాము మళ్లీ మాకు అవకాశం ఇవ్వండి అని అడగటం ఇది కరెక్టు కాదండి. ఇది సంప్రదాయం కాదు. ప్లీజ్ కోపరేట్.. మీ సభ్యుడు 60నిమిషాలు మాట్లాడారు. Interruptions కాకుండా 60నిమిషాలు మాట్లాడారు. మీ పార్టీకి ఇచ్చింది 60నిమిషాలు. శ్రీకాంత్‌రెడ్డిగారూ మీరు 60నిమిషాలకు సరే అని ఒప్పుకున్నారు. ఒకే సభ్యుడు 60నిమిషాలు మాట్లాడారు. తరువాత ఇంకొక సభ్యుడికి అవకాశం ఇస్తానని అన్నాం.. ఇంకా మీరు కోపరేట్ చేయకపోతే ఎలా అండి.

(వెల్‌లోనున్న వైకాపా సభ్యులు ఒకే ఒక్క రెండు నిమిషాలు సార్ అని అన్నారు)

ప్లీజ్... నో ... ప్లీజ్ అలౌవ్ ది హౌస్ టు రన్.. ప్లీజ్.. దయచేసి కూర్చోండి...

(వెల్‌లోనున్న వైకాపా సభ్యులు మూడే మూడు నిమిషాలు సార్ ముగింపు చేస్తారు)

ఇది సబబు కాదండి.. నో దయచేసి కూర్చోండి. Please allow the discussion to continue. నో.. దయచేసి కూర్చోండి. You can't get. Agenda can't go back. Please... ఎజెండా ముందుకే గానీ వెనక్కి ఉండదండి. ప్లీజ్ ...నో ....

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు ఈ సమయం మాకు ఇచ్చిన ఇపాటికే అయిపోయేది అని అన్నారు)

ఎజెండా అంశాలను వెనక్కిపోమని అంటారు. ఇది ఎక్కడి సంప్రదాయమండి. నో...

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు స్పీకర్ సార్ మూడే మూడు నిమిషాలు అని అన్నారు)

నో...

(ఆ సందర్భంలో శ్రీ కాలవ శ్రీనివాసులు గారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

**శ్రీ కాలవ శ్రీనివాసులుః** అధ్యక్షా, మళ్లా మీ సభ్యులు మాట్లాడతారు. అయిపోలేదు. ఇంకా మళ్లీ మాట్లాడవచ్చు. మీరు ఏమి చెప్పదలచుకుంటే అవన్నీ చెప్పవచ్చు. దయచేసి సహకరించండి. ఇది పద్ధతి కాదు. మీరు మాట్లాడితే అందరూ వినాలా? వేరే ఎవరు మాట్లాడినా మూడ్ రాదు. మీరు 20నిమిషాలు మాట్లాడండీ... మాకేమీ అభ్యంతరం లేదు.

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు స్పీకర్ సార్ మూడే మూడు నిమిషాలు అని అన్నారు)

MR.SPEAKER: Can't be given. We can't roll back the agenda. It is not correct. దయచేసి కూర్చోండి.. శ్రీకాంత్‌రెడ్డిగారూ, శ్రీనివాసుగారు మాట్లాడిన తరువాత రెండో సభ్యుడి ప్లేస్‌లో కూడా రాజేంద్రనాథ్‌రెడ్డి గారిని మాట్లాడించండీ. We can't roll back the agenda.. నో..రెండో సభ్యుడిగా రాజేంద్రనాథ్‌రెడ్డి గారిని మాట్లాడించండీ. Rolling back the agenda can never arise. Please...

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు స్పీకర్ సార్ మూడే మూడు నిమిషాలు అని అన్నారు)

మీరు పద్ధతి తెలుసుకోవాలి. నో...

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి మూడు నిమిషాలు ఇవ్వండీ సార్ అని అన్నారు)

ఇప్పుడు ఇవ్వం. తరువాత మాట్లాడుదురుగానీ.. తరువాత as a second Member... కొత్త పద్ధతులు తీసుకురావద్దండీ, అసెంబ్లీలో కొత్త పద్ధతులు పెట్టవద్దండీ.

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు శ్రీ పోలుబోయిన అనిల్ కుమార్, సార్, మూడు నిమిషాలు సార్ అని అరుస్తూ సభకు అంతరాయాన్ని కలిగించసాగారు)

మీరు ఎజెండాను రోల్ బ్యాక్ చేయమంటున్నారు ఇది ఎక్కడా సాధ్యం కాదు, ఎక్కడా చూడలేదు. మీకు, రెండో సభ్యుడిగా రాజేంద్రనాథ్‌రెడ్డి గారిని మాట్లాడమనండి నాకు అభ్యంతరం లేదు. నో...

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు ఈ సమయం మాకు ఇస్తే ఇపాటికే అయిపోయేది అని అన్నారు)

No, it is not correct. సభ్యుడు మాట్లాడటం మొదలు పెట్టిన తరువాత మళ్లీ నేను మాట్లాడతాం అని అనడం కరెక్టు కాదండి. నో... ప్లీజ్ కోపరేట్...నో... ఇది unreasonable అండీ.

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు ఈ సమయం మాకు ఇస్తే ఇపాటికే అయిపోయేది అని అన్నారు)

**శ్రీ పి.విష్ణు కుమార్ రాజు:** అధ్యక్షా, రాజేంద్రనాథ్‌రెడ్డి గారి తరువాత ఇంకో సభ్యుడు మాట్లాడే ముందు తమరు మూడు నిమిషాలు మాట్లాడటానికి..

**మిస్టర్ స్పీకర్:** నో... తరువాత అయినా కూడా రెండో సభ్యుడిగా వారినే మాట్లాడమనండీ.

**శ్రీ పి.విష్ణు కుమార్ రాజు:** ఇప్పుడు కాదు ..It is a fair chance కదా.. మీరు చెప్పింది చాలా సమంజసంగా ఉంది.

**మిస్టర్ స్పీకర్:** ఎజెండా రోల్ బ్యాక్ చేయడం ఏమిటండీ.

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు మూడే మూడు నిమిషాలు సార్ అని అన్నారు)

ప్లీజ్ కోపరేట్ ... నో... ఆరుసార్లు కన్‌క్లూడ్ కన్‌క్లూడ్ అని అడిగాను. టైమ్ తీసుకుంటున్నారు గానీ కంక్లూడ్ చేయడం లేదు. నో ప్లీజ్... కన్‌క్లూడ్ చేయమని ఆరుసార్లు రిక్వెస్ట్ చేశాను. 60నిమిషాలు మాట్లాడిన తరువాత మీరు కన్‌క్లూడ్ చేయలేకపోయారు.

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి కంక్లూడ్ చేస్తాం సార్.. మా డిమాండ్స్ కూడా చెప్పకపోతే ఎలాసార్ అని అన్నారు)

నో.. మీ డిమాండ్స్ మీద మాట్లాడవచ్చు లేదా Appropriations మీద, ఎక్కడైనా మాట్లాడవచ్చు. మీరు సెకండ్ మెంబర్‌గా వారినే మాట్లాడమనండీ. ఇది కరెక్టు కాదు. సంప్రదాయానికి విరుద్ధంగా మీరు అడుగుతున్నారు. నో... పంచాయతీ సమావేశాల్లో కూడా ఎజెండా వెనక్కిపోవడం ఉండదు. అనుభవం ఉన్నా వాళ్లు చెప్పండీ కనీసం.. నో ...

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు రాష్ట్రానికి ఉపయోగపడేది అని శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి అన్నారు)

అందుకని రెండోమెంబర్ టైమ్ కూడా ఆయన్నే మాట్లాడమనండీ. నో...

**మ.12.30**

**మిస్టర్ స్పీకర్‌:** (అప్పటికే వెల్‌ను చుట్టుముట్టిన వైసీపీ సభ్యులనుద్దేశించి): అయిపోయిన అజెండాలో మళ్లీ వెనక్కు పోరు కదా! క్వశ్చన్ ఆఫ్ గోయింగ్ బ్యాక్ ఇన్ ది అజెండా విల్ నాట్ అరైజ్...

( వెల్‌లో వున్న వైసీపీ సభ్యులు సార్, ఇంకో ఐదు నిమిషాలివ్వండి సార్ అని అభ్యర్థిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

**శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి):** సార్, మా పార్టీ తరఫున సెకండ్ మెంబర్‌కు మాట్లాడడానికి అవకాశమివ్వాలి కదా సార్!

**మిస్టర్ స్పీకర్‌:** శ్రీకాంత్ రెడ్డి గారూ, మీరు ఇంత అన్‌ఫెయిర్ అయితే ఎలా? మార్నింగ్ మాట్లాడినప్పుడు గంట సేపు ఇస్తామంటే ఒప్పుకుని వెళ్లారు కదండీ? మళ్లీ ఈ ఫ్లక్చ్యుయేషన్స్ ఏమిటీ?

**శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి:** గంటసేపు ఇస్తామన్నారు కానీ అన్నీ ఇంటరప్షన్సే కదా సార్!

మిస్టర్ స్పీకర్‌: ఇంటరప్షన్స్ పోను కరెక్ట్‌గా గంట సమయం ఇచ్చానండీ. కావాలంటే నా దగ్గర రికార్డులున్నాయి. హౌస్‌లో టైమ్ ప్రకారం రికార్డ్ అవుతుంది. ఐ డోంట్ టెల్ లైస్...

**శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి:** మా తరఫున రెండో సభ్యుడు మాట్లాడడానికి కొంచెం కోఆపరేట్ చేయండి సార్...

**మిస్టర్ స్పీకర్‌:** మీరు కోఆపరేషన్ చేయాలి. ఐయామ్ కోఆపరేటింగ్ మాగ్జిమమ్... వాళ్లు తెలియక మాట్లాడినా అర్థముంది. మీరు ప్రత్యక్ష సాక్షి. ఒప్పుకుని వెళ్లిన తరువాత అలా మాట్లాడకూడదు.

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి: అన్నీ ఇంటరప్షన్సే కదా సార్! కనీసం ఐదు నిమిషాలైనా ఇవ్వండి సార్.....

**శ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి:** కనీసం రెండు నిమిషాలైనా ఇవ్వండి సార్...

**మిస్టర్ స్పీకర్:** మీరు అలా మాట్లాడకూడదు. ఇంటరప్షన్స్ పోను గంట టైమ్ ఇచ్చాను. వాట్ మోర్ యు వాంట్? ఎవ్విరి సెకండ్ ఈజ్ రికార్డెడ్... ప్లీజ్ దయచేసి కూర్చోండి... మీరు కోఆపరేట్ చేయండి. ఇంకొక సభ్యుడు మాట్లాడొచ్చు. లేదా ఆ సభ్యుని బదులు మీరే మాట్లాడొచ్చు మీ ఇష్టం. ప్లీజ్ గోబ్యాక్..... మీరు చెప్పిన టైం ప్రకారం మీరు ఫాలో కావాలి కదా! కొత్త సంప్రదాయాలు ఎక్కడ నుంచి సృష్టించను?

**శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి:** సార్ మాకు రెండో స్పీకర్‌కు డిపార్ట్‌మెంటు గురించి మాట్లాడడానికి ఒక పదినిమిషాలు అవకాశమివ్వండి సార్...

**మిస్టర్ స్పీకర్:** రెండో సభ్యుడికా?

**శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి:** ఒక పది నిమిషాలివ్వండి సర్......

**మిస్టర్ స్పీకర్:** క్వశ్చనే లేదండి. రెండో సభ్యుడి బదులు వారినే మాట్లాడమనండి. ప్లీజ్ గోబ్యాక్...... దయచేసి కూర్చోండి.

**శ్రీ జి.శ్రీ కాంత్ రెడ్డి:** సార్ ఇంపార్టెంట్ విషయాలు మాత్రమే మాట్లాడతాము సర్.....

**మిస్టర్ స్పీకర్:** ఆ విషయాలు కూడా మీకిచ్చిన టైంలోనే మాట్లాడాలి. కానీ మీ ఇంకో సభ్యుడుకి టైమ్ వస్తుంది. ఆ సభ్యుడికి బదులు ఈయననే మాట్లాడమనండి.

(వెల్‌లో వున్న వైసీపీ సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్:** నో...... దయచేసి వెళ్లి కూర్చోండి. డిస్కషన్ నడుస్తుంది. మీరు చెప్పినట్లు హౌస్ నడవదండీ.. ప్లీజ్...... దయచేసి వెళ్లి కూర్చోండి.....

(వెల్‌లో వున్న ప్రధాన ప్రతిపక్ష సభ్యులు ప్రతిపక్షమంటే భయమెందుకు సార్ అని ప్రశ్నించారు)

**మిస్టర్ స్పీకర్:** మీరు కో ఆపరేట్ చేయాలండీ... దయచేసి వెళ్లి కూర్చోండి. మీ తరఫున ఉదయం శ్రీకాంత్‌రెడ్డిగారొచ్చారు. ఆయన ఒప్పుకున్నారు. ఒప్పుకున్న దానిపై మీరు కూడా నిలబడడం లేదు. నేను కూడా ఫ్లెక్స్ అయిపోయి రెండో సభ్యుడికి అవకాశమిస్తానన్నాను.

(వెల్‌లో వున్న వైసీపీ సభ్యులు ఐదు నిమిషాలు అవకాశమివ్వండి సార్ అంటూ అంతరాయం కలిగించసాగారు.)

**మిస్టర్ స్పీకర్:** నో ప్లీజ్..... దయచేసి వెళ్లి కూర్చోండి...

(వెల్‌లో వున్న వైసీపీ సభ్యులు ఐదు నిమిషాలు సార్ అంటూ అంతరాయం కలిగించసాగారు.)

**మిస్టర్ స్పీకర్:** క్వశ్చన్ ఆఫ్ గోయింగ్ బ్యాక్ ఇన్ ది అజెండా విల్ నాట్ అరైజ్... వాళ్లు తెలియకుండా మాట్లాడితే ఫరవాలేదు. కాని మీరు (శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డినుద్దేశించి) ప్రత్యక్షసాక్షి. అలా మాట్లాడకూడదు. ఒప్పుకుని వెళ్లిన మీరు ఇట్లా మాట్లాడడం సరికాదండి.

**శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి:** అన్నీ ఇంటరప్షన్సే కదా సార్.

**మిస్టర్ స్పీకర్:** ఇంటరప్షన్స్ పోను టైమ్ చూపిస్తాను మీకు. వాట్ మోర్ యు వాంట్? హౌస్ వాచ్‌ను బట్టి రికార్డ్ చేశాను నేను. ఐ డోన్ట్ వాన్ట్ టు టెల్ లైస్... ప్లీజ్ గోబ్యాక్......

**శ్రీ జి.శ్రీ కాంత్ రెడ్డి:** కరెక్ట్‌గా 36 నిమిషాలే ఇచ్చారు సార్. మా దగ్గర రోల్ ఉంది.

**మిస్టర్ స్పీకర్:** ఇక్కడ హౌస్ టైం ప్రకారం నాదగ్గర రికార్డు ఉంది. మీరు చెప్పిన ప్రకారం హౌస్ నడవదండి. ఇక్కడ రూల్స్, సంప్రదాయాల ప్రకారం నడుస్తుంది. దయచేసి కూర్చోండి. ప్లీజ్...... గోబ్యాక్......లెజిస్టేటివ్ అఫేర్స్ మినిస్టర్ గారు...

(వెల్‌లో వున్న వైసీపీ సభ్యులు సార్, మీరన్నా చెప్పండి అన్నారు.)

**శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసనవ్యవహారాల శాఖా మంత్రి):** నేనే చెబుతున్నాను మీకిప్పుడు... మీరు మీ నాయకులకు చెప్పండి... అధ్యక్షా, స్పీకర్ గారి దగ్గర్నుంచి అన్నిసార్లు రిక్వెస్ట్ వచ్చినప్పుడు ప్రతిపక్షనాయకులు వినాలి కదా !

(వెల్‌లో వున్న వైసీపీ సభ్యులు సార్, మూడు నిమిషాలన్నా ఇవ్వమని అడిగాం కదా అన్నారు)

**శ్రీ యనమల రామకృష్ణుడు:** మూడు నిమిషాలన్నది కాదు. మీ మెంబర్ మాట్లాడిన తరువాత ఇంకొక మెంబర్‌కు వస్తుంది, అప్పుడు మాట్లాడండి. ఇక్కడ ఇస్యూ ఏంటంటే స్పీకర్ గారు అన్నిసార్లు రిక్వెస్ట్ చేసినపుడు గౌ.ప్రతిపక్షనాయకులు సరే, మేం తరువాత మాట్లాడతాం అంటే ఎంతో గౌరవంగా ఉంటుంది. Speaker Sir, through you, I request the Leader of the Opposition to call back his Members. హౌస్ కంటిన్యూ కావాలి. ఎందుకంటే బడ్జెట్ మీద డిస్కషన్ జరగాలి. నేను దానిపై రిప్లై ఇవ్వాలి. నేను కౌన్సిల్‌కు వెళ్లి కూడా రిప్లై ఇవ్వాలి. స్పీకర్‌గారు అన్నిసార్లు రిక్వెస్ట్ చేస్తే మీకు కర్టసీ కూడా లేదని చాలా క్లియర్‌గా తెలుస్తుంది. చైర్ నుంచి అన్ని సార్లు రిక్వెస్ట్ చేసినా మీరు అలాగే పట్టుబడుతున్నారంటే, I request the Leader of the Opposition to call back his Members.

( వెల్‌లోవున్న వైసీపీ పభ్యులు ఉయ్ వాంట్ జస్టిస్... ఉయ వాం ట్ జస్టిస్ అంటూ గట్టిగా నినాదాలు)

**శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం):** అధ్యక్షా, హౌస్‌లో చర్చలు/డిబేట్స్ జరిగినప్పుడు అపోజిషన్ పార్టీ హౌస్‌లో హుందాగా ప్రవర్తించాలి. నిన్న కూడా ఇదేమాదిరిగా జరిగినప్పుడు నేను కరెక్ట్ చేయడానికి లేచి మాట్లాడినా వాళ్లకు గౌరవం లేదు, అసెంబ్లీ అంటే గౌరవ లేదు, స్పీకర్ అంటే గౌరవం లేదు. రన్నింగ్ కామెంటరీలు చేస్తారు. కోపం రాకుంటే ఏమొస్తుంది అధ్యక్షా? 40 ఏళ్ల నా రాజకీయ చరిత్రలో ఇంత దివాళాకోరు రాజకీయ పార్టీగా తయారయ్యిందంటే బాధేస్తుంది. నేను కూడా ఎంతవరకు కంట్రోల్ చేసుకోవాలో అంతవరకు కంట్రోల్ చేసుకుంటున్నాను. అందరికీ తెలుసు అధ్యక్షా నేను చాలా ఓపికగా ఉంటాను. ఎప్పుడూ ఎమోషనల్‌గా ఫీల్ కాను. అలాంటి వ్యక్తిగా వున్న నాకు కూడా విసుగు, కోపం, ఇరిటేషన్ వస్తున్నాయి. మొన్నొకసారి చూస్తే గవర్నర్ అడ్రెస్ మీద రిప్లై ఇచ్చేటప్పుడు అనుకోకుండా ఒక పొరపాటు దొర్లింది. దానిని కరెక్ట్ చేయాలన్న ఉద్దేశంతోనే నేనిపుడు లేచాను. అవినీతిని అందమొందించడంలోనూ, అభివృద్ధిలోనూ నా ప్రభుత్వం నెంబర్ వన్ అని చెప్పవలసింది దురదృష్టవశాత్తూ అవినీతిలోనూ, అభివృద్ధిలోనూ ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ అని చెప్పినట్లుగా వచ్చింది. చాలామంది పేపర్లలో స్లిప్ ఆఫ్ ది టంగ్ అని ఇచ్చారు. కంటెంట్ కూడా ఒకసారి చూస్తే ఈ ప్రభుత్వం అసత్యాలు చెప్పదు. వాస్తవాలు తప్ప వేరే మాట్లాడం. భారత దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఈ - క్యాబినెట్ తీసుకొచ్చాం, ఈ-ఫైలింగ్ తీసుకొచ్చాం, డిజిటలైజేషన్‌లోనూ, ఈ- ట్రాన్సాక్షన్స్‌లోనూ నెంబర్ వన్‌గా ఉన్నాం . రైస్/పెన్షన్స్/స్కాలర్‌షిప్స్‌అనీ కూడా పద్ధతి ప్రకారం ఇస్తున్నాం. వేటిలోనూ ఒక్క పైసా అవినీతి లేకుండా చూస్తున్నాం. భారత దేశంలోనే అవినితి లేని ఏకైక ప్రభుత్వం మాదని భారత ప్రభుత్వమే చెప్పింది. అందుకే వీళ్లు అవి చూసి బెంబేలెత్తిపోతున్నారు. దాన్ని రికార్డులలో కరెక్ట్ చేయమని కోరుతున్నాను అధ్యక్షా. అందుకనే నేను హుందాగా స్లిప్ ఆఫ్ ది టంగ్ జరిగింది కాబట్టి దాన్ని రికార్డులలో కరెక్ట్ చేయమని కోరుతున్నాను. వీళ్ల ప్రవర్తన చూస్తున్నారు. వీళ్లకు హుందా ప్రవర్తన రాదు. ఇలాంటి ప్రవర్తన చాలా బాధాకరం. వాళ్ల ప్రవర్తను మార్చుకోవలసిన అవసరముంది. దీని వల్ల ప్రజల్లో మీ పరపతి

పెరుగుతుందనుకుంటున్నారేమో కాని మీ పరపతి పోతుంది. ఆ విషయం గుర్తు పెట్టుకొని స్పీకర్ గారుసభను సజావుగా నడపడంలో సహకరించాలని మరొకసారి మీ ద్వారా వాళ్లను కోరుతున్నాను.

**MR.SPEAKER:** My office will correct the records.

( వెల్‌లో ఉన్న వైసీపీ సభ్యులు శ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి ఒక్కసారి ఎన్టీరామారావు గారికి చేసిన అవమానం మీరు గుర్తు చేసుకోండి అని వ్యాఖ్యానిస్తూ అవినీతిలో నెంబర్ వన్ చంద్రబాబు అవినీతిలో నెంబర్ వన్ చంద్రబాబు అని గట్టిగా నినాదాలు చేశారు.)

**మ.12.40**

("అవినీతిలో నంబర్ వన్ చంద్రబాబు" అంటూ పోడియం వద్ద ఉన్న వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

**MR.SPEAKER:** Please go back to your seats.

**శ్రీ కాల్వ శ్రీనివాసులుః** అధ్యక్షా, అవినీతిలో వారు నెంబర్ వన్. అభివృద్ధిలో మేం నెంబర్ వన్. ఏ వేదిక నుంచి అయినా ఈ మాట చెప్పడానికి మేం సిద్ధం.

("అవినీతిలో నంబర్ వన్ చంద్రబాబు" అంటూ పోడియం వద్ద ఉన్న వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

("జైలుకు వెళ్లిన దొంగ జగన్" అని అధికారపక్ష సభ్యులు శ్రీ బోండా ఉమామహేశ్వరరావు అన్నారు)

**MR.SPEAKER:** Please go back to your seats.

("ఏదైనా నంబర్ వన్, నంబర్ వన్ అని అవినీతిలో కూడా నెంబర్ వన్చ్" అని అన్నారని వైఎస్సార్‌సీపీ సభ్యులు శ్రీ పి.అనిల్ కుమార్ అన్నారు)

("అవినీతిలో నంబర్ వన్ చంద్రబాబు" అంటూ పోడియం వద్ద ఉన్న వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

**శ్రీ నారా చంద్రబాబు నాయుడుః** అధ్యక్షా, ఇది మంచి పద్ధతి కాదు. ఈ సభ్యులకు వార్నింగ్ ఇస్తున్నాను.

("ఎవరికిస్తారు వార్నింగ్, మత్తయ్యకు ఇచ్చుకో వార్నింగ్, మాకు వార్నింగ్ ఇవ్వడం కరెక్ట్ కాదు" అని వైఎస్సార్‌సీపీ సభ్యులు శ్రీ ఆళ్ల రామకృష్ణారెడ్డి పోడియం వద్ద నిలబడి అన్నారు)

నోటికి వచ్చినట్లు మాట్లాడడం హుందాతనం కాదు. పోడియం వద్ద నిలబడి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు.

("సార్, సీఎం గారు భయపడ్డారు" అని వెల్‌లో ఉన్న వైఎస్సార్‌సీపీ సభ్యులు శ్రీ పి.అనిల్ కుమార్ అన్నారు)

వారు అలా మాట్లాడుతున్నందుకు చాలా బాధపడుతున్నాం. కొంతమంది నేరస్తులు కలిసి ఇక్కడికి వచ్చారు. వారంతా ఏదో ఒక విధంగా గొడవ పెట్టుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. మేమెంతో సంయమనం పాటిస్తున్నాం. వారి నోటికి ఏది వస్తే అది అడ్డు లేకుండా మాట్లాడుతూ ప్రవర్తించడం, వెల్‌లో కూడా అధికారపక్షంవైపు రావడం సరైనది కాదు. వారి సీట్లలో వారిని కూర్చోమనండి. వారు ఇటువైపు రావడానికి వీలులేదు. వారు ఇక్కడికి వచ్చి గిల్లికజ్జాలు పెట్టుకోవాలని చూస్తున్నారు. గత అసెంబ్లీ సమావేశంలో కూడా అదే జరిగింది. ఈరోజు ఉదయం కూడా చూశాను. బయట మీడియా పాయింట్ వద్దకు అధికారపక్ష సభ్యులు వెళితే ప్రతిపక్ష సభ్యులు అసభ్యంగా ప్రవర్తించారు. ఏమిటిది అధ్యక్షా? వారిని నియంత్రించాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను. మీడియా పాయింట్ వద్ద కూడా మార్షల్స్‌ను పెట్టండి. రౌడీయిజం ఈ రాష్ట్రంలో జరగదు, ఇక్కడా జరగదు, ఎక్కడ కూడా జరగదని తెలియజేస్తున్నాను. మీద్వారా మరొకసారి కోరుతున్నాను. వారిది మంచి పద్ధతి కాదు.

(ప్రతిపక్ష సభ్యులనుంచి తీవ్ర అంతరాయం)

ఈ దేశంలో అవినీతిపరులెవరైనా ఉన్నారంటే అందులో మీరూ, మీ నాయకుడు ముందుంటారు. ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోండి.

("ఓటుకు నోటు - చంద్రబాబు" అంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

అధ్యక్షా, వారి పార్టీకొక సవాలు విసురుతున్నాను. అవినీతిపై చర్చించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. వారేమి చేశారో, మేమేమి చేశామో చర్చించడానికి మేం సిద్ధం. బడ్జెట్‌పైన ఆర్థిక శాఖమంత్రిగారి ప్రసంగం పూర్తయిన తరవాత

అవినీతిపై చర్చించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. ప్రతిపక్ష పార్టీ అందుకు సిద్ధంగా ఉందేమో మీరు కనుక్కోండి. వారిని మీరు అడగండి. వారి దగ్గర ఉన్న డాక్యుమెంట్లు పెట్టమనండి. మాదగ్గరున్న డాక్యుమెంట్లు మేం పెడతాం. వారు అవినీతిపై చర్చించడానికి సిద్ధంగా ఉంటే మేం సిద్ధం.

(ప్రతిపక్ష సభ్యులనుంచి తీవ్ర అంతరాయం)

ఏమి మాట్లాడుతున్నారు మీరు? ఏదంటే అది మాట్లాడడం ఏమిటి?

**మిస్టర్ స్పీకర్:** జగన్మోహన్‌రెడ్డిగారికి, ఈ సభకు విజ్ఞప్తి చేస్తున్నాను. గౌరవసభ్యులు శ్రీ రాజేంద్రనాథ్‌రెడ్డిగారు వారికిచ్చిన సమయంలో మాట్లాడారు. వారికిచ్చిన మొత్తం సమయం 62 నిమిషాలు.

("అవినీతిపై చర్చ జరగాలి" అని వైఎస్సార్‌సీపీ సభ్యులు పదే పదే నినాదాలు చేస్తూ సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు)

శ్రీకాంత్‌రెడ్డిగారు ఉదయం వచ్చి మా పార్టీ సభ్యులు మొత్తం 60 నిమిషాలు మాట్లాడతామని ఒప్పుకొని వెళ్లారు. రాజేంద్రనాథ్‌రెడ్డిగారిని బడ్జెట్‌పై ప్రసంగం సమయంలో గంట పూర్తయిన తరవాత నాలుగుసార్లు ముగించమని చెప్పాను. కానీ ముగించలేదు. 62 నిమిషాలు దాటిన తర్వాత ఆపమని చెప్పాను.

(ప్రతిపక్ష సభ్యులనుంచి తీవ్ర అంతరాయం)

మీరు మీ సీట్లకు వెళ్లండి. దయచేసి నేను చెప్పేది వినండి. తరవాత ముగించడానికి సమయం కావాలన్నారు. అప్పటికే సభ్యుడు మాట్లాడుతున్నారు కాబట్టి ఆ సభ్యుడి ప్రసంగం పూర్తయిన తరవాత మీకు మరలా అవకాశం ఇస్తాను కాబట్టి రెండో సభ్యుడినైనా మాట్లాడమనండి. లేదా వారికి బదులుగా వేరే ఎవరినైనా మాట్లాడమని చెప్పాను. శ్రీకాంత్‌రెడ్డిగారు మా రెండో సభ్యుడు మాట్లాడే ముందు రాజేంద్రనాథ్‌రెడ్డిగారికి మూడు నిమిషాలు సమయమిస్తే ముగిస్తారని చెప్పారు. చర్చ తరవాత నేను ఇపుడు చివరిగా శ్రీకాంత్‌రెడ్డిగారికి చెప్పాను. ప్రస్తుత సభ్యుడు మాట్లాడడం పూర్తయిన తరవాత వైసీపీ తరపున రెండో సభ్యుడు మాట్లాడే ముందు మూడు నిమిషాలు సమయమిస్తానని చెప్పగా వారు ఒప్పుకున్నారు. అందుకు మీరు కూడా ఒప్పుకోవడంలేదు. మీరు అడిగినదానికి నేను ఒప్పుకున్నాను. కానీ మీ పార్టీ నుంచి ఒప్పుకున్నదానికి కూడా మీరు ఒప్పుకోవడంలేదు. మీరు ఒప్పుకున్నదానికి కూడా కట్టుబడకుండా,

కాదు ఇప్పుడే మాట్లాడతామనడం ఎంతవరకు రీజనబుల్, ఎంత ప్రజాస్వామికమో మీరు ఆలోచించండి. మీరు అడిగినదానికి నేను ఒప్పుకున్నాను. మీ రెండో సభ్యుడు మాట్లాడే ముందు రాజేంద్రనాథ్‌రెడ్డిగారికి ముగించడానికి అవకాశం ఇస్తానంటే అప్పుడు ఒప్పుకున్నారు. శ్రీకాంత్‌రెడ్డిగారు చెప్పిన దానికి నేను ఒప్పుకున్నాను, కానీ నేను చెప్పినదానికి మీరు ఒప్పుకోవడంలేదు. సభ నడవడం మీకు ఇష్టం లేదని, మీరు అందుకు సిద్ధంగా లేరని సభ భావించాలి. నన్ను ఏమి చేయమంటారు? మీరు అడిగినదానికి నేను ఔట్ ఆఫ్ ది వే ఒప్పుకున్నాను. కానీ మీరు సహకరించడంలేదు. ఏమి చేయాలి నేను?

(వైఎస్సార్‌సీపీ సభ్యులు పోడియం వద్దనుంచి తిరిగి తమ సీట్లకు వెళ్లారు)

What more I can do? మీరు చెప్పండి నేనేమి చేయాలో. ఇదేమి పద్ధతో చెప్పండి. ఇలా ఉంటే సభ ఎలా జరుగుతుంది? ఔట్ ఆఫ్ ది వే నేను ఒప్పుకుంటున్నాను. కాల్వ శ్రీనివాసులు గారూ.

**శ్రీ కాల్వ శ్రీనివాసులు (రాయదుర్గం):** అధ్యక్షా, బడ్జెట్‌లో అనేక రకాలుగా వారి వారి ప్రాధాన్యతలు మనం గమనిస్తున్నాం. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వానికి బడుగు బలహీనవర్గాల పట్ల, సామాన్యుడిపట్ల ఎంత బాధ్యత ఉందో ఆయా వర్గాలకు ఈ బడ్జెట్‌లో కేటాయింపులద్వారానే చాలా స్పష్టంగా ప్రభుత్వం తన విధానాన్ని తెలియజెప్పినట్లు అయింది. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, రైతుల సంక్షేమం కోసం అన్ని వర్గాలకు ఎన్నో వేల కోట్ల రూపాయలు సంక్షేమ కార్యక్రమాలకు ప్రకటించిన బడ్జెట్ ఈ బడ్జెట్. అందుకని దీనిని పేదల బడ్జెట్‌గా, బడుగుల బడ్జెట్‌గా నేను అభివర్ణిస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు చప్పట్లు కొట్టారు)

అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయం కొన్ని కుటుంబాలకు, కొద్ది మంది వ్యక్తులపరమైపోయి సామాన్యుడు రాజకీయాలకు సుదూరంగా ఉన్న సందర్భంలో మహానుభావుడు నందమూరి తారకరామారావుగారు రాజకీయ పార్టీని స్థాపించి బడుగులకు తెలుగుదేశం పార్టీని ఒక వేదికగా చేసి ఎంత పెద్ద కోటీశ్వరుడైనా, ఎన్ని వందల కోట్ల రూపాయల ఆస్తి ఉన్నా సామాన్యుడి గుడిసె ముందుకెళ్లి వంగి వంగి ఓట్లు అడిగే పరిస్థితి తీసుకుచ్చిన మహానాయకుడు నందమూరి తారకరామారావే అన్న విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రాజకీయాలలోనే కాదు, ప్రభుత్వ సంక్షేమంలో, ప్రభుత్వ పథకాలలో, ప్రభుత్వ ధనంలో సామాన్యుడికి సమాన వాటా కల్పించే పరిస్థితి ప్రారంభమైనదంటే అది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం వలనే అన్న విషయాన్ని ఈ సందర్భంగా చెప్పదలచుకున్నాను.

**12.50PM**

అత్యంత పాలనానుభవం ఉన్న మా ఆర్థిక మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు గారు స్వయంగా బలహీన వర్గాల ప్రతినిధి. మేమందరం గర్వపడుతుంటాం. అనేక ప్రభుత్వాలను మనం చూశాం. కాంగ్రెస్ ప్రభుత్వం చూశాం. రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, కాంగ్రెస్ 10 సంవత్సరాల పాలనా కాలంలో హోమ్ మంత్రి, ఆర్థిక మంత్రి, రెవెన్యూ మంత్రి, స్పీకర్, చివరకు చీఫ్‌విప్ కూడా ఎవరున్నారో మనం చూశాం. కానీ ఈరోజు బలహీన వర్గాల పట్ల తెలుగుదేశంపార్టీకి, చంద్రబాబు నాయుడుగారికి ఎంత అవ్యాజ ప్రేమాభిమానాలున్నాయో మనం చూస్తున్నాం. ఒకవైపు ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు గారిని, రెవెన్యూ శాఖ మంత్రి కె.ఇ.కృష్ణమూర్తి గారిని చూసి మేమందరం గర్వంగా ఫీలవుతుంటాం. అంటే సామాజిక న్యాయమే కాదు, ప్రభుత్వంలో నిజమైన భాగస్వామ్యం తెలుగుదేశంపార్టీ పాలనా కాలంలోనే లభిస్తున్నది. అందుకనే ఈ బడ్జెట్‌లో బి.సి.లకు, ఎస్సీలకు, దళితులకు, బడుగు, బలహీన వర్గాలకు ఇంత ప్రాధాన్యం లభించిందంటే దీనికి కారణం తెలుగుదేశం పార్టీకి, తెలుగుదేశం ప్రభుత్వానికి ఆయా వర్గాల ప్రయోజనాల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని మీద్వారా నేను మనవి చేస్తున్నాను.

బి.సి.ల సంక్షేమానికి 2015-16లో రూ.6640 కోట్ల నిధులను కేటాయించిన ప్రభుత్వం, అట్లాగే 2016-17 లో రూ.8832 కోట్లు కేటాయించడం ద్వారా ప్రతీ సంవత్సరం పెంచుకుంటూ పోయి రెండు సంవత్సరాలలో రూ.15,472 కోట్ల రూపాయలు బి.సి.ల కోసమే ఖర్చు పెట్టిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను. 2017-18 ఆర్థిక సంవత్సరంలో రూ.10,000 కోట్ల నిధులను బి.సి.సంక్షేమానికి, అభివృద్ధికి కేటాయించడమంటే ఆషామాషీ కాదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో నడుస్తున్న తెలుగుదేశం ప్రభుత్వం బి.సి.ల ప్రభుత్వం, బీదోళ్ల ప్రభుత్వమని గర్వంగా చెప్పుకుంటున్నాము. 6,90,663 మంది విద్యార్థులకు రూ.998 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంటు కొరకు కేటాయించడం జరిగింది. బి.సి. కార్పొరేషన్‌కు రూ.615 కోట్లు కేటాయించారు. 10 ఫెడరేషన్లకు రూ.295 కోట్లు కేటాయించారు. అంటే రూ.910 కోట్లు ఈ మూడు విభాగాలకే కేటాయించిన సందర్భాన్ని మీద్వారా సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. దీనిని బట్టి ఆయా అంశాల ద్వారా ఎంత మంది లబ్ధి పొందుతున్నారో, డబ్బులన్నీ సామాన్యుడికి నేరుగా ఏ విధంగా చేరుతున్నాయో మనం కళ్లారా చూస్తున్నాం. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చూశాం. ఒకప్పుడు 2004 ఎన్నికల దరిమిలా రాజశేఖర్‌రెడ్డి గారు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే తెలుగుదేశం పార్టీకి బి.సి.లు పట్టుగొమ్మలుగా ఉన్నారని కసితో, కక్షతో బి.సి.లను ఈ రాష్ట్రంలో అణగదొక్కారు. రాజకీయంగా, ఆర్థికంగా అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసి బి.సి.కార్పొరేషన్ మూతపడే పరిస్థితికి తీసుకు వచ్చారు. ఆరోజు డిగ్రీ, ఇంజనీరింగ్ చదువుతున్న బి.సి. విద్యార్థులు ఫీజులు కట్టడానికి డబ్బులు లేక రక్తం అమ్ముకుని ఫీజులు కట్టుకున్న ఉదంతాన్ని మనం ఆనాడు పత్రికల్లో చదివాం. అది ఆ చీకటి పరిపాలన. కానీ ఈరోజు, నెల నెలా ఉద్యోగులకు ఏ విధంగా జీతాలు వస్తున్నాయో, బి.సి. విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంటులు అందుతున్న సందర్భాన్ని మనం ఈరోజు చూశాం. రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా దిగిపోయే నాటికి ఈరాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంటు గానీ, స్కాలర్‌షిప్పులు గానీ రూ.3600 కోట్ల బకాయిలు ఉండేవి. కానీ వాళ్లు రాజశేఖర్ రెడ్డి గారి పరిపాలన గురించి ఆహా, ఓహో అంటారు. కానీ బీసీలను ఆది నుంచి ఆదుకున్నది తెలుగుదేశం ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ. అన్ని రకాలుగా వారిని

గౌరవించింది, గౌరవిస్తున్నది, భవిష్యత్తులో అన్ని రకాలుగా వారిని అభివృద్ధి చేసేది తెలుగుదేశం ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ అని చెప్పేందుకు నాకు ఎలాంటి సందేహం లేదు.

అధ్యక్షా, కాపులకు అనేక తాయిలాలు ఇస్తామని, రిజర్వేషన్లు ఇస్తామని చెప్పని కాంగ్రెస్ మేనిఫెస్టో ఏదైనా ఉందా? 2004 మేనిఫెస్టోలో వాళ్లు చెప్పలేదా? 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు కాపుల గురించి ఒక్కటంటే ఒక్క మాటైనా మాట్లాడారా? ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టి మంజునాథ్ కమీషన్ వేయడం ద్వారా, కాపులకే కాదు తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో అనేక రకాల హామీలిచ్చాం. "డి" గ్రూపులో ఉండే వాళ్లను "సి"గ్రూపులో, "సి" గ్రూపులో ఉండే వాళ్లను "బి" గ్రూపులో, "బి"గ్రూపులో ఉండే వాళ్లను "ఎ" గ్రూపులో చేర్చాలని రకరకాల విజ్ఞప్తులు వచ్చిన నేపథ్యంలో వాటన్నింటినీ పరిశీలించమని, ప్రభుత్వానికి తగిన సిఫారసు చేయమని మంజునాథ్ కమీషన్‌కు ఆ బాధ్యతను అప్పజెప్పి, చిత్తశుద్ధితో కాపుల సమస్యను పరిష్కారం చేయాలనుకుంటున్న ప్రభుత్వం ఈ ప్రభుత్వం. ఒకవైపు సామాజికంగా, రాజకీయంగా వాళ్ల ఎదుగుదలకు తగిన చర్యలు తీసుకుంటూనే ఆర్థికంగా వాళ్లకు అన్ని రకాలుగా సహాయం చేయడానికి ఈ బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించడమనేది సాహసోపేతమైన నిర్ణయం. కాపుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

చేనేత కార్మికులు తర తరాలుగా కులవృత్తిని నమ్ముకుని బతుకుతున్న బడుగు వర్గాలు. కానీ ఏ ప్రభుత్వంలోనూ గడచిన 10 సంవత్సరాల కాలంగా వారికి అనేక రకాల సమస్యలు వచ్చినా, ఆకలి బాధలతో ఆత్మహత్యలు చేసుకున్నా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మొసలి కన్నీరు కార్చింది గానీ వాళ్లను ఆదుకోవడానికి కనీస చర్యలు కూడా తీసుకోలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.110 కోట్ల రుణమాఫీని ప్రకటించి చిత్తశుద్ధితో అమలు చేస్తున్న సంగతిని మీద్వారా సభ దృష్టికి తీసుకు వస్తున్నాను.

ఈ రాష్ట్రంలో దళితులను, గిరిజనులను, మైనారిటీలను ఓటు బ్యాంకు రాజకీయం కోసం విచ్చలవిడిగా ఉపయోగించుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ. మాటలు చెప్పారు తప్ప ఎప్పుడూ వాళ్ల సంక్షేమానికి కనీస చర్యలు కూడా తీసుకోని సందర్భం మనం చూశాం. కానీ ఈ ప్రభుత్వం ఎస్సీ సంక్షేమానికి 2017-18 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.9847 కోట్లు కేటాయించడం ద్వారా ఎస్సీల అభ్యున్నతికి, సంక్షేమానికి ఎంతగా కట్టుబడి ఉన్నామో మేము చెప్పదలచుకున్నాం. కేవలం ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలకు గత ఏడాదికన్నా 84 శాతం అధికంగా ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయింపులు చేయడం జరిగింది. గత రెండేళ్లలో రూ.11,036 కోట్లు ఎస్సీ సంక్షేమానికి, అభివృద్ధికి ఖర్చు చేసిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని మీద్వారా నేను మనవి చేసుకుంటున్నాను. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సుమారు రూ.1000 కోట్లు సబ్సిడీ రుణాలివ్వాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషించదగ్గ విషయం.

గిరిజనుల సంక్షేమం కోసం రూ.3099 కోట్లు కేటాయించడం జరిగింది. మీద్వారా ఒక విషయాన్ని నేను సభ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. ముఖ్యంగా దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలకు సంబంధించి చదువు అనేది ఒక ఆయుధం. చదువు అనేది వాళ్లకు ఒక ఆస్తి. అట్లాంటి చదువు నాణ్యమైన చదువు అయితే

వాళ్లు కూడా జీవితంలో రాణించేందుకు అవకాశం ఉంటుంది. నాకు తెలిసీ బహుశా భారతదేశంలో దళితులకు, గిరిజనులకు, వెనుకబడిన వర్గాలకు ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేసిన మొదటి నాయకుడు ఎన్‌టి రామారావు గారు.

1.00 pm

తర్వాత చంద్రబాబు నాయడు గారు 1995 నుంచి 2004 మధ్య కాలంలో ఆశ్రమ పాఠశాలకు అద్భుతమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌నిచ్చి మంచి నాణ్యమైన విద్యను వాళ్లకు అందించడం ద్వారా, సగటున 90 శాతం మంది ఫస్ట్ క్లాస్‌లో పాస్ అయ్యే విధంగా దళితులను, గిరిజనులను, బీసీలను తీర్చిదిద్దిన ప్రభుత్వం గత తెలుగుదేశం ప్రభుత్వం. మళ్లీ ఆ పూర్వ వైభవం ఈ మూడు సంవత్సరాలుగా మనం చూస్తున్నాం. ఎక్కడికి వెళ్లినా సరే, వాళ్లకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా, నాణ్యమైన విద్యను, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అదించడం జరుగుతోంది. ఇదొక సామాజిక పెట్టుబడి. మంచి ప్రతిభావంతుల్ని సమాజానికి అందించే కృషిలో ఎస్సీ సంక్షేమం గానీ, బీసీ సంక్షేమం గానీ, అట్లాగే ఎస్టీ సంక్షేమం గానీ చాలా క్రియాశీల పాత్రను పోషిస్తాయనే విషయంలో ఎలాంటి సందేహం లేదు.

అట్లాగే ఈరోజు మైనారిటీలు. మైనారిటీలకు రిజర్వేషన్లను యరచూపి వాళ్లను నిలువునా మోసం చేసిన గత ప్రభుత్వాలను మనం చూశాము. ఈ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం రూ.840 కోట్ల నిధులను కేటాయించడం ద్వారా, వాళ్లకు అనేక రూపాల్లో సహాయాలు అందుతున్న సందర్భాలను మనం చూశాము. నా నియోజకవర్గంలో కూడా మైనారిటీలు ఉన్నారు. చాలా మంది మైనారిటీలు ఆడ పిల్లల పెళ్లిళ్లు చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. దుల్హాన్ స్కీము మాకు చాలా ఉపయోగపడుతోంది, మాకు చాలా సహాయకారిగా ఉంటోందని పలువురు ముస్లిం సోదరులు నా దగ్గర చెప్పిన విషయాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. అట్లాగే క్రిస్టియన్ మైనారిటీలకు కూడా రూ.35 కోట్లను కేటాయించడం జరిగింది. జెరూసలేం యాత్ర చేసే యాత్రికులకు ఇచ్చే రాయితీని రెట్టింపు చేసిన సందర్భాన్ని మనము చూస్తున్నాము. ఈ రాష్ట్రంలో పేదరికానికి శతాబ్ధాల చరిత్ర ఉంది. సమాజంలో దాదాపు 60 నుంచి 65 శాతం మంది బడుగు, బలహీన వర్గాలు, సామాన్యులు బ్రతుకుతున్నారు. వాళ్లు చేతివృత్తులు, కులవృత్తులు లేక దిన కూలీలుగానో, వ్యవసాయం మీద ఆధారపడో బ్రతికేవాళ్లు ఉన్నారు. వాళ్లందర్నీ ఈరోజు ఒక మంచి మార్గంలోకి తీసుకురావడానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించడానికి చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు బహుశా భారతదేశంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ జరగడంలేదు. జరిగిన దాఖలాలు కూడా మనకు చరిత్రలో ఎక్కడా కనిపించవు.

దాంట్లో ఒకటి ఎన్‌టిఆర్ బరోసా పథకం. వితంతువులకు, వికలాంగులకు, వృద్దులకు పెన్షన్లను రూ.200, రూ.500 ఇచ్చి, మా ఫోటోను పెట్టుకోండి, రాజశేఖరరెడ్డిగారిని దేవుడిగా చూడండని విపరీతంగా ప్రచారం చేసుకున్నారు. మాకు తెలిసి అప్పట్లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే దానినే సగానికి సగం కుదించి, సంఖ్య పెంచి వీళ్లు ఉచిత

ప్రచారం చేసుకున్నారు తప్ప, రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆరోజు ఇచ్చింది చాలా తక్కువనే విషయాన్ని ఈ సందర్భంగా తమరి దృష్టికి తీసుకొస్తున్నాను. రాష్ట్రంలో ఈరోజు 45 లక్షల 68 వేల మందికి రూ.5,600 కోట్లను, ప్రతి ఏటా "ఎన్‌టిఆర్ బరోసా" పథకం పేరుతో నెలనెల టంచనుగా పెన్షన్లను ఇస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని ఈ సందర్భంగా నేను మీకు మనవి చేస్తున్నాను. కేంద్రం నుంచి వచ్చే డబ్బులు కూడా చాలా తక్కువ కేవలం రూ.249.29 కోట్లు మాత్రమే. గత ఏడాది 9,32,568 మందికి విడుదలైన విషయాన్ని ఈ సందర్భంగా మీ దృష్టికి తెస్తున్నాను.

ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం ఇస్తోంది రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోందని కూడా కొంత మంది సభ్యులు అసత్యాలను పలుకుతున్నారు. దానిని కూడా నేను తమరి దృష్టికి తీసుకొస్తున్నాను. కానీ ఈరోజు సామాన్యుడి పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి, అట్లాగే మా నాయకుడు చంద్రబాబు నాయుడుగారు ఎన్నికలకు ముందు చేసిన పాదయాత్రలో, బలహీన వర్గాలు, వితంతువులు, వికలాంగులు, వృద్ధులు ఆయన దగ్గరకొచ్చి నీవు మాకు పెద్ద కొడుకుగా ఉండు నాయన, మా పరిస్థితి చాలా దీనంగా ఉంది, కాబట్టి మమ్మల్ని ఆదుకోమని అడిగినప్పుడు చలించిపోయి, ఆరోజు చేసిన ప్రకటనకు కట్టుబడి, ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, వనరుల కొరత ఉన్నా, ఏటా రూ.5600 కోట్లను పెన్షన్ల కోసం ఖర్చు చేస్తున్న ప్రభుత్వం ఈ ప్రభుత్వమనే విషయాన్ని తమరి ద్వారా చెప్పదల్చుకున్నాను.

రాష్ట్రంలో లేదా సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు, పదేళ్ల కాంగ్రెస్ పార్టీ పరిపాలనా కాలంలో డ్వాక్రా సంఘాలను నిర్వీర్యం చేశారు. కేవలం ముఖ్యమంత్రి సభలకు వచ్చే జనంగా వాళ్లను చూశారు తప్ప, ఎప్పుడు కూడా డ్వాక్రా మహిళల సంక్షేమానికి గానీ, వాళ్ల ప్రగతికి గానీ పని చేసిన దాఖలాలు లేవు. పావలా వడ్డీ అన్నారు, వడ్డీ లేని రుణాలు అన్నారు, చివరికి వాళ్ల నెత్తిన అప్పులు పెట్టి వాళ్లు మైక్రోఫైనాన్స్‌ల దగ్గర అధిక వడ్డీలకు తీసుకొచ్చి దాదాపు 280 మంది మహిళలు ఆత్మహత్యలు చేసుకున్నారు. కేవలం ఆరోజు కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం వలన, కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ల పట్ల శ్రద్ధ చూపకపోవడం వలన మైక్రోఫైనాన్స్ భాదితులు వేలాది మంది, మనం ఎక్కడికెళ్లినా ఈ రాష్ట్రంలో కనిపిస్తారు. అందుకనే రాష్ట్రంలో ఉన్న 82.91 లక్షల మంది డ్వాక్రా సభ్యులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున పెట్టుబడి నిధిని అందించాలని నిర్ణయించిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం, దీని కోసం ఇప్పటికే ఒక్కొక్కరికి రూ.6 వేల చొప్పున రూ.4,972 కోట్లను విడుదల చేయడం జరిగింది. 15 నెలలు వడ్డీ క్రింద కూడా రూ.1338 కోట్లను ప్రభుత్వమే చెల్లించింది. ఈరోజు ఒకటే చెబుతున్నాము. డ్వాక్రా మహిళల 'రుణమాఫీ' అన్నారు, 'పెట్టుబడి నిధి' అంటున్నారు, 'చంద్రన్న పసుపు కుంకుమ' అంటున్నారు. ఈ విధంగా ఈ పథకాన్ని ప్రతిపక్షం అవహేళన చేస్తోంది. నేను ఒక్కటే అడుగుతున్నాను. డ్వాక్రా సంఘాల రుణమాఫీకి పది, పన్నెండు వేల కోట్లు అవుతుంది. ఈ రోజు మేమిస్తున్న డబ్బులు అంతకంటే అధికంగానే ఇస్తున్నాం తప్ప ఎక్కడా తగ్గించలేదు.

పదేళ్ల కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో సాధారణ సంఘ సభ్యులు బ్యాంకులను అప్రోచ్ కాలేక చాలా మంది అప్పులను తీసుకోలేకపోయారు. అట్లాగే తీసుకున్నా చాలా మంది తిరిగి కట్టారు. ఆరోజు మహిళలందరూ కూడా, గౌరవ ముఖ్యమంత్రిగారితో మీరిచ్చే డబ్బు మాకందరికీ సమానంగా పంచండి, అట్లాగే అందరూ లబ్ధిపొందే విధంగా చూడమని చెప్పినప్పుడు, 82 లక్షల 91 వేల మంది సభ్యులందరికీ ఈ డబ్బులను ఇవ్వాలని నిర్ణయించి, వాళ్లు ఆ పెట్టుబడి నిధిలో మళ్లీ బ్యాంకులో నుంచి రుణం తీసుకొని, ఆ రుణంతో ఒక యాక్టివిటీని చేసి సంపాదించి ఆ బ్యాంకులకు రుణాలను చెల్లించాలనేది ఈ ప్రభుత్వ ఉద్దేశం.అంటే స్వయంసహాయక సంఘాలు, డ్వాక్రా సంఘాలు స్వయంపోషక సంఘాలుగా ఎదగాలని, ఆ సంఘాలన్నీ రేప్పొద్దున ఆర్థిక యాక్టివిటీలో ముందుండాలనే ఉద్దేశంతో చేసిన కార్యక్రమం. దానిని కూడా తప్పుపట్టే పరిస్థితిని మనం చూశాము. ఉపాధి హామీ పథకం నిధులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటుందో ఈరోజు మనం చూశాము. గత సంవత్సరం రూ.5,700 కోట్లు ఉపాధి హామీ నిధులను కేంద్రం నుంచి తెచ్చుకోగలిగాము. దేశంలోనే ఇది నెంబర్ వన్. ఏ రాష్ట్రం కూడా మన దరిదాపుల్లో లేదు.

**1.10 p.m.**

దీనితో పాటు పేదల సంక్షేమం గానీ, లేదా వాళ్లు ప్రభుత్వం నుంచి అందుకుంటున్న కార్యక్రమాలు ఏవైతే ఉన్నాయో, అందులో ప్రధానమైనది ప్రజా పంపిణీ వ్యవస్థ. భారతదేశానికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ప్రజా పంపిణీ వ్యవస్థ ఒక ఆదర్శం. Full proof system, ఎక్కడ కూడా, ఒక్క రూపాయి కూడా అవినీతి లేకుండా ప్రజా పంపిణీ వ్యవస్థను నడుపుతున్న ప్రభుత్వం చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం. అందుకనే, ఆ ప్రజా పంపిణీ వ్యవస్థకు ప్రస్తుత బడ్జెట్‌లో రూ. 2800.00 కోట్ల కేటాయింపు జరిగింది. అట్లాగే విద్యుత్ సబ్సిడి కోసం రూ.3300.00 కోట్లు, గృహ నిర్మాణ రంగానికి రూ.1456.00 కోట్లు, డ్వాక్రా సంఘాల పెట్టుబడి నిధి క్రింద రూ. 1600.00 కోట్లు, రైతుకు రుణ ఉపశమనం క్రింద ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ.3600.00 కోట్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. అందు నిమిత్తం గౌరవ ఆర్థిక శాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం.

ఈరోజున ఈ ప్రభుత్వానికి నీటిపారుదల రంగం పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో తమ ద్వారా ఈ సభ దృష్టికి తెచ్చే ప్రయత్నం చేస్తాను సార్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నపూర్ణగా పిలువబడే రాష్ట్రం. అట్లాంటి రాష్ట్రంలో ఆనాడు 2004వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం "అన్నదాతల ఆత్మహత్యల ఆంధ్రప్రదేశ్" రాష్ట్రంగా మార్చింది. 24 వేల మంది రైతులు రాజశేఖరరెడ్డి గారి ఐదేళ్ల పరిపాలన కాలంలో ఆత్మహత్యలు చేసుకున్నారంటే, ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉంటుందా అని నేను అడుగుతున్నాను.

(ఆ సమయంలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి "షేమ్, షేమ్" అనే మాటలు వినిపించాయి)

ఎందుకంటే, ప్రజా ప్రయోజనాలను స్వార్థం మింగేసినప్పుడు ఇట్లాంటి ఫలితాలే మన కళ్లకు కనిపిస్తాయి. అట్లాంటి ఫలితాలనే రాజశేఖరరెడ్డిగారి పాలనలో మనం చూశాం. నా దగ్గరైతే చాలా సమాచారం ఉంది. జలయజ్ఞం పేరుతో రాష్ట్రంలో జరిగిన దోపిడి, జలయజ్ఞం పేరుతో జరిగిన దోపిడిలో కమీషన్ల కోసం కక్కుర్తిపడి చేసిన యాగి అంతా కూడా మన దేశంలోనే కాదు యావత్ ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరువు ప్రతిష్టలను దిగజార్చిన ఉదంతాలు అనేకం ఉన్నాయి. అన్నింటిపైన అమెరికన్ కాన్సలేట్ జనరల్ పంపించిన రిపోర్ట్సు ఉన్నాయి, కాగ్ నివేదికలున్నాయి. కానీ, ప్రస్తుతం సమయం సరిపోదు కాబట్టి నేను ఒకటే సభ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. పది సంవత్సరాల పాటు నీటిపారుదల రంగాన్ని వాళ్ల స్వార్థ ప్రయోజనాల కోసం నీరుగార్చి ఒక్క ఎకరాకు కూడా నీళ్లివ్వకుండా బహుశా రూ.46 వేల కోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన కార్యక్రమం ఏదైనా ఉందంటే అది ఒక జలయజ్ఞం కార్యక్రమమే అని చెప్పక తప్పదు. దానికి జగన్మోహన్‌రెడ్డిగారి స్వార్థం వారి తండ్రి గారి పాలన విధానం వంటివన్నీ కూడా కలగలిసి రాష్ట్రాన్ని ఆ రోజున పూర్తిగా నీటిపారుదల రంగంలో చాలా వెనక్కు నెట్టివేయడం జరిగింది. కాబట్టే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈరోజు చాలా ఇబ్బందుల్లో ఉంది. ఒకప్పుడు అన్నపూర్ణగా పిలువబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారు. అట్లాగే crop holiday ప్రకటించారు. ఈ ఉదంతాలను ఉభయ గోదావరి జిల్లాల్లోనే మనం చూశాం. అట్లాంటి అధ్వాన్నమైన పరిస్థితి నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గట్టెక్కించడానికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందుకు గానూ ప్రభుత్వం ఒక క్రమబద్ధమైన విధానంతో ముందుకుపోవడం జరుగుతోంది. ఎక్కడైతే వ్యవసాయ రంగం బాగా ఉంటుందో, ఆ రాష్ట్రంలో ఎక్కువ మంది ఆనందంగా ఉండటానికి అవకాశం ఉంటుంది. దాన్ని సంపూర్ణంగా నమ్మిన ఈ ప్రభుత్వం వ్యవసాయ రంగం పట్ల మరియు నీటి పారుదల రంగం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధాసక్తులతో పనిచేస్తోన్న విధానాన్ని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. రాష్ట్రంలో 28 మేజర్, 18 మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తిచేసి 48.43 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీళ్లివ్వాలని, అట్లాగే ఉన్న ఆయకట్టులో 21.89 లక్షల ఎకరాలను స్థిరీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుని ముందుకు పోవడం జరుగుతోంది. అన్నింటిని ఒక పద్ధతి ప్రకారం చేస్తే తప్ప నిధులు సక్రమంగా సద్వినియోగంకావనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు పోతోంది. అంతేగానీ, కమీషన్ల కోసం కాలువలు త్రవ్వడం, ఎక్కడ డబ్బులు ఎక్కువ ఉంటే అక్కడ వాటిని కొట్టేయడానికి ప్రయత్నం చేయడం, అనుయాయులకు మరియు అనుచరులకు కాంట్రాక్టులివ్వడం జరుగుతోంది. ఆ విధంగా ఆనాడు కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ కాంట్రాక్టర్ల అవతారాలెత్తి వేల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దోపిడి చేసిన నేపథ్యం నుంచి ఈరోజున ఈ ప్రభుత్వం ఒక పద్ధతిగా ప్రాధాన్యతాక్రమంలో ఏడు ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టాలని నిర్ణయించుకోవడం జరిగింది. అందులో ప్రధానంగా రాష్ట్ర భవిష్యత్తును మార్చే పోలవరం ప్రాజెక్టు, అట్లాగే తోటపల్లి, వంశధార, వెలిగొండ, హంద్రీ నీవా, గాలేరు నగరి మరియు గుండ్లకమ్మ రిజర్వాయర్ వంటివి ఉన్నాయి.

**(ఆ సమయంలో (మధ్యాహ్నం గం.1.15 ని.లకు) గౌరవ సభాపతి గారి ఆదేశం మేరకు మిస్టర్ ప్యానల్ స్పీకర్ శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ (విశాఖపట్టణం సౌత్) గారు గౌరవ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

**శ్రీ పి.అనిల్ కుమార్ (నెల్లూరు సిటి)**: సార్, ఏమిటి సార్ ఇది...........

**శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి)**: సార్..............

**శ్రీ కాలువ శ్రీనివాసులు**: మీరు అట్లా డిస్టర్బ్ చేస్తే నేను మాట్లాడే సమయం పెరుగుతుంది తప్ప మీరు సాధించేది ఏమి లేదు.

**MR. PANEL SPEAKER:** Mr Srikanth......... Wait Srikanth Reddy garu, let him finish...........

**శ్రీ కాలువ శ్రీనివాసులు**: మీరు సృష్టించే interruptions నా సమయాన్ని పెంచడమే గాకుండా మీకు కంఠశోషను మిగిలిస్తుందే తప్ప మీకు ఏమీ ప్రయోజనం ఉండదు.

అధ్యక్షా, ఈ ఏడు, ప్రాధాన్యాతాక్రమంలో ఉన్న ప్రాజెక్టులన్నీ కూడా ఏ ప్రాంతాలకు ఎక్కువగా లబ్ధి చేకూరుస్తాయంటే, ప్రధానంగా అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి అంటే అనంతపురం, కడప, చిత్తూరు అట్లాగే కర్నూలు జిల్లాకు ఎక్కువ ప్రయోజనం చేకూరుతుంది.

**శ్రీ కె.శ్రీనివాసులు (కోడూర్)**: గాలేరు నగరి పేరును చదవలేదు సార్......

**శ్రీ కాలువ శ్రీనివాసులు**: గాలేరు నగరి పేరు కూడా దీంట్లో ఉంది. నేను ఇందాక చదివాను. మీరు వినకపోతే నేనేమి చేయాలి.

**మిస్టర్ చైర్మన్**: మీకు ఓపికె లేకపోతే ఏలాగయ్యా? దయచేసి వినండి.

**శ్రీ కాలువ శ్రీనివాసులు**: అధ్యక్షా, అట్లాగే ప్రకాశం జిల్లా, ఉత్తరాంధ్ర జిల్లాలు. ఈ ఏడు జిల్లాలకు సంబంధించి చాలా కీలకమైన ప్రాజెక్టులను ఈ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత గల ప్రాజెక్టులుగా ఎంపికచేసి వాటికి అత్యధిక నిధులను బడ్జెట్‌లో కేటాయింపులు చేసి, నిర్మాణం నిమిత్తం ఖర్చుచేస్తున్న వైనాన్ని ఈ సందర్భంగా మనం గుర్తు చేసుకోవాల్సిన అవసరముంది. గతంలో కూడా ఆనాటి కాంగ్రెస్ పార్టీ పాలకులు చాలా గొప్పలు చెప్పారు. కానీ, ఈ

ప్రభుత్వం ఎప్పుడూ కూడా గొప్పలు చెప్పలేదు, కానీ గొప్ప పనులను మాత్రం చేస్తోందనే విషయాన్ని ఈ సందర్భంగా మీ దృష్టికి నేను తీసుకువస్తున్నాను. 2014-15 ఆర్థిక సంవత్సరంలో నీటిపారుదల రంగానికి బడ్జెట్‌లో రూ.3210.00 కోట్లు కేటాయిస్తే, రూ.3910.00 కోట్లను నీటిపారుదల రంగం క్రింద ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగింది. అట్లాగే 2015-16 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్‌లో నీటిపారుదల రంగానికి రూ.4678.00 కోట్లు కేటాయిస్తే, రూ.8964.00 కోట్లు నీటిపారుదల రంగంలో ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగింది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో నీటిపారుదల రంగానికి ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.7325.00 కోట్లు కేటాయించి, రూ. 8757.00 కోట్లు ప్రాజెక్టుల నిర్మాణానికి గానూ ఖర్చు చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్ల కాలంలో నీటిపారుదల రంగానికి చేసిన మొత్తం కేటాయింపులు రూ.15213.00 కోట్లు కాగా, ఖర్చు చేసిన మొత్తం రూ.21632.00 కోట్లు. అంటే కేటాయింపుల కంటే ఖర్చు చేసిన నిధులు గత మూడేళ్ల కాలంలో చాలా ఎక్కువ అనే విషయాన్ని గౌరవ సభ్యులు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను. ఎందుకంటే, నీటిపారుదల రంగానికి ఈ ప్రభుత్వం ఇస్తోన్న ప్రాధాన్యం గానీ, నీటిపారుదల రంగంలో ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి జరుగుతోన్న కార్యక్రమాలకు ఈ ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధగానీ దీని వల్ల మనకు చాలా స్పష్టంగా తెలిసి వస్తుంది. దయచేసి గౌరవ సభ్యులందరూ ఆ విషయాన్ని గమనించవల్సిందిగా కోరుతున్నాను. గౌరవ సభ్యులందరికి కూడా నేను మీ ద్వారా ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు విమర్శ చేయవచ్చు. ప్రతిపక్షం ఉండేది విమర్శించడానికి ఉండే పక్షమే. మేమేమి కాదనడం లేదు. కానీ, ప్రతి అంశంలో ప్రభుత్వాన్ని విమర్శించడమనేది ప్రతిపక్షపార్టీకి మంచిది కాదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికార పార్టీకి ఎంత బాధ్యత ఉంటుందో, ప్రతిపక్షపార్టీకి కూడా అంతే బాధ్యత ఉంటుంది. అందు నిమిత్తం ప్రతిపక్షపార్టీ సభ్యులు చేసే ప్రతి వ్యాఖ్య అసెంబ్లీ రికార్డ్స్‌లోకి పోతుంది కాబట్టి దయచేసి మీరు మాట్లాడే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను. ఎందుకంటే, మిత్రులు రాజేంద్రనాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో గతంలో రాజశేఖరరెడ్డి గారి పాలనా కాలంలో గానీ లేదా 2004 నుంచి 2014 సంవత్సరం మధ్యలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనా కాలంలో గానీ విద్యుత్ రంగం అద్భుతంగా ఉండింది కానీ మీరు అధికారంలోకి వచ్చిన తరువాత ఊరికె గొప్పలు చెప్పుకుంటున్నారు గానీ చేసింది పెద్దగా లేదు, విద్యుత్ సంస్థలన్నీ కూడా నష్టాల్లో ఉన్నాయి అని మీరు చెబుతున్న మాటలకు, వాస్తవాలకు ఎటువంటి పొంతన లేదనే విధంగా వారు చెప్పడం జరిగింది. నేను వారిని ఒకటే అడుగుతున్నాను.

**1.20 pm**

రాజేంద్రనాథ్ రెడ్డి గారు బళ్లారిలో ఇంజనీరింగ్ చేశారు. ఇప్పుడు కూడా అప్పుడప్పుడు పోయి వాళ్ల పాత మిత్రులను కలుసుకుంటూ ఉంటారు. దయచేసి మీరు అడగండి. కర్నాటక రాష్ట్రంలో వ్యవసాయానికి ఎన్ని గంటలు ఇస్తున్నారు, అట్లాగే పారిశ్రామిక అవసరాలకు గాని, గృహావసరాలకు కాని ఎంత మేరకు ఇవ్వ గలుగుతున్నారో పక్కనే ఉన్న రాష్ట్రం.. ఎందుకంటే నేను రాయదుర్గం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాను.

( ఈ సందర్భంలో గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించగా, అప్పటి వరకు అధ్యక్ష స్థానంలో ఉన్న ప్యానల్ స్పీకర్ తమ శాసన సభ్య స్థానానికి వెళ్లి కూర్చున్నారు. )

నా నియోజక వర్గం నుండి బళ్లారి 10కిలో మీటర్లు కూడా ఉండదు. కర్నాటక రాష్ట్రంలో విద్యుత్ వినియోగం , సరఫరా గురించి ఆయన తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది. 2004వ సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ ఉత్పత్తిని కాని, పంపిణీని కాని విచ్చినం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఎందుకు చెబుతున్నానంటే చాలా కష్టపడి 1995-2004 మధ్య కాలంలో రెట్టింపు సామర్థ్యాన్ని తీసుకువచ్చిన చంద్రబాబునాయుడుగారు...

(ఈ సందర్భంలో ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి సార్ ఏమి చేయలేదు సార్.. చేసింది రాజశేఖరరెడ్డి గారు సార్ అన్నారు. )

మిగులు విద్యుత్‌తో రాజశేఖరరెడ్డి గారికి ప్రభుత్వాన్ని అప్పజెప్పగా ఆయన 2009కి అంటే 2009-10 రిపోర్టునే చెబుతున్నాం, 2004 నుండి 2009-10 కాలంలో అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 11వేల చిన్న తరహా పరిశ్రమలు కేవలం కరెంట్ కోత కారణంగా మూతపడ్డాయి.

(అధికారపక్ష సభ్యులు షేం.. అన్నారు. ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి అది మీకు తెలుసు అన్నారు.)

బ్యాంకులకు రూ.32560కోట్ల రూపాయల బకాయిలను చెల్లించని కారణంగా ఏడాది కాలంలో 5212 పరిశ్రమలను **NPA** లుగా బ్యాంకులు నిర్ధారించాయి. 2004-05 నుండి 2009-10 ఆర్థిక సంవత్సరాల మధ్య జరిగిన వ్యవహారం అంటే పేరు గొప్ప, రాజశేఖరరెడ్డి గారి కాలంలో జరిగిన అభివృద్ధిని దయచేసి మీఅందరూ కూడా తెలుసుకోమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. బ్యాంకులు 5212 పరిశ్రమలను నిరర్థక ఆస్తులుగా పరిగణించి ఆ ఆస్తులను వేలం వేయగా ఆ యంత్రాలను కిలోకు రూ.15/- చొప్పున బ్యాంకుల వారు తుక్కుకు అమ్ముకున్నారు.

రాజశేఖరరెడ్డి గారి పరిపాలనా కాలంలో విద్యుత్ ఒక వెలుగు వెలిగింది అంటున్నారు, కాదు పరిశ్రమలన్నీ కూడా నలిగిపోయినవి, నాశనం అయిపోయినవి. వ్యవసాయం, గృహావసరాలు కూడా దెబ్బతిన్నాయన్న విషయాన్ని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను. అదే కాలంలో పారిశ్రామిక విద్యుత్ వినియోగం ఎలా ఉండిందంటే.. మొత్తం మీద మొన్న జగన్మోహన్ రెడ్డిగారు చెప్పారు.. బెంగళూరుతో కూడకున్న కర్నాటక రాష్ట్రం ఇంత అభివృద్ధి ఉంది, చెన్నైతో కూడుకున్న తమిళనాడు ఇంత అభివృద్ధి ఉంది, హైదరాబాద్‌తో కూడుకున్న తెలంగాణ ఇంత అభివృద్ధి, ముంబైతో కూడుకున్న మహారాష్ట్ర ఇంత అభివృద్ధి అని మన పొరుగు రాష్ట్రాల పరిస్థితి చెప్పారు. నేను కూడా

చెప్పదలచుకున్నాను సార్.. రాజశేఖరరెడ్డిగారి పాలనా కాలంలో 2004-05 నుండి 2009-10 మధ్య కాలంలో అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం విద్యుత్ వినియోగంలో పారిశ్రామిక విద్యుత్ వాటా కర్నాటక రాష్ట్రంలో 51శాతం, గుజరాత్‌లో 41 శాతం, తమిళనాడులో 40 శాతం, మహారాష్ట్రలో 38శాతం ఉండింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం విద్యుత్ వినియోగంలో పారిశ్రామిక విద్యుత్ వాటా ఎంతంటే కేవలం 30 శాతం మాత్రమే అధ్యక్షా.. ఇదే రాజశేఖరరెడ్డి గారి పాలనలో సాధించిన అభివృద్ధి. పరిశ్రమలు మూతపడ్డాయి, లక్షలాది మంది నిరుద్యోగులు ఉపాధి లేక వీధుల్లోకి వచ్చారు. లక్షలాది మంది అన్నమో రామచంద్రా అంటూ అలమటించారు. అలాంటి రాజశేఖ రరెడ్డి గారి పాలనా కాలం వీళ్లకు ఎందుకు మెచ్చుతుందో, మెచ్చుకోడానికి ఎలా మనసు ఒప్పుతుందో నాకైతే అర్థం కావడం లేదు.

(ఈ దశలో ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి తమ స్థానంలో కూర్చొని మాట్లాడుతూ ఎగ్జాట్ గా రెండు నిమిషాల్లో చెబుతాను అన్నారు. )

చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయ్యే నాటికి ఈ రాష్ట్రంలో 22.05 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఉండేది. ఆ రోజు రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పడు చూశాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులకు 9గంటలు ఉచిత విద్యుత్ ఇస్తాం డబ్బులు కట్టాల్సిన అవసరం లేదు అని చెప్పారు. తొమ్మిది గంటలు కాదు, ఎనిమిది గంటలు, ఏడు గంటలు కాదు, 24వేల మంది రైతుల ఆత్మహత్యలకు కారణం అయ్యారు. రాజశేఖరరెడ్డిగారు అర్ధరాత్రి, అపరాత్రి ఇచ్చే కరెంట్‌కు బలైపోయిన బడుగు రైతులు ఎంతమందో చూస్తే ఆ సంఖ్య 368మంది రైతులని మీ అందరికీ నేను గుర్తు చేయదలచుకున్నాను. కరెంటుకు, పాము కాటుకు బలైన రైతులు వందల మంది ఉన్నారన్న విషయాన్ని ఈ సందర్భంగా మీ అందరికీ నేను గుర్తు చేస్తున్నాను. రెండేళ్ల కాలంలో విద్యుత్ పంపిణీ సంస్థలు మారలేదు, రెండు డిస్కంల పరిస్థితులు మెరుగుపడలేదని బుగ్గన రాజేంద్ర నాథ్‌రెడ్డి గారు చెప్పడం చాలా దురదృష్టకరం. ఎందుకంటే చదువుకున్న వాళ్లు మొదటిసారిగా శాసనసభ్యులుగా గెలిచిన వాళ్లు అవగాహన తెచ్చుకొని వివిధ అంశాలు ఏదో చదివినట్లు సభకు చెప్పే ప్రయత్నం మానుకొని వాస్తవాలు చెప్పాలి.

(అవి వాస్తవాలేనని ప్రతిపక్ష సభ్యులు అన్నారు. )

వాస్తవాలు చెబితే ప్రజలకు కూడా బాగుంటుంది. కేంద్ర విద్యుత్ శాఖ నుండి ఇంధన పొదుపులో best State Award Andhra Pradesh కు రావడం అవాస్తవమా ? ప్రపంచ బ్యాంకు నుండి energy conservation లో నంబర్ వన్ స్థానం రావడం అవాస్తవమా? రెండేళ్లల్లో 26 జాతీయ అవార్డులు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగానికి

రావడం అవాస్తవమా? ఇదేదో Deloitte సంస్థలు మేనేజ్ మేమేదో షేర్ ధరల పంపకాలు.. ప్రపంచ బ్యాంకు, కేంద్ర ప్రభుత్వం అట్లాగే జాతీయ సంస్థలు ఇచ్చిన అవార్డులను మీరు మభ్యపెట్టి మారేడు కాయలాగా చూడడం చాలా శోచనీయం. సోలార్ పంప్‌సెట్ల వినియోగంలో కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంబర్ వన్ గా ఉందని ఈ సందర్భంగా మీ అందరికీ నేను గుర్తు చేస్తున్నాను. మా సోదరుడు రాజేంద్రనాథ్‌రెడ్డి గారు ఎక్కడో హోటల్ ఉన్నారంట, ఎవరో వచ్చారంట, ఆయన మిత్రులు... ఆయన కాఫీ తాగుతూ టెంపరరీ అసెంబ్లీ, టెంపరరీ సెక్రటేరియేట్ ... ఇంకా అన్నీ టెంపరరీ అంటున్నారు. నాకు కూడా ఒక మిత్రుడు కలిశాడు అధ్యక్షా, అయన సెల్‌ఫోన్‌లో ఆయన బాధ చెప్పు కుందామని కాంగ్రెస్ పార్టీకి ఫోన్ చేశాడంట, నాట్ రీచ్‌బుల్ అని వచ్చిందంట, అంటే ఎట్లా మనం ఓట్లు వేయలేదు వాళ్లమో సభ్యులు లేరు కాబట్టి మన రీచ్‌లో వీళ్లు లేరులే అని మానేసి మళ్లీ జగన్మోహన్‌రెడ్డి గారికి, వై.ఎస్.ఆర్. సీ.పీకి ఫోన్ చేశారంట, జగన్మోహన్‌రెడ్డిగారికి ఫోన్ చేస్తే మీరు ప్రయత్నిస్తున్న వినియోగ దారుడు మా నెట్‌వర్క్ పరిధిలో లేరు అని వచ్చిందంట అధ్యక్షా.

(అధికారపక్ష సభ్యులచే చప్పట్లు )

అంటే జగన్మోహన్‌రెడ్డిగారు ఉంటే లోటస్ పాండ్‌లో ఉంటారు, లేకపోతే బెంగళూరు బిల్డింగ్‌లో ఉంటారు తప్ప ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎప్పుడన్నా ఉంటారా అధ్యక్షా....

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం )

అప్పుడప్పుడు విజిటింగ్ ప్రొఫెసర్ లాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చే జగన్మోహన్‌రెడ్డి గారికి ఈ రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకులుగా ఉండే అర్హత ఉందా అధ్యక్షా.

**1.30 PM.**

ఆంధ్రప్రదేశ్ ప్రజల సమస్యలు మాట్లాడటానికి మీకు ఏమి అర్హత ఉంది? ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నివాసం ఉండనివాళ్లు, ఆంధ్రప్రదేశ్ రాజధానిలో కనీసం వారానికి ఒకరోజు కూడా ఉండని వాళ్లు ఈ రాష్ట్ర ప్రజల సమస్యలపై చర్చించే హక్కు, అధికారం ప్రతిపక్ష నాయకుడిగారికి గాని, లేక ఆ పార్టీ సభ్యులకు గాని ఎక్కడుందని నేను అడుగుతున్నాను. ఈ రాష్ట్రం, ఒక పాలనా దక్షుడి నాయకత్వం కింద, చంద్రబాబునాయుడిగారి సమర్థవంతమైన ఆయన నాయకత్వంలో అద్భుతమైన అభివృద్ధి మార్గంలో ఈ రాష్ట్రం పయనిస్తూ ఉంది. దయచేసి అభివృద్ధిని అడ్డుకోడానికి మీరు కుట్రలు చేయొద్దండి, దుర్మార్గాలు చేయొద్దండి, ఎందుకంటే మూడు సంవత్సరాల కాలం గడిచింది. మూడు సంవత్సరాల్లో మీరు సృష్టించిన అనేక అడ్డంకులను అధిగమించి ఈ ప్రభుత్వం ఈ దశకు చేరుకుంది. ఈ రాష్ట్రాన్ని మనం చూస్తూ ఉన్నాం. మూడేళ్ల కాలంలో ఇక్కడ ఏముండేది? ఇప్పుడు ఏముందో చూస్తూ ఉన్నాం. ఒక అద్భుతమైన రాజధాని

నిర్మాణం. అట్లాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి జరుగుతున్న క్రమం మనం చూస్తూ ఉన్నాం. కాబట్టి ఈరోజు అభివృద్ధికి సహకరించండి. ప్రతిపక్షం అంటే ప్రతీదీ విమర్శించే పక్షం కాదు. వీళ్లందరూ మాట్లాడుతూ ఉంటే, అవినీతికి నిలువెత్తు రూపం

(ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు జగన్మోహన్‌రెడ్డిగారుఅని, ప్రతిపక్ష సభ్యులు చంద్రబాబునాయుడు అన్నారు)

పవిత్రమైన శాసనసభలో నీతిని ప్రశ్నిస్తూ ఉంది, నీతిని నిలదీస్తూ ఉన్నట్లు మాకు అనిపిస్తూ ఉంది. ఇంతకంటే ఈ దృశ్యాలు మా కళ్ల ద్వారా మేము చూడాల్సి రావడాన్ని మేము జీర్ణించుకోలేకపోతున్నాం. దయచేసి మీలో కూడా చాలామంది సభ్యులు చదువుకున్నవాళ్లున్నారు. మా చెవిరెడ్డి భాస్కరరావుగారు పి.హెచ్‌డి చేశారని రాజేంద్రనాథ్‌రెడ్డిగారు చెప్పారు. మన గౌతమ్‌రెడ్డిగారు కూడా బాగా చదువుకున్నారు. అందరూ చదువుకున్నవారున్నారు. ఇంకా చదవండి. చరిత్ర చదవండి. అనేకమంది ఉద్దండులు ఈ సభలో ప్రసంగించిన ప్రసంగ పాఠాలున్నాయి. వాళ్లు ఏరకమైన నిర్మాణాత్మకమైన సలహాలిచ్చారో అవగతం చేసుకోండి, అవగాహన పెంచుకోండి. ఆ రకంగా ప్రభుత్వానికి నిర్మాణాత్మకమైన సలహాలు ఇవ్వడం, ప్రజా సమస్యలను చర్చించడం, సహేతుకమైన విమర్శలు చేయడం చేస్తే ప్రజలు హర్షిస్తారు. దానికోసమే మనల్నందర్నీ కూడా ఈ సభకు పంపించారు. అట్లా కాకుండా ప్రతీ చర్చనూ రచ్చ చేసుకుంటూ, అన్ని అవాస్తవాలను భుజాన వేసుకొచ్చి, ఇక్కడ విషయం లేకపోయినా విషం కక్కే ప్రయత్నం చేయడమనేది మంచిది కాదు. దయచేసి ప్రతిపక్ష నాయకుడికి గాని, వాళ్ల సభ్యులకు గాని విషయం మాట్లాడితే మేము కూడా స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాం. మీరేదైనా సలహాలిస్తే స్వీకరించడానికి మేము సదా సన్నద్ధంగా ఉంటాం. అట్లా కాకుండా విషం కక్కే ప్రయత్నాలు మానుకోమని మీద్వారా గౌరవ సభ్యులందరికీ కూడా మనవి చేసుకుంటూ, మరి ఈరోజు యనమల రామకృష్ణుడుగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం, నేను కొన్ని సబ్జెక్టులే కవర్ చేశాను. ఎందుకంటే మాకు ఇంకా ఇద్దరు సభ్యులున్నారు కాబట్టి, ఆ సభ్యులూ కూడా మాట్లాడాల్సి ఉంది. కాబట్టి కొన్ని సబ్జెక్టులే కవరు చేశాను. దయచేసి మరి ఇప్పటికైనా వాస్తవాల్లోకి వచ్చి నిర్మాణాత్మకమైన ప్రతిపక్ష పాత్ర పోషించడానికి ప్రయత్నం చేయకపోయినా కనీసం ఒక ఆలోచన అయినా చేయమని గౌరవ ప్రతిపక్షసభ్యులందరికీ మనవి చేసుకుంటూ, అవకాశం ఇచ్చిన మీ అందరికీ ధన్యవాదాలను తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**మిష్టర్ స్పీకర్:** ఆలపాటి రాజేంద్రప్రసాద్.

**శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ (తెనాలి):** అధ్యక్షా, ఈరోజు ఈ బడ్జెట్ మీద ప్రసంగించే అవకాశం మా పార్టీ తరఫున ఈ సభలో నాకు ఈ అవకాశం కలిగించినందుకు ధన్యవాదాలు. ఈరోజు ఇది ఒక చరిత్ర. ఎందుకంటే అన్ని

వర్గాల వారికి అండగా నిలిచే ప్రయత్నం చాలా అరుదుగా జరిగింది. కానీ ఈ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టే విధానం అందర్నీ పరిగణలోకి తీసుకొని, అన్ని వర్గాలకూ న్యాయం చేయాలని చెప్పి, ఈ రాష్ట్రంలో ఒక సమ్మిళిత అభివృద్ధిని సాధించాలని చెప్పే ప్రయత్నంలో భాగంగా ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినట్టుగా కనపడుతోంది.

అధ్యక్షా, Budget is not just a collection of Members, but an expression of our values and aspirations that is the outcome of this Budget. ఈరోజు మనం ఫెడరల్ సిస్టంలో ఉన్నాం. ఫెడరల్ సిస్టంలో భారతదేశంలో ఒక భాగమైన ఒక రాష్ట్రంలో, ఆ రాష్ట్ర అభివృద్ధిని సాధించడానికి చేసే ప్రయత్నంలో సామాజికంగా, ఆర్థికంగా, సాంస్కృతిక పరంగా, భావా పరంగా ఆలోచన చేసే విధంగా ఈ బడ్జెట్ చాలా స్పష్టంగా కనపడుతోంది. ఈరోజున కొన్ని గోల్స్ పెట్టుకున్నారు. ప్రమోషన్ చేయాలి, గ్రోత్‌ను చూపించాలి, ఆ రకంగా పేదరికాన్ని పోగొట్టాలి. The concept of this Budget is very clear to eradicate the poverty. పేదవాడిగా పుట్టడమనేది సహజం. పేదవాడిగా కొనసాగకూడదనే స్పష్టమైన ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు వ్యవహరించే తీరు ఈ బడ్జెట్‌లో కనపడుతోంది. ఈరోజు పేదరికాన్ని పోగొట్టాలీ అంటే ఏరకమైన విధానంతో మనం నడవాలి, నడిచే విధానం ఏరకంగా ప్రజలకు ఉపయోగపడాలి, మరీ ముఖ్యంగా ఈ మానవ వనరులను ఏరకంగా పెంచుకోవాలి, పెంచుకున్న విధానంలో అందరూ కూడా దీంట్లో భాగస్వాములవ్వాలని చెప్పే ప్రయత్నం ఈ బడ్జెట్‌లో కనపడుతోంది.

అధ్యక్షా, ఈరోజున రాష్ట్ర ఆదాయం లేకపోతే ఆర్థిక అభివృద్ధి పెంచుకునే విధానం ఒకటైతే, రెండవది కొన్ని కొన్ని వెనుకబడ్డ వర్గాలను, వారి సమస్యలను కూడా పరిశీలించేది కూడా బడ్జెట్‌గా భావించాలి. పేదరికాన్ని కూడా పోగొట్టడం కూడా బడ్జెట్‌లో భాగంగా భావించాలి. దానికి కావలసిన సహజ వనరులు ఏంటి, దానికి కావలసిన మానవ వనరులు ఏంటి, దానికి కావలసిన ప్రస్తుత పరిస్థితుల్లో ఇవాళ ఏరకమైన టెక్నాలజీని మనం వాడుకోవాలి, అంతేకాకుండా ఏరకంగా industrialization పెంచుకోవాలనే దాంట్లో, ఈరోజున రాష్ట్ర విభజన జరిగిన తర్వాత, ఈ రాష్ట్రంలో ప్రతీ అంశంలో కూడా, ప్రతీ అడుగు కూడా ఆచితూచి వేయటమే కాకుండా, ఈరోజున ఈ రాష్ట్రాభివృద్ధిలో ఏ రకమైన మార్పులు, సహేతుకమైన ఆలోచనతో తీసుకొస్తున్నామనేదానికి ఈ బడ్జెట్ ఒక నిదర్శనం కాబోతుంది. ఈరోజు మనందరికీ తెలుసు. ఆర్థిక కారణాలేంటి? ఆర్థికేతర కారణాలేంటి? ఇవాళ ఈ రాష్ట్రం ఇప్పటివరకు ఎందుకు అభివృద్ధి చెందలేదు? స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలైనా ఈనాటికీ పేదరికం ఎందుకు ఉంది? ఎవరి వల్ల ఉంది? ఏమిటి దీనికి ఆంతర్యం అనేది ఇప్పటికీ మనం గమనించలేక, మనం అధికార వ్యామోహంతోనో, అధికార దాహంతోనో, అధికారం కోసమో ప్రయత్నం జరిగితే ప్రజలు క్షమించే లాగా లేరనేది మాత్రం మనందరం కూడా గుర్తు పెట్టుకోవలసిన అంశం. ఆ నేపథ్యంలోనే ఈ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఒకసారి మనం discipline ను గమనించాలి. ఆర్థిక లోటుతో మొదటి సంవత్సరం ఏరకంగా ఉందో మనందరకూ తెలుసు. ఈరోజున బడ్జెట్ ఎందుకు ఈ రకంగా

ప్లాన్, నాన్ ప్లాన్ నుంచి, ఊరికే పదాలు మార్చారు తప్పితే, ఇవాళ revenue expenditure, capital expenditure గురించి ఊరికినే English పదజాలాన్ని మనం ప్రవేశపెట్టుకున్నంత మాత్రాన పరిస్థితులు మారవని చెప్పి... గౌరవ సభ్యులకు సూచన ఏమంటే, here there is a Financial discipline. ఒక్కసారి మీరు గమనించినట్లయితే 2015-16 లో రూ.88,647 revenue receipts ఉంటే, revenue expenditure Rs.95,949.67paisa ఉంటే రూ. (-)7,301.87 ఉంది.

**1.40 PM**

అదేవిధంగా రివైజ్డ్ ఎస్టిమేషన్స్ చూసుకున్నట్లైతే, 2016-17 సంవత్సరానికి 1,07,708 ఉంటే, అదే రెవిన్యూ ఎక్స్‌పెండిచర్ చూసుకున్నట్లైతే 1,12,306 ఉంది. అంటే అక్కడ (-)4597 ఉంది. అదే, 2017-18 బడ్జెట్ ఎస్టిమేషన్‌లో కేవలం 415 డిఫిసిట్ చూపించాం. This is the financial discipline.

ఇవాళ మనం చూడాల్సింది, రాష్ట్ర విభజన జరిగిన తరువాత బడ్జెట్‌ను ఏరకంగా ప్రవేశ పెట్టుకుంటూ ఉన్నాం, ఏ రకంగా యుటిలైజేషన్ చేసుకుంటూ ఉన్నాం, ఏ రకంగా ఆ పద్దుల్ని వినియోగించుకుంటున్నాం, అలోకేట్ చేసిన నిధుల్ని ఏ రకంగా వినియోగించుకుంటూ ఉన్నామనేది చూసుకుంటున్నట్లైతే, ఇవాళ 98.9శాతం నిధుల్ని మనం యుటిలైజ్ చేసుకుంటూ, ఈ రాష్ట్రాభివృద్ధిని సాధించడానికి మనం ప్రయత్నం చేస్తున్నాం. ఆ రకంగా మనం చూసినప్పుడు, ఈ financial discipline, ఇవాళ మనం ఒకటి ఆలోచించాలి అధ్యక్షా. ఆర్థిక కారణాలు ఏమిటి? ఆర్థికేతర కారణాలు ఏరకంగా ఉన్నాయి, ఈ రాష్ట్రం అభివృద్ధి చెందక పోవడానికి. ఆర్థిక కారణాలు మనందరికీ తెలుసు, మూలధనం కొరత ఉంది, సాంకేతిక లోపముంది, సంస్థాపరమైన లోపాలున్నాయి, వ్యవస్థా పరమైన లోపాలున్నాయి. వీటన్నింటినీ అధిగమించేందుకు రాజకీయ లక్ష్యం ఉండాలి. గతంలో అది లేదు. ఇవాళ సాంఘిక కారణాలు కూడా ఉన్నాయని మనకు తెలుసు. వాటిల్ని కూడా మనం ఓవర్‌కమ్ అయ్యే పరిస్థితి లేకుండా ఎప్పటికప్పుడు ప్రాంతీయ అసమానతలను రెచ్చగొట్టుకుంటూ ఉన్నాం. ఇవాళ వీటన్నింటినీ అధిగమించుకొని ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్ళాలి.

ఇవాళ రాజధాని పెట్టడానికి ఒక గొడవ జరిగింది, రాజధాని స్థాపించుకోవడానికి, రాజధానికి కావలసిన వనరులు సమీకరించుకుంటానికి, దానికి వల్లకాదన్నారు మీరు గతంలో. ఈ ప్రాంతంలో ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నించారు. ఈనాటికి కూడా, ఎవరైతే భూములు ఉచితంగా ఇచ్చిన రైతాంగాన్ని మనం గౌరవించుకునే పరిస్థితిలో లేకుండా మీరు ఏదో ఒక రకమైన భ్రమలు కల్పించి, ఈనాడు ప్రయత్నం జరుగుతూ ఉంటే, ఏమిటి అధ్యక్షా. ఇవాళ దాని అన్నింటినీ అధిగమించి, ఈ మూడు సంవత్సరాల్లో కూడా ఏ రకమైన విధానంతో

మనం నడుస్తూ ఉన్నామనేదానికి కూడా, ఆ రకమైన పరిపాలనా విధానంతో మనం ముందుకు వెళ్తున్నాం. దీంట్లో మనం గమనించాల్సింది, ఇంకొకటికూడా ఉంది. ఈరోజున గౌరవ ఆర్థిక శాఖామాత్యులకి నేను హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఎవరైతే, ఈ యొక్క పరిపాలనా విభాగంలో ఉద్యోగం చేస్తూ, ఈ యొక్క రాష్ట్ర అభివృద్ధికి సహాయపడడానికి ప్రయత్నిస్తూ, ఈ నవ్యాంధ్ర నిర్మాణానికి దోహదపడే ఉద్యోగులకి, new pension scheme లో gratitude ఇవ్వాలని ఒక ఆలోచన చేసిన ప్రభుత్వానికి ఈ సందర్భంగా నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. That is the goal and aim.

ఆ రకమైన విధానం ఈరోజు బడ్జెట్‌లో కనబడుతూ ఉంది. అంతేకాకుండా, ఈరోజున చాలా సందర్భాల్లో నేను చూస్తూ ఉన్నాను. ఈరోజున ప్రతిపక్షం మసిపూసి మారేడు కాయ చేయడానికి ప్రయత్నిస్తూ ఉంది, ఇది భావ్యం కాదు. ఎందుకంటే, ఆర్థిక అభివృద్ధిని గానీ, సామాజిక అసమానతలు సృష్టించడానికి ప్రయత్నం జరగకూడదు. మనం ఈరోజు సమాజాన్ని కాపాడాలి, మనం అభివృద్ధిని చూసుకోవాలి. రేపటి మన భవిష్యత్తులో, రేపటి మన తరం, భవిష్యత్తులో మనందరి యొక్క పిల్లలు ఆనందంగా బ్రతికేలాగా చేయడానికి ఒక ప్రయత్నం జరగాలి అని మనందరం కోరుకోవాలి. అది ఈరోజు కొరవడేలాగా, ఆ లోపంతో ఈరోజున మనం ముందుకు వెళ్తూ ఉంటే, ఏ రకంగా మనల్ని ఊహిస్తూ ఉన్నారనే ఒక ఆలోచన చేసినప్పుడు, చాలా చాలా జుగుప్సాకరంగా ఈరోజున కనపడుతూ ఉంది. చాలా బాధ. వర్ణనాతీతం అధ్యక్షా. నేను ఆవేదనతో చెప్పే అంశాలు అధ్యక్షా.

ఈరోజు డెవలప్‌మెంట్ అనేది అందరికీ తెలిసిందే, sustainable growth ఉండాలి. ఆ గ్రోత్ తోపాటు poverty reduction ఉండాలి. ఈ 70 సంవత్సరాల్లో poverty reduction ఎక్కడ జరిగింది అధ్యక్షా? స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరి నుంచి. రాజకీయ కారణాలతో, రాజకీయం కోసం, లేకపోతే అధికారం కోసం, ఫ్యాక్షనిజాన్ని పెంచి, పోషించి, ఈ రాష్ట్రాన్ని ఛిన్నాభిన్నం చేసి, ఈ రాష్ట్రంలో కులతత్వాన్ని, మత తత్వాన్ని, వర్గ తత్వాన్ని... ఏది లేకుండా ఉందో చెప్పండి. శాంతిభద్రతలకి విఘాతం. ఒక ముఖ్యమంత్రి మారడానికి మారణహోమం జరిగేది. ఒక ముఖ్యమంత్రిని మార్చడానికి, అక్కడ మత సామరస్యాన్ని కోల్పోయేవిధంగా శాంతి భద్రతలకి విఘాతం కలిగి, రక్తపాతం జరుగుతూ ఉండేది. అలాంటి పరిస్థితుల్లో...

(బడ్జెట్ గురించి మాట్లాడకుండా ఏమిటి అధ్యక్షా అనడం ప్రతిపక్ష స్థానం నుండి వినిపించింది)

Excuse me, బడ్జెట్ గురించే మాట్లాడుతున్నాను. నేను ఎక్కడైనా పొరపాటు మాట్లాడితే ఖచ్చితంగా మాట్లాడు సోదరా, నేను చెప్పేది విను. నేను బడ్జెట్ గురించే మాట్లాడతా.

అధ్యక్షా, ఈరోజు నేను ఒక్కటే చెప్పదలచుకున్నాను. ఈరోజు sustainable growth ఉండాలంటే, ఏం చేయాలి? వీళ్ళలాగా కాట్లాడుకుంటేనా వచ్చేది sustainable growth. వీళ్ళలాగా మత తత్వాన్ని రెచ్చగొడితే వస్తుందా sustainable growth. లేకపోతే..., వాళ్ళ పేదరికాన్ని పోగొట్టేందుకు ప్రయత్నం మనం చేస్తున్నాం. Weaker sectionsకి మనం చేసే ప్రయత్నం, మన కేటాయింపులు, ఇవాళ బడ్జెట్‌లో చూసుకుంటే, బ్రహ్మాండంగా గతంలో కంటే ఇవాళ ఎక్కువగా పెట్టుకున్నాం. మనం ఉపయోగించుకుంటున్నాం. గతంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు కేటాయించిన నిధులను కూడా ఉపయోగించుకోకుండా, వేరేవాటికి, ప్రక్కదోవ మళ్ళించుకొని, వాటిల్ని రింగురోడ్లు వేయడానికో, లేకపోతే మన ఎస్టేట్‌లు బాగుండడానికో, రేట్లు రావడానికో, రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరగడానికో చేసిన విధానంగా కాకుండా, ఈరోజున ఎవరికోసమైతే, దేనికోసమైతే నిధులు కేటాయించబడ్డాయో, ఆ నిధులు ఉపయోగపడేలాగా వ్యక్తి వికాసం చెందేలాగా, అట్టడుగున ఉన్న పేద వర్గాలు పైకి వచ్చే లాగా ఈరోజున నిధులు కేటాయించడమే కాకుండా, బడ్జెట్‌లో ఏ పద్దుకైతే కేటాయించామో దానికి ఉపయోగపడే విధంగా ఈరోజున బడ్జెట్‌ను మనం ప్రవేశ పెట్టుకుంటున్నాం.

ఆ రకంగా మనం చూసుకున్నట్లైతే, ఈరోజున మనం ఇన్వెస్ట్‌మెంట్‌ను తీసుకువస్తున్నాం. ఇవాళ సమ్మిట్‌లు పెట్టాం. 15 లక్షల కోట్ల రూపాయలు వస్తాయని ఒక ఆలోచన వచ్చింది. ఒక మంచి సాంప్రదాయాన్ని సృష్టించాం. ఇవాళ దావూస్ వెళ్ళినా, న్యూయార్క్ వెళ్ళినా తప్పు పడుతూ ఉన్నారు. దేనికోసం వెళ్ళాం. వీళ్ళందరినీ ఎందుకు మనం ఆహ్వానిస్తూ ఉన్నాం. మనం చేసే కృషికి మనకి అప్రీషియేషన్ వస్తూ ఉంది. గత ప్రభుత్వంలో ఈ రాష్ట్రం నుంచి వోక్స్‌వ్యాగన్ ఎందుకు పోయింది? రాయల్ ఎన్‌ఫీల్డ్ ఎందుకు పోయింది. ఎన్ని కంపెనీలు రాకుండా పోయాయి. ఇక్కడున్న క్లైమేట్, సిట్యుయేషన్ ఆ రకంగా ఉంది కాబట్టి. ఇవాళ ఒక మంచి వాతావరణాన్ని మనం ఏర్పరుస్తున్నాం.

అంతేకాకుండా, ఈరోజున మనం గమనించాల్సింది. Small and Medium enterprises. దానికి కావలసిన విద్యుత్‌ని, దానికి కావలసిన వనరుల్ని, దానికి కావలసిన వాతావరణాన్ని దానికి ఎలాంటి obstructions లేకుండా మనం ప్రవేశపెట్టాం. గతంలోలాగా సెజ్‌లు పెట్టి, దాన్ని రియల్ ఎస్టేట్‌గా మార్చి, వేరే రకంగా ఉపయోగపడేలాగా, కొందరికే లబ్ధి పొందేలాగ మాత్రం మనం బడ్జెట్ ప్రవేశపెట్టుకోలేదు. ఇవాళ పెట్టిన బడ్జెట్ అలొకేషన్స్‌లో కూడా మనం పరిశ్రమల కోసం గానీ, లేకపోతే మనకు కేటాయింపులు గానీ, existing industries ను కూడా sustainability కోసం మనం ప్రయత్నం చేస్తూ, sick industriesను కూడా కాపాడుకోవడానికి ఏరకమైన ఆలోచన చేస్తే ఈ sick industries ను మనం revive చేయగలమని చెప్పి, ఆలోచన చేసుకుంటూ బడ్జెట్ అలొకేషన్ చేసిన అంశాన్ని మీ దృష్టికి తీసుకువస్తూ ఉన్నాను.

ఈరోజున మనం గుర్తు పెట్టుకోవాల్సింది factor accumulation. Factor accumulation ఎట్లా జరుగుతుది? ఇవాళ ఇండస్ట్రీస్ ఎందుకు వస్తున్నాయి? ఈరోజు Captive investment, రెండవది human resources. Human resources ను ఏరకంగా మనం డెవలప్ చేసుకుంటాం. దానికి ఆలోచించి, ఎడ్యుకేషన్‌కు, హెల్త్‌కి కేటాయింపులు జరిగాయి. మానవ వనరులు పెరగాలి అనంటే, విద్యతో పాటు ఆరోగ్యం, వైద్యం ఇవన్నీ కూడా కేటాయింపులు చేసుకొని, దాన్ని సరిగ్గా మనం ఉపయోగించుకోగలిగినప్పుడు ఈ రాష్ట్రం అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఏర్పడుతుందనే ఉద్దేశంతో ఆ రకమైన కేటాయింపులు ఈరోజున బడ్జెట్‌లో ప్రవేశ పెడుతున్నాం.

జి.డి.పి. గురించి చాలా, చాలా ఫ్యాషన్‌గా మాట్లాడుకుంటున్నాం. ఎందుకంటే, రాజధాని హడావిడి తప్పితే, పోలవరం హడావిడి తప్పితే ఏమీ లేదు. దానికి డబుల్ డిజిట్ అనేది చూపిస్తున్నారు. భారతదేశం మొత్తంలో కూడా 7.1 ఉంటే, ఇక్కడ మాత్రం 11 వచ్చింది. 11 శాతం డబుల్ డిజిట్ వచ్చింది కాబట్టి, ఇక మనకేమి అవసరం లేదు. అంటే, ఇండికేషన్స్‌ని.., ఆ రకంగా మనం ఏదైతే డెవలప్‌మెంట్ ఉందో ఒక సంవత్సంలోనే డెవలప్‌మెంట్ ఉంటే, ఈ డెబ్బై సంవత్సరాల్లో జరిగిన తప్పులన్నింటినీ సవరించుకోగలిగిన శక్తి మాకుంటే, నిజంగా ధన్యులం అధ్యక్షా. కానీ, ఈ ప్రక్రియలో భాగంగా మనం చేసే పనుల వలన, మనం చేసే చర్యల వలన, ఈ ప్రభుత్వం చేపట్టే విధానం వల్ల ఇలాంటి అభివృద్ధిని సాధించగలుగుతున్నాం కాబట్టి, ఈ క్రమంలో మనం ముందుకు వెళ్ళగలిగినట్లైతే, ఖచ్చితంగా సాధించగలుగుతామనే ఒక నమ్మకంతో, విశ్వాసంతో, ఒక ఎయిమ్‌తో, అందుకనే 2029కి ఈ రాష్ట్రాన్ని మొదటి స్థానంగా ఈ భారతదేశంలో ఉంచగలమనే ఒక విశ్వసనీయతతో, దాన్ని నమ్మి ఆ రకంగా ప్రభుత్వాన్ని నడుపుతూ ఉన్నాం.

**1.50 pm**

ఒక పక్కన ఉద్యోగస్తులను కలుపుకొని, ఒక ప్రక్కన ప్రభుత్వ విధానాలు, ఎవరైతే ఈ సమాజంలో, రాష్ట్రంలో జీవిస్తున్నారో వాళ్లందరికీ, అన్ని వర్గాలకు కూడా.. ఇవాళ వ్యవసాయానికి కేటాయింపులు చూడండి. గతంలో మీరు (ప్రతిపక్షానికి ఉద్దేశించి) ఎందుకు కేటాయించలేదు? ఆరోజున వ్యవసాయం మీరు బాగా చేస్తే అందరు కూడా చెప్పుకున్నారు, పంచ కట్టుకున్న నాయకుడు వచ్చాడు, ఈ రాష్ట్రానికి బ్రహ్మాండమైన.. రాష్ట్రరైతాంగం యొక్క ఆలోచనలు బ్రహ్మాండంగా ఉంటాయని చెబితే, వ్యవసాయం ఏ రకంగా జరిగింది. గతంలో మీ ప్రభుత్వంలో Crop Holidays ప్రకటించారా లేదా, నేను అడుగుతున్నాను. ఈవాళ మేము చేసిన కేటాయింపుల వల్ల, మేము తీసుకొచ్చిన మార్పుల వల్ల, మేము తీసుకొచ్చిన రిఫామ్స్ వల్ల వ్యవసాయాన్ని లాభసాటిగా తీసుకొనే విధానానికి నాంది పలికింది ఈ బడ్జెట్‌లో కేటాయింపులని మనవి చేసుకుంటున్నాను.

తక్కువ వర్షపాతమైనా కూడా, ఉన్న నీటిని మనం జాగ్రత్తగా ఉపయోగించుకొని పంటల్ని పండించుకొనే విధానం గానీ, పండించుకున్న పంటకు ధర లభించకపోయినట్లైతే స్వయంగా Government intervene అయ్యి market funds ని క్రియేట్ చేసి వారి పంటలను కాపాడేవిధంగా ఈరోజు ప్రత్యేకమైన పాత్ర పోషిస్తుందా లేదా అని గత మూడు సంవత్సరాల నుంచి గమనించాల్సిన అవసరం ఉంది. ఒకసారి మొక్కజొన్నను, మినుములను, పెసర్లను, జొన్నలను కొన్నాం. ఈసారి కందులను కొంటున్నాం. దానికి బడ్జెట్‌లో ఒక special fund ను క్రియేట్ చేసుకున్నాం. ఆ రకంగా వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకుంటున్నాం. Own Seed concept ను అభివృద్ధి చేసుకుంటున్నాం. టెక్నాలజీని ఉపయోగించుకుంటున్నాం. నీటి కొరత లేకుండా చూసుకుంటున్నాం. సకాలంలో ఎరువులు అందించే విధానాన్ని గానీ, సకాలంలో మనం సస్యరక్షణ చేసుకోడానికి గానీ, భూసారాన్ని పెంచుకునే విషయంలో గానీ ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన బాధ్యత తీసుకొని వ్యవహరించే తీరును మనం చేసుకున్న కేటాయింపులకు నిదర్శనమని చెప్పడానికి నా ప్రయత్నం అధ్యక్షా.

ఇరిగేషన్ గురించి పెద్దలు మాట్లాడారు. దాని జోలికి పోవడం లేదు. గ్రామీణాభివృద్ధి చూసుకున్నట్లైతే దాదాపు రూ.19,565 కోట్లు కేటాయించాం. దానితోపాటు అర్బనైజేషన్‌కు కూడా మనం పెద్దపీట వేశాం. అర్బనైజేషన్‌కు కూడా రూ.5,207 కోట్లు కేటాయించాం. 50 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో ఏ రకంగా పట్టణాలు తయారయ్యాయి. పట్టణాలలో కనీసం మనం ఉండడానికి వీలులేని పరిస్థితులు ఉంటే people participation తో వారిలో అవేర్‌నెస్ తీసుకొచ్చి, వారి సపోర్ట్‌తో సమస్యలను గుర్తించడమే కాదు, వారి పరిష్కారాలతోపాటు, పరిష్కారాలు చెప్పగలిగినపుడు, ప్రజల సపోర్ట్ తెచ్చుకొని, ప్రజల ఆలోచనలను మనం పునికిపుచ్చుకొని, ప్రజలను కూడా కలుపుకొని.. ఈరోజున మీరు కూడా మీ నియోజకవర్గంలో చేస్తున్నారు అధ్యక్షా. ఆత్మగౌరవం పేరిట టాయ్‌లెట్స్ కడుతున్నారు, స్మశానాలను బాగు చేశారు, ప్రజల పార్టిసిపేషన్‌తో మార్పులు తీసుకురావాలని ప్రయత్నం జరుగుతున్నది.

పట్టణాభివృద్ధికి గానీ, గ్రామీణాభివృద్ధికి గానీ మన కేటాయింపులు చూసుకుంటే గతంలో ఎప్పుడూ కూడా ఇంత పెద్ద కేటాయింపులు జరగలేదు. గ్రామ స్వరాజ్యం తీసుకొరావడానికి, ఏ పుజ్య బాపూజీ మనకు స్వాతంత్ర్యం తీసుకొచ్చారో, "గ్రామ రాజ్యమే నిజమైన స్వరాజ్యమని" చెప్పి ఆ గ్రామాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దడానికి, ఆ గ్రామాలను అభివృద్ధి చేయడానికి మనం తీసుకునే నిర్ణయాలు ఈ పద్దులలో కేటాయించిన నిధులు చాలా గొప్పవని నేను భావిస్తున్నాను.

అర్బన్ ఏరియాలలో open defecation, drainage system, sanitation గానీ.. నిన్న ఎవరో అంటున్నారు (ప్రతిపక్షం వైపు చేయి చూపిస్తూ) దోమల మీద కూడా అని చెప్పి.. ఏది అవసరమో దానిని గుర్తించి ఈ ప్రభుత్వం నిధులను కేటాయించడమే కాకుండా ప్రజల భాగస్వామ్యాన్ని తీసుకొచ్చి, మనం ఏ రకమైన సమాజంలో

ఉండాలి, వ్యక్తి సంతోషంగా ఏ రకంగా ఉండగలుగుతాడనే ఆలోచనలో భాగంగా ఈ రోజున ప్రభుత్వం పనిచేసే విధానానికి నిజంగా చాలా సంతోషం.

అన్నింటికంటే గొప్ప విషయం నిరుద్యోగ భృతి. ఈ బడ్జెట్‌లో రూ.500 కేటాయించారు. 1,75,000 కుటుంబాలుంటే..

(ఈ సందర్భంగా 'ఒక్కొక్క కుటుంబానికి రూ.105 వస్తుంది' అని ప్రతిపక్ష సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు)

చాలా సంతోషం, బాగా లెక్క కట్టావ్, ఎకనామిక్స్‌లో నీవు (వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారిని ఉద్దేశించి) very good student అని చెప్పి రాజేంద్రన్న నీకు కితాబు ఇచ్చాడు. Ph.D అన్నీ ఉన్నాయి నీకు, చాలా సంతోషం, మంచి లెక్కిచ్చావ్. సభాపతి ద్వారా నేను కూడా అదే చెప్పబోతున్నాను.

A good beginning is half success. ఈవాళ్టి వరకు ఈ రాష్ట్రంలో నిరుద్యోగుల గురించి పట్టించుకోకుండా ఉంటే మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు రూ.500 కోట్లు పెట్టడమే కాకుండా..

(ఈ సమయాన అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అవసరమైతే, అవసరాన్ని బట్టి మిగతావాటిలో ఉన్న కేటాయింపులను తీసుకొని నిరుద్యోగ భృతికి నిధులు కేటాయిస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పిన ప్రకటన మర్చిపోయి, అర్థరహితమైన ప్రకటన చేస్తూ ప్రజలను పక్కదోవ పట్టించడానికి, రాజకీయ లబ్ది పొందడానికి వేదిక కాకూడదు. మంచిని మంచిగా చెప్పుకునే భావం మనలో ఉండాలి. ఆవిధంగా నిరుద్యోగ భృతిని కేటాయిస్తే, దానిని కూడా మంచిది కాదు అని మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) మాట్లాడే విధానం, నాకైతే ఏమి చెప్పాలో అర్థం కావడం లేదు.

ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇందాక మా బ్రదర్ ఛీఫ్ విప్ గారు చెప్పారు. రూ.10,000 కోట్లు కేటాయించడమనేది ఎక్కడ కూడా లేదు. అసలు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తరువాత బీసీలకు సపరేట్ కార్పొరేషన్ ఏర్పరచి, నిధులు కేటాయించి, బీసీలకు అండగా, ఎవరైతే అల్ప సంఖ్యాక వర్గాల వారున్నారో, assured people ఎవరైతే ఉన్నారో, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు వారందరికీ కాకుండా, ఎవరైతే పేద వారుగా ఉన్నారో, ఎవరైతే అల్ప సంఖ్యాక వర్గాల

వారున్నారో వారికి కూడా ఈ బడ్జెట్‌లో special allocations చేసి అందరినీ ఆదుకునే విధంగా చేశారో చాలా గొప్ప విషయంగా భావిస్తున్నాను. ఆ రకమైన కేటాయింపులు ఈ బడ్జెట్‌లో మనం చూశాం. గత ప్రభుత్వాలలో, గత బడ్జెట్లలో, గత కేటాయింపుల్లో ఏ సంవత్సరంలో కూడా అల్ప సంఖ్యాక వర్గాలను, most backward people ను, పేద వాళ్లను ఆదుకొనే బడ్జెట్‌ను ఈ బడ్జెట్‌లో చూశామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

'రుణ మాఫీ' ఒక మహత్తరమైన కార్యక్రమం. ఈ రాష్ట్రంలో రైతులను ఆదుకోడానికి, ఈ రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా తీసుకోరావడానికి ఒక ప్రయత్నం చేస్తే, భారతదేశంలో 29 రాష్ట్రాలుంటే, ఏ రాష్ట్రంలో ఇలాంటి ప్రయత్నం జరగకపోతే, మొట్టమొదటిసారిగా అన్నమాట నిలబెట్టుకోడానికి ఆయన ఆలోచన మీకందరికీ తెలియాలి. ఇవాళ ప్రజలకు తెలిసినా మనకు తెలియకపోవడం చాలా దురదృష్టకరం. ఆయన పాదయాత్ర రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచి. ఆ యాత్రలో ఆయన అనుభవాలు, గొప్ప, పేదల మధ్య ఉన్న అంతర్యం, అభాగ్యులు, అల్ప సంఖ్యాకుల ఆవేదన ఆ యాత్ర ముఖ్య ఉద్దేశం. ఆ రకంగా ఆయన యాత్ర చేసి, రైతుల ఆవేదనను తీర్చడానికి, వారిని ఆదుకోడానికి, అభాగ్యులుగా ఉన్న మహిళలను ఆదుకోడానికి, రుణమాఫీ, డ్వాక్రా సంఘాలకు సహాయం చేయడానికి ప్రయత్నం జరుగుతుంటూంటే.. ఈ రాష్ట్రంలో 55 లక్షల రైతు కుటుంబాలకు సహాయం చేసిన దాఖలా ఈ భారతదేశంలో ఎక్కడైనా ఉందా అని నేను అడుగుతున్నాను. ఈరోజు నాకు గర్వంగా ఉంది.

నిన్న గాక మొన్న జరిగిన యూపీ ఎన్నికల్లో స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు మనల్ని చూసి నేర్చుకున్నట్లు ఉందనిపిస్తుంది నాకు.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సభ్యులు 'అబ్బా ఏం చెప్పావ్, వహ్వా..వహ్వా..' అన్నారు)

(ఈ సందర్భంలో 'అబ్బా ఏం చెప్పావ్ అన్నా' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ బూడి ముత్యాల నాయుడు)

**మ.2.00**

మనల్ని మార్గదర్శకంగా తీసుకున్నారు. ఇది వాస్తవం. ఎందుకంటే మన ప్రభుత్వంలో, మొదటి బడ్జెట్ ప్రవేశపెట్టుకున్నప్పుడు కేంద్రాన్ని కూడా అడుగుదామని మనం ప్రయత్నం చేసినప్పుడు వాళ్లు ఆరోజున మనకి స్పందించలేదు. కానీ ఈ రకంగా ఇచ్చుకుంటే......

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, వారు మాట్లాడేటప్పుడు మేము మౌనంగా విన్నాం. వారు సహృదయంతో ఆలోచన చెయ్యమని కోరుతున్నాను. వాళ్లలో మార్పు రావాలని కోరుకుంటున్నాను. ఎందుకంటే ఈ రాష్ట్ర అభివృద్ధికి వాళ్ల చేయూత కూడా ఉండాలని కోరుకుంటున్నాను.

అధ్యక్షా, ఆ రకంగా రుణమాఫీ పథకం ఈరోజున మిగతా వాళ్లకి మార్గదర్శకం అయ్యింది. ఎందుకంటే రైతు యొక్క బాధ, రైతు యొక్క ఆవేదన ఈరోజు నేను వేరేగా చెప్పనక్కరలేదు. మీరు వృత్తిపరంగా డాక్టర్‌గారు, ప్రజలు ఎప్పుడన్నా వాళ్లకి వ్యాధి వస్తే ఒక్కసారో, రెండుసార్లో వస్తారు. రెండవపాయింట్...

(యాక్షన్ పాయింట్ అని ప్రతిపక్షసభ్యుల నుండి అనడం వినిబడింది)

నేను యాక్షన్ పాయింటో కాదో తరువాత చెప్తానులే బ్రదర్, యాక్షన్ పాయింట్ కావాలంటే మనం వేరేచోట మాట్లాడుకుందాం, ఇక్కడ కాదు.

(జూనియర్ ఎన్టీఆర్ అని ప్రతిపక్షసభ్యుల నుండి అనడం వినిబడింది)

మీరు డాక్టర్, మీ దగ్గరకి ఎవరైనా జబ్బు చేస్తే ఒకసారి, రెండుసార్లు వస్తారు. లేకపోతే వాజ్యంతో, ఒక సమస్య ఉంటే లాయర్ దగ్గరకి ఒకసారో, రెండుసార్లో వెళతారు. లేకపోతే అప్పు కావాలంటే బ్యాంకర్ దగ్గరకి ఒకసారో, రెండుసార్లో వెళతారు. కానీ ఈ సమాజంలో బ్రతికే ప్రతీ మానవుడు కూడా రోజుకి మూడుసార్లు వ్యవసాయదారున్ని తలుచుకోవాలి.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఎందుకంటే పొట్ట నింపుకోవాలి కాబట్టి. ఈ బెత్తెడు పొట్టకి గుప్పెడు అన్నం పెట్టే రైతన్నకి న్యాయం చెయ్యాలని చెప్పి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఒక చిరు ప్రయత్నం చేస్తూ ఉంటే దానికి తూట్లు పొడవటానికి, కోడుగుడ్డు మీద ఈకలు పీకడానికి ప్రయత్నించే ప్రతిపక్షనాయకుడున్ని ఏమి చెప్పమంటారు. ఇది యాక్షన్ అంటే యాక్షన్ అనుకోమనండి, లేకపోతే ఇంకేదైనా అనుకున్నా నాకు అభ్యంతరం లేదు కానీ, ఇది వాస్తవమా, కాదా అనేది ప్రజలకి తెలుసు.

అందుకే మీకు చెబుతున్నాను. రుణమాఫీ అనేది ఒక మహత్తరమైన కార్యక్రమం. రుణమాఫీలో కూడా రైతులకు న్యాయం చేసే విధానం, రైతులకి న్యాయం ఒక్క రుణమాఫీ ద్వారానే జరగదు. ఈరోజు డబ్బులిచ్చినంత

మాత్రాన మార్పు సంభవిస్తుందని ముఖ్యమంత్రిగారు అనుకోలేదు. ఈరోజు ఆర్థిక సహాయంతోబాటు రైతుకి వ్యవసాయం వెనులుబాటుగా ఉండాలంటే, వ్యవసాయంలో కూడా ఒక కార్యక్రమాన్ని తీసుకున్నారు. వ్యవసాయ అనుబంధ సంస్థలకు కానీ, లేకపోతే వ్యవసాయానికి కానీ ఒక ప్రత్యేకమైన ఆలోచన చేసి, రాష్ట్రంలో ఒక ప్రత్యేకమైన బడ్జెట్‌ని ప్రవేశపెట్టడమే కాకుండా, allocations చెయ్యడమే కాకుండా దానికి సంబంధించిన విధంగా యాంత్రీకరణ ఎక్కడ ఏది అవసరమైతే అది, భూసార పరీక్షలు, విత్తన చట్టం తీసుకువస్తామన్నారు. రైతే విత్తనం తయారుచేసుకునే విధంగా తయారుచెయ్యాలని ప్రయత్నిస్తున్నారు. క్షేత్రస్థాయిలో రైతుని ఆదుకునే విధంగా ఈరోజున కొన్ని వేలమందికి ఉద్యోగాలు కల్పించి ఈరోజు వ్యవసాయాన్ని లాభసాటిగా తీసుకురావడానికి ప్రయత్నించే బడ్జెట్ ఈ బడ్జెట్.

అంతేకాకుండా ఈరోజున చూసుకుంటే విద్యుత్ గురించి చెప్పారు. ఈరోజు సాగునీటికి, తాగునీటికి.... గతంలో విద్యుత్ లేకుండా కటకటలాడిపోయేవాళ్లం. 2014సంవత్సరానికి ముందర ఎన్నికల సమయంలో మనందరం కూడా ఎన్నికల్లో పాల్గొన్నాం. విద్యుత్ కొరత ఉందా, లేదా? ఈ రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పటికి చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో ఈరోజున ఈ రాష్ట్రం పరిపాలించబడే ముందు 23లక్షల యూనిట్లు లోటు ఉందా లేదా అని అడుగుతున్నాను. ఈరోజు ప్రతిపక్షసభ్యులు విద్యుత్ గురించి వేరే రకంగా మాట్లాడుతున్నారు. ఎందుకు మాట్లాడుతున్నారో నాకు తెలియదు. ఇప్పుడే సోదర సభ్యుడు చెప్పినట్లుగా ఎన్ని ఇండస్ట్రీలు మూసుకున్నారు. ఈరోజు allocations ఏ రకంగా మనం చేస్తున్నాం. ఈ సందర్భంలో రైతులకి కూడా రూ.3,300కోట్లు సబ్సిడీ ఇచ్చిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిది అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

మర్చిపోయిన విధానం, గుర్తు తెచ్చుకునే విధంగా సభ్యులు ప్రవర్తించమని చెప్పి ఈ సందర్భంగా కోరుతున్నాను. ఈసందర్భంగా నేను ఒక్కటే మనవి చేసుకుంటున్నాను. సభ్యులు అప్పు గురించి మాట్లాడారు. ఈరోజు అప్పు చెయ్యడం తప్పట్లేదు. ఈరోజు ఆర్థిక లోటు పూడ్చుకోవటానికి కానీ, లేకపోతే external aided projects తెచ్చుకునే విషయంలో కానీ, కేంద్రప్రభుత్వాన్ని ఈరోజు ప్రత్యేకహోదా అని చెప్పి దానిని తప్పు పట్టడానికి కూడా.... ప్రత్యేక ప్యాకేజీ తెచ్చుకున్నందుకు ప్రత్యేక హోదాను సాధించలేదని చెప్పి ఈరోజు ప్రతిపక్షాలు మా మీద బురద జల్లే కార్యక్రమం చేస్తున్నారు. నేను ఒకటే ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. కేంద్రప్రభుత్వం చాలా స్పష్టంగా చెప్పింది. ఈరోజు ఏవైతే ఉన్నాయో, మీ డెఫిసిట్‌ని పూడ్చే విధం కానీ, లేకపోతే external aided మీరు FRBM దీని కింద 3శాతం కంటే ఎక్కువ ఉన్నా దానికి మేము బాధ్యత వహిస్తాం. మీరు ఏమీ బాధ్యత వహించాల్సినవసరం లేదు. మీ అభివృద్ధికి ఎక్కడా కూడా అవరోధం కల్పించం. మీ అభివృద్ధి అనే దాంట్లో మేము బాధ్యత తీసుకుంటాం. మేము ఏదైతే సహాయం చేస్తామని ఆరోజు మాట ఇచ్చామో మీరు అడిగే అన్నింటి కంటే కూడా, మీరు ఊహించే దానికంటే

కూడా మేము సపోర్ట్ చేస్తామన్నారు. దానికి చట్టబద్ధత తీసుకురమ్మని చెప్పి మేము అడిగాం. ఈరోజు చట్టబద్ధత తీసుకునే విషయంలో, పోలవరం ప్రాజెక్టు ఇష్యూలో కూడా చాలా క్లియర్‌గా, స్పష్టంగా కేబినెట్‌లో అప్రూవల్ తీసుకురావడమే కాకుండా లీగలైజ్డ్‌గా దానికి చట్టబద్ధత తీసుకువచ్చారు.

ఈరోజున వీళ్లందరు చెబుతారు. అవిభక్త రాష్ట్రంగా ఉన్నప్పుడు ఆ ఏడు మండలాల్లో కూడా.... జాతీయ ప్రాజెక్టుగా ఉన్నప్పుడు ఆ ఏడు మండలాలు ఉన్నాయా, లేవా అని చెప్పారు. ఈ భూమి ఎక్కడికి పోదు. ఈ రాష్ట్రం ఏమి మార్పులు చెయ్యదు. కానీ అవిభక్త రాష్ట్రంగా ఉన్నప్పుడు ఏడు మండలాలు ఎక్కడ ఉన్నాయి? తెలంగాణాలో ఉన్నాయి. ఈరోజు రాష్ట్ర విభజన జరిగిపోయిన తరువాత మనకి ఆ ఏడు మండలాలు అప్పచెప్పినపుడు కూడా ఎంత గొడవ జరిగింది. ప్రతిపక్షసభ్యులుగా ఎక్కడైనా, ఎప్పుడైనా, ఏరోజైనా సరే, ఆ ఏడు మండలాలు గురించి తెలంగాణా ముఖ్యమంత్రి కె.సి.ఆర్.గారు మాట్లాడుతూ ఉంటే, మీరు ఎవరన్నా నోరు విప్పారా అని అడుగుతున్నాను.

(షేమ్, షేమ్ అని అధికారపక్షసభ్యులు అన్నారు)

ఈరోజు మీరు మాట్లాడతారేంటి? ఈరోజు బడ్జెట్లో రూ.1,01,56,999 లు కేటాయించి, ఈరోజు ఉన్న రెవిన్యూ డెఫిసిట్‌ని మనం తగ్గించి, ఫైనాన్షియల్ డిసిప్లైన్ తీసుకువచ్చి, మనం ప్రతీ భాగానికి కూడా ఈ సమాజంలో ఏయే రంగాలు ఉన్నాయో అన్ని రంగాలకు కూడా కేటాయింపులు చేసి, గతంలో కంటే ఎక్కువగా ఈరోజు ఈరాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లాలని చెప్పి ఒక ప్రయత్నం జరుగుతూ ఉంటే ఈరోజు మీరు అప్పు తీసుకువస్తున్నారు. అప్పు తీసుకువచ్చి ఏదేదో చేస్తున్నారు అని అంటున్నారు. అప్పు తీసుకువస్తున్నాం. ఇది మా responsibility. ఎందుకంటే ఒక పక్కన పేదవాడిని పైకి తీసుకురావాలి, ఇంకొక పక్కన అభివృద్ధి జరగాలి. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లగా మనం ప్రయత్నిస్తున్నాం. అందుకని అప్పు చెయ్యవలసిన బాధ్యత ఈరోజు మా భుజస్కంధాలపైన పడింది. భారమైనా కూడా, లేకపోతే అప్పు చెయ్యకూడదన్నా కూడా can't but position లోకి నెట్టవేయబడ్డాయి. గత ప్రభుత్వాలు చేసిన పని విధానం వల్ల ఈరోజు దేనికైతే కేటాయింపులు చేశారో ఆ కేటాయింపులు మీరు సద్వినియోగం చెయ్యకపోగా, దుర్వినియోగం చేసి అవినీతిమయం అవ్వడం వలన, ఈరాష్ట్రం పేద రాష్టంగా మిగిలిపోవడానికి కారకులు మీరు అని చెప్పటానికి నేను సిగ్గుపడుతున్నాను. అందుకనే ఈరోజున ప్రత్యేకమైన ఆలోచనలు చేసి ఈరోజు growth engines పెట్టుకున్నాం. Goals పెట్టుకున్నాం. ఈరోజున sustainability తీసుకురావాలి, sustainability growth తీసుకురావాలంటే ఏరకంగా ఉండాలి. Factor accumulation పెట్టుకుంటున్నాం. capitative investment ఏరకంగా తీసుకురావాలి అని ప్రయత్నిస్తున్నాం. ఈరకంగా industrialisation ఒక పక్కన అయితే liberalisation aspect లో ఈరోజున వ్యవసాయం ఏదైతే ఉందో, దానిని లాభసాటిగా తీసుకుంటూ, ఈరోజు ఎవరైతే వ్యవసాయం

మీద ఆధారపడిన 60 నుంచి 65శాతం మంది ప్రజలలో కొంతమందికి వాళ్లకి అన్ని రకాలుగా కూడా ఉపయోగపడేలాగా, వ్యక్తిగతంగా వాళ్లు అభివృద్ధిచెందేలాగా ఈరోజు social welfare measures ఎన్నో తీసుకున్నాం. ఈరోజు రూ.200 పెన్షన్‌ని రూ.1000 లు చేశాం. ఈరోజు రూ.4500కోట్లు ప్రతీ సంవత్సరం ఖర్చుపెడుతున్నాం. రూ.2800కోట్లు ఈరోజున బియ్యం ద్వారా సబ్సిడీకి ఇస్తున్నాం.

అధ్యక్షా, ఒకప్పుడు అన్న నందమూరి తారకరామారావుగారు రూ.2లకి కిలోబియ్యం ప్రవేశపెట్టినప్పుడు బయట purchase కీను, సబ్సిడీకి ఒక్క పై.25 వ్యత్యాసం ఉండేది. ఈరోజు రూ.2800కోట్లు దానిమీద ఖర్చు పెడుతున్నామంటే ఎంత భారం పడినా కూడా పేదవాడిని ఆదుకోవడానికి, పేదవాడు అభివృద్ధి చెందడానికి ప్రయత్నం చేసే బడ్జెట్ కాదా ఈ బడ్జెట్? ఈరోజు దీనిని గమనించాల్సిన అవసరం ఉంది.

ఈ సందర్భంగా నేను చెప్పేది ఒకటే. ఈరోజున విద్యారంగం. ఎడ్యుకేషన్‌ని నీరు కార్చేశారు వీళ్లంతా. ఆరోజున టెక్నికల్ ఎడ్యుకేషన్‌ని డివిజనల్ స్థాయిలో తీసుకువచ్చి...

(అబ్బా అని, ప్రైవేటు పరం చేశారని ప్రతిపక్షసభ్యుల స్థానాల నుండి వినబడింది)

గ్రామీణ ప్రాంతంలో ఆరోజున మనం టెక్నికల్ ఎడ్యుకేషన్ ద్వారా ఇంజనీరింగ్ కాలేజెస్‌ని గానీ, మేనేజీరియల్ కాలేజెస్ గానీ, ఆరోజున మనం చేయబోయనట్లైతే ఈరోజున ఒక్కొక్క కుటుంబంలో, ఏ కుటుంబంలో చూసినా కూడా ఎక్కడో ఒకచోట ఉద్యోగం చేసుకునే అవకాశం, విదేశాలలో ఉద్యోగం చేసుకునే అవకాశం, ఇతర రాష్ట్రాలలో ఉద్యోగం చేసుకునే అవకాశం ఎవరు కల్పించారు? ఆరోజున 1999-2004లో ఆయన చేసిన కృషి వల్ల ఈ రాష్ట్రం ముందుకు వెళ్లింది.

(నారాయణ, సర్వం నారాయణ అని, మంత్రి పదవి వచ్చింది అని ప్రతిపక్షసభ్యుల నుండి వినబడింది)

**2.10pm**

(వైఎస్సార్ పార్టీ సభ్యులు నారాయణగారికి మంత్రి పదవి ఇచ్చారని అన్నారు)

నేన ఇలాంటి మంత్రి పదవులు చాలా చూశానయ్యా బాబూ. ఇవాళ కొత్తగా మంత్రి పదవి చూడటం కాదు. నువ్వు చూస్తావో చూడవో నాకు తెలియదు గానీ.. మళ్లీ రెండోసారి... కామెంట్ చేయడంలో నాకంటే నువ్వు బెటర్, కానీ, దాని వలన ఉపయోగం లేదు. వినూ...

(ఆసందర్భంలో వైకాపా సభ్యులనుంచి అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:** ఓకే..

**శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ :** ఇవాళ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను మనం expand చేయడం వలన, ఈరోజు ఎన్నో లక్షల మందికి విద్యార్హత వచ్చింది. అంతేగాకుండా దాని వలన ఉద్యోగవకాశాలు పెరిగాయి, మనం గర్వ పడాలి. విదేశాల్లో హ్యూమన్ రీసోర్సెస్ ఏవిధంగా ఉపయోగపడుతున్నాయి. ఇవాళ టోటల్‌గా 25లక్షల మంది ప్రజలుంటే alternate చూసుకుంటే ఆంధ్ర అతను ఉన్నాడు. ఈరకమైన అభివృద్ధి మనం సాధించాలని చెప్పి సాంకేతికపరంగా ప్రతీ దానికి కూడా డిజిటలైజేషన్ ఉండకూడదు, టెక్నాలజీ ఉండకూడదు, ఇవాళ ఏదీ ఉండకూడదు. వీటన్నింటివల్ల నష్టం జరుగుతుందని చెప్పే ప్రయత్నానికి ఏదో భ్రమల్లో తీసుకువెళితే ఈ రాష్ట్ర ప్రజలను మీరు మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారా? లేదా ఈ రాష్ట్ర ప్రజలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తున్నారా అని చెప్పి నా ఉద్దేశం. అది మానుకొని ఈరోజు ఈ బడ్జెట్ అలోకేషన్స్‌లో ఏవర్గాన్ని కూడా... ఇవాళ వ్యవసాయానికి గానీ, సాగునీటికి గానీ, విద్యా రంగానికి గానీ, వైద్య రంగానికి గానీ, పరిశ్రమలకు గానీ, పట్టణాభివృద్ధికి గానీ, సంక్షేమరంగానికి గానీ.. ఇవాళ సంక్షేమ రంగం ఎస్సీ, ఎస్టీలకు 11వేలకోట్ల రూపాయలు అంటే గిరిజనులతోపాటుగా 13వేల కోట్ల రూపాయలు కేటాయించారు. అదేవిధంగా, గతంలో గృహ నిర్మాణానికి 70వేల రూపాయలు ఇచ్చేవారు. గతంలో ఇళ్లు కట్టారు. పేదవాడు కట్టుకోలేదు. కొన్ని కనబడటం లేదు. ఇవాళ భూమే లేదు. ఇవాళ దానిని ఎవరైతే కట్టుకుంటారో, ఎవరైతే అర్హులైన వాళ్లు ఉన్నారో, ఎవరైతే నిరుపేదలు ఉన్నారో వాళ్లకు నిజంగా కట్టించే ఉద్దేశంతో ఈరోజున లక్షా యాభైవేల నుంచి రెండు లక్షల రూపాయల కేటాయింపు అనేది ఇవాళ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించుకోవాల్సిన అంశం. పేదవాడు పేదవాడుగా ఉండకూడదు, పేదవాడు గొప్పవాడుగా ఉండాలి.

( ఆసందర్భంలో వైఎస్సార్ పార్టీ సభ్యుల నుంచి తరువాత మీరే అని అన్నారు)

పేదవాడు భవిష్యత్తులో, చక్కటి జీవన ప్రమాణాలతో ఉండాలి. జనజీవన స్రవంతిలో నిజమైన పౌరులుగా తీర్చిదిద్దాలని చెప్పి ఒక చిరు ప్రయత్నంలో భాగం ఈరోజున రూ.1,50,000 నుంచి రూ.2,00,000 కేటాయింపు అనేది గృహ నిర్మాణానికి. ఈరోజున యువకులకు నిరుద్యోగ భృతి.

అదేవిధంగా డ్వాక్రా రుణాలు. (బెల్) ఆకరికి ఒక్క మాట చెప్పి ముగిస్తాను. ఇవాళ డ్వాక్రా రుణాలకు ఒక్కొక్క మహిళకు ఎవరైతే డ్వాక్రా సంఘాల్లో సభ్యులుగా ఉన్నారో.. నిన్న మొన్న మాట్లాడుతూ ఉన్నారు. ఆరువేల రూపాయలు వడ్డీ కాకుండా, ఆరువేల రూపాయలు కేటాయింపు కాకుండా ఇంకా 4వేల రూపాయలు... ఇవాళ

రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఆర్థిక లోటు ఉంటే, ఏదైతే ఎన్నికల ముందు చెప్పామో ఎన్నికల వాగ్దానాలను అమలు పరచాలనే ఒక ధృడ నిశ్చయంతో, ఒక ధృడ సంకల్పంతో ఒక మహోన్నతమైన ఆలోచనతో ఈ కార్యక్రమాలను మనం అమలు చేస్తూ ఉంటే దానిని కూడా ఓర్చుకోలేక మాట్లాడుతుంటే.. అందుకనే ఈరోజు రుణమాఫీకి 3500కోట్ల రూపాయలు కేటాయించాం.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులనుంచి అంతరాయం)

అదేవిధంగా డ్వాక్రా రుణాలకు కూడా మనం సహాయం చేస్తాం. ఇవాళ డ్వాక్రా సంఘాలకు మనం దీంతోబాటు ఆర్థిక సహాయం చేయడమేగాకుండా ఎవరైతే ఆ సంఘ సభ్యులుగా ఉన్నారో వాళ్ల ప్రావీణ్యతను పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాం.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులనుంచి అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:** ప్లీజ్ ..

**శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ :** నైపుణ్యతను పెంచడానికి ప్రయత్నిస్తున్నాం. ఈరకంగా వాళ్లను బలోపేతం చేయడానికి మహిళా సాధికారతను నిజమైన సాధికారతను తీసుకురావడానికి ఆనాడు 1994లో ప్రారంభించిన ఈ యాత్ర ఈరోజున చట్ట సభల్లో తీసుకురావడానికి ప్రయత్నం తీసుకువచ్చే భాగంగా (బెల్) ఈరోజు ముఖ్యమంత్రి వ్యవహరించిన తీరుకు మనం నిజంగా ధన్యులమని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మహిళా పార్లమెంటును మీ ద్వారా జరిపారు. మహిళ పార్లమెంట్‌ను ఒక పక్కన ఎంతోమంది ఎన్నోరకాలైన, వివిధ రంగాల్లో ఉన్న నిష్ణాతుల్ని సేకరించి అక్కడ ఒక డయాస్ ఏర్పాటు చేసి వాళ్ల యొక్క ఆలోచనల్ని ఈ సమాజానికి అందించాలనే ఒక చిరు ప్రయత్నం మీరు చేస్తే నేను అడుగుతున్నాను. వీళ్లు చేసిన పాత్ర ఏమిటి ? వీళ్లు చేసిన ప్రయత్నం ఏమిటి?

(ఆసందర్భంలో శ్రీమతి విశ్వసరాయి కళావతి మేము ఏం చేశాం.. ఆహ్వానించి, అవమానించారు అని అన్నారు)

వీళ్లు ఎందుకు దానిని చెడగొట్టాలని, భగ్నం చేయాలని ప్రయత్నం చేశారు. వీళ్లను ఈ మూడు సంవత్సరాల నుంచి నేను గమనిస్తున్నాను. ఈ మూడు సంవత్సరాల నుంచి వాళ్లు వేసే ప్రతీ అడుగు, మాట్లాడే ప్రతీ మాట ఈరాష్ట్రానికి నష్టం జరిగేలాగా ఉంది తప్పితే ఈరాష్ట్ర ప్రజలను అభివృద్ధి పరిచే విధంగా లేదని చెప్పడానికి నా ప్రయత్నం. ఆరకంగా ఈరోజు రాజధాని వద్దని అన్నారు.

(ఆసందర్భంలో శ్రీమతి విశ్వసరాయి కళావతి ఎవరు హామీలు ఇవ్వమన్నారని అన్నారు)

రాష్ట్రాభివృద్ధి జరగలేదని, మహిళలకు న్యాయం జరగడం లేదని, రుణమాఫీ జరగడం లేదని అన్నారు. ఏది జరుగుతుంది. వీళ్లు ఏమి సక్రమంగా మాట్లాడుతున్నారు. ఇవాళ మేము చెబుతున్నాం. ఇవాళ ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలిగే ఒకే ఒక్క నాయకుడు నారా చంద్రబాబునాయుడు గారే. ఆరకంగా ఈరోజు బడ్జెట్ కనబడుతుందని చెప్పడానికి నాకు ఎలాంటి సందేహం లేదు. ప్రత్యేకంగా ఈ బడ్జెట్‌ను అతి మహోన్నతంగా తీర్చిదిద్దిన(బెల్) యనమల రామకృష్ణుడు గారికి నా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. (అధికార పక్షసభ్యులు బల్లలు చరిచారు)

**మిస్టర్ స్పీకర్:** విష్ణుకుమార్ రాజుగారూ.

(ఆసందర్భంలో శ్రీమతి విశ్వసరాయి కళావతి విష్ణుకుమార్ రాజుగారితో మీరైనా మహిళలకు అన్యాయం జరిగిందని చెప్పండి అని అన్నారు)

**శ్రీ పి. విష్ణుకుమార్ రాజు :** అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు యనమల రామకృష్ణుడు గారు చాలా జాగ్రత్తగా ఈ బడ్జెట్‌ను రూపకల్పన చేసినందుకు, అట్లాగే రాష్ట్రాభివృద్ధికి అన్ని రంగాల్లో కూడా ప్రోత్సాహకాలు ఇస్తూ, బడ్జెట్ సమర్పించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. మన రాష్ట్ర విభజన ముందు గురించి కూడా ఒక్కసారి మాట్లాడుకోవలసిన అవసరం ఉంది. రాష్ట్ర విభజన సమయంలో దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నప్పుడు మన ఆంధ్ర రాష్ట్రానికి ఒక వెలుగు లాగా వచ్చిన ఏకైక వ్యక్తి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు. వచ్చినప్పటి నుంచి కూడా ఆర్థిక పరంగా అన్ని విధాలుగా కూడా డిపార్ట్‌మెంట్‌లు ఎక్కడైనా ఎక్కువ డిమాండ్స్ గానీ, ఎక్కువ ఎక్స్‌పెండిచర్ గానీ ఇస్తే వాటిని కట్ చేసి, దానికి కూడా కేటాయింపులు తగ్గించి ఆవిధంగా చేసిన గౌరవ మంత్రివర్యులు యనమల రామకృష్ణుడి మూలాన ఈరోజు రాష్ట్రం ఎంతో అభివృద్ధి పథంగా, ఈరోజు, ఈ బడ్జెట్ లక్షా యాభై ఆరువేల కోట్ల పైచిలుకు ఉన్న బడ్జెట్‌ను మనకు సమర్పించడం, దాని మీద చర్చకు తీసుకురావడం అనేది ఇది చాలా అదృష్టకరం. ఈరోజు ఈవిధంగా మనం మాట్లాడేదానికి కేంద్ర ప్రభుత్వం కూడా ఎంతగానో కృషి చేస్తున్న విషయం ప్రజలందరికీ తెలిసిన విషయమే. అయినప్పటికీ కూడా కేంద్రప్రభుత్వంలో ఉన్న మా మంత్రివర్యులు వెంకయ్యనాయుడిగారికి, అట్లాగే గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోదీగారికి కూడా మేము వ్యక్తిగతంగాను, మా పార్టీ తరపునగాను, ఆంధ్రరాష్ట్ర ప్రజల తరుపున అభినందనలు తెలియజేస్తున్నాను. ప్రతిపక్షంలో ఉన్నవారు ధన్యవాదాలు ఎలాగో తెలియజేయడంలేదు. కానీ వారి తరపున కూడా నేను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఎందుకంటే, మనం ఆంధ్రరాష్ట్రంలో ఉన్నాం కాబట్టి, ఆంధ్రులం కాబట్టి, దానికి కూడా వారు పర్మిషన్ ఇచ్చినట్లు ఉన్నారు. (సభలో నవ్వులు)

(ఆసందర్భంలో శ్రీమతి విశ్వసరాయి కళావతి విష్ణుకుమార్ రాజుగారితో రుణమాఫీ గురించి అడగండి అని అన్నారు)

ఎన్నో ఇబ్బందులు ఉన్నా కూడా మన ఆంధ్రరాష్ట్రానికి లైఫ్ లైన్ అయినది పోలవరం ప్రాజెక్టు. పోలవరం ప్రాజెక్టు మనం ఎంతో అత్యున్నతంగా మోస్ట్ లేటేస్ట్ డిజైన్స్ ప్రకారం జాతీయ ప్రాజెక్టుగా కేంద్ర ప్రభుత్వం మనకు నామినేట్ చేసినప్పటికీ, ప్రకటించినప్పటికీ కూడా టోటల్ ఎంత డబ్బు అయితే ఖర్చు పెడుతున్నారో, ఆ 100శాతం కేంద్ర ప్రభుత్వం మనకు కేటాయించి, ఆ కేంద్ర ప్రభుత్వం డబ్బులతోటి పోలవరం ప్రాజెక్టు చేస్తున్నందుకు మనమందరం తప్పనిసరిగా కేంద్రప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకోవల్సిన బాధ్యత ఉంది. ఇంకొక్క విషయం ఏమిటంటే, ఈ కేంద్ర ప్రభుత్వం ఏబ్యాంకు నుంచి నిధులు ఇస్తోంది? ఎక్కడనుంచి నిధులు ఇస్తోంది? ADB Bank లేకపోతే నాబార్డు నుంచి ఇస్తోందా అనేది అసందర్భం. ఎంచేతంటే, నాబార్డు నుంచి ఇచ్చినా డబ్బు రీపే చేసేది కేంద్రప్రభుత్వం అనేది మనం ఒకసారి గుర్తుంచుకోవాల్సినవసరం ఉంది. ఈపోలవరం ప్రాజెక్టు ఒక్కటే కాకుండా మనం కేంద్రప్రభుత్వం నుంచి ఎన్నో విద్యాసంస్థలు, ఇవన్నీ ఆంధ్రరాష్ట్రానికి కేటాయించడం జరిగింది. దానివలన మన రాష్ట్రమెంతో అభివృద్ధి పథంగా నడుస్తోంది. ఏది ఏమైనప్పటికీ మనకు ఒక discipline, dedication, ఒక విజన్ ఉన్న నాయకుడు ఉంటే రాష్ట్రం ఏవిధంగా అభివృద్ధి చెందుతుందనేది మనకు ఉదాహరణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

మ.2.20

అధ్యక్షా, దేశం మొత్తంలో ఆంధ్ర రాష్ట్రం అంటే గర్వపడేవిధంగా మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారు చేస్తున్న కృషిని ప్రతిఒక్కరమూ అభినందించాల్సిన అవసరముంది. అతి తక్కువ కాలంలోనే ఒక అద్భుత నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగింది. ఈ నిర్మాణంలో మన రైతులు కూడా ఎంతో సహకరించినందుకు మనం వాళ్ల కృషిని గుర్తించి వాళ్లకు కూడా ధన్యవాదాలు తెలియజేయాల్సిన అవసరముంది. ఆ బాధ్యత మా భారతీయ జనతాపార్టీ తరఫున కూడా ఉందని తెలియజేస్తున్నాను. 192 రోజులలో ఇటువంటి అద్భుత ప్రాంగణాన్ని పూర్తి చేసినందుకు ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మన రాష్ట్రం విడిపోయినప్పుడు రూ.16 వేల కోట్ల లోటుతో విడిపోవడం జరిగింది. ఆవిధంగా చూస్తే ఈ మూడేళ్ల కాలంలో ఆ లోటు రూ.48 వేల కోట్లకు పెరిగిపోయివుండేది. ఎవరైతే డిసిప్లిన్, డెడికేషన్, కమిట్‌మెంట్, సమర్థత లేనివాళ్లు ఈ రాష్ట్ర నాయకత్వ బాధ్యతలో ఉండివుంటే మొదట్లో వున్న రూ.16 వేల కోట్లు, మూడేళ్లకు రు.48 వేల కోట్లకు కచ్చితంగా చేరివుండేది. కానీ ఇప్పుడు మన లోటు చూస్తే రూ.21,868 కోట్లు మాత్రమే ఉంది. అంటే డిఫరెన్స్ చూస్తే రూ.26 వేల కోట్ల పైచిలుకు మాత్రమే ఉంది. అంటే రూ.26 వేల కోట్ల పైచిలుకు

మనం అభివృద్ధి సాధించామని ఇన్‌డైరెక్ట్‌గా గుర్తుంచుకోవలసిన అవసరముంది. వీటన్నిటికీ కారణం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయసహకారాలతో పాటు, వ్యవసాయాభివృద్ధి, పశుగణాభివృద్ధి, పారిశ్రామికాభివృద్ధి మరియు సేవా రంగం తదితర రంగాల అభివృద్ధి ద్వారా మనం సాధించుకోవడం జరిగిందని చెప్పుకోవచ్చు. ఇంతకుమునుపు గౌరవసభ్యులందరూ రుణమాఫీ గురించి మాట్లాడారు. రుణమాఫీకి సంబంధించి దేశంలోనే ఎక్కడా లేనివిధంగా 55 లక్షల మంది రైతులకు రూ.11వేల కోట్లను చెల్లించిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిదే అని తెలియజేస్తున్నాను. దాన్ని కూడా ప్రతిపక్షాలు మెచ్చుకోకపోవడం దురదృష్టకరం. వారెందుకు మెచ్చుకోరో నాకైతే అర్థం కాదు. ఇదొక్కటే కాకుండా పండ్లతోటల పెంపకంలో మన రాష్ట్రం రెండోస్థానంలో ఉంది.

అధ్యక్షా, ఏదైనాసరే, మన రాష్ట్రం గురించి గాని, మన ప్రజల గురించి గాని, పారిశ్రామిక వేత్తలను మన రాష్ట్రం వైపు ఆకర్షించడం గురించి గాని వాస్తవాలు చెబుతున్నప్పుడు ప్రతిపక్షం వారు కూడా అప్రీషియేట్ చేయాల్సిన అవసరముంది. కాని ఇప్పటివరకూ చూస్తే ఏ ఒక్క అంశంలోనూ వాళ్లు అప్రీషియేట్ చేసిన పాపాన పోలేదు. ఇది చాలా దారుణం అధ్యక్షా. ఇది వాళ్ల గురించో లేక ఇంకొక పార్టీ గురించో కాదు. మన రాష్ట్రాభివృద్ధి గురించి మనం ముఖ్యంగా చూడాలి. కేవలం రాజకీయపరమైన కోణంలో చూడకూడదని నేను మీద్వారా గౌరవ ప్రతిపక్షనేతకు, సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, కోడిగుడ్ల ఉత్పత్తిలో మన రాష్ట్రం దేశంలోనే మొదటిస్థానంలో ఉంది. ఇదేమీ సామాన్య విషయం కాదు. దేశంలోని 29 రాష్ట్రాలలోనూ మన రాష్ట్రం మొట్టమొదటిస్థానంలో ఉందంటే అది మనకు ఎంత అదృష్టమో, మన రాష్ట్రం ఎంత అభివృద్ధిపథంలో ఉన్నదో అందరూ గమనించవలసిన అవసరముంది. దీనికి బయట ఉన్న అందరూ మెచ్చుకుంటున్నారు కాని ప్రతిపక్షనాయకులు, ప్రతిపక్షసభ్యులు మెచ్చుకోవడం లేదు. అంతేకాదు అధ్యక్షా, దేశంలో ఉత్పత్తి అవుతున్న ప్రతి ఐదు గుడ్లలో ఒకటి మన రాష్ట్రంనుంచే ఉత్పత్తి అవుతుందన్న విషయం మనం ఇక్కడ గమనించాలి. మన రాష్ట్రం నుంచి ఉత్పత్తి అవుతున్న గుడ్లతో దేశవ్యాప్తంగా సరఫరా చేస్తున్న విషయాన్ని చెప్పడంలో ఇందాక మాట్లాడిన రాజేంద్రనాథ్‌రెడ్డిగారు చెప్పడం మరచిపోయినట్లున్నారు. వారు చేపల గురించి చెప్పారు. నేను కూడా చేపల గురించి చెబుతాను. అధ్యక్షా, మాంసం ఉత్పత్తిలో మన రాష్ట్రం నాలుగోస్థానంలో ఉంది. ఇది చిన్న విషయమేమీ కాదు. ప్రతిపక్షనేత వెజిటేరియనో, నాన్ వెజిటేరియనో నాకు తెలియదు గాని ఆయన దీన్ని కూడా గుర్తించాలి.

(మ్యాన్ ఈటర్ మ్యాన్ ఈటర్ అన్న వ్యాఖ్యానాలు అధికారపక్షం వైపు నుంచి వినిపించాయి.)

పాల ఉత్పత్తిలో కూడా మన రాష్ట్రం ఐదవ స్థానంలో ఉంది. మత్స్యరంగంలో గత సంవత్సరం అంటే **2016-17** లో రూ.339 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ.282 కోట్లు కేటాయించడం జరిగింది. దేశంలోనే రొయ్యల పెంపకంలో 70 శాతం ఉత్పతులు మనవి. గత బడ్జెట్ సమావేశాలలో రొయ్యలు అంటే మన గౌరవ ప్రతిపక్షనేత ప్రాన్స్ అని, ఆక్వా అంటే రొయ్యలు అని విడమరచి మరీ చెప్పడం జరిగింది. ఆక్వా రంగంలో మన దేశంలోనే మన రాష్ట్రం 70 శాతం ఉత్పత్తులు సాధిస్తున్నదంటే మనం గర్వపడాలి. చేపల ఉత్పత్తిలో మన రాష్ట్రం 45 శాతం వాటాను కలిగివుంది. ఇది రాష్ట్రం విడిపోయిన తరువాత అనేది అందరూ గుర్తించాలి. 13 జిల్లాలలతో వున్న రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందిందంటే మనందరం గర్వించాలి. ఆ రైతులను మనందరం అభినందించాలి. త్వరలో మన రాష్ట్రం దేశంలోనే ఒక ఆక్వా హబ్‌గా రూపుదిద్దుకునే అవకాశలున్నాయి. దేశంలోనే ‘ఆక్వా హబ్ ఆంధ్రప్రదేశ్’ అన్న పేరు తెచ్చుకోవడానికి మన ముఖ్యమంత్రివర్యులు ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లే అవకాశాలున్నాయి.

అధ్యక్షా, ఇక చాలా బ్రీఫ్‌గా చెబుతాను. ఇక పారిశ్రామిక రంగానికి వస్తే **2016-17**లో రూ.975 కోట్లు కేటాయించడం జరిగితే, ఈ సంవత్సరం రూ.2,086 కోట్లు కేటాయించడం జరిగింది. దీనినిబట్టి చూస్తే 113శాతం కేటాయింపులు జరిగాయి. కేంద్ర ప్రభుత్వం కూడా మనకు ఇండస్ట్రియల్ కారిడార్స్ ఇచ్చింది. అందులో విశాఖపట్నం నుంచి చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌కు ఏడీబీ లోన్ కూడా శాంక్షన్ చేసి మన రాష్ట్రాభివృద్ధికి తోడ్పడడం జరుగుతున్నది. అలాగే మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఇనిషియేషన్‌తో దేశంలోనే ఎక్కడా లేనివిధంగా వివిధ దేశాల ప్రతినిధులతో పెట్టుబడి భాగస్వామ్య సదస్సు ఈ మధ్య విశాఖపట్నంలో పెట్టడం జరిగింది. నేను దీనిని స్ట్రెస్ చేసి ఎందుకు చెబుతున్నానంటే మన ప్రతిపక్ష నేత, ప్రతిపక్షసభ్యులు దీనిని కూడా వక్రీకరించడం మూలానా నేను ఈ మాట చెబుతున్నాను. ఎందుకంటే నేను విశాఖపట్నంలో ఉంటున్నాను కాబట్టి చెప్పాల్సి వస్తోంది. వాళ్లకు ఎక్కడైనా అభివృద్ధి కోసం సభలు జరిగితే ఆ సభలకు వద్దామనే ఉద్దేశం కూడా వాళ్లకుండదు. లాస్ట్‌టైం ఎప్పుడో వచ్చారు. దురదృష్టవశాత్తూ ఎయిర్ పోర్టు నుంచే వెనక్కి వెళ్లిపోయారు. అలా అంటే హోం మంత్రివర్యులు నవ్వుతున్నారు. ఎందుకో మరి నాకు తెలియదు. ఆ విశాఖపట్నం పెట్టుబడుల భాగస్వామ్య సదస్సులో రూ.4లక్షల67వేల కోట్ల విలువైన 368 ఎమ్ఓయూలు కుదిరాయి. జనరల్‌గా ఇండస్రియల్ స్టాండర్డ్స్ ప్రకారం అయితే ఏడు నుంచి పది శాతం వరకు వాస్తవ రూపం దాల్చే అవకాశాలుంటాయి. కానీ మన హిట్ రేట్ చూస్తే 48 పర్సెంట్. ఇంత హిట్ రేటు ఎవరిని చూసి వచ్చింది? మామూలుగా ప్రతిపక్షం కూడా హుందాగా సహకరించి వుంటే హిట్ రేట్ 48 పర్సెంట్ కాదు. 95 పర్సెంట్ ఉండేది. దీనికి కారణం ప్రతిపక్షమే అధ్యక్షా. ఇందులో ఏమాత్రం సందేహం లేదు.

**మ.2.30**

ప్రతిపక్షంలో కూడా చాలా మంది ఉన్నత చదువులు చదివినవారున్నారు. ఎమ్.ఏ. ఎకనామిక్స్‌తోబాటు పిహెచ్‌డి చేసినవారు కూడా ఉన్నారు. కానీ వారికి మంచి ప్రవర్తన కానీ, హుందాతనం గానీ ఉండి ఉంటే దీనికి 95శాతం వస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తప్పనిసరిగా వారు కూడా వచ్చే సంవత్సరం నిర్వహించే సిఐఐ పెట్టుబడుల సదస్సులో పాల్గొంటే వారి కళ్లు కూడా తెరుచుకుంటాయి. అలా చేసినచో వారు కూడా భాగస్వాములై ప్రోత్సహించే పరిస్థితి వస్తుంది. గత సంవత్సరం జరిగిన సదస్సులో రూ.10,54,000కోట్ల రూపాయల విలువైన అవగాహనా ఒప్పందాలు చేసుకున్నారు. ఈ సంవత్సరం జరగబోయే మూడో సిఐఐ భాగస్వామ్య సదస్సులో వారు కూడా పాల్గొని ప్రత్యక్షంగా చూస్తే బాగుంటుందని ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించారు. ఆ సదస్సుకు సభ్యులందరూ కూడా రావలసిన అవసరముంది.

విశాఖపట్నంలో ఐ.టి. రంగం విషయానికొస్తే పెద్దగా అభివృద్ధి సాధించినట్లుగా నేను అనుకోవడంలేదు. ఇంకా చేయవలసిన అవసరముంది. కానీ మంత్రివర్యులు కూడా ప్రత్యేకమైన దృష్టికేంద్రీకరించాల్సిన అవసరముంది. ఉదాహరణకు విశాఖపట్నం అన్ని విధాలుగా అనువైనదిగా ఉంటుంది కాబట్టి విశాఖపట్నం మీద ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించి ఐ.టి.ని అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. ఇంతంవరకు గౌరవ ముఖ్యమంత్రిగారు మొత్తం ఐ.టి. అంటే ముఖ్యమంత్రిగారనే సిట్యుయేషన్‌ను హైదరాబాద్‌లో అభివృద్ధి చేశారు. కానీ విశాఖపట్నంలో ఐ.టి. ఎందుకు అభివృద్ధి చెందలేదో నాకు అర్థం కావడంలేదు. ఐ.టి. అభివృద్ధికి విశాఖపట్నానికి కేటాయించిన నిధులను చూస్తే చాలా తక్కువగా ఉన్నాయి. కాబట్టి ప్రత్యేకమైన దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరముంది.

కానీ కొంతమంది రాష్ట్రంలో విద్యుత్ సరఫరా గురించి కొన్ని కామెంట్లు చేశారు. ఇందాక విద్యుత్ రంగం గురించి మాట్లాడుతున్నప్పుడు కాకి లెక్కలు, గాలిలో లెక్కలు అంటూ కొంతమంది మాట్లాడారు. మన రాష్ట్రం విడిపోయినపుడు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 22.5 మిలియన్ యూనిట్ల కొరత ఉండి ఫ్యాన్ వేసుకున్నా చెమటతో ఉండేవారం. కరెంట్ పోతే ఫ్యాన్ స్విచ్ ఆన్ చేసి ఉండేవారం. అటువంటి పరిస్థితి రాష్ట్రంలో ఉంటే ప్రస్తుతం వెలుగులు జిమ్మే విధంగా రాష్ట్రాన్ని తయారుచేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడుగారిది. ఈ విషయంలో కూడా కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాయసహకారాలు అందించినందుకు వారందరికీ కూడా మనం కృతజ్ఞతలు తెలపాల్సిన అవసరముంది. "అందరికీ విద్యుత్" అనే కార్యక్రమంలో భాగంగా మన రాష్ట్రాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం చేర్చి ఎట్టి పరిస్థితులలోనూ ప్రతి ఒక్కరికీ, మారుమూల గ్రామాలకు కూడా విద్యుత్‌ను అందించాలనే ఉద్దేశంతో ఎవరు విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నా కనెక్షన్ ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పూర్తి సహాయసహకారాలు అందిస్తున్నది.

అయినప్పటికీ కూడా ప్రతిపక్షం కేంద్ర ప్రభుత్వానికి గానీ, రాష్ట్ర ప్రభుత్వానికి గానీ ఎప్పుడూ ధన్యవాదాలు కుడా చెప్పలేదు. తర్వాతేమైనా చెబుతారేమో చూద్దాం.

ఇదొక్కటే కాకుండా రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే విద్యుత్‌తోబాటు, రవాణా రంగం కూడా చాలా ముఖ్యం. రవాణారంగంలో చూస్తే విజయవాడ, తిరుపతి విమానాశ్రయాలలో కొత్త టెర్మినల్ భవనాలను కేంద్ర ప్రభుత్వం చేపట్టడం జరిగింది. ఇంకా రాజమండ్రి, తిరుపతి, భోగాపురం విమానాశ్రయాలను చాలా అధునాతన విమానాశ్రయాలుగా అభివృద్ధి చేస్తున్నారు. Bhogapuram Airport is the most advanced Airport in India rather than in the world కింద తీర్చిదిద్దుదామనే ఉద్దేశంతో భోగాపురం విమానాశ్రయాన్ని చాలా బాగా తయారుచేద్దామని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఆ తరవాత చాలా ప్రాముఖ్యమైనది పర్యాటక రంగం. పర్యాటక రంగం ఎంతో తక్కువ పెట్టుబడితో పర్యాటకులను ఆకర్షించే మన రాష్ట్రం ఎంతో ఆర్థికపరంగా అభివృద్ధి చెందడానికి అవకాశమున్న రంగం. ఎంతో మందికి ఉపాధి కల్పించే అవకాశం పర్యాటక రంగంలో ఉంది. దానికోసం పెద్ద మొత్తంలో నిధుల అవసరం కూడా లేదు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో పర్యాటక రంగానికి రూ.285కోట్లు మాత్రమే కేటాయించారు. ఈ కేటాయింపులు ఎట్టిపరిస్థితులలోనూ సరిపోవు. గత సంవత్సరం పర్యాటక రంగానికి కేవలం రూ.227కోట్లు కేటాయించారు. మన రాష్ట్రంలోని అన్ని బలహీన రంగాలలో పర్యాటక రంగం కూడా ఉంది. పర్యాటక రంగంలో ఎక్కడా అభివృద్ధి కానరావడంలేదు. విశాఖపట్నంలోని బీచ్ రోడ్డులో లైట్లు మాత్రం బ్రహ్మాండంగా ఉన్నాయి. పర్యాటక రంగంలో మనం చాలా వెనుకబడి ఉన్నామని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులనుంచి అంతరాయం)

అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులు నన్ను ఏదో ఒకటి అంటున్నారు. నాకు సీటు ఇక్కడ ఇచ్చారు. నేనేమి చేస్తాను? కాకినాడ హోప్ ఐలాండ్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. కోనసీమ, నెల్లూరు సముద్రతీరాన్ని కూడా అభివృద్ధి చేస్తామని చెప్పారు. జెట్టీలు ఏర్పాటుచేయడం, వాటర్ స్పోర్ట్స్, హెలీ టూరిజం అభివృద్ధి చేస్తామని చెప్పారు. కొండవీటి కోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. బాపూ మ్యూజియంకోసం సాంస్కృతిక శాఖకు రూ.72కోట్లు కేటాయించారు. పర్యాటకరంగంలో విశాఖపట్నానికి ఒక్క కేటాయింపు కూడా లేదు. ఉత్తరాంధ్ర జిల్లాలలో పర్యాటక శాఖకు కేటాయింపులు ఏమాత్రం జరపలేదు. గౌరవ మంత్రివర్యులు కూడా ఇప్పుడు సభలో ఉన్నారు. తప్పనిసరిగా వాటిని సవరించాలి. శ్రీకాకుళం నుంచి చాలా పవర్‌ఫుల్ మంత్రివర్యులున్నారు. ఇంతమంది మంత్రులున్నా కూడా మా ఉత్తరాంధ్రను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థం కావడంలేదు. విశాఖపట్నం జిల్లాను కూడా నిర్లక్ష్యం చేయడం

చాలా ఇబ్బందిగా ఉంది. పర్యాటక రంగంలో విశాఖపట్నం జిల్లాపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి, అభివృద్ధి చేయాల్సిన అవసరముంది.

సామాన్యులకు కూడా అందుబాటులో ఉండే విధంగా హోటల్స్ నిర్మించాల్సిన అవసరముంది. మనం హోటల్స్ నిర్మించిన తరవాత వాటిని ప్రైవేట్‌వారికి అప్పగించవచ్చు, కానీ ముందు హోటల్స్ నిర్మించకపోతే హోటళ్లలో సామాన్యుడికి వసతి అందుబాటులో లేని పరిస్థితి ఉంది. విశాఖపట్నంలో ఉన్న హోటళ్లు చాలా తక్కువ. బీచ్ రోడ్డులో హోటల్ బాగా ఉందని లోపలికి వెళితే జేబుకు చిల్లు పడుతుంది, ఖాళీ అవుతుంది. విపరీతంగా హోటళ్లలో వసతి రేట్లు భారీగా పెంచారు. విశాఖపట్నం ఒక్కటే కాదు, విజయవాడలో కూడా అదే పరిస్థితి. ఒక్కో రూము నాలుగైదు వేల రూపాయలకు తక్కువ లేదు. తప్పనిసరిగా అమరావతిలో గానీ, విజయవాడలో గానీ మంచి స్థలాలుంటే తప్పనిసరిగా పర్యాటక శాఖ తరఫున కేంద్ర ప్రభుత్వం హోటల్స్ నిర్మించి సాధారణ ప్రజానీకానికి, శాసనసభ్యులకు కూడా అందుబాటులో ఉండే విధంగా చేయాల్సిన అవసరముంది. అందుకు అవసరమైన కేటాయింపులు బడ్జెట్‌లో కనపడడంలేదు కాబట్టి వాటిని చేయాల్సిన అవసరముంది. మీద్వారా నేను శాసనసభ్యులందరి తరఫున కోరుతున్నాను.

ఇక గృహనిర్మాణ రంగం గురించి చూస్తే, నిన్న కూడా కేంద్ర ప్రభుత్వం ఏవిధంగా సహాయం చేసిందో చెప్పాను. అది మరలా ఒకసారి చెప్పాల్సిన అవసరముంది. కేంద్ర ప్రభుత్వం దేశంలో 2,23,000 ఇళ్లు మంజూరు చేస్తే మన రాష్ట్రానికి 1,93,000 ఇళ్లు ఇచ్చారంటే అది సామాన్యమైన విషయం కాదు. తప్పనిసరిగా అది కూడా కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి అందించిన సహాయసహకారాలవల్ల మాత్రమేనని గుర్తుంచుకోవాలి. ఇంకొక విషయం కూడా చెప్పాలి. ప్రభుత్వం చాలా బాగా చేస్తుందని చెప్పుకుంటున్నప్పటికీ వాస్తవంగా అటువంటి పరిస్థితి మాత్రం అలా లేదు. అందులో సంబంధిత అధికారుల లోపం కూడా ఉందని తెలియజేస్తున్నాను. వివరాలలోకి వెళితే ఎసిబి, సిఐడి లేదా సిబిఐతో విచారణ చేయించాల్సిన అవసరముంది.

రాష్ట్రంలో రహదారుల గురించి ఇంతకు ముందు చెప్పాను. రహదారుల గురించి కేంద్ర ఉపరితల రవాణా మంత్రి శ్రీ నితిన్ గడ్కరీగారు మన రాష్ట్రానికి వచ్చినపుడు కనీవినీ ఎరుగని రీతిలో రూ.68వేల కోట్ల విలువైన రోడ్డు ప్రాజెక్టులు ప్రకటించారు. అది సామాన్యమైన విషయం కాదు. అసలు ఎక్కడా కూడా ఏ దేశ చరిత్రలో కూడా కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రానికి కూడా ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించలేదు. అయినప్పటికీ కూడా మన రాష్ట్రంపై ఉన్న అభిమానంతో గౌరవ ముఖ్యమంత్రిగారు చేస్తున్న మంచి పనులు చూసి వారిపై అభిమానంతో కేంద్ర ప్రభుత్వం ఈవిధమైన కేటాయింపులు చేయడం జరిగింది. ఈ విషయాన్ని మనమందరం ప్రస్తుతించాల్సిన అవసరముంది. అమరావతి నుంచి అనంతపురం వరకు ఎక్స్‌ప్రెస్ వేగా అభివృద్ధి చేసే ఉద్దేశం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు ఉంది కాబట్టి అది కూడా తొందరగా మొదలుపెడితే అనంతపురం నుంచి అమరావతి రాజధానికి రావడానికి అవకాశముంది.

2.40 pm

అధ్యక్షా, మేము విశాఖపట్టణం నుంచి గానీ, శ్రీకాకుళం నుంచి గానీ, విజయనగరం నుంచి గానీ విజయ వాడ రావాలంటే నానా తిప్పలు పడుతున్నాం. ఒకటే విమానం ఉంటుంది. అందుకని ఉదయం ఒకటి, సాయంత్రం ఒకటి విమానం ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఏదన్నా అంటే మీ కేంద్ర ప్రభుత్వం అంటున్నారు. కానీ మంత్రివర్యులు అశోక్‌గజపతి రాజు గారిని అడిగితే అన్నీ economics చెబుతారు. అందుకని మీద్వారా కోరుతున్నాను. అధ్యక్షా, మూడు నిమిషాల్లో ముగిస్తాను.

అధ్యక్షా, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైద్యం, విద్య రెండూ మనకు ఉండాలి. కేంద్ర ప్రభుత్వం పెట్రో లియం యూనివర్సిటీని మంజూరు చేయడం జరిగింది. It is not a small issue. పెట్రోలియం యూనివర్సిటీ విశాఖపట్టణంలో వచ్చిన తరువాత రాబోవు కాలంలో వేల మందికి ఉపాధి వస్తుంది. కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుంది. తిరుపతిలో IIT ఇచ్చారు. తమరికి కూడా తెలిసిన విషయమే, నేను విశాఖపట్టణంలో పెట్టమని అడిగితే తీసుకు వెళ్లి తిరుపతిలో పెట్టారు. ఆంధ్ర రాష్ట్రం అంతా ఒకటే కాబట్టి తిరుపతిలో పెట్టారు. తిరుపతిలో IISER, తాడేపల్లిగూడెంలో NIT, చిత్తూరులో IIIT, అనంతపురంలో కేంద్రీయ విశ్వవిద్యాలయం, విశాఖపట్టణంలో ఐఐఎంపెడుతున్నారు. All India Institute of Medical Sciences is a very very unique and most prestigeous Hospital in the Country. అటువంటిది అమరావతి లోని మంగళగిరిలో ఇవ్వడం జరిగింది. ఇది వచ్చిన తరువాత కొన్ని వేల మందికి ఉపాధి కలుగుతుంది. అంద రికీ అందుబాటులో ఉంటుంది. గుంటూరులో విశ్వవిద్యాలయం, National Institute of Disaster Management కూడా ఇవ్వడం జరిగింది. ఇంకా గిరిజన యూనివర్సిటీ ఒకటి, సెంట్రల్ యూనివర్సిటీ ఒకటి ఇవ్వాలి. ఈ రెండూ ఇచ్చిన తరువాత రాష్ట్రానికి అన్ని రంగాల్లో కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అంది స్తుందని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఇంకో విషయం ఏమిటంటే మన రాష్ట్రానికి ఏమి కావాలనుకుంటే అది అక్కడ కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడు గారు, మిగిలిన కేంద్రమంత్రులను అందర్నీ పిలిపించి మాట్లాడటం జరుగుతోంది. సుమారు 15 మంది కేంద్ర మంత్రులను పిలిపించి రాష్ట్రానికి సంబంధించి ప్రత్యేకంగా సమావేశాలు పెట్టి, ఆయా శాఖల నుంచి నిధులను మంజూరు చేయిస్తున్నందుకు గౌరవ మంత్రి వెంకయ్యనాయుడు గారికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాము.

వైద్య రంగానికి గత సంవత్సరం రూ.6103 కోట్లు కేటాయించారు. ఈ సంవత్సరం రూ.7021 కోట్లు కేటాయించడం జరిగింది. విశాఖపట్టణంలో కేంద్ర ప్రభుత్వం 500 పడకల E.S.I. Super Speciality Hospital పెట్టడం జరిగింది. (బెల్) ముగిస్తాను అధ్యక్షా. చివరిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ప్రజలకు జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రజా పంపిణీ పథకానికి రూ.2800 కోట్లు కేటాయించడం జరిగింది. అన్ని రంగాలకు, ముఖ్యంగా డ్వాక్రా సంఘాలకు కేపిటల్ ఇన్‌ఫ్యూజన్ నిమిత్తం రూ.1600 కోట్లు కేటాయించడం జరిగింది. రుణమాఫీ గురించి

గానీ, రహదారుల గురించి గానీ, ఎల్‌పీజీ కనెక్షన్ల గురించి, నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం చేసేందుకు రూ.500 కోట్లు కేటాయించడం జరిగింది. గౌరవ మంత్రివర్యులు మరచిపోయిందేమిటంటే **economically backward forward** కులాలకు అంటే క్షత్రియులకు, రెడ్డీ, కమ్మ, వైశ్య కులాలకు కార్పోరేషన్లు ఏర్పాటు చేసి ఒక్కో కార్పోరేషన్‌కు రూ.100 కోట్లు కేటాయిస్తే గౌరవ ముఖ్యమంత్రి గారి మీద గౌరవం పెరుగుతుంది. ఇది కూడా చాలా ఇంపార్టెంట్. (బెల్)

అధ్యక్షా, మూడు నిమిషాల్లో క్లోజ్ చేస్తాను. అధ్యక్షా, నేను సభలో సింగిల్ మేన్‌ని. నాకు సపోర్టర్లు కూడా ఎవరూ లేరు. అధ్యక్షా, ఎందుకు చెబుతున్నానంటే ఇది చాలా ఇంపార్టెంట్. ఎంతో మంది ఉన్నత కులాలకు చెంది నప్పటికీ వాళ్లంతా ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారు. వీళ్లకు బడ్జెట్ కేటాయించాలంటే వీళ్లకెందుకు అని కొంత మంది అన్నారు. అగ్ర కులంలో డబ్బు ఉన్న వాళ్లు కేవలం 3 శాతం మాత్రమే ఉంటారు. మిగతా 97 శాతంలో కనీసం 50 శాతం మంది **below medium class people** ఉన్నారు. వాళ్లకు అంతా ఇంతా ఇబ్బందులు కాదు. కాబట్టి వాళ్లకు ఒక్కో కార్పోరేషన్ పేరిట కనీసం రూ.100 కోట్లు కేటాయిస్తే బాగుంటుంది. తప్పనిసరిగా కేటా యింపులు చేయాలని కోరుకుంటూ ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

**శ్రీ ఐతాబత్తుల ఆనందరావు (అమలాపురం):** నమస్కారం అధ్యక్షా. అమరావతి వేదికగా రాష్ట్రం విడిపో యిన తరువాత ఈ ప్రాంతానికి వచ్చిన శాసనసభలో ప్రవేశ పెట్టిన ఈ గొప్ప బడ్జెట్ మీద మాట్లాడేందుకు అవ కాశం ఇచ్చినందుకు మీకు నా ధన్యవాదాలు. 2017-18 సంవత్సరానికి రూ.1,56,998 కోట్లు బడ్జెట్‌ను గౌరవ ఆర్థికశాఖామాత్యులు, అనుభవశాలి ఈ రాష్ట్రాన్ని ఆర్థికంగా చక్కదిద్దగలిగిన మేథావైనటువంటి రామకృష్ణుడుగారి ద్వారా ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఇలాంటి బడ్జెట్ కొత్త రాష్ట్రానికి ఎంతో అవసరమని మీదృష్టికి తీసుకువస్తున్నాను.

వ్యవసాయ రంగానికి సంబంధించి గతంలో ఈ ప్రాంతంలో, ఈ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి గారూ చేయని విధంగా గొప్ప తపనతో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి, రైతు పండించే పంటకు అధిక ధర రావడానికి, వ్యవసాయాన్ని రైతుకు లాభసాటిగా మార్చడానికి ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు పోలవరం ప్రాజెక్టుని ఎట్టి పరి స్థితుల్లోనూ 2018 లోపు పూర్తి చేయడానికి ఆయన నిరంతరం పడుతున్న శ్రమ, సంవత్సరం కాలంలోనే పట్టిసీ మను కృష్ణా నదికి అనుసంధానం చేసి తద్వారా కృష్ణా డెల్టాలో లక్షలాది ఎకరాలను స్థిరీకరణ చేసి బడ్జెట్‌కు ఊతమి చ్చేలాగా, ఈ బడ్జెట్ ద్వారా భవిష్యత్తులో వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందేలాగా గొప్ప బడ్జెట్‌కు రూపక ల్పన చేయడం చాలా గొప్ప విషయం. వ్యవసాయానికి సంబంధించి గ్రోత్ రేటు చూస్తే, 2014 ఎన్నికల్లో ఎందుకు చంద్రబాబునాయుడుగారిని ఆంధ్ర ప్రజలు ఎన్నుకున్నారంటే, చంద్రబాబుగారు ముఖ్యమంత్రి అయితేనే గ్రోత్ రేటు పెరుగుతుందని ఎన్నుకున్నారు. ఎందుకంటే భారతదేశంలోని అన్ని రాష్ట్రాల లాగా మనం లేము. మనం విడిపోయిన రాష్ట్రంలో ఉన్నాం. మనకు వనరులు లేవు. ఆర్థిక లోటుంది. అనేక రంగాల్లో వెనుకబడి ఉన్నాం. కాబట్టి ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి గారి లాగా రోజుకు 18 గంటలు కష్టపడితేనే గ్రోత్ వచ్చింది తప్ప, లేకపోతే ఈ గ్రోత్ వచ్చేది కాదు. ఈ గ్రోత్‌ను హేళన చేసే స్థాయికి ఈ రాష్ట్రంలో సమున్నత స్థానం ఉన్నటువంటి సభ్యులు ప్రవర్తిస్తున్నా రంటే అర్థం చేసుకోవాలి. వాస్తవానికి ప్రతిపక్షానికి భయం ఉంటుంది. 5 సంవత్సరాలూ ఇలాంటి అద్భుతమైన

బడ్జెట్ ప్రవేశపెట్టి, ఈ బడ్జెట్‌ల ద్వారా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తే, ఈ అభివృద్ధి ఫలాలన్ని ప్రజలకు అందితే, అభివృద్ధి పథకాలన్నీ ప్రజలకు తెలిసిపోతే, వారికి భవిష్యత్తులో వచ్చే ఎన్నికల్లో ఎలాంటి అవకాశం ఉండదు కాబట్టి వాళ్లు భయపడుతూ అసత్యాలు చెప్పడం కొత్త కాదు. కానీ ఇదే సందర్భంలో ఈ బడ్జెట్ ద్వారా, అభివృద్ధి ద్వారా ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్లాలని ఎవరమైతే అనుకుంటున్నామో, అలాంటి వారందరం కచ్చితంగా ఈ శాసన సభ వేదికగా 5 కోట్ల మంది ప్రజలకు ఈ బడ్జెట్ గొప్పతనం చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది.

**2.50 pm**

అలాగే పరిశ్రమల శాఖను చూస్తే, ఈరోజు పరిశ్రమలు అనేవి వ్యవసాయం తర్వాత, ఎందుకంటే మనది వ్యవసాధారమైన ఇన్‌కం ఉన్న రాష్ట్రం. వ్యవసాయం తర్వాత పరిశ్రమలు మాత్రమే అభివృద్ధిలో కీలక పాత్రను పోషిస్తాయి. అలాంటి పరిశ్రమలను చూస్తే, పెట్టుబడులే పరిశ్రమలకు ప్రధాన ఆధారం. అలాంటి పెట్టుబడులను చూసినప్పుడు, 2016లో గానీ, 2017లో గానీ, ఏదైతే విశాఖపట్నం కేంద్రంగా ఈ పెట్టుబడుల సదస్సు జరిగిందో, అక్కడ మొదటి సంవత్సరం జరిగిన 328 ఒప్పందాలు గానీ, రెండో సంవత్సరం జరిగిన 664 ఒప్పందాలు గానీ, ఇన్ని ఒప్పందాలు జరిగినా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అనేక మంది పారిశ్రామిక వేత్తలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు చూసినా, విశాఖపట్నం వచ్చినా, ఆ ఒప్పందాల్లో 48 శాతం ఇంతవరకు పెట్టుబడుల రూపంలో ఈ రాష్ట్రానికి వచ్చినా, తద్వారా వేలాది మందికి ఉద్యోగాలు వచ్చినా, దానికి కారణం సమర్థవంతమైన ముఖ్యమంత్రి, ఒక అభివృద్ధికి బ్రాండ్ ఇమేజ్‌గా ఉన్న చంద్రబాబునాయుడుగారి నాయకత్వం వలన ఈ రాష్ట్రానికి వచ్చాయనే విషయాన్ని తెలియజేసుకుంటూ, అదే సందర్భంలో పెట్టుబడిదారుల్లో కూడా ఒక భయం ఉంది. ఆ భయమేమంటే ఇంత సమర్థవంతంగా, ఇంత గొప్పగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేస్తుంటే, ఏదో ఒక విధంగా అల్లరి చేయడానికి, అభాసుపాలు చేయడానికి, కుల గొడవలను రేపడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్న ఈ అపోజిషన్ ఏదైతే ఉందో, దానిని చూసి ఈరోజు ఈ పారిశ్రామికవేత్తలు భయపడే పరిస్థితి ఈ ఆంధ్రప్రదేశ్‌లో ఉందంటే మీరు అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను.

అలాగే ఐటిని చూసినట్లయితే ఐటి అభివృద్ధికి మారు పేరు ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారు. మీకు తెలుసు, హైదరాబాద్ నగరంలో సైబరాబాద్ అనే ఒక సిటీని ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన ఘనత మన ముఖ్యమంత్రిగారికే దక్కుతుంది. ఈరోజు ఐటీ ఇండస్ట్రీలో మనం జీరో ప్లేస్‌లో ఉన్నాము. ఎందుకంటే, రాష్ట్రం విడిపోయినప్పుడు వ్యవసాయం ఉంటుంది, పరిశ్రమలు కొద్దోగొప్పో ఉంటాయి, కానీ ఐటీ ఉండే ఆస్కారం లేదు. ఎందుకంటే పాత రాష్ట్రంలో ఐటీ అంతా హైదరాబాదే కేంద్రంగా ఉంది కాబట్టి, అదే మనకు రాష్ట్రంగా శాశ్వతంగా ఉంటుందని భావించాము కాబట్టి, మొత్తం అక్కడ ఉండిపోయింది. కానీ ఒకటి మాత్రం వాస్తవం. ఆ వాస్తవం ఏమంటే, చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత హైదరాబాదు ఉమ్మడి

నగరంలో ఐటీని ప్రోత్సహించే సమయానికి కేవలం రూ.5 లక్షల ఎక్స్‌పోర్టు విలువ ఉన్న ఐటీ విలువలను, కేవలం ముఖ్యమంత్రి గారి పట్టుదలతో, ఆయన కృషితో, ఆయన బ్రాండ్ ఇమేజ్‌తో బిల్ క్లింటన్ అంతటి వ్యక్తిని హైదరాబాదుకు రప్పించి, ఐటీని అభివృద్ధి చేయడం వల్ల, ఈరోజు తెలంగాణా రాష్ట్రానికి లక్షలాది కోట్లు ఐటీ ఇన్‌కం వస్తుందంటే, కారణం చంద్రబాబునాయుడిగారి కృషి, పట్టుదలే కారణమని ఈ సందర్భంగా తమరి దృష్టికి తీసుకొస్తున్నాను.

అట్లాగే ఈరోజు మన రాష్ట్రంలో ఐటీ అనేది జీరో స్థాయిలో ఉంది. ఈ ఐటీని ముందుకు తీసుకుపోవడం కోసం ఇప్పటికే జరిగిన ప్రయత్నాలను చూసుకుంటే, రూ.364 కోట్లను ఐటీకి కేటాయించడం, ఈ ఐటీలో భాగంగా రెండు ఇంకుబేషన్ టవర్ల ద్వారా 33 స్టార్టప్ కంపెనీలను ఏర్పాటు చేసి 1520 ఎకరాలను కేటాయించి, ఐటీకి నాంది పలికారు. తప్పనిసరిగా ఈ గొప్ప బడ్జెట్ ద్వారా రాబోయే రోజుల్లో ఈ ఐటీ ఇండస్ట్రీ హైదరాబాదును మించి అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉందంటే కారణం చంద్రబాబు నాయుడి గారి ముందు చూపు, కృషే అని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను.

అట్లాగే, టూరిజమ్‌ను చూసుకుంటే, టూరిజమ్ విషయంలో ఈరోజు ప్రపంచంలో ఉన్న అనేక దేశాలు, వేరే ఆదాయాలు లేని దేశాలు కూడా కేవలం టూరిజమ్ మీదే ఆధారపడి గణనీయంగా అభివృద్ధి చెందిన సందర్భాలు ఉన్నాయి. అలాంటి సందర్భాలను చూస్తే, ఇవాళ మన ఆంధ్రప్రదేశ్‌కి సుమారుగా 974 కిలో మీటర్ల సముద్ర తీరం ఉంది. అనేక బీచ్‌లు ఉన్నాయి, అనేక పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ఇవన్నీ చూసినప్పుడు టూరిజానికి ఎంతో ఆస్కారం ఉంది. అలాగే ఎస్సీల కోసం, బీసీల కోసం, యువత కోసం అనేక సామాజిక వర్గాలకి సమున్నతమైన నిధులను కేటాయించి, గొప్ప స్థానాన్నిచ్చిన బడ్జెట్‌గా ఈ బడ్జెట్‌ను నేను అభివర్ణిస్తున్నాను.

ఈ బడ్జెట్ ద్వారా ఎస్సీలకు, ఎస్సీలు అంటే చాలా పేదవారు, అలాగే ఒకప్పుడు చదువు లేని వారు, చాలా పేదవారు. గ్రామీణ వాతావరణంలో ఎలాంటి పలుకుబడి లేకుండా, ఏమీ లేకుండా ఉండే ఎస్సీల సంక్షేమం గురించి చూస్తే, ఈ ఎస్సీలు అనాధిగా, భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి ఈరోజు వరకు ఈ కాంగ్రెస్ పార్టీని నమ్మి, అలాగే ఆ కాంగ్రెస్ పార్టీలో కొత్తగా పెట్టుకున్న పార్టీ కూడా ఒక్కటే ఉంది. ఎవరైనా కొత్తగా పార్టీ పెడితే వాళ్ల కాంగ్రెస్ నుండి రాకపోతే, వాళ్లు పార్టీలో కాంగ్రెస్ పదం పెట్టరు. కానీ ఎవరైతే ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి విడిపోయి కొత్తగా పార్టీని పెడతారో, వాళ్లు మాత్రం కాంగ్రెస్ పదాన్ని ఉపయోగించడం మానరు. అలాంటి కాంగ్రెస్ పార్టీలు గానీ వాటి అనుబంధ పార్టీలు గానీ, ఎప్పటికీ దళితులను మోసం చేస్తూనే ఉన్నాయి. ఎందుకంటే, సబ్‌ప్లాన్ ఏదైతే ఉందో, సబ్‌ప్లాన్‌ను చూసుకున్నప్పుడు, గత 10 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో సబ్‌ప్లాన్ నిధులను ధారుణంగా వేరే రంగాలకు కేటాయించారు. ఇది నేనన్న మాట కాదు. అప్పుడు ఆ గవర్నమెంటులో ఉన్న దారా సాంబయ్య అనే ఒక ఎమ్మెల్యే గారు రాజమండ్రి వేదికగా జరిగిన ఒక బహిరంగ సభలో ఆయన సాక్ష్యంగా

రూ.25 వేల కోట్లు సబ్‌ప్లాన్ నిధులను ఆనాడు వైఎస్ రాజశేఖరరెడ్డి గారు దారి మళ్లించి వేరే రంగాలకు ఖర్చు చేశారని, ఆ ఎమ్మెల్యేగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ విషయాన్ని నేను ప్రత్యక్షంగా విన్నాను. అది కూడా ఏమంటే అతిదారుణంగా, అన్యాయం... ఎస్సీలకు సంబంధం లేని రంగాలకు వెచ్చించారు. ఇవిఎంలను దాచే గోడౌన్లకు ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను ఖర్చు పెడతారు. అలాగే మేఘమథనం కార్యక్రమంతో మాకు సంబంధం లేకపోయినా, మేఘమథనం కార్యక్రమానికి ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను కేటాయించారు. అంతేకాదు హుస్సేన్‌సాగర్‌ను శుద్ధి చేయడానికి మా నిధులను వెచ్చిస్తారు. అలాగే హైదరాబాద్ రింగు రోడ్డుకి మా నిధులు ఖర్చు చేశారు. ఈ విధంగా మాకు సంబంధం లేని అనేక రంగాలకు ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను ఖర్చు పెట్టి మా యొక్క జీవితాలను ఛిద్రం చేసిన ఘనత ఆ రాజశేఖరరెడ్డి గారి పాలన అని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

అంతేకాదు ఈరోజు సమాజంలో గొప్ప మార్పు వచ్చింది. ఏమంటే, ఇవాళ అన్ని కులాల్లో ఉన్న పేదవాళ్లకు గవర్నమెంటు సదుపాయాలను ఇవ్వాలి. అందులో ఎవరికీ ఏ భేదమూ లేదు. కానీ శాచ్యురేషన్ పేరుతో, అంటే జలయజ్ఞం చేసి ధనయజ్ఞం చేసుకుంటూ దానిని ఎవ్వరూ గమనించకుండా ఉండటం కోసం, రాజశేఖరరెడ్డిగారు శాచ్యురేషన్ అనే కాన్సెప్టును తీసుకొని బడా బాబులకు, భూస్వాములకు కూడా తెల్లకార్డులిచ్చి, రూపాయికి కిలో బియ్యం ఇచ్చి, మీరు వీటితో మత్తులో ఉండండి, నేను జలయజ్ఞం చేసుకుంటానని, ఆనాడు ఆయన చేసిన ప్రయత్నం వల్లే 'ఎవడు తినలేదు' అనే పదం ఈ రాష్ట్రంలో పుట్టడానికి కారణం ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారనే విషయాన్ని ఈ సందర్భంగా తమరి దృష్టికి తెస్తున్నాను.

అంతేకాదు మా జీవితాల్లో ఎప్పుడైనా చైతన్యం వచ్చిందన్నా, మా జీవితాల్లో ఎప్పుడైన సమున్నత పదవులు వచ్చాయన్నా అందుకు డా.బి.ఆర్.అంబేడ్కర్‌గారే కారణం. డా.బి.ఆర్.అంబేడ్కర్‌గారు దళితుల జీవితాలకు ఈ దేశంలో భావస్వేచ్ఛని, చట్ట స్వేచ్ఛని, చట్ట రక్షణలను, మాకెవరైనా ఈ దేశంలో కల్పించారంటే అది డా.బి.ఆర్.అంబేద్కర్‌గారే. అలాంటి సందర్భంలో అంబేడ్కర్ గారికి భారత రత్న ఇవ్వడానికి ఈ కాంగ్రెస్ గవర్నమెంటుకు గానీ, ఆ గవర్నమెంటులో మహానేత అని చెప్పుకున్న వారికి గానీ ఎప్పుడూ ఆలోచన రాలేదు. కానీ ఆనాడు ఉన్న నేషనల్‌ఫ్రంట్ గవర్నమెంటు, తెలుగుదేశం పార్టీ సపోర్టుతో కేంద్రంలో అధికారంలోకి వచ్చిందో ఆ గవర్నమెంటు, విపి సింగ్ గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు, ఇక్కడ రాష్ట్రంలో ఎన్‌టి రామారావుగారు, చంద్రబాబునాయుడుగారు ఉన్నప్పుడు అంబేడ్కర్ గారికి భారతరత్న ఇవ్వడం జరిగింది.

అంతేకాదు, ఈరోజు ఏదైతే సమాజంలో మహిళల విషయంలో తెలుగుదేశం పార్టీ తరపున ఆనాడు స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు గారు గానీ, ఈరోజు చంద్రబాబునాయుడు గారు గానీ మహిళా జీవితాల్లో మూడు సమున్నతమైన మార్పులు రావడానికి కారణం తెలుగుదేశం పార్టీ. ఆ మార్పుల్లో ఒక మార్పు ఏమంటే,

తండ్రి ఆస్తిలో అన్న ఎన్‌టి రామారావు గారు, ఈ తెలుగుదేశం పార్టీని పెట్టక మునుపు, ఈ చట్టాన్ని చేయకమునుపు, మహిళా సోదరీ మణులకు జనాభాలో సగంగా ఉన్న వారికి, తండ్రి ఆస్తిలో హక్కు లేదు. కానీ మొట్టమొదటిసారిగా ఆనాడు అన్న ఎన్‌టి రామారావు గారు వల్లే మహిళా సోదరీమణులకు తండ్రి ఆస్తిలో హక్కు వచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. అంతేకాదు, డ్వాక్రా సంఘాలను చూసుకుంటే, డ్వాక్రా సంఘాలను పెట్టకమునుపు మహిళాసోదరీమణులకు వంద రూపాయలు కావాలంటే భర్తను అడగాలి, లేదా అన్ననో తమ్ముడ్నో అడగాలి.

3.00 p.m.

అలాంటి మహిళలను చూసి తలుపుచాటున ఉండి వంద రూపాయల డబ్బులు కావాలని మహిళలు అడిగితే ఆనాడు వీళ్లు రేపు, రేపు అని చెబుతూ వాయిదా వేస్తే ఆ డబ్బులు లేక, ఆసుపత్రికి పోలేక, షాపింగ్‌కు వెళ్లి ఏమి కొనుగోలు చేసే పరిస్థితి లేక నిరుపేద మహిళలు ఎంతో బాధ పడేవారు. అలాంటి సందర్భంలో మహిళలకు ఆర్థిక పెత్తనం రావాలని, మహిళలకు ఆర్థిక పెత్తనం వస్తేనే మహిళాలోకం బాగుంటుందనే విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు భావించి మహిళా సోదరీమణులను బ్యాంకుల వద్దకు పంపించి వారి బాగు కోసం డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేసి, రూపాయి, రూపాయి పొదుపు చేయించి ఈరోజున పది మంది మహిళా సభ్యులున్న ఒక సంఘానికి బ్యాంకుల ద్వారా రూ.5.00 లక్షలు అప్పుగా ఇప్పించడం జరుగుతోంది. ఆ విధంగా వచ్చిన మొత్తంలో ఒక్కో మహిళ రూ.50,000/ ల చొప్పన పంచుకుని ఆ మహిళ ఇంటి వైపు వస్తుంటే, సాక్షాత్తు లక్ష్మీదేవిలా ఈరోజున ఆ మహిళ కనబడుతోంది.

(ఆ సందర్భంగా సభలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి చప్పట్లు వినిపించాయి)

ఇంతకు ముందు ఎప్పుడు కూడా అలాంటి ప్రాముఖ్యత, ప్రాధాన్యత మహిళలకు ఉండెడిది కాదు. అది రెండవ సంఘటనగా నేను చెప్పడం జరిగింది.

అధ్యక్షా, మూడవ సంఘటన ఏమిటంటే, అది ఇంకా గొప్ప సంఘటనగా మనం చెప్పుకోవాలి. ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో మొట్టమొదటి సారిగా గ్యాస్ కనెక్షన్లు పేద కుటుంబాలకు ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. "దీపం పథకం" ద్వారా గ్యాస్ కనెక్షన్లను ఇచ్చిన ఘనత తెలుగు దేశం పార్టీ ప్రభుత్వానికే దక్కింది. "దీపం పథకం" పెట్టక మునుపు సామాన్య మహిళలు గ్యాస్ కనెక్షన్ తీసుకునే పరిస్థితి లేదని, గొప్ప వారికే గ్యాస్ కనెక్షన్ ఉంటుందనే భావనలో ఉండేవాళ్లు. చివరకు టి.వి. చూసుకుంటూ గ్యాస్ స్టవ్‌పైన వంటచేయలేమని బాధపడేవాళ్లు. అలాంటి సందర్భంలో గ్యాస్ కనెక్షన్ అనేది గొప్పింటి మహిళలకే కాదు, పేద మహిళ కూడా గ్యాస్ స్టవ్ పైనే వంట వండుకోవాలని చెప్పి "దీపం పథకం"

ను ఈ రాష్ట్రంలో ప్రవేశపెట్టి, ఒకేసారి పది లక్షల మంది అర్హులైన నిరుపేద మహిళలకు ఆనాడు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు గ్యాస్ స్టవ్‌ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారనే విషయాన్ని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇందాక గౌరవ ప్రతిపక్షపార్టీ సభ్యులు కరెంటు విషయమై మాట్లాడారు. కరెంటు విషయంలో వాళ్లు ప్రభుత్వం పైన కొన్ని వ్యాఖ్యలు చేశారు. కానీ, నేను వాళ్లను ఒకటే అడుగుతున్నాను. గత పది సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పాలనలో ఎవరైతే డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు, వారి ప్రియమైన శిష్యుడు ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి గారు వారిద్దరి మధ్యనున్న రోశయ్యగారు ముఖ్యమంత్రులుగా ఈ రాష్ట్రాన్ని పరిపాలించడం జరిగింది. ఆ కాలంలో వారి పది సంవత్సరాల పరిపాలనలో ఈ రాష్ట్రంలో ఎప్పుడైనా సరే ఎవరూ రాత్రివేళల్లో నిద్రపోలేదు. కరెంటు ఉండేది కాదు. దోమలకు రాత్రి నిద్రే పట్టేది కాదు. సాయంకాలం ఐదు గంటల నుంచి పొద్దున ఆరు గంటల వరకు ఆనాడు కరెంటు ఎక్కడా ఉండేది కాదు. మొత్తం దోమలమయంగా ఉండేది. అదొక్కటే కాదు, సామాన్య మహిళలు ఎవరైతే వ్యవసాయ పనుల్లో పాల్గొంటారో, అటువంటి వాళ్లు సాయంకాలం పనులు ముగించుకుని ఇంటికి వచ్చిన తరువాత గంటో, అరగంటో టి.వి.ల్లో వచ్చే సీరియల్స్‌ను చూసే అవకాశం ఉండేది కాదు. డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి పాలనలో అట్లాంటి వివక్షకు కూడా పేద మహిళా సోదరీమణులు గురికావడం జరిగింది. వారి పది సంవత్సరాల పాలనలో టి. వి.ల్లో సీరియల్స్ చూసి రిలాక్స్ కావడానికి కూడా ఆనాడు పేద ప్రజానీకానికి అవకాశం ఉండేది కాదు. కానీ, ఈనాడు కరెంటు కోతలు లేని కారణంగా ఏ ఇంట్లో చూసినా అందరూ బాగా టి.వి.ల్లో ప్రసారం అయ్యే అన్ని ప్రోగ్రామ్స్‌ను చూడటం జరుగుతోంది. అంతేగాకుండా కరెంటు కోత లేని కారణంగా ప్రజానీకం రాత్రివేళల్లో సుఖంగా నిద్రపోతోంది. ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనకు ఈనాటి తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ పాలనకు ఉన్న వ్యత్యాసం అది. కరెంటు విషయంలో ఇంతకన్నా నిదర్శనం మరేది లేదు.

అధ్యక్షా, ఈనాడు ఎస్సీ కార్పొరేషన్ విషయానికొస్తే, మహానేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి పరిపాలనలో మా దళితులు మోసపోయారు. వారి పాలనలో దళితులను బాగా ఆర్థికంగా ఆదుకుంటారని, ఏదో చేస్తారని భావించడం జరిగింది. కానీ, వారి పాలనలో మా దళితులు మోసపోయారు. కానీ, ఈరోజున ఉన్నటువంటి ఎస్సీ కార్పొరేషన్‌ను చూడండి. గత పది సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో జరిగిన దళితుల అభివృద్ధిని కూడా చూడండి. గత పది సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఒక దళితుడు ఎంత మొత్తంలో లోను తీసుకున్నా సరే సబ్సిడి మొత్తం కేవలం రూ.30,000/ లు మాత్రమే వచ్చేది. ఆ మహానేత పరిపాలనలో తీసుకునే లోను పైన సబ్సిడి క్రింద రూ.30,000/ లు లబ్ధిదారుడికి అందేది. మరి ఈనాటి చంద్రబాబు నాయుడుగారి పరిపాలనలో సబ్సిడీ క్రింద 60% లబ్ధిదారుడికి అందుతోంది. ఉదాహరణకు ఒక దళితుడు రూ.2.00 లక్షలు బ్యాంక్ ద్వారా లోన్ క్రింద తీసుకున్నట్లైతే, నేడు రూ.1,20,000/ లు సబ్సిడీ క్రింద ఉపశమనం కల్గుతోంది. అలాగే

ఆనాడు ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నటువంటి మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 23 జిల్లాలకు కలిపి ఆ రోజున ఎస్సీ సంక్షేమానికి బడ్జెట్‌లో కేటాయింపులు మొత్తం కేవలం రూ.60.00 కోట్లు. కానీ, ఈరోజున పదమూడు జిల్లాలతో కూడిన కొత్త రాష్ట్రమైన నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ సంక్షేమం విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రస్తుత బడ్జెట్‌లో చేసిన కేటాయింపులు రూ. 1,000.00 కోట్లు. అంటే, ఆనాడు మా దళితులు ఎలా మోసపోయారో,ఎలా వివక్షకు గురైనారో తెలుస్తోంది.

అధ్యక్షా, డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి గురించి చర్చించుకునే అవకాశం అస్తమానం సభకు రాదు. గత అసెంబ్లీలో డా.బి.ఆర్. అంబేడ్కర్ గారి గురించి, వారి జీవితం మీద, ఆయన గారి గొప్పతనం మీద గత సంవత్సరం జరిగిన 125వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ సభలో చర్చించడం జరిగింది. ఆ చర్చను కూడా గౌరవ ప్రతిపక్షపార్టీ నాయకుడు బాయ్‌కాట్ చేయడం జరిగింది.

(ఆ సందర్భంగా సభలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి "షేమ్,షేమ్" అనే మాటలు వినిపించాయి)

కానీ ఆ చర్చలో ఆయన ఒక్కడే కాకుండా మిగతా దళిత ఎమ్మెల్యేలను కూడా సభకు రానివ్వలేదు. నా అంబేడ్కర్ గారి వల్లే ఈ సభకు రావడం జరిగింది, ఆయనవల్లే నాకు అవకాశం కల్గింది, వారి చర్చలో పాల్గొనాలని ఆ పార్టీకి చెందిన దళిత ఎమ్మెల్యేలు ఎంతో మధనపడ్డా వాళ్ల బాధను వినిపించుకోకుండా ఆరోజున ప్రతిపక్షపార్టీ సభ్యులు ఆ కార్యక్రమాన్ని బాయ్‌కాట్ చేశారు. ఇది వారి చరిత్ర.

**శ్రీ పి.అనిల్ కుమార్ (నెల్లూరు సిటి)**: అధ్యక్షా........

**శ్రీ కిలివేటి సంజీవయ్య (సూళ్ళూరుపేట)**: అధ్యక్షా......

**శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి(రాయచోటి)**: అధ్యక్షా...........

**మిస్టర్ స్పీకర్**: ప్లీజ్ దయచేసి వినండి.

**శ్రీ ఐతాబత్తుల ఆనందరావు**: శ్రీకాంత్ రెడ్డి గారు దయచేసి ఆగండి. నేను దళితుల గురించి మాట్లాడుతున్నాను. కొత్త రాజధాని నగరమైన అమరావతిలో ఈరోజున భారత దేశంలోని మొత్తం రాష్ట్రాలు గానీ, కేంద్ర పాలిత ప్రాంతాలు గానీ ఎక్కడ ఏ రాష్ట్రంలో లేని విధంగా డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి 125 అడుగుల విగ్రహానికి రూ.96.00 కోట్ల ఏర్పాటు చేయడానికి గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలోని తెలుగు దేశం పార్టీ పూనుకున్నది.

(ఆ సందర్భంగా సభలో అధికార పక్షం వైపు నుంచి చప్పట్లు వినిపించాయి)

అదే కాకుండా ఒక జ్ఞాన మందిరాన్ని, ఒక లైబ్రరీని, ఒక స్మృతి వనాన్ని కూడా ఈ సంవత్సరంలో ప్రభుత్వం ఏర్పాటుచేయబోతోంది. ఈరోజున తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి ఆలోచన విధానానికి అనుగుణంగా నడుస్తోందనడానికి, ఆయన పట్ల ఎనలేని గౌరవం ప్రభుత్వానికి ఉందని చెప్పడానికి ఇంతకంటే తార్కాణం ఇంకేమి కావాలని ఈ సందర్భంగా మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

నేను ఒకటే వాళ్లను అడుగుతున్నాను. అడిగేదానికి సమాధానం చెప్పండి. ఊరికే కేకలు వేయడం కాదు.

**శ్రీ పి.అనిల్ కుమార్**: సార్, ఏమిటి సార్ అది......

**శ్రీ కిలివేటి సంజీవయ్య**: అధ్యక్షా........

**మిస్టర్ స్పీకర్**: ప్లీజ్......... ఎందుకండి అట్లా అరుస్తారు........

**శ్రీ ఐతాబత్తుల ఆనందరావు**: ఈ రాష్ట్రంలోగానీ, కేంద్రంలో గానీ గతంలో పనిచేసిన పాలకులు ప్రస్తుతం ప్రతిపక్షపార్టీలో ఎవరైతే ఉన్నారో ఆ నాయకులను ఒకటే అడుగుతున్నాను. ఆనాడు జి.ఎం.సి. బాలయోగి గారిని తెలుగు దేశం పార్టీ తరఫున కేంద్రానికి తీసుకువెళ్లి లోక్‌సభ స్పీకర్‌గా చేస్తే, మీరు దళితులకు చేసినదేమిటి? ఆ కాలంలో మీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఏ దళితుడిని స్పీకర్ స్థానంలో పెట్టారో చెప్పండి. అంతేకాదు, కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని కేంద్రంలోని యు.పి.ఏ. ప్రభుత్వంలో రాష్ట్రానికి చెందిన శ్రీ జి. వెంకటస్వామి చాలా సీనియర్ లోక్‌సభ సభ్యుడుగా ఉండేవారు. అలాంటి సీనియర్ దళిత లీడర్ ఏదో ఒక రాష్ట్రానికి గవర్నర్‌గా నియమించమని ఆనాటి కేంద్రంలోని యు.పి.ఏ. ప్రభుత్వాన్ని అడిగితే '' ఛీ,ఛీ'' అని పొమ్మన్న ఘనత కాంగ్రెస్ పార్టీది. కానీ, దళితుడైన జి.ఎం.సి.బాలయోగి గారిని, శ్రీమతి కె.ప్రతిభా భారతి గారిని, శ్రీ కాకి మాధవరావు గారిని తెలుగు దేశం పార్టీ ఈ రాష్ట్రంలో అత్యున్నత స్థానాన్ని, సముచిత స్థానాన్ని కల్పించడం జరిగింది.

**శ్రీ పి. అనిల్ కుమార్**: సార్, సార్.........

**శ్రీ ఐతాబత్తుల ఆనందరావు**: సార్, ఇది కాంగ్రెస్ పార్టీ ఘనత. ఈరోజున చూస్తే, వ్యవసాయ కూలీల గురించి, వ్యవసాయ రంగం గురించి మాట్లాడుకోవాలి. మా ప్రాంతమంతా సముద్రప్రాంతం. సముద్ర తీరానికి దగ్గర్లో ఉన్న మేమంతా మత్స్యపరిశ్రమను ఎక్కువగా నమ్ముకుని జీవనం కొనసాగిస్తుంటాం. తీరం వెంబడి ఉండే

మా ఏరియాలో చేపల చెరువులు ఎక్కువగా ఉంటాయి. ఇందాక చేపల చెరువుల గురించి గౌరవ సభ్యులు కొంత హేళనగా మాట్లాడారు. కానీ, దానికి సమాధానం ఏమంటే, బహుశా మీకు ఏవైతే గనులున్నాయో అటువంటి గనులు, గుట్టలు చూసేవాళ్లకు చేపల చెరువులు, దారినపడి జీవించే కుటుంబాల గురించి గానీ, వారి జీవన విధానం గురించి గానీ ఏమి తెలియదు. ఈ రాష్ట్రంలో లక్షలాది మంది మత్స్యకారులు, పేద ప్రజానీకం, తీర ప్రాంత ప్రజానీకం, చేపలు, రొయ్యల అమ్మకం, సముద్ర ఉత్పత్తుల అమ్మకాల మీద ఆధారపడి జీవిస్తున్నారు. అవేమీ మీకు తెలియవు. కానీ, మీకు తెలిసిందేమిటంటే, ఆ గనులు, ఆ గుట్టలు, వాటిని త్రవ్వుకోవడం మాత్రమే తెలుసు.

అధ్యక్షా, ఇవాళ మత్స్య పరిశ్రమ ద్వారా లక్షలాది పేద ప్రజానీకానికి ఆధారం అవుతోంది. ఆ మత్స్య పరిశ్రమే ఇవాళ ఈ గ్రోత్‌కు కారణం అవుతోంది. అలాంటి మత్స్య పరిశ్రమాభివృద్ధి విషయంలో ఇంకా తెలుసుకోవల్సిన అంశాలు చాలా ఉన్నాయి. ఎందుకంటే, మత్స్య పరిశ్రమ గురించి మీరు చదివిన డిగ్రీలోనో, పి.హెచ్.డి.లోనే చెప్పరు. మత్స్య పరిశ్రమ అనేది సముద్ర తీరంలో ఉంటుంది. మత్స్యకారుల కుటుంబాలు సముద్ర తీరంలో ఉంటాయి.

అధ్యక్షా, ఇంకో విషయం ఉంది. అందరినీ అన్నిసార్లూ నమ్మరు. ఇది నిజం. పొద్దున్న చెప్పారు. నేను విన్నాను. అందరినీ అన్నిసార్లూ నమ్మరు. ఆ విధంగా నమ్మరు కాబట్టే ఉప ఎన్నికల్లో ప్రజానీకం నమ్మారు. ఈ రెండున్నరేళ్ల కాలంలో మీరేమిటో, మీ స్వభావం ఏమిటో, మీరు ఎలా ఉంటారో, మీ ప్రవర్తనేమిటో, మీ మాటలేమిటో, ఈ సభలో ఏమి జరుగుతుందో ఈ రాష్ట్ర ప్రజానీకం మొత్తం చూసింది కాబట్టి, మూడు జిల్లాల్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ పార్టీకి సరైన సమాధానం చెప్పింది.

(ఆ సందర్భంగా ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి చప్పట్లు వినిపించాయి)

**శ్రీ పి.అనిల్ కుమార్:** (వారి స్థానం వద్ద నిల్చొని) ఈరోజు.... ఐదు... ఐదింటిలో కౌంటింగ్ జరుగుతోంది.

**శ్రీ కిలివేటి సంజీవయ్య:** అధ్యక్షా...

(ఆ సమయంలో ప్రతిపక్షపార్టీ నేత శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు కూడా వారి స్థానంలో కూర్చొని ఐదు వేళ్లను ట్రెజరీ బెంచ్ వైపు చూపించారు)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి. ఒక నిమిషం కూర్చోండి ఆనందరావు గారు........ మిస్టర్ అనిల్ గారు...... మీ కేకలు చాలా అభ్యంతరకరం. I want to pin it. No......... it's wrong.

శ్రీ పి.అనిల్ కుమార్: అధ్యక్షా......

**మిస్టర్ స్పీకర్:** ఏమి కేకలవి. అభ్యంతరకరంగా ఉన్నాయి. చాలా అభ్యంతరకరంగా ఉన్నాయండి. అనేకమార్లు ఆ విధంగా ప్రవర్తిస్తున్నారు. అది కరెక్టు కాదు. Yes, please conclude Ananda Rao garu..........

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత సభకు అంతరాయం)

దయచేసి కూర్చోండి. త్వరగా ముగించండి ఆనందరావు గారు.....

**శ్రీ ఐతాబత్తుల ఆనందరావు**: అధ్యక్షా, వాళ్లకు కంగారు దేనికి? నేను ఈరోజున ఏదైతే మాట్లాడుతున్నానో, నేను మాట్లాడిన తరువాత సమాధానంగా వాళ్లను మాట్లాడమనండి. ఎందుకంటే, ఇందాక నాకంటే ముందు వాళ్ల పార్టీ తరఫున సభ్యులు మాట్లాడారు. వారు మాట్లాడిన మాటలకు ఇప్పుడు నేను సమాధానం చెబుతున్నాను. వాళ్లు మాట్లాడుతున్నప్పుడు నేను సమాధానం చెప్పలేదు. కానీ, నేను మాట్లాడుతుంటే మీరు కూడా ఏమైనా చెప్పాలనుకుంటే, మీకు చెప్పడానికి ఏమైనా వస్తే, మీకిచ్చిన సమయంలో చెప్పండి. అంతేగానీ, సభలో ఒక దళిత సభ్యుడు మాట్లాడుతుంటే ఈ విధంగా అల్లరి చేయడం మంచి పద్ధతి కాదు. మీకు తెలిసింది అల్లరి చేయడం మాత్రమే. ఒక దళిత సభ్యుడు నిల్చొని మాట్లాడుతున్నప్పుడు మీలో ఎవరైనా మాట్లాడదలచుకుంటే, గౌరవ సభాపతి గారు మీకు మైక్ ఇచ్చినప్పుడు మాట్లాడండి.

**3.10 PM**

ఈనాడు యువతను తీసుకుంటే.. ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, ఈ ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు ఇచ్చేది. గత తొమ్మిది సంవత్సరాల తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనా కాలంలో సుమారు ఎనిమిది నుండి పది సందర్భాలలో డీఎస్సీలు వేసి 1.50లక్షల మంది టీచర్ ఉద్యోగాలు ఈ ప్రభుత్వంలో ఇవ్వడం జరిగింది.

**మిస్టర్ స్పీకర్ :** ప్లీజ్.. (బెల్ )

కాని ఒక వేళ మీ కాంగ్రెస్ పాలనలో కేవలం రెండు డీఎస్సీలు వేసి కేవలం ఇరవై, ముప్పై ఉద్యోగాలు ఇచ్చారు.

**మిస్టర్ స్పీకర్ :** ప్లీజ్.. (బెల్ )

(ఈ సందర్భంలో ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ బి.రాజేంద్రనాథ్‌రెడ్డి గారు తమ స్థానం నుండి లేచారు)

అలాగే ప్రభుత్వం వచ్చిన రెండున్నర సంవత్సరాలలో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ అంగన్వాడీ విభాగంలో నాలుగు వేల ఉద్యోగాలు, పోలీసు డిపార్టుమెంట్‌లో ఏడు వేల ఉద్యోగాలు, అలాగే వ్యవసాయ రంగంలో కాని, ప్రైవేటు రంగంలో కానీ, అప్పుడే లక్ష ఉద్యోగాలు ఇస్తే....

**మిస్టర్ స్పీకర్ :** ప్లీజ్.. (బెల్ ) ఆనంద రావు గారూ.. ప్లీజ్ కంక్లూడ్.. ప్లీజ్ సీటెడ్... ప్లీజ్..

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది.)

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి:** అధ్యక్షా బహుశా ఈ సభలో చేపల గురించి ఇంతసేపు డిస్కషన్ ఎప్పుడూ జరిగి ఉండదు అనుకుంటా...

**మిస్టర్ స్పీకర్ :** ప్లీజ్ కంక్లూడ్ ఫర్ త్రీ మినిట్స్ ఓన్లీ...

(ప్రతిపక్ష నాయకులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తమ స్థానంలో కూర్చొని ఎందుకు అధ్యక్షా అన్నారు.)

**మిస్టర్ స్పీకర్:** మీకు ఇచ్చిన టైం లో మాట్లాడుకోండి.

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి :** ఎక్కడ అధ్యక్షా? చాలా తక్కువ టైం ఇచ్చారు అధ్యక్షా..

**MR.SPEAKER :** Your time is allotted you have to stick on to your time.

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి :** అధ్యక్షా మేము మైకు తీసుకుంటానే మమ్మల్ని కంక్లూడ్ అనడంలోనే సగం టైం అవుతుంది అధ్యక్షా. ఆ కంక్లూడ్ టైం తగ్గిస్తే కూడా సుమారు 10 నిమిషాలు టైం వస్తుంది. ఆరోగ్య శ్రీ విషయానికి వస్తే బడ్జెట్‌లో రూ.1000కోట్లు కేటాయింపు అధ్యక్షా, ఇప్పుడు నెట్ వర్క్ హాస్పిటల్‌లో అరియర్స్ చూసినట్లైతే ఆరు నెలల నుండి పది నెలలు వరకు దాదాపు బకాయిలు ఉన్నాయి అధ్యక్షా. ఈరోజు సర్జరీస్ చేసే ఆసుపత్రులు చూసినట్లైతే ప్రొసీజరల్ కాస్ట్ ఏదైతే ఉందో, ఖర్చు ఏదైతే ఉందో అది దాదాపు 2007లో ఉన్న రేట్స్ అధ్యక్షా... కాబట్టి ఈరోజు క్యాన్సర్ గాని, కిడ్నీస్ గాని, డయాలసిస్ గాని, ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడింది. ఇంత దూర చూపుతో, దూర ఆలోచనతో రాజశేఖరరెడ్డిగారు మొదలు పెట్టారని అప్పట్లో అందరూ కూడా అప్రిషియేట్ చేశారు అధ్యక్షా. దాని తరువాత ఫీజు రీయంబర్స్‌మెంట్‌విషయానికి వస్తే అధ్యక్షా,..

(అధికారపక్ష సభ్యులచే అంతరాయం )

పేరు ఎత్తితేనే అట్లా అంటే ఎలా అధ్యక్షా? ఫీజు రీయంబర్స్‌మెంట్‌విషయానికి వస్తే,.. చాలా ఇంపార్టెంట్ ప్రోగ్రాం. పోయిన సంవత్సరం ...

**మిస్టర్ స్పీకర్** : రాజేంద్రనాథ్ రెడ్డి గారు మీ టైం లిమిటెడ్.. ప్లీజ్ కంక్లూడ్ వితిన్‌ద టైం ప్లీజ్..

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి :** మాట్లాడక ముందే అట్లా అంటే ఎట్లా అధ్యక్షా.. మాట్లాడనీయండి అధ్యక్షా..

**మిస్టర్ స్పీకర్ :** ఓకే.. మీరు చూస్తే.. వాళ్లకు ఇచ్చిన టైంలో వాళ్లు మాట్లాడారు. మీరు ఒక్కళ్లు మాట్లాడారు.

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి :** ఎక్కడ అధ్యక్షా.. అన్యాయం అధ్యక్షా.. నాకు మీరు 36 నిమిషాలు ఇచ్చారు అధ్యక్షా ..

**మిస్టర్ స్పీకర్ :** నో, మీరు 63నిమిషాలు మాట్లాడారు చూడండి.

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి :** ఎక్కడ అధ్యక్షా.. 63 నిమిషాలా అధ్యక్షా.. ఏమన్నా ఒకటికి రెండు తప్ప యిందేమో అధ్యక్షా.

**MR. SPEAKER:** No, don't be too smart. Please conclude in three minutes.

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి :** కంక్లూడ్ చేస్తాను అధ్యక్షా. ఫీజ్ రియంబర్స్‌మెంట్ చూసినట్లైతే రూ.1300కోట్లు బడ్జెట్‌లో అలకేషన్ ఉంది. దాదాపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 15లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. మనం ఇంచు మించుగా ఇంజనీరింగ్ కాలేజీస్ ఫీజ్ అటువంటివి లెక్కేస్తే, 80వేల నుండి 1.20లక్షలు యావరేజ్‌గా చూసుకున్నా కూడా మనకు దాదాపు ప్రతి సంవత్సరం కూడా రూ.2600కోట్లు రిక్వయిర్‌మెంట్ ఉంటుంది. కానీ ఈ రోజు ప్రభుత్వం చూసినట్లైతే కేవలం ఎడాపెడా.. ఎన్నో కారణాల వల్ల కాలేజీ ఫీజ్ స్ట్రక్చర్ అయితే పెరిగింది కాని, మనకు ఇక్కడ రీయింబర్స్‌మెంట్ జరుగుతుండేది రూ.35,000 మాత్రమే. ఇది చాలా జాగ్రత్తగా చూడాల్సిన విషయం. డ్వాక్రా కేటాయింపులు చూస్తే మనకు Interest debts మీద Arrears చూసినట్లైతే రూ.550.00కోట్లు 20106-17కు అరియర్స్ చూసినట్లైతే రూ.909కోట్లు, రెండూ టోటల్ చేసినా కూడా 2016-17 ending కు రూ.1,490కోట్లు. ఆగస్ట్ 2015 నుండి ఇంచుమించు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ subvention ఏదైతే ఉందో దానిమీద పేమెంట్ నిలుపుదల చేసినట్లు తెలుస్తుంది అధ్యక్షా. ఈరోజు రూ.14,200కోట్లు ఒరిజినల్‌గా, టోటల్‌గా డ్వాక్రా సంఘాల రుణాలను మాఫీ చేస్తామని ఎలక్షన్‌లో ఏ flank మీద election లో ఇది కూడా flag ship programme కింద ఆరోజు election లో take up చేశారు. ఆరోజు ఇంపార్టెంట్ పాయింట్ మీద రూ.14,200కోట్లకు గాను ఈరోజు వడ్డీ లెక్కేసినా కూడా 18 శాతం చొప్పన రూ.2,600కోట్లు అవుతుంది అధ్యక్షా. రూ.2,600కోట్లు మూడు

సంవత్సరాలు లెక్కేస్తే దాదాపు రూ.7800 కోట్లు అవుతుంది. ఈ మూడు సంవత్సరాలకుగాను రూ.4900కోట్లు కేవలం ఫండ్ కింద వస్తుంది అధ్యక్షా. డ్యూస్ కింద సర్దుబాటు అయ్యేదానికి.. ఇది లెక్కేసినా కూడా ఏ కోశానా ఇంట్రస్ట్‌కు కూడా చాలదని, బయట చూసినట్లైతే ఇది డ్వాక్రా రుణమాఫీ చేసేశామని చెబుతున్నారు అధ్యక్షా.

**మిస్టర్ స్పీకర్:** ప్లీజ్..

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి :** అదే విధంగా రైతు రుణామాఫీ విషయానికి వస్తే అధ్యక్షా, ఆరోజు చెప్పిన వాగ్ధానం ప్రకారం రూ.87,200కోట్లు actual గా ఆ రోజు రుణ మాఫీ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఈ రోజు ప్రభుత్వం రూ.3000కోట్లు..

**మిస్టర్ స్పీకర్:** ప్లీజ్..

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి:** ఒక్కొక్క సంవత్సరం కడుతూ దాదాపు ఇంత వరకు రూ.11000కోట్లు అయింది. మూడు సంవత్సరాలకు గాను యావరేజ్‌గా రూ.3500కోట్లు అవుతుంది. రుణమాఫీ అయిపోయిందని చెబుతున్నారు. ఈ మధ్యలోనే 194వ SLBC presided by the Chief Minister చూసినట్లైతే..

**మిస్టర్ స్పీకర్:** ప్లీజ్.. కంక్లూడ్ ( బెల్)

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి :** టార్గెట్ వచ్చేసి రూ.83,000కోట్లు ఉంటే, అచీవ్‌మెంట్ కేవలం రూ.59,000 కోట్లు మాత్రమే అప్పు ఇవ్వడం జరిగింది.

**మిస్టర్ స్పీకర్:** ప్లీజ్.. కంక్లూడ్ ( బెల్)

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి :** రైతుల అప్పు చూసినట్లైతే 2014-15 లో రూ.87,612కోట్లు ఏదైతే అప్పు ఉండిందో 2016-17 చివరకు చూసినట్లైతే రూ.1.05 లక్షల కోట్లు ఈరోజు కనిపిస్తోంది. ఈరోజు ఒకలక్షా పదివేల కోట్లు అకౌంట్లు ఈ రాష్ట్రంలో ఉన్నాయో, ఇంచుమించు 40 లక్షల అకౌంట్స్ ఓవర్ డ్యూలో ఉన్నాయి. Interest subvention, Interest మాఫీ చూసినట్లైతే ఈ బడ్జెట్‌లో రూ.177 కోట్లు కేటాయింపులు ఉన్నాయి. రాష్ట్రంలో టార్గెట్ రూ.88వేల కోట్లు అయితే రూ.59వేలు మాత్రమే ఇవ్వగలిగారు. దాంట్లో రూ.45వేల కోట్లు క్రాప్ లోన్స్ ఉండగా రూ.45వేల కోట్లకు ఈరోజు సున్నా వడ్డీ, వడ్డీలేని లక్ష రూపాయలు, పావలా వడ్డీతోపాటు మూడు

లక్షల ప్రకారం చూసుకున్నా కూడా దాదాపు రూ.2000 కోట్లు అవసరం ఉంది. ఈరోజు రూ.177 కోట్లు మాత్రమే కేటాయించారు. రూ.2000కోట్లు even వడ్డీకి మాత్రమే సరిపోతుంది. ఈరోజు రుణమాఫీ చేశామని చెబితే ఏ విధంగా ఈ లెక్కలను చూసుకోవాలని చెప్పి చెబుతున్నాను.

**మిస్టర్ స్పీకర్ :** ప్లీజ్ కంక్లూడ్... ఆదిమూలపు సురేష్ గారూ.. No... Please conclude....

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ ఆదిమూలపు సురేష్ తమ స్థానం నుండి లేచి నిలుచున్నారు. )

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి:** ఈరోజు లెక్కేసినట్లైతే.. రూ.87వేల కోట్లు ఉంటే అధ్యక్షా రూ.25వేల కోట్లు తగ్గించిన ప్రకారం చూస్తే కూడా ఇంకా రూ.11వేల కోట్లు కట్టాల్సి వస్తుంది. లాస్ట్ ఒక్క సంవత్సరం మిగిలింది, ఆ ఒక్క సంవత్సరంలో రూ.11వేల కోట్లు కేటాయింపు చేయబోతున్నారా అని చెప్పి ఈరోజు ప్రశ్న వేస్తున్నాం అధ్యక్షా. ప్రతి ఒక్కటీ బడ్జెట్‌లో కేటాయింపులు వేరే, వాస్తవానికి అక్కడకు వచ్చేసరికి పెండింగ్‌లు వేరే అయిపోతున్నాయి. కాబట్టి ఇది మాత్రం కచ్చితంగా నోట్ చేయాల్సిన విషయం అధ్యక్షా. అదే విధంగా హౌసింగ్‌కు వచ్చినట్లైతే...

**మిస్టర్ స్పీకర్ :** ప్లీజ్ కంక్లూడ్... ఆదిమూలపు సురేష్ if you want to speak then you can speak otherwise not. Yes, please conclude.

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి :** లాస్ట్ అధ్యక్షా..

**MR. SPEAKER :** please don't.....

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి :** నిన్న చెప్పినారు కదా అధ్యక్షా. "అ" అంటే అమ్మ, "అ" అంటే అమెరికా "అ" అంటే అమరావతి, "అ" అంటే ఆంధ్రప్రదేశ్, బయట వాస్తవాలు చూసినట్లైతే ఎన్‌సీఐర్ రిపోర్టు చూసినట్లైతే "అ" అంటే అవినీతి అని కనపడుతుంది. ఎక్కడన్నా చూడండి అధ్యక్షా ఇసుక నుండి మట్టి దాక, బొగ్గు నుండి విద్యుత్ కొనుగోలు దాక, మద్యం నుంచి కాంట్రాక్టులు దాక రాజధాని భూములు నుండి జెన్‌కో దాక, చివరకు దేవుని భూములు కూడా .....

**శ్రీమతి కె.మృణాళిని (చీపురుపల్లి):** అధ్యక్షా గౌరవ ప్రతిపక్ష సభ్యులు గత రెండు రోజులుగా డ్వాక్రా మహిళల గురించి మాట్లాడుతున్నారు. సార్ మేము సగర్వంగా చెబుతున్నప్పటికీ, ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చినమాట నిలబెట్టుకోవాలని ఇప్పటికే "Capital in Future పెట్టుబడి నిధి" కింద "పసుపు కుంకుమ" కింద

ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న సోదరీమణులకు రెండు విడతులుగా రూ.6000 రూపాయలు చొప్పన ఒక్కొక్క మహిళకు రూ.4972/-లను వారి ఖాతాలో జమచేయడం జరిగింది.

(వైఎస్.ఆర్ కాంగ్రెస్ సభ్యులచే అంతరాయం)

**మిస్టర్ స్పీకర్ :** సురేష్‌కు ఇస్తాను కూర్చోండి.

**శ్రీమతి కె.మృణాళినిః** అదేవిధంగా 2014 ఏప్రిల్ నుండి 15 నెలలకు గాను రూ.1338కోట్ల రూపాయలను వాళ్ల ఖాతాలో జమచేయడం జరిగింది.

**3.20 PM.**

అదేవిధంగా 2015, సెప్టెంబరు వరకూ కూడా 4 నెలలకు సంబంధించి రూ.504 కోట్లు జమ చేయడం జరిగింది. మొత్తంగా ఇప్పటికి రూ.6,814కోట్లు డ్వాక్రా మహిళా సోదరీమణుల పేరిట వారి వారి ఖాతాల్లో జమచేయడం జరిగింది. అయితే 2015, సెప్టెంబరు నుంచి మార్చి 2017 వరకూ వారికి ఇవ్వాల్సిన వడ్డీ లేని రుణాలు రూ. 1378కోట్లు.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదని అన్నారు)

ఇది మేము ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కి ఇవ్వడం జరిగింది. అమ్మా వెరిఫై చేయండి. మేమూ మీతో వస్తాము. ప్రతీ ఒక్కరి ఖాతాలో పడిందో లేదో చూడండి.

**MR SPEAKER:** Please address the Chair.

**శ్రీమతి కిమిడి మృణాళినిః** అధ్యక్షా, రూ.1378 కోట్లకు ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు పంపించడం జరిగింది. శాంక్షన్ అయిన వెంటనే మేము ఇవ్వడం జరుగుతుంది. అయితే ఇప్పుడు సభలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు చెబుతున్నట్లుగా 2004 నుంచి 2014వ సంవత్సరం వరకూ ఇదే సోదరీమణులకు, డ్వాక్రా చెల్లెమ్మలకు వీళ్లు ఇచ్చిన వడ్డీ లేని రుణాలు కేవలం రూ.2,306 కోట్లు మాత్రమే.

(ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అని అన్నారు)

ఇప్పటివరకూ రూ.1842 కోట్లు ఇచ్చాము. మరో రూ.1378 కోట్లు ఇవ్వబోతున్నాము. మరి 10 సంవత్సరాల్లో రూ.2,306 కోట్లు మాత్రమే ఎందుకు వీళ్లు ఇచ్చారు? వాళ్ల మీద ప్రేమ అప్పుడు ఏమైంది? మా డ్వాక్రా మహిళా సోదరీమణులకు గౌరవ ముఖ్యమంత్రిగారు "పసుపు- కుంకుం" కింద, వాళ్ల యొక్క ఆర్థికాభివృద్ధి కోసం..

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ గడికోట శ్రీకాంత్‌రెడ్డిగారు తన స్థానంలో నిలబడి అన్యాయంగా మాట్లాడుతున్నారని అన్నారు.)

**మిస్టర్ స్పీకర్ః** దయచేసి కూర్చోండి. No, she is correcting the figures that's all.

**శ్రీమతి కిమిడి మృణాళినిః** అధ్యక్షా, ఇవన్నీ వాస్తవాలు. ఒకసారి గమనిస్తే, గత ఆర్థిక సంవత్సరంలో 2015-16 సంవత్సరానికి గాను భారతదేశంలో మొత్తంగా రూ.30,378 కోట్లు బ్యాంకు లింకేజ్ లక్ష్యం అయితే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.10,308.39 కోట్లు

(ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు బల్లలను చరిచారు.)

అంటే, భారతదేశంలో 34 శాతం.. బ్యాంకు లింకేజ్ ఈ రాష్ట్రంలో 13 జిల్లాలలో ఇచ్చాము. అదేవిధంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 8 నెలలకు 26 శాతం ఇచ్చాము. మిగతా రూ.5,000 కోట్లు కూడా financial year ending కు ఇస్తాం. ఆవిధంగా భారతదేశంలో బ్యాంకు లింకేజ్‌లో ప్రప్రథమంగా ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమని సగర్వంగా చెబుతున్నాం. డ్వాక్రా చెల్లెమ్మలకు గౌరవ ముఖ్యమంత్రిగారు చేసినంత న్యాయం ఇంకెవరూ చేయలేదని సభా ముఖంగా తెలియజేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్ః** సురేష్ గారు.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతూ రెండే రెండు క్వశ్చన్స్ అడుగుతానని, మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

ఫైనాన్స్ మినిష్టరుగారు మాట్లాడిన తర్వాత అడుగుదురు గాని, they can note and you can ask later.. సురేష్‌గారు.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు మాట్లాడతాని అన్నా కూడా మైకు ఇవ్వడం లేదని, అధికార పక్షం వాళ్లు అబద్దాలు చెప్పొచ్చు అని శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు అన్నారు.)

డా.ఆదిమూలపు సురేష్ (సంతనూతలపాడు): ధన్యవాదాలు అధ్యక్షా, 2017-18 ఆర్థిక సంవత్సరానికి తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాల్గవ బడ్జెట్‌లో మాట్లాడే అవకాశం నాకు ఇచ్చినందుకు ముందుగా మా నాయకులు, గౌరవ ప్రతిపక్షనాయకులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ముందుండి నడిపిస్తున్న మా యువ నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారికి..

(ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు మాట్లాడుతూ మాట్లాడటానికి అవకాశం ఇచ్చింది స్పీకర్‌గారు అని అన్నారు.)

ఈ అవకాశం కల్పిస్తున్న గౌరవ సభాపతిగారికి ముందుగా ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. నేను రెండవసారి శాసనసభలో అడుగుపెట్టడం జరిగింది. ప్రతీసారి క్వశ్చన్ అవర్లో అయినా, లేకపోతే డిమాండ్స్ మీద అయినా, లేక వేరే విషయమైనా ఏదైనా మాట్లాడాలంటే సబ్జెక్ట్‌కు మించి మాట్లాడాలనుకుంటే అవకాశం దొరకట్లేదు. Come in a proper form, లేక come in to the Budget అని జనరల్‌గా సభాపతిగారు చెప్పే అంశం. బడ్జెట్ బడ్జెట్ అని చెప్పి, బడ్జెట్‌లో ఏం మాట్లాడాలో ఈరోజు నిర్దిష్టంగా మీరు సూచించారు. So, ఏదైనా మాట్లాడొచ్చు, ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల్లో ఏవైనా అవకతవకలు జరిగినా, లేకపోతే మీరు సలహాలు, సూచనలు చెప్పినా, అవన్నీ బడ్జెట్‌లో రావచ్చునని చెప్పి మీరు ఒక దిశా నిర్దేశం చేసిన విషయం కూడా ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. కాబట్టి ఈరోజు బడ్జెట్‌లో మాట్లాడే ఒక చక్కటి అవకాశం నాకు దొరికింది.

MR SPEAKER: Your time is limited Suresh... అదే టైం అందరికీ.

**Dr.A. SURESH:** I will not go for any rhetoric's; I will not go for any political comments Sir...

**MR SPEAKER:** You have limited time.

**డా.ఆదిమూలపు సురేష్:** మా నాయకుడు మాకొకటి నేర్పించారు. గత మూడు బడ్జెట్లలో చూస్తే, మా నాయకుడు ఒక ఆర్థిక విశ్లేషకుడిగా, all items are only confined to the subject Sir, we will reel out all the figures, whatever the figures they have given in the Budget, బడ్జెట్‌లో వాళ్లు ఇచ్చిన అంకెలు ఏవైతే ఉన్నాయో, ఆ అంకెలను విశ్లేషిస్తూ, వాళ్లు ఏవిధంగా వాస్తవ పరిస్థితులను విస్మరించి బడ్జెట్‌లో

పొందుపరిచిన అంకెల గురించి విశ్లేషిస్తూ, మేము ఇచ్చిన సలహాలు, సూచనలు అధికారపక్షం వాళ్లు వినాలనుకుంటే, వాళ్లు తీసుకోవాలనుకుంటే అవి చెప్పి క్లోజ్ చేస్తాను సర్. I will also not go into the 44 demands Sir. I know you will definitely not give me so much of time. పది నిమిషాలు ఇచ్చినా చాలు సర్.

**MR SPEAKER:** you have limited time.

**డా.ఆదిమూలపు సురేష్:** రెండు మూడు డిమాండ్స్ మీద మాట్లాడి ముగిస్తాను సర్. సర్, ప్రధానంగా, the basic problem with this Government is, సర్ వాళ్లు అంకెలు పెద్ద గొప్పగా చెబితే, అంకెలు పెద్ద పెద్దగా చెబితే సర్, అభివృద్ధి జరిగిందీ, జరుగుతుందీ అని ప్రజలు నమ్ముతారని చెప్పే ఒక ఉద్దేశంతో వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా బడ్జెట్‌లో ఏవైతే ఉన్నాయో, లేని నిధుల్ని, లేనిచోట్ల లేని ఆదాయాన్ని చూపిస్తూ, లేని అభివృద్ధిని అభివృద్ధిగా చూపిస్తూ, ఒక ప్రయత్నం చేసే ప్రక్రియకు ఈరోజు ఈ 2017-18 బడ్జెట్ నాంది పలికిందని చెప్పి కూడా ఈ సందర్భంగా మీద్వారా సభకు నేను తెలియజేస్తున్నాను.

ఎందుకంటే అధ్యక్షా, అనేక అంశాలు చెప్పారు. చాలామంది చాలా విషయాలు మాట్లాడటం జరిగింది. ఎస్సీ వెల్ఫేర్ గురించి, ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి, ఎనర్జీ గురించి మాట్లాడటం జరిగింది. ఏ మాట మాట్లాడినా కూడా controversy వస్తుంది. మేము ఒకటే చెబుతున్నాము. Controversy ఎందుకు వస్తుంది. Nobody can err on the facts and nobody can err on the figures. మా నాయకుడు ఖచ్చితంగా మాకు ఇవే నేర్పించారు. ఏదైనా సబ్జెక్టు మాట్లాడినా, ఏదైనా అంశాన్ని తీసుకున్నా, please refer to a proper document and talk అని నేర్పించడం జరిగింది. ఈరోజు ఈ బడ్జెట్‌లో ఉన్న గణాంకాలను ఒకసారి చూసినట్లయితే వాళ్లు ఇచ్చిన హామీలు ఖచ్చితంగా నెరవేర్చడంలో అయితేనేమి, ప్రజలకు మంచి చేయాలనుకుంటేనేమి, అందులో చిత్తశుద్ధి మాత్రం కనపడటం లేదు. కేవలం, అరచేతిలో వైకుంఠం చూపిస్తూ, ఈ గణాంకాలను విశ్లేషిస్తూ, గణాంకాల ద్వారా అభివృద్ధిని చేసి చూపించాలనే ఒక తాపత్రయం మాత్రం కనపడుతోంది.

అధ్యక్షా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాదు, ఇతర ప్రతిపక్షాలు కూడా ప్రధానంగా ఈ ప్రభుత్వం మీద చేసే ప్రధానమైన కామెంట్ ఏదైనా ఉందా అంటే అది వారి కేటాయింపులకు, వారు ఖర్చు పెట్టేదానికి ఎక్కడా పొంతన లేదు. ఇది ప్రధానంగా అందరూ ఒకసారి పరిశీలిస్తే కనపడే ఒక ప్రత్యేక అంశం. ఎందుకని అంటే, గత మూడు బడ్జెట్లనూ పరిశీలిస్తే, ప్రతీసారి, ఎప్పటికప్పుడు కేటాయింపులు పెరుగుతూ పోతూ ఉన్నాయి. కేటాయింపులు చాలా ఘనంగా ఉంటాయి. ఉదాహరణకు షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి గత బడ్జెట్‌తో పోల్చుకుంటే కేటాయింపులు పెరిగాయి.

ఎస్సీ సంక్షేమానికి 2017-18వ సంవత్సరపు బడ్జెట్‌లో రూ.3,692 కోట్లు కేటాయించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ బడ్జెట్‌లో రూ.456 కోట్లు పెరిగింది. అట్లాగే గిరిజన సంక్షేమానికి తాజా బడ్జెట్‌లో రూ.1815 కోట్లు పెంచారు. ఇది కూడా గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ బడ్జెట్‌లో కూడా సుమారు రూ.250 కోట్లు పెరిగింది. ఈవిధంగా బడ్జెట్లు పెరుగుతూ ఉన్నాయి.

(ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు మంచిదే కదా అని అన్నారు)

ఖర్చు విషయానికి వస్తే మాత్రం, ఖర్చు పెట్టడంలో మాత్రం మరి వారికి ఎందుకు మనసు రావట్లేదో అర్థమవ్వటం లేదు. ఈ ఖర్చు విషయంలో కూడా ఒకసారి చూస్తే, 2014-15లో ఎస్సీ సంక్షేమానికి కేటాయింపులు రూ.1454 కోట్లు అయితే, ఖర్చు పెట్టింది మాత్రం రూ.1200 కోట్లే. అట్లాగే 2015-16లో రూ.2,126 కోట్లు వాళ్లు కేటాయిస్తే, ఖర్చు పెట్టింది రూ.1600 కోట్లు. 2016-17కు అయితే రూ.3,236 కోట్లు వాళ్లకు కేటాయింపులు జరిగితే, ఇప్పటివరకూ ఖర్చు పెట్టినది రూ.2,800 కోట్లే. పదే పదే ఈ అంశాన్ని మేము ఎందుకు చెబుతున్నామంటే, ఈ కేటాయింపుల్లో ముఖ్యంగా ఖర్చు పెట్టడానికి ఎందుకు వ్యత్యాసం వస్తుంది? ముఖ్యంగా ఈ ఎస్సీ వెల్ఫేర్ డిమాండ్ దగ్గరే ఎందుకు వీళ్లకు మనసు రావట్లేదనే ఒక అంశాన్ని మాత్రం మీద్వారా ఈ ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను.

ఎందుకంటే అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఎస్సీ జనాభా సుమారు 80,60,000లు ఉంటారని అంచనా. ఇందులో ఎస్సీ కుటుంబాలు సుమారుగా 20,40,000 కుటుంబాలు అని అధికారుల అంచనా. మరి వీరిలో రుణాలు తీసుకోవడానికి కనీసం, వాళ్లల్లో 80 శాతం అభివృద్ధి జరిగినా కూడా 20 శాతం అయినా ఎలిజిబిలిటీ ఉంటే, ఆ 20 శాతం అంటే సుమారు ఒక ఐదు లక్షల మందైనా ఎస్సీ రుణాలకు అర్హులు ఉండరా అని చెప్పి మీద్వారా వారిని ప్రశ్నిస్తున్నాను.

3.30 PM

మరి వీరికి రుణాలివ్వాలంటే, ప్రధానంగా ఎస్సీ కార్పొరేషన్ ఉంది. ఎస్సీ కార్పొరేషన్ ఈ మూడు సంవత్సరాల్లో ఎంత ఖర్చు పెట్టారో, దయచేసి మంత్రిగారి ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోమనండి.

(సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు శ్రీ రావెల కిశోర్ బాబు తమకు స్పందించేందుకు మైకివ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు)

సర్, how much they spent? 5 లక్షల మంది కుటుంబాలకు కనీసం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వాళ్ళు లోన్ ఇవ్వాలనుకుంటే... (మైకు కట్ చేయబడింది)

**MR.SPEAKER :** One minute.

(తమ సభ్యుడు మాట్లాడుతుండగా మైకు కట్ చేయడంపై ప్రతిపక్ష సభ్యులు గౌరవ సభాపతిని ఏమిటి అధ్యక్షా ఇది అని అడగసాగారు)

తనే అన్నారు కదా, మంత్రిగారిని వెరిఫై చేయమని. తనే మంత్రి పేరు తీసుకున్నారు కదండీ. He only has mentioned.

(తమ స్థానంలో కూర్చొని ఉన్న ప్రధాన ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన రెడ్డిగారు "కౌరవ సభ అంటే ఇదే అధ్యక్షా', 'న్యాయం లేదు, ధర్మం లేదు' అనడం వినిపించింది)

**MR.SPEAKER :** No comments. న్యాయం, అన్యాయం అందరికీ తెలుసండీ. Please do not make loose comments.

**శ్రీ రావెల కిశోర్ బాబు (ప్రత్తిపాడు):** అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు సురేష్ గారు, సభను తప్పుదారి పట్టిస్తూ మాట్లాడడం అంత మంచిది కాదు.

**MR.SPEAKER:** Confine yourself to the question raised by the Member.

**శ్రీ రావెల కిశోర్‌బాబు:** అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ని చిత్తశుద్ధితో అమలు చేస్తామని ఏదైతే పొందు పరిచామో, దానికనుగుణంగా ఇవాళ భారతదేశంలోనే, ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను అమలు చేస్తున్న ప్రభుత్వం లేదు అధ్యక్షా. 2014-15లో 90.94 శాతం, expenditure achieve చేశాం. 2015-16 సంవత్సరంలో 99.42 శాతం expenditure achieve చేశాం. ఈ సంవత్సరం 95 శాతం expenditure achieve చేయడానికి పెద్ద ఎత్తున కృషి చేస్తున్నాం. ఉదాహరణకి ఇంకా 2740 కోట్ల రూపాయలు ఈ సంవత్సరానికి ఖర్చు పెట్టాల్సి ఉంది. ఇవన్నీ కూడ బిల్స్ రూపంలో ఉన్నాయి. ఈ నెలలో ఆ బిల్స్ అన్నీ కూడా క్లియర్ అవుతాయి. ఉదాహరణకి రూరల్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంటులో 752 కోట్ల రూపాయలు already expenditure book చేశారు.

**MR.SPEAKER :** Please be brief Minister Garu.

**శ్రీ రావెల కిశోర్ బాబు:** టెక్నికల్ ఇష్యూ వచ్చింది. దాన్ని క్లారిఫై చేస్తూ కమీషనర్ ఆర్ అండ్ డి కి కూడా already alteration memos ఇచ్చాము. దానిలో 525 కోట్ల రూపాయలు expenditure book అవుతుంది.

కొన్ని డిపార్టుమెంట్స్‌లో ఎక్స్‌పెండిచర్ తక్కువైంది. ఏ డిపార్ట్‌మెంట్స్‌లో అయితే ఎక్స్‌పెండిచర్ తక్కువైందో, ఆ డిపార్ట్‌మెంట్స్ నుంచి re-appropriate చేసి, గౌరవ ఫైనాన్స్ మినిస్టరు గారి యొక్క అనుమతితో ఫస్ట్ టైమ్, బహుశా భారతదేశంలో వేరే రాష్ట్రంలో జరిగిందో లేదో నాకు తెలియదు గానీ, ఏ డిపార్ట్‌మెంటులో ఎక్స్‌పెండీచర్ తక్కువ ఉందో, re-appropriate చేసి, re-allocate చేసి, ఎక్స్‌పెండిచర్ ఎక్కువ చేసినటువంటి డిపార్ట్‌మెంట్స్‌కి re-allocate చేయడం ద్వారా, మొత్తం expenditure అంతా 95 శాతం achieve చేస్తాం. ఉదాహరణకి, 314 కోట్ల రూపాయలు పంచాయతీ రాజ్‌కు re-appropriate చేసి ఇవ్వడం జరిగింది. (బెల్) అదేవిధంగా (మైకు నిలుపుదల చేయబడింది)

**SRI A.SURESH:** I am asking specifically as to the amount they have allocated for SC Corporation and the amount spent for SC Corporation. వాళ్ళ ఉద్దేశమేమిటి సార్. వాళ్ళకేమైనా చిత్తశుద్ధి ఉందా అని నేరుగా ప్రశ్న అడిగాను సార్. శాతాల్లో చెప్తున్నారు సార్. 99 శాతం, 89 శాతం, వంద శాతం. It is only a suggestion. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున, We are making a humble suggestion for them. సర్, ఈ నాలుగు బడ్జెట్లల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం, ఈ ఎస్సీ కార్పొరేషన్‌కు వాళ్ళ కేటాయింపులే 1626 కోట్ల రూపాయలు. రూ.1626 కోట్లలో వాళ్ళింతవరకూ ఖర్చు చేసింది ఎంత? కేవలం 422 కోట్ల రూపాయలు వాళ్ళు ఖర్చు చేశారు. మేము ఒక్కటే చెప్తున్నాం. మంత్రిగారు పలు సందర్భాల్లో వెయ్యి కోట్లు ఇస్తామని చెప్పారు. వెయ్యి కోట్లిస్తాం, పదిహేను వందల కోట్లిస్తామన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యమైపోయింది. ఎస్సీ కార్పొరేషన్‌లో ఈరోజు చాలామంది దళిత కుటుంబాలు ఎస్సీ కార్పొరేషన్ లోన్ల కోసం ఎదురు చూస్తున్నాయి. కనీసం, 5 లక్షల కుటుంబాలకు 10 లక్షల రూపాయల చొప్పున లోన్లు ఇవ్వాలనుకున్నా... ఎందుకంటే, దళిత కుటుంబాల్లో వెలుగులు నింపుతామని, దళితుల కళ్ళల్లో ఆనందం చూస్తామని, ఈ రాష్ట్రంలో మేము శాచ్యురేషన్ మోడ్‌లో పోతామని వాళ్ళు చెప్తూ ఉన్నారు. శాచ్చురేషన్ మోడ్‌లో పోవాలనుకుంటే, ఎవరైతే ఈ 40 లక్షల కుటుంబాలున్నాయో, దానిలో 5 లక్షల కుటుంబాలు, అంటే 25 శాతం ఎలిజిబిలిటీ తీసుకున్నా కూడా 50 వేల కోట్ల రూపాయలు కావాలి. ఎక్కడ అధ్యక్షా? వాళ్ళకు అంచనాలు తెలియవు, వాళ్ళకు కేటాయింపులు తెలియవు. ఖర్చు పెట్టడంలో కూడా 6 నెలల వరకు వాళ్ళేమీ బడ్జెట్‌ను రిలీజ్ చేయరు. This is actually what we want. Let them show some conviction. వాళ్ళు, ప్రతీసారీ గౌరవ ముఖ్యమంత్రిగారి ఉక్కు సంకల్పం అని చెప్తూ ఉంటారు,. అధ్యక్షా, ఉక్కు సంకల్పం కాదు కదా కావలసింది. మానవీయ కోణంలో, మానవీయ దృక్పథం కావాలి. Why are you confined to inanimate and non living things? This is what exactly we are asking. We are making a suggestion to them.

బ్యాంకు లోన్ల దగ్గర కూడా చాలా ఇబ్బంది పడుతున్నాం. ఎస్సీ కార్పొరేషన్‌లో బ్యాంకు లోన్లు కూడా, they are going for back end loan release. Back end subsidy అంటే, ఎస్సీలకు పరిశ్రమలు స్థాపించేందుకు రుణాలు భారీగా ఇస్తామని చెప్పారు. ప్రభుత్వం సబ్సిడీ పథకాన్ని ప్రవేశ పెట్టినా, సబ్సిడీని బ్యాంకులోనే రుణం తీసుకున్న తరువాత, ఈ సబ్సిడీ వచ్చే పరిస్థితి వలన ఆ పథకం నీరుకారిపోతోంది. This is the suggestion we actually want to make. Back end subsidy ని దయచేసి తీసేసి, రుణమిచ్చిన వెంటనే ఆ సబ్సిడీ మొత్తం తీసేసేలాగా చూడండి.

వాళ్ళని నమ్మండి, దళితులని నమ్మండి. ఈరోజు ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం అని చెప్తున్నారు. సంక్షేమ ప్రభుత్వం అని మీరు చెప్తున్నప్పుడు, సంక్షేమం దిశగా మీరు అడుగులు వేస్తున్నప్పుడు, అడుగులు సరిగ్గా పడట్లేదు. అవన్నీ తప్పటడుగులు అవుతున్నాయి. దయచేసి ఈ అంశాన్ని మంత్రిగారు ఒక పాజిటివ్ యాంగిల్‌లో స్వీకరిస్తే, కచ్చితంగా ఈ బడ్జెట్ ద్వారా కొంత మేలు జరగడానికి అవకాశముంటుంది. అలాగే, గిరిజన సంక్షేమానికి కూడా మొండిచేయి చూపించిన పరిస్థితిని ఈ సందర్భంగా ఒకసారి మీ దృష్టికి, సభ దృష్టికి తీసుకువస్తున్నాను. గిరిజన సంక్షేమానికి సంవత్సరంలో కేటాయించిన నిధుల్లో 149 కోట్లు ఖర్చు కాలేదు. కేటాయింపులు భారీగా చూపించడం, నిధులు ఖర్చు చేయకుండా ఉండడం, ఇది అంకెల గారడీ కాకుండా ఇంకేమవుతుందని నేను నేరుగా మీద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను.

అధ్యక్షా, పెండింగ్ ప్రాజెక్టుల గురించి కూడా ఇదే పరిస్థితి. కేటాయింపుల కన్నా ఎక్కువ ఖర్చు చేశామని పదే, పదే మంత్రిగారు చెప్తున్నారు. ఈ సంవత్సరం సాగునీటి రంగానికి తాజా బడ్జెట్‌లో 12,770 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇందులో నాబార్డు రుణం రూపంలో కేంద్రం విడుదల చేస్తుందని అంచనా వేస్తున్న నిధులు 7665 కోట్లు. అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం 5104 కోట్లు మాత్రమే సాగునీటి ప్రాజెక్టులకు కేటాయించినట్లు స్పష్టమవుతోంది. అధ్యక్షా, ఈ నాబార్డు గురించి మనం తెలుసుకోవాల్సిన అంశం ఏమంటే, చాలా ప్రాజెక్టులు అధ్యక్షా, కొన్ని ప్రాజెక్టులు Accelerated Irrigation Beneficiary Programme. (AIBP) అని ఒక స్కీముండేది. అంటే, సత్వర సాగునీటి ప్రయోజన పథకం. ఈ పథకం క్రింద, రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారి టైమ్‌లో AIBP కింద చాలా ప్రాజెక్టులకు ఈ యొక్క వెసులుబాటును వాడుకోవడం జరిగింది. ఉదాహరణకు గుండ్లకమ్మ, తాడిపూడి, పుష్కర, ఎర్రకాలువ, మద్దిగడ్డ, తోటపల్లి అయితేనేమి, ఈ ప్రాజెక్టులన్నీ all are in final stages of completion. ఈ ప్రాజెక్టులన్నీ final stages of completion లో ఉంటే, ఈ ప్రాజెక్టులకు కూడా... Now we do not have AIBP Scheme and in its place, we have Prime Minister Krishi Sanchay Yojana (PMKSY). దీని ద్వారానే ఇప్పుడు నిధులు వస్తున్నాయి. మొన్న జరిగిన బడ్జెటులో కూడా ప్రధానమంత్రి కృషిసంచాయి యోజన కింద, ఈ ప్రాజెక్టులేవైతే పూర్తి చేయాలనుకుంటున్నామో, అవి పూర్తి చేయడానికి వీలుగా ఒక Long Term Irrigation

Fund (LTIF) అని ఒక ఫండ్‌ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. దీనిద్వారా నాబార్డు ద్వారా రుణాలిచ్చే ఒక అవకాశాన్ని ఏర్పాటుచేయడం జరిగింది. దీనికే మొన్న బడ్జెట్‌లో 40 వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. దేశం మొత్తంలోని 29 రాష్ట్రాలకు కేటాయించడం జరిగింది. అందులో వీళ్ళ రూ.7600 కోట్లు నాబార్డు కింద రుణాలు వస్తాయని ఎదురు చూస్తున్నారు. మరి ఎంతవరకు ఇది కార్యరూపం దాలుస్తుందో ఒక్కసారి పరిశీలించుకోవాల్సిన అవసరముంది.

దీనిలో ప్రధానంగా పోలవరం ప్రాజెక్టు గురించి కూడా మాట్లాడడం జరుగుతుంది. ఇప్పటివరకు వాళ్ళు 3600 కోట్ల రూపాయలు పోలవరం ప్రాజెక్టుకు తీసుకువచ్చామని చెప్తున్నారు. ఇది పోయిన డిసెంబరు 26న నాబార్డు ఒక్కసారి ఇచ్చిన రుణమే, రూ.1981 కోట్లు కావడం గమనార్హం. అంటే, పోలవరం ప్రాజెక్టుకు కూడా ఇప్పటివరకు విడుదల చేసిన రూ.2931.54 కోట్ల రుణంలో మొన్న డిసెంబరులో ఒక్క ప్రాజెక్టుకు రూ.1981 కోట్లు రిలీజ్ చేశారు.

**3.40 pm**

పోలవరం ప్రాజెక్ట్ 100 శాతం ఫండింగ్ అని చెప్పి చెబుతున్నారు. వాస్తవాలు ప్రజలకు చెప్పాలని వారిని కోరుతున్నాను. వారు 100 శాతం ఫండింగ్ దేనికి ఇచ్చారు. వారు ఇచ్చిన ప్రాజెక్ట్‌లో ఇంతవరకు మీరు ఖర్చు చేసింది మినహాయించి తేదిః01-04-2014 రోజున 2014-15 అంచనాల ప్రకారం ఏదైతే అప్లికబుల్ అవుతుందో దానికి నిధులిస్తాం, drinking water minus (-) electricity power generation ఈ రెండు ఐటమ్స్ తీసుకొనిపోయి మీకు ఇస్తే ఎంత వస్తుందో మీరు ఒకసారి గమనించాలి. దీన్ని 2018 లో పూర్తి చేస్తామని పదే పదే చెబుతున్నారు. అలాంటి ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలని మాకు ఆకాంక్ష. ఎందుకంటే దివంగతనేత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గారు ఈ ప్రాజెక్టులన్నీ మొదలు పెట్టి, ఈ ప్రాజెక్టులను జలయజ్ఞంలో భాగంగా కోటి ఎకరాలు సాగులోకి తీసుకొరావాలనే dictum తో, లక్ష కోట్లు-కోటి ఎకరాలు అనే ఒక dictum తో తీసుకొరావడం జరిగింది. ఈ ప్రాజెక్టును పూర్తి చేసి దాని ద్వారా రాష్ట్రానికి బెనిఫిట్ ఇవ్వాలని మేము కోరుతున్నాం. ఈ ప్రాజెక్టులు ఓపెనింగ్ చేసేటప్పుడు రాజశేఖర్‌రెడ్డిగారి పేరు చెప్పకపోయినా పరవాలేదు. ప్రాజెక్టులు ఓపెన్ చేయాలనుకుంటే ప్రజలే రాజశేఖర్‌రెడ్డిగారిని గుర్తుచేసుకుంటారనే పరిస్థితి ఏర్పడుతున్నప్పుడు, అక్కడ ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలు సైతం హౌస్ అరెస్ట్ చేసి, తాళాలు వేసి వారిని రానివ్వకుండా చేసి ప్రాజెక్టులు ఓపెన్ చేస్తున్నారంటే పరిస్థితి ఏవిధంగా ఉందో వారు అర్థం చేసుకోవాలి.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో ముఖ్యమంత్రిగారు అనేక పర్యాయాలు ప్రాజెక్టుల గురించి వచ్చినపుడు రాజశేఖర్‌రెడ్డిగారి గురించి ఎన్నోసార్లు హుందాగా ఆయన చేసిన మంచి పనుల గురించి యాక్సెప్ట్ చేయడం జరిగింది.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

వీరికి (అధికారపక్షం గురించి) ఆ ప్రాజెక్టులు ఓపెన్ చేసేటప్పుడు, అంటే పూర్తి అయిపోయి దాదాపు 95 శాతం పూర్తి అయిన ప్రాజెక్టులు, చివరగా కొంత నిధులు కేటాయించి పూర్తి చేస్తే ఆ ప్రాజెక్టులు ఓపెన్ చేస్తున్నప్పుడు కనీసం ఆయన పేరు చెప్పడానికి కూడా వారికి మనస్సు రావడం లేదంటే దీనిని ఎంత రాజకీయం చేస్తున్నారో ఒక్కసారి గమనించాలని తెలియజేస్తున్నాను.

రైతుల గురించి మాట్లాడుతున్నారు. అలాగే బ్యాంకింగ్ సెక్టార్ నుంచి ఎస్ఎల్‌బీసీ రుణాలు ఇప్పిస్తామని రిపోర్టులను ప్రతిసారి పంపుతున్నారు. రుణమాఫీ ప్రక్కన పెడితే, దానికి విడతలు విడతలుగా సాగదీసి ముందుకు పోతున్నారో, దాని ద్వారా రైతాంగం ఏవిధంగా ఇబ్బందులు పడుతున్నారో వారికి (అధికారపక్షంను ఉద్దేశించి) అర్థం అవుతుందో లేదో తెలియడం లేదు. పదే పదే రూ.23,000 కోట్లు దేశంలోనే, ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా రుణమాఫీ చేశామని, **in principle agree** చేయలేదా, ఆ అమౌంట్‌కు పదే పదే చెబుతున్నారు. ఇంతవరకు ఎంత అమౌంట్ కేటాయించారో మనందరికీ తెలిసిన విషయమే. రూ.10,000 కోట్లు కేటాయించి రూ.23,000 కోట్లు **in principle agree** అయ్యామని చెబుతున్నారు. ఇప్పటివరకు వారు ఇచ్చింది రూ.10,000 కోట్లు మాత్రమే. ఇంకా మిగిలింది ఒకటే ఒక బడ్జెట్. ఆ బడ్జెట్‌లో ఏమి చేస్తారో అర్థం అవడం లేదు. బ్యాంకింగ్ సెక్టార్‌లో చేయగలిగేది ఏదైతే ఉందో అదే చేయమని మేము అడుగుతున్నాం. లక్ష రూపాయలు పంట రుణం తీసుకున్న వారు, సకాలంలో రుణం తిరిగి చెల్లిస్తే, ఎటువంటి వడ్డీ చెల్లించాల్సిన పని ఉండదు. అలాంటి పంట రుణాల కోసం ఈ ఏడాది కేవలం రూ.172 కోట్లు, అంటే పావలా వడ్డీ అంటే లక్ష నుంచి మూడు లక్షల వరకు పంట రుణం తీసుకొని సకాలంలో చెల్లిస్తే రూ.5 కోట్లు కేటాయించారు. ఈ రెండు కలిపితే రూ.177 కోట్లు కేటాయిస్తున్నారు. ఇందులో ఒక **interesting item** ఏమంటే ప్రతీ సంవత్సరంలో దేనికీ కేటాయింపులు ఇంతే ఉన్నాయి. చిత్రం ఏమంటే గత ఏడాది ఈ రెండింటికి ఇదే మొత్తాన్ని ఇచ్చారు. 2014-15 లో ఈ రెండింటికి రూ.182 కోట్లు ఇచ్చారు. 2016-17 లో ఈ రెండింటికి రూ.177 కోట్లు ఇచ్చారు. 2017-18 లో ఈ రెండింటికి రూ.177 కోట్లు ఇచ్చారు. (బెల్)

ఈ నిధుల్లో కేవలం ఇప్పటివరకు 10 శాతం మాత్రమే ప్రభుత్వం ఖర్చు చేయడం, ప్రభుత్వానికి, బ్యాంకులకు ఉన్న చిత్తశుద్ధి, రుణాలు ఇప్పించడంలో వారికి ఏవిధంగా శ్రద్ధ చూపిస్తున్నారో గమనించాలని సభ ద్వారా తెలియజేస్తున్నాను.

ఇకపోతే, బిల్‌క్లింటన్ గురించి చెప్పడం జరిగింది. బిల్‌క్లింటన్ వచ్చారు, బిల్‌క్లింటన్‌ను తీసుకొచ్చాం అని చెప్పారు. రాజశేఖర్‌రెడ్డిగారి టైంలో మేము కూడా అమెరికన్ ప్రెసిడెంట్‌ను తీసుకొరావడం జరిగింది. సభలో మా మైండ్ సెట్‌ను ఒకసారి గమనించండి అధ్యక్షా. వారు (అధికారపక్షసభ్యులనుద్దేశించి) బిల్‌క్లింటన్‌ను తీసుకొచ్చినపుడు వారి పక్కన ఎవరిని కూర్చోబెట్టుకున్నారు. సత్యం రామలింగరాజును కూర్చోబెట్టారు. ఇలాంటి వ్యక్తిని కూర్చోబెట్టుకొని చేశారు. ఈ రాష్ట్ర ప్రజలందరూ ఒకసారి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

మా నాయకుడు ఎవరిని కూర్చోబెట్టుకున్నారు డ్వాక్రా మహిళలను కూర్చోబెట్టుకున్నారు. డ్వాక్రా మహిళలను కూర్చోబెట్టుకొని ఈరోజు..

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

Sir, we can always draw big names like inclusive growth, low hanging fruits, hand holding, level playing fields and like. It is fine. వాళ్ల మైండ్ సెట్ మాత్రం మారడం లేదు. They are looking administration as a corporate sector. ఒక వ్యాపార సంస్థను నడిపే ఆలోచనతో పోతున్నారు తప్ప వాళ్లు stake holder centres, అవును వాళ్లందరూ stake holders. ఆ పదాలు వాడడంలో వాళ్ల మైండ్ సెట్ చూడండి. Stake Holder inclusive growth. We are very happy that they are taking fundamentals from the business angle. No problem Sir. వారి మనస్సు, వారి ఆలోచనలు కూడా ఆవిధంగా పోతే ప్రమాదమనే ఒక అంశాన్ని మాత్రమే ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను. ప్రజల సంక్షేమ ప్రభుత్వం అన్నారు, రైతులకు మేలు చేసే ప్రభుత్వమన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేస్తామన్నారు. వీరే ఇంతకుముందు వ్యవసాయం దండగా అని పదే పదే చెబితే..

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

పోయినసారి అసెంబ్లీలో ముఖ్యమంత్రి గారు ఎప్పుడు చెప్పారు, ఏ సందర్భంలో చెప్పారు, అది రికార్డుల్లో ఎక్కడ ఉంది, వ్యవసాయం దండగా అని ఎప్పుడు చెప్పారు అనే దానిపై రెండు శాసనసభల్లో చర్చ జరిగింది.

(ఈ సందర్భంగా 'మీ మైండ్ సెట్ లక్ష కోట్లు' అని అధికారపక్ష సభ్యులు శ్రీ వేగుళ్ల జోగేశ్వర రావు అన్నారు)

రెండు శాసనసభల్లో చర్చ జరిగితే దాని గురించి నేను ఏమీ చెప్పడం లేదు. I am not going into any controversy. This is the dictum. మన మిత్రులు మొన్న జరిగిన ఎలక్షన్ల గురించి గొప్పగా చెబుతున్నారు. మూడు ఎమ్మెల్సీ స్థానాలను గెలిచామని చెబుతున్నారు. ఆ ఎలక్షన్లలో ఏవిధంగా గెలిచారో ఈ రాష్ట్ర ప్రజలందరూ చర్చించుకుంటున్నారు. ఈరోజు వ్యవస్థను కాలరాసి.. ప్రజా క్షేత్రంలో గెలిచిన ఎన్నికలు చూడండి. ఈరోజు పట్టభద్రుల ఎన్నికలైతేనేమి, టీచర్ల నియోజకవర్గ ఎన్నికలైతేనేమి, ఇది ప్రజా ప్రతినిధులు ఎన్నుకున్న ఎన్నికలు. ఈరోజు ఆ ప్రజాప్రతినిధుల ఎన్నికల్లో వారికి కావలసినవి..

(ఈ సమయంలో ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ప్రత్యక్ష ఎన్నికల్లో ఈరోజు వాళ్లు డబ్బులు ఏవిధంగా విచ్చలవిడిగా ఖర్చు చేసినా కూడా ప్రజలు ఏవిధంగా..

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

మేధావి వర్గం, Graduate Constituencies, Teachers Constituencies Sir.

**MR.SPEAKER:** Please conclude.

**డా. ఆదిమూలపు సురేష్ :** నేరుగా ప్రజల దగ్గరకు పోయినా కూడా ఏవిధంగా వారికి చుక్కెదురైందో ఈ అంశాన్ని గమనించాలి. He has made a reference to it. 2014 నుంచి ఈ వ్యవస్థను ఏవిధంగా నిర్వీర్యం చేస్తున్నారు. ఈ ఎన్నికల వ్యవస్థను ఎంపీపీ ఎలక్షనైతేనేమి, జిల్లా పరిషత్ ఎలక్షనైతేనేమి, ఎమ్మెల్సీ ఎలక్షనైతేనేమి..

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

2014లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఓట్ల సంఖ్య బలం ఎంతో ఒకసారి గమనించండి. మీకు (అధికారపక్ష సభ్యులను ఉద్దేశించి) తెలియకపోతే, మీ గుండెపై చేయివేసుకొని చెప్పండి.

(అంతరాయం కొనసాగింపు)

2014లో ఎన్నికలు జరిగిన తరువాత కడపలో మాకు 200 పైచిలుకు స్పష్టమైన ఆధిక్యముందా లేదా అని చెప్పి మీరు ఒకసారి గుండెపై చేయివేసుకొని చెప్పండి.

(ఈ సందర్భంలో 'సానుభూతి ఓట్లు' అని సభ్యులు శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ అన్నారు)

అలాగే నెల్లూరులో మాకు స్పష్టమైన ఆధిక్యం ఉందో లేదో మీరు చెప్పండి.

MR.SPEAKER: Please wind up. Please conclude.

**డా. ఆదిమూలపు సురేష్ :** అధ్యక్షా, ఈరోజు మేము ఒకటే చెబుతున్నాం. We are only asking sir. ఈరోజు కేటాయింపులు మాత్రం ఎస్టి, ఎస్సీ సబ్‌ప్లాన్‌లో ఏవిధంగా మాకు రావలసిన, ముఖ్యంగా దళిత ఆవాసాలకు, దళిత జనాభాకు రావలసిన ఏవైతే కేటాయింపులు ఉన్నాయో, ఆ కేటాయింపులు పరిపూర్ణంగా ఇవ్వాల్సిన అవసరం ఉంది. మరీ ముఖ్యంగా వారు (అధికారపక్షసభ్యులనుద్దేశించి) వెలుగులు నింపుతున్నారు. ఇంట్లో కరెంట్ ఇవ్వమని అడుగుతున్నాం. (బెల్)

ఒక్క నిమిషం అధ్యక్షా. I will just conclude. Only half page left for me. ఒక్కటే చెబుతున్నాం. ఎలక్ట్రిసిటి గురించి మాట్లాడుతూ మేము క్లియర్‌గా చెప్పాం. రూ.50 కోట్లు మాత్రమే కేటాయించారు. SC, ST localities ల్లో ఎస్టి ఏరియాలలో రూ.16 కోట్లు కేటాయించారు.

ఈ బడ్జెట్‌లో గొప్పగా మేము ఉచిత విద్యుత్తు 50 నుంచి 75 యూనిట్లకు పెంచుతున్నామన్నారు. That is not sufficient. We have already told them. కనీసం 200 యూనిట్ల పైచిలుకు ఇవ్వకపోతే ఈ ప్రోగ్రాం పనికిరాకుండా పోతుంది. మేము ఒక్కటే చెబుతున్నాం. Let us not go for adhocism. అన్నింటికీ తాత్కాలికం అంటే ఎలాగ అధ్యక్షా? అన్నింటికీ ఉపసమనం అంటే ఎట్లా? We should go into the root of the problem. సమస్య రూట్‌లో పోమ్మని చెబుతున్నాం. ప్రాజెక్టులకు డబ్బులు తీసుకొస్తున్నారు. ప్రతి ఆంధ్రుడిపై తలసరి అప్పు ఎంత ఉందో తెలుసా? పోయిన బడ్జెట్ ప్రకారం రూ.38,000లు ప్రతియొక్క ఆంధ్రుడి తల మీద అప్పు పెట్టారు. అది ఈ బడ్జెట్‌కు రాగానే రూ43,000 అయ్యింది. ప్రతియొక్క ఆంధ్రుడిపై అప్పులు పెట్టి వాళ్ళు (అధికారపక్షంను ఉద్దేశించి) డబ్బులు తీసుకొస్తున్నారు. అప్పులు తీసుకురావాలి, దానికి వడ్డీలు కట్టాలి. వడ్డీ రూపేన రూ12,000 కోట్లు కడుతున్నారు. కానీ దేనికి వాడుతున్నారు?

**మ.3.50**

పుష్కరాలలో విచ్చలవిడిగా వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, వాళ్లకు కావలసిన వాళ్లకి కాంట్రాక్ట్స్ ఇవ్వడం లోనా, లేకపోతే "నీరు-చెట్టు" అనే కార్యక్రమం ద్వారా డబ్బులన్నీ పంపు చేసి ఈవిధంగా దుర్వినియోగం చేస్తోంది. (బెల్)

MR.SPEAKER: Please conclude.

**Dr.A.SURESH:** This is what actually we want. Do not go for adhocism. You go for concrete projects. Capital Investments ఏమైనా జరుగుతున్నప్పుడు దీర్ఘకాలికంగా ఆస్తులు క్రియేట్ చేసే లాగా మీరు ఒక manufacture ని తయారు చేసుకోండి. చంద్రన్న కానుకలు for Christmas, Sankranti, అట్లాగే తోఫాలు అని చెప్పి డబ్బులు విచ్చలవిడిగా ఖర్చుపెడుతున్నారు.

(అధికారపక్షసభ్యులచే అంతరాయం)

ముఖ్యమంత్రిగారు ఒక ప్రాజెక్టు ఓపెన్ చేసినప్పుడు వారి మంత్రివర్యులు, పంచాయితీరాజ్ శాఖామంత్రిగారు ప్రయోజనం కాదని స్వయానా చెప్పినట్లు పేపర్లో వచ్చింది.

(పేదవాడికి ఇవ్వద్దంటారా చెప్పు అని అధికారపక్షసభ్యులు శ్రీ కూనరవికుమార్ అన్నారు)

**MR.SPEAKER:** Please conclude.

**డా.ఆదిమూలపు సురేష్ :** ఉపశమనాలు కుదరవు సార్. You have to take concrete action. Concrete action తీసుకోవాలి. Concrete action తీసుకుని దీర్ఘకాలిక ఫలితాలు చెయ్యండి సార్. ప్రోగ్రామ్‌లు చేసి కలకాలం మనుషుల గుండెల్లో నిలబడండి.(మైకు కట్ చేయబడింది)

**MR.SPEAKER:** Minister for Finance.

(సంక్రాంతి కాదు, రంజాన్ కాదు మీ పార్టీ పాలసీ చెప్పండి అని అధికారపక్షసభ్యులు శ్రీ జోగేశ్వరరావు అన్నారు)

(ప్రతిపక్షసభ్యులు తమ సభ్యునికి మైకు ఇవ్వాల్సిందిగా కోరగా తిరిగి డా.ఆదిమూలపు సురేష్‌కి మైకు కనెక్ట్ చేయబడింది)

**మిస్టర్ స్పీకర్:** కంక్లూడ్ చెయ్యండి.

**డా.ఆదిమూలపు సురేష్ :** సార్ ఈ బడ్జెట్లో వారు కేటాయించిన నిధులు ఏవైతే ఉన్నాయో, కనీసం ఈ సంవత్సరంలోనైనా పరిపూర్ణంగా ఖర్చు చెయ్యాలని, ముఖ్యంగా సంక్షేమ రంగం... సంక్షేమ రంగానికి, అభివృద్ధికి

సమతుల్యం పాటిస్తున్నామని చెబుతున్నారు. కానీ ఆచరణలో లేదు. మా విన్నపం ఒకటే అధ్యక్షా, ముఖ్యంగా గత బడ్జెట్ అంచనాలు చూసుకుంటే, సవరించిన అంచనాలు 2016-17లో బడ్జెట్ ఎస్టిమేట్స్ ఎంత ఉన్నాయో, రివైజ్ ఎస్టిమేట్స్ కూడా అంతే పెట్టారు. అధ్యక్షా, ఈ ఫిగర్ ఎప్పుడో తీసింది కాదు 20 days back, we have taken this figure from the C.M. Core Dash Board (పేపర్‌ని సభకు చూపిస్తూ) మా గౌరవ నాయకులు జగన్‌సార్ చెప్పినట్లు ఈ ఫిగర్స్ మా దగ్గర ఉన్నాయి. We know pretty well, నేను కూడా ప్రజాపద్దుల సంఘంలో మెంబర్‌ని. ఏ రాష్ట్రాల్లో అయినా లాస్ట్ ఫిబ్రవరి, మార్చి నెలలో 10నుంచి 15శాతం ఎక్స్‌పెండీచర్ ఒకే నెలలో బుక్ అవుతుంది for various reasons. కానీ ప్రతీసారి అంతకంటే ఎక్కువగా, carry forward అయిపోయి ఆ ఫండ్స్ అన్నీ lapse అవుతున్నాయి. దయచేసి ఈసారైనా కూడా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం కింద... చట్టంలో ఈరోజు ఏవైతే ఉన్నాయో, ఆ చట్టం ప్రకారం ఏవైతే బడ్జెట్‌లో allocation చేశారో, ఆ బడ్జెట్ allocations మొత్తం పరిపూర్ణంగా ఎస్సీ, ఎస్టీ ఆవాసాలు పక్కదోవ పట్టకుండా ఖర్చు చెయ్యాలని చెప్పి ఈరోజు రాష్ట్ర ప్రభుత్వానికి మేము సూచనలు చేస్తున్నాం.

అట్లాగే ఈ యొక్క జర్నలిస్ట్ సంక్షేమానికి పొరుగు రాష్ట్రంలో కూడా కేటాయింపులు చేయడం జరిగింది. కేటాయింపులు చెయ్యమని చెబుతున్నాం. వ్యవస్థను, సాంప్రదాయాన్ని తుంగలో తొక్కకండి. అధ్యక్షా, ప్రతిపక్ష ఎంఎల్‌ఏలుగా దిగినా మేము అభివృద్ధిలో పాలుపంచుకోకూడదా? మాకు సమస్యలు ఉండవా?

**MR.SPEAKER:** Please conclude.

Dr.A.SURESH: ACDP ని ఈ సంవత్సరం అయినా ప్రత్యేకంగా involve చేసి ACDP grant ను అందరికీ సమానంగా ఇవ్వాలని చెప్పి ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తూ, ఈ అవకాశం ఇచ్చినటువంటి మీకు, మా నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**MR.SPEAKER:** Minister for Finance.

(శ్రీ పల్లె రఘునాథరెడ్డి రెండు నిమిషాలు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా సభాపతిని కోరారు)

ఇట్లా అయితే కష్టమండీ....

**శ్రీ పల్లె రఘునాథరెడ్డి:** అధ్యక్షా, ఇంతవరకూ రెండు పాయింట్స్‌కి క్లారిఫికేషన్ ఇస్తాను సార్. ఈ "చంద్రన్న సంక్రాంతి కానుక", "చంద్రన్న రంజాన్ తోఫా", "చంద్రన్న క్రిస్మస్ కానుక" ఈ రాష్ట్రంలో ఉండే పేద ప్రజలంతా

పండగ రోజున ఆనందంగా పండగ చేసుకోవాలి, పేదవారు ఇబ్బంది పడకూడదు అని చెప్పి ఎంతో ఉదారంగా, మంచి మనసుతో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఈ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన కానుకలకు కూడా ప్రతిపక్షం వాళ్ళు కడుపు మండి ఈ విధంగా మాట్లాడుతున్నారంటే ఆ పార్టీ సభ్యులకి ప్రజలమీద ఎంత కక్ష్య ఉందో అర్థమవుతోంది. దీనినిబట్టి చూస్తే వాళ్లలో శాడిజం ఉంది.

రెండవది రాజేంద్రనాథ్‌రెడ్డిగారు గానీ, అదేవిధంగా సురేష్‌గారు గానీ మాట్లాడినప్పుడు చాలా అన్యాయంగా రైతుల గురించి మాట్లాడుతున్నారు. అంటే వాళ్లం ఇష్టం వచ్చినట్లు, ఇంత వడ్డీ రావాలి, ఇంత అప్పులున్నాయని లెక్కలు ఎట్లా అంటే అట్లా చెబుతున్నారు. ఒకటి మాత్రం క్లారిటీ ఇస్తున్నాం. ఈ రాష్ట్రంలో ఉండే 84లక్షల మంది రైతులకు రూ.24,000కోట్లు రుణమాఫీ ప్రకటించడం అనేది భారతదేశ చరిత్రలో ఒక అరుదైన, అపురూపమైన, అసాధారణమైన రికార్డు.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

కారణమేమంటే కనీసం వైఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు గానీ, వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు గానీ ఈ రైతులకు వ్యతిరేకులు. రైతులకు ఏదైనా అప్పులు రుణమాఫీ చేస్తే, బ్యాంకులు దివాళా తీస్తాయని చెప్పి ఆరోజున రాజశేఖర్‌రెడ్డిగారు చెబితే జగన్మోహన్‌రెడ్డిగారు ఆ రోజున అమెరికా అంత బడ్జెట్ కావాలి, ఇది అసాధ్యం, ఇది చేయకూడదు అని చెప్పి కనీసం ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా ఈ రైతు రుణమాఫీ పెట్టే సాహసం చెయ్యని వ్యక్తులు రైతుల గురించి మాట్లాడుతున్నారు, చాలా హాస్యాస్పదంగా ఉంది. ఈ రాష్ట్రంలో ఉన్న రైతులంతా ఆనందంగా ఉన్నారు. రూ.50,000 కంటే తక్కువ ఉన్నవాళ్లకి అంతా పూర్తి చేశాం.

( 2G స్కాం కంటే పెద్ద స్కాం అంట సార్, ఈనాడు పేపర్లో వచ్చింది, మంత్రిగారు ఒకసారి చదవండి అని ప్రతిపక్షసభ్యులు శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి న్యూస్‌పేపర్ కటింగ్‌ని సభకు చూపించారు)

రూ.50,000 లకు రూ.1,50,000లకు మధ్య ఉన్నవాళ్లకి కంప్లీట్ చేయబోతున్నాం. ఎంతో బడ్జెట్ ఉండే తెలంగాణా ప్రభుత్వం కూడా రూ.1,00,000 ఇస్తూ ఉంటే, మేము రూ.1,50,000లు ఇస్తున్నామంటే అభినందించాల్సింది పోయి విమర్శిస్తున్నారు.

(స్పీకర్ గారు ఇది చూడండి ఈనాడులో "2G స్కాంలో పెద్ద స్కాం" అని రాశారు అని పేపర్ కటింగ్‌ని సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి గారు సభకు చూపించారు)

సాధారణంగా ప్రతిపక్షసభ్యులు ఏదన్నా మంచిని మంచి అనాలి. ఏదైనా విమర్శ చేస్తే విమర్శ చెయ్యాలి. రైతు రుణమాఫీలను విమర్శ చేస్తున్నారు. పవర్‌ని విమర్శ చేస్తున్నారు. అదేవిధంగా డ్వాక్రా రుణమాఫీని, అదేవిధంగా పెన్షన్లని విమర్శిస్తున్నారు. క్రెడిబిలిటీ లేదు, విశ్వసనీయత లేదు. ప్రజలని నమ్మే పరిస్థితి లేదు. ప్రతీ ఒక్క దానికి అడ్డం పడుతున్నారు. పూర్వకాలంలో మామూలుగా దేవతలు ఏదైనా మంచి పని చేస్తుంటే రాక్షసులు అడ్డం పడేవాళ్లు. ఆటంకం కలిగించి, విఘ్నాలు కలిగించే వాళ్లు. వీళ్లలో ఆ రాక్షస ప్రవృత్తి ఉంది. ఏ కార్యక్రమం చేపట్టినా చివరకు మీరు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా వుమెన్ పార్లమెంట్ చేస్తే వాళ్లు శ్రీమతి రోజాని పంపి, దానికి ఆటంకం కలిగించడానికి ప్రయత్నం చేశారు.

(ఒకసారి చూడండి సార్ అని ప్రతిపక్షసభ్యులు శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి అన్నారు)

అదేవిధంగా investment కి అడ్డం పడుతున్నారు. ఇంత పవిత్రమైన అమరావతి నగర నిర్మాణానికి కానీ, అసెంబ్లీ నిర్మాణానికి కానీ ప్రతీ ఒక్కటీ వ్యాఖ్యలు చేస్తున్నారు. టెంపరరీ అంటారు. నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఇక్కడ ప్రతిపక్షనాయకులు బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారు. ఈ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో ఎక్కడ మేము కొట్టుకునిపోతామో, ఎక్కడ మా పార్టీ నామరూపాలు లేకుండా పోతుందోనని ఆవేదనతో, ఆక్రోశంతో ఉన్నది లేనిది, లేనిది ఉన్నట్టుగా గ్లోబల్ ప్రచారాలు చేస్తూ, గోరంతని కొండత చేస్తున్నారు. ఇక్కడ ఎవరికీ కూడా పెద్ద అనుభవం లేదు. అన్నిటికంటే ముఖ్యమైనది ఏమిటంటే వాళ్ల నాయకుడే జూనియర్. మొన్ననే ఎలక్షన్‌లోకి వచ్చారు సరిగ్గా డైరక్షన్ ఇచ్చినట్లు లేడు. పద్ధతి లేదు, సాంప్రదాయం లేదు, విధానం లేదు. ఇప్పటికీ నేర్చుకోకపోతే వీళ్లెవరికీ అసెంబ్లీ ముఖం చూసే పరిస్థితి లేదు.

(ఆ సందర్భంలో ప్రతిపక్షనాయకుడు సభ నుండి నిష్క్రమించారు)

**MR.SPEAKER:** Ok. Minister for Finance.

**శ్రీ యనమల రామకృష్ణుడుః** అధ్యక్షా, దాదాపు ఆరుగురు మెంబర్స్ వరకూ మాట్లాడారు. ఒక మెంబర్ అయితే రెండుసార్లు మాట్లాడారు. ఇది కూడా శాసనసభలో కొత్తే. మీరు చాలా ఉదారంగా ముందు మాట్లాడి, తరువాత మాట్లాడి ఇటువంటి అవకాశం ఇచ్చారు. ఏది ఏమైనప్పటికీ కూడా వాళ్ల యొక్క అభిప్రాయాలు చెప్పారు. వాళ్ల అభిప్రాయాలు చెప్పిన తరువాత ప్రభుత్వం యొక్క రిప్లై వినడం కూడా ప్రతిపక్షనాయకుడు యొక్క బాధ్యత. It is the responsibility in Democracy. It is the responsibility on the Floor of the House. ఇంతకీ నేను శ్రీకాంత్‌రెడ్డిగారిని అడుగుతున్నాను. మీ నాయకుడు boycott చేసినట్టా, లేకపోతే పని ఉండి వెళ్లిపోయినట్టా?...

(సభా నాయకుడు ఎక్కడ సార్ అని ప్రతిపక్షసభ్యులు శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి అన్నారు)

లేకపోతే బాత్రుంకి వెళ్లినట్టా...

(సభా నాయకుడు ఎక్కడ సార్, మా నాయకుడు మళ్లీ వస్తాడు అని ప్రతిపక్షసభ్యులు శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి అన్నారు)

**4.00pm**

(వైఎస్సార్ పార్టీ సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి మీ సభా నాయకుడు ఎప్పుడు వస్తున్నాడు అని అన్నారు)

(ఆ సందర్భంలో ప్రతిపక్ష పార్టీ సభ్యులనుంచి అంతరాయం)

రిప్లై చెప్పేది నేనండీ. రిప్లై నేను చెబుతున్నాను.. నా రిప్లై వినవలసిన బాధ్యత ప్రతిపక్ష నాయకుడికి ఉంది. ఇంతకి ప్రతిపక్షనాయకుడు పని ఉండి భయటకు పోయినట్టా? లేకపోతే బాత్‌రూంకి వెళ్లినట్టా చెప్పండీ? నలుగురిని వేసుకొని బయటకు వెళ్లిపోయాడు.

(ప్రతీదానికి మీ పర్మిషన్ తీసుకొని వెళ్లాలంటే ఎలా సార్ అని వైఎస్సార్ సీపీ సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి అన్నారు)

నేనేమి అడగలేదు శ్రీకాంత్‌రెడ్డిగారూ. ఊరికే ప్రశ్న అడిగాను. మీ దగ్గర ఆన్సర్ ఉంటే చెప్పండీ. మీకు కూడా చెప్పకుండా వెళ్లిపోతే అది వేరే సంగతి. (సభలో నవ్వులు)

**మిస్టర్ స్పీకర్:** ఓకే..

**శ్రీ యనమల రామకృష్ణుడు:** బాత్‌రూంకి వెళితే ముగ్గురు నలుగురు ఎందుకండీ?

(సభలో నవ్వులు)

బాత్‌రూంకి వెళితే ముగ్గురు నలుగురుతో పనేంటీ? ఆయనతోపాటు ఇంకో నలుగురు పుస్తకాలు పట్టుకొని వెళ్లిపోయారంటే ఎంత irresponsible అపోజిషనో మనకు అర్థమవౌతోంది.

(ఆ సందర్భంలో ప్రతిపక్ష పార్టీ సభ్యులనుంచి అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:** ఓకే.. right please.

**SRI M.GOUTHAM REDDY (ఆత్మకూరు):** Sir, I completely object to it. Here, the Opposition Leader garu, has gone out to refer to some subject. He will come back at the right time. You are asking about the Opposition Leader, but where is the Leader of the House? ఈ సెషన్‌లో ఒక half an hour లో వాళ్లు వెళ్లిపోయారు గానీ... Has he been prompt? Being such an esteem Gentlemen, you are politicising the unnecessary issue. . It is an issue which should not be brought up in this House.

(ఆ సందర్భంలో వైఎస్సార్ సీపీ సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి మీ విజ్ఞతకే వదిలివేశామని అన్నారు)

**శ్రీ యనమల రామకృష్ణుడు :** అధ్యక్షా, శ్రీకాంత్‌రెడ్డిగారిని నేను politicize చేయలేదు. మీ నాయకుడు ఇక్కడ ఉంటే కొంచెం ఎక్కువ చెప్పడానికి నాకు interest ఉండే అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో... అంచేత మీ నాయకుడు ఎక్కడకు వెళ్లారనే అడుగుతున్నాను తప్ప.. మీ నాయకుడి గురించి కాదు. మీ నాయకుడు ఎక్కడకు వెళ్లారని అడుగుతున్నాను.

(సభలో నవ్వులు)

(అప్పుడే సభలోకి ప్రతిపక్ష నాయకుడు ప్రవేశించారు)

(వెన్నుచూపడం మా నాయకుడి వంతు, పారిపోవడం మీ వంతు అని, మీ సభానాయకుడిని పిలిపించండి అని వైఎస్సార్ సీపీ సభ్యులు శ్రీ పోలుబోయిన అనిల్‌కుమార్ అన్నారు)

**శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి :** అధ్యక్షా, (తన చిటికిన వేలును సభకు చూపిస్తూ) ఇలా చూపించి పోవాలని నాకు నిజంగా తెలియదు (వైకాపా సభ్యులు బల్లలు చరిచారు) మీరు కొత్త సంప్రదాయం పెట్టేదట్టుగా అయితే చంద్రబాబునాయుడు గారు బయటకు వేళ్లేటప్పుడు చిటికిన వేలు చూపించి పొమ్మని అనండి. యనమల రామకృష్ణుడుగారు కూడా చాలా సందర్భాల్లో ఉండరు. ఆయన కూడా ఇలా చూపించి (చిటికిన వేలును సభకు చూపిస్తూ) పొమ్మని మొదలు పెట్టండీ. కొత్త సంప్రదాయానికి నేను కూడా తెర వేస్తాను.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

నిజంగా ఈసభలో అందరికన్నా ఎక్కువ టైమ్ కేటాయించిన వ్యక్తి ఎవరైన ఉన్నారంటే అది నేను అని గొప్పగా చెబుతున్నాను. (వైకాపా సభ్యులు బల్లలు చరిచారు) మావాళ్లు మాట్లాడేటప్పుడు స్ఫూర్తినిచ్చేందుకు అదేపనిగా ఇక్కడ కూర్చుని ఉంటాను. మీరు నన్ను తిడుతూ, మాట్లాడుతూ, ఎనిమిదేళ్ల కిందట మానాన్న గురించి మాట్లాడేటప్పుడు కూడా వింటూ ఉన్నాను. ఇంత ఓపికగా చేస్తు ఉన్నా, ఏదైనా గానీ కుక్క తోక వంకర అన్నట్టుగా... ఖచ్చితంగా మాట్లాడాల్సిందే..

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

**శ్రీ యనమల రామకృష్ణుడు:** ఆయన మనసులో ఉన్నది చెప్పడం లేదు. ఆయన కావాలనే బయటకు పోయారు.. అంచేత నేను లేవగానే ఆయన బయటకు పోతున్నారంటే దానికి అర్థమేమిటి? ఆయనతోపాటు నలుగురు పోయారు. అలా పోవడం అనేది irresponsible opposition అని అంటున్నాను. I once again repeat, ఎంచేతంటే, ప్రభుత్వం రిప్లై ఇవ్వడానికి రెడీగా లేస్తున్నప్పుడు నేను పోతున్నానంటే ఏమని అర్థం చేసుకోవచ్చు. మీరు ఇలా (రెండు వ్రేళ్లను మరియు చిటికిన వ్రేలును సభకు చూపిస్తూ) అంటారా.. మాకు తెలియదు. ఎలా అంటారో మాకు తెలియదు. కానీ మీరు పోయేటప్పుడు.. ఇంతకుముందు హైదరాబాదు సభలోకూడా ఇటువంటి సంఘటనలు జరిగినాయి. ఎంచేతంటే, ఈయన వరండాలో లేరు. వరండాలో మైకులు లేవు. ఆయన రూంలోకి పోయారు. ఆయన రూంలోకి పోయిన తరువాత వీళ్లు ఇలా విమర్శిస్తున్నారనే సమాచారం ఇచ్చారు. ప్రతిపక్షనాయకుడు మళ్లీ వెనక్కి పరిగెత్తుకొని వచ్చారు. ఏమైనప్పటికీ కూడా వచ్చారు, చాలా సంతోషం.

(ఆ సందర్భంలో మీరే పిలిచారు సార్ అని వైఎస్సార్ సీపీ సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి అన్నారు)

**శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి :** అధ్యక్షా, ఇక్కడ నేను ఒకటి క్లారిఫై చేయాలి. గవర్నర్‌గారి ప్రసంగం మీద నేను మాట్లాడాను. దానికి రిప్లై ఇచ్చేటప్పుడు క్లారిఫికేషన్స్ నేను అడగాలి, పద్ధతి అది. బడ్జెట్‌లో రాజేంద్రనాథ్‌రెడ్డి, డా.ఎ. సురేష్ మాట్లాడారు. మీరు ఏదైనా అడిగితే క్లారిఫికేషన్స్ ఇవాల్సింది ఎవరంటే రాజేంద్రనాథ్‌రెడ్డికి లేక డా.ఎ. సురేష్‌కు ఇవ్వాలి. మాట్లాడింది వాళ్లు, వాళ్లు మాట్లాడిన దాని మీద ఆయన రిప్లై ఇస్తున్నారు. వీళ్లు మాట్లాడిన దాని మీద ఆయన రిప్లై ఇస్తున్నప్పుడు మళ్లీ క్లారిఫికేషన్ వీళ్లే మాట్లాడారు కాబట్టి, వీళ్లే ఇవ్వాలి. దీనికి ప్రతిపక్షనాయకుడిగా నాతో ఏమి పనయ్యా నాకు అర్థం కావడం లేదయ్యా. (సభలో నవ్వులు) నేను ఇక్కడ ఉంటే నేమి? నేను ఇక్కడ లేకపోతే నేమి? నేనేమన్నా దీనికి పోతే (చిటికిన వేలు సభకు చూపిస్తూ) మీకు అభ్యంతరమా అని అడుగుతున్నాను. ఏమయ్యా ఇది... వినే వాళ్లు ఉంటే ఏదైన చెప్పవచ్చు అన్నట్టుగా మాట్లాడటం... ఏదైన హద్దూ, పొద్దూ ఉండాలి. ఏదైనా కానీ ఒక పద్ధతి ప్రకారం మాట్లాడాలంటే ఒక రీజనబిలిటి ఉండాలి. అసలు ఇక్కడ లాజిక్ లేదు, రీజనబిలిటీ

లేదు. ఏదో ఒక మాట మాట్లాడాల, ఏదో ఒక అభాండం వేయాల, ఏదో ఒకటి చేయాల, ఏదైనా మాట్లాడాలంటే ట్ఝట్ఝ ఉండాలి.

**శ్రీ యనమల రామకృష్ణుడు :** అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడు బయటపడ్డారు. ఎంచేతంటే, నాతో పని ఏమింటి అంటే, ఈహౌస్‌లో నేను అక్కర్లేదని. అంతే కదా.. నాతో పని ఏమిటంటే, నేను అకర్లేదు మా వాళ్లు చూసుకుంటారు అంటున్నారు, భాగానే ఉంది. ఆయన దీనికి వెళ్లలేదు (చిటికిన వేలు సభకు చూపిస్తూ), ఆయన బయటకు వెళ్లారు. నాతోటి పని లేదని నేను బయటకు పోయానని ఆయన మాటల్లోనే చాలా స్పష్టంగా చెప్పారు.. అంచేత మీరూ మీరు చూసుకోండని అంటున్నారు. పార్లమెంట్ ప్రాక్టిస్‌లో అది కాదు. గవర్నమెంట్ ముఖ్యమైన బడ్జెట్ గురించి రిప్లై చెబుతున్నప్పుడు మీ బాధ్యతగా మీరు ఉండాలి. మీరుంటే బాగుంటుంది. అంచేత, మీ ముఖం చూస్తే మాకు ఆనందంగా ఉంటుందనే ఉద్దేశంతో మిమ్మల్ని ఉండమన్నాము తప్ప, మీరేదో పోతే ఆనందంగా సమాధానం చెప్పుకోవచ్చని కాదు. అదేకాదు, మీరు కొన్ని మాటలు మాట్లాడారు. గవర్నర్స్ అడ్రస్ మీద మీరు మాట్లాడారు, కొన్ని విషయాలు చెప్పారు. అదేవిధంగా మీ వాళ్లు కూడా మీరు చెప్పిన విషయాలే రిపీట్ చేశారు. నేను మిమ్మల్ని ఎడ్యుకేట్ చేయవలసినవసరం ఉంది. మీకు ప్రభుత్వం తరపున నేను చెప్పాలి.. నేను మీకు చెప్పాలి తప్ప మీరు నాకు చెప్పడం కాదు. మీరు క్లారిఫికేషన్ అడిగితే నేను చెబుతాను. అంతేగానీ, నేను మిమ్మల్ని క్లారిఫికేషన్ అడగను. ప్రభుత్వం ఎప్పుడూ కూడా మిమ్మల్ని క్లారిఫికేషన్ అడగదు. మీరు అడిగితే మేము సమాధానం చెప్పాలి. we are accountability to the House. We are collectively responsible to the House. అట్లాగే మీరు కూడా ప్రజాస్వామ్యంలోనూ, ఈ హౌస్‌కి కూడా responsible. ఈ ప్రజలకు కూడా responsible. అంచేత మీరు ఉంటే బాగుంటుంది మీరు ఉండగా సమాధానం చెబితే మేము క్లారిఫికేషన్స్ ఇవ్వడానికి బాగుంటుందనే ఉద్దేశంతో అన్నాను తప్ప intentional గా బయటకు పోతే మేము చేసేది ఏమీ లేదు. ఉన్న వాళ్లకి చెప్పుకుంటాం, లేకపోతే మేము చెప్పేది చెప్పుకుంటూ వెళ్లిపోతాం.

**మిస్టర్ స్పీకర్:** ఓకే..

(ఆ సందర్భంలో ప్రతిపక్షనాయకుడు, శ్రీ వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి నాకు క్లాస్ పీకారు కదా అని (మైకు లేకుండా) అన్నారు) (సభలో నవ్వులు)

(ఆసందర్భంలో వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి వారి స్థానంలో లేచి నిలబడి మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

**శ్రీ యనమల రామకృష్ణుడు:** అధ్యక్షా,పాయింట్ ఆఫ్ ఆర్డర్.. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఎప్పుడూ కూడా ఎవరైనా నోటిసు ఇచ్చి ఎలిగేషన్ పెట్టాలి. నోటిసు ఇవ్వకుండా ఎలిగేషన్ పెట్టడానికి వీలు లేదు. నేను ఆయననూ పర్సనల్‌గా

ఎలిగేషన్ పెట్టలేదు. పర్సనల్ ఎలిగేషన్ పెడితే పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ క్వశ్చన్ వస్తుంది. అంచేత, ఆయన ఇప్పుడు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోవాల్సినవసరం లేదు. ఆయన ఉంటే బాగుంటుందని నేను చెప్పాను, అంతే... (సభలో నవ్వులు)

(ఆ సందర్భంలో వైకాపా సభ్యులు మీరే రిప్లై ఇవ్వాలి అన్నా అని అన్నారు)

**మిస్టర్ స్పీకర్ :** ఇది ఇక్కడే ఆగితే బాగుంటుంది కదా.

**శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి :** అధ్యక్షా, కొద్దో గొప్పో లాజిక్, కొద్దో గొప్పో రీజనబిలిటి అనేది కాస్తో కూస్తో ఆశించాను. చివరికి ఆయన ఆన్సర్ చూసిన తరువాత ఆ రెండూ లేవని అర్థమౌతుంది. ఆయనను నిజంగా ఆ దేవుడే కాపాడాలి.

(ఆ సందర్భంలో శ్రీ కింజరపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ అందరికీ నిద్ర పోయిందని అన్నారు)

**శ్రీ యనమల రామకృష్ణుడు :** అధ్యక్షా, నిద్ర పోయిందా అని అచ్చెన్నాయుడు గారిని అన్నారు.

(ఆ సందర్భంలో వైఎస్సార్ పార్టీ సభ్యులనుంచి అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:** ప్లీజ్..

**శ్రీ యనమల రామకృష్ణుడు:** అధ్యక్షా, దాదాపు ఆరుగురు గౌరవ సభ్యులు మాట్లాడారు. అదేవిధంగా రాజేంద్రనాథ్ రెడ్డి గారు రెండు పర్యాయాలు మాట్లాడారు. చాలా విషయాలు చెప్పారు. ఎంచేతంటే, ప్రతిపక్షనాయకులు చెప్పిందే చాలావరకు రిపీట్ చేశారు. ప్రభుత్వం నుంచి చెప్పవలసింది చాలా ఉంది కానీ, అంతకంటే ఎక్కువగా క్లారిఫికేషన్ చేయవలసిన అవసరం ఉంటుంది. ఎంచేతంటే, గౌరవసభ్యులుగానీ, ప్రతిపక్షనాయకులుగానీ కొన్ని కొన్ని డౌట్స్ రెయిజ్ చేశారు. వాళ్లకు ఉన్న సమాచారంతో కొన్ని విషయాలు చెప్పడం జరిగింది. అయితే ప్రభుత్వానికి ఒక నిర్థిష్టమైన లక్ష్యం, ఒక విధానం ఉంటుంది. కొన్ని కార్యక్రమాలు చేపట్టాలనే ఆలోచన కూడా ఉంటుంది. అంచేత, ఈప్రభుత్వం రాగానే భవిష్యత్తులో ఏయే కార్యక్రమాలు చేయాలనే దాని మీద ఒక నిర్థిష్టమైన ప్రణాళిక, విజన్ 2020-2029 ప్రవేశపెట్టుకోవడం జరిగింది. దానిని బేస్ చేసుకునే ఈరోజున అభివృద్ధి కార్యక్రమాలు గానీ, సంక్షేమ కార్యక్రమాలు గానీ చేస్తున్నాం. ప్రభుత్వం చేసిన 2020-2029 ఏదైతే ఉందో i.e. basing on our commitments. మేము కమిట్‌మెంట్స్ ఎప్పుడు చేశామో తమరికి కూడా తెలుసు.. ఆనాటి ప్రతిపక్ష నాయకులు ఈనాటి

ముఖ్యమంత్రిగారు పాదయాత్ర చేసినప్పుడు, ప్రజల దగ్గరకు వెళ్లినప్పుడు, ప్రజల యొక్క సమస్యలు స్వయంగా తెలుసుకోవడం జరిగింది.

**సా.4.10**

వివిధ వర్గాల ప్రజలు వాళ్ల సమస్యలు వారికి స్వయంగా చెప్పడం జరిగింది. మాకు పార్టీలో ఒక ఆఫీసు ఉంటుంది. మేం అపోజిషన్‌లో ఉన్నాం కాబట్టి యూజువల్‌గా అందరం ప్రతిరోజూ ఉదయం వెళ్లి సాయంత్రం వరకూ అక్కడ కూర్చుంటాము. ఇప్పుడు కూడా ఒక సిస్టం మా దగ్గర ఎప్పుడూ పనిచేస్తుంటుంది. ప్రజల నుంచి వచ్చిన గ్రీవెన్సెస్ యొక్క బేస్ తీసుకొని వాటికి కావలసిన ఎస్టిమేట్స్ కూడా తీసుకోవడం జరిగింది. ఎందుకంటే మేం కూడా ఒకప్పుడు గవర్నమెంటులో ఉన్నాం కాబట్టి , నేను ఫైనాన్స్ మినిస్టర్‌గా వున్నాను కాబట్టి, సిఎమ్ గారు కూడా గతంలో ఫైనాన్స్ మినిస్టర్ గానూ, రెవిన్యూ మినిస్టర్‌గానూ ఉన్నారు కాబట్టి మాకు అవన్నీ తెలుసు కాబట్టి, చాలా కాలిక్యులేటివ్‌గా.......

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి:** అధ్యక్షా, ఒక్క నిమిషం..... ఇప్పుడే ఒక విషయం తెలిసింది. సిఎమ్ గారు తన మనవడి పుట్టినరోజు ఫంక్షన్‌కు హైదరాబాదు వెళ్లారట. ఫైనాన్స్ మినిస్టర్ గారు బడ్జెట్ మీద రిప్లై ఇస్తుంటే సిఎమ్ గారు మాత్రం సంబరాల్లో పార్టిసిపేట్ చేయడానికి హైదరాబాదు వెళ్లారట. ఇప్పుడే ఆ వార్త అందింది. మరి అధ్యక్షా, సిఎమ్‌గారు తన మనవడి పుట్టినరోజు కోసం ఇవాళ ఫైనాన్స్ మినిస్టర్ గారు బడ్జెట్ రిప్లై ఇస్తున్నప్పుడు పోయిన పరిస్థితుల్లో గౌరవనీయులైన మంత్రిగారు తన వీపు తనకు కనపడదన్నట్లు ఈ మాదిరిగా మాట్లాడడం ధర్మమేనా అని తన మనస్సాక్షిని తాను అడగమని ఒకసారి కోరుతున్నాను.

**శ్రీ కాలవ శ్రీనివాసులు:** సార్, ఇందాక మంత్రి గారు ఆయన ఉన్నారా, లేరా, ఎక్కడకెళ్లారు అని అడిగారు తప్పితే వేరే విషయాలేమీ మాట్లాడలేదు.

( ప్రధాన ప్రతిపక్ష సభ్యుల మరియు అధికారపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది.)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి వినండి. లెటజ్ స్టాప్ హియర్...

**శ్రీ యనమల రామకృష్ణుడు :** మోస్ట్ ఇన్‌డిసిప్లిన్డ్ కంటింజెంట్ అంటే ఇదే అధ్యక్షా. నేను మీ నాయకుని గురించి అడిగాను. నేను మీ నాయకునికి సమాధానం చెబుతాను. మధ్యలో మీకెందుకు?

( ప్రధాన ప్రతిపక్ష సభ్యులు మరియు అధికారపక్ష సభ్యుల మధ్య మరల తీవ్ర వాగ్వివాదం జరిగింది.)

**మిస్టర్ స్పీకర్:** ఓకె. అయిపోయింది కదా. దయచేసి ఇంతటితో ఆపండి, లెటజ్ గోటు రిప్లై......

**శ్రీ యనమల రామకృష్ణుడు:** ముఖ్యమంత్రిగారు తమరి అనుమతితోనే పనుందనే ఉద్దేశంతో వెళ్లారు. ఇంకా మాట్లాడాలంటే చాలా విషయాలు చెబుతాను. వద్దు. అనవసరం. ఐ నెవర్ వాంట్ టు ప్రొలాంగ్ ది ఇష్యూ. ఆయనేమీ బెంగళూరు వెళ్లలేదు, ఇంకో చోటికి వెళ్లలేదు.

అధ్యక్షా, అందుచేత ఇందులో చాలా ఇష్యూస్ ఉన్నాయి. ప్రధానమైనటువంటి డెవలప్‌మెంటుకు సంబంధించినవి గాని, వెల్ఫేర్‌కు సంబంధించినవి గాని, ఫ్యూచర్ డెవలప్‌మెంటుకు సంబంధించినవి గాని ఇవన్నీ ఉండాలన్న ఉద్దేశంతోనే, పాదయాత్ర సమయంలోనే ఒక డాక్యుమెంటు, డిక్లరేషన్స్ తయారు చేసేశాం. ఇది ఈ రోజున స్టార్ట్ చేసిన ఎక్సర్‌సైజ్ కాదు. ఆ రోజున అధికారంలో లేము కాబట్టి, ప్రజల దగ్గరకు వెళ్లాం కాబట్టి, పాదయాత్ర చేయడం జరిగింది కాబట్టి, ఆ రోజున ప్రభుత్వం ఎలా పనిచేస్తున్నది, మేం అధికారంలోకి వస్తే ప్రజల సమస్యలు ఎలా పరిష్కరించాలన్నదానిపై ఎక్సర్‌సైజ్ చేశాం. ఎందుకంటే మేం పాదయాత్ర చేసినప్పుడు మేం డెఫినెట్‌గా అధికారంలోకి వస్తామన్న నమ్మకముండేది. పాదయాత్ర సందర్భంగా అనేక ఇష్యూస్ వచ్చాయి. వాటిమీద ఏంచెయ్యాలన్నదానిపై ఎక్సర్‌సైజ్ చేయడం జరిగింది. ఉదాహరణకు బీసీలకు,ఎస్సీలకు ఎస్టీలకు డిక్లరేషన్ ఇచ్చాం. ఇవన్నీ మేం అధికారంలో లేనప్పుడు ఇచ్చిన డిక్లరేషన్స్. ఈలోపు ఎలక్షన్స్ వచ్చాయి. ఎలక్షన్స్ వచ్చినప్పుడు జనరల్‌గా ప్రతి పొలిటికల్ పార్టీ తమ ఎన్నికల మ్యానిఫెస్టో ఇస్తుంది. మేం ఇచ్చిన డిక్లరేషన్స్ అన్నింటినీ ప్రజల కోరిక మేరకు మా ఎన్నికల మ్యానిఫెస్టోగా కన్వర్ట్ చేయడం జరిగింది. మ్యానిఫెస్టోలో ఇచ్చిన అంశాలపై ఏం చేయగలం, ఏం చేయలేమో అన్నది, రైతులకు రుణమాఫీ చేయడానికి ఎంత అవుతుందని, మహిళల రుణమాఫీకి ఎంత అవుతుందన్నది మేం చాలా డీటెయిల్డ్‌గా వర్కవుట్ చేసుకున్నాం. మేం అధికారంలోకి రాకముందే ఆర్థికపరంగా ఎంతవుతున్నది వర్కవుట్ చేసి మానిఫెస్టోలో పెట్టుకున్నాం. ఒకవేళ అధికారంలోకి వస్తే ఏం చేయాలన్నది కూడా మేం వర్కవుట్ చేసి పెట్టుకున్నాం. ఫైనాన్షియల్‌గా వర్కవుట్ చేశాము, అడ్మినిస్ట్రేటివ్ సిస్టమ్స్‌ను వర్కవుట్ చేసుకున్నాం.

అడ్మినిస్ట్రేటివ్స్‌కి ఏమి ప్రాబ్లమ్స్ వస్తాయో వర్కవుట్ చేశాము. ఎందుచేతంతే ఆరోజున మేము ఒక షాడో క్యాబినెట్‌గా పని చేశాము. ఎందుకంటే మా పార్టీలో ఉన్నవాళ్లు ఒక్కొక్కళ్లు పది, ఇరవై సంవత్సరాలపాటు మంత్రులుగా పని చేసిన అనుభవం కలిగిన వారు ఉన్నారు. అదేవిధంగా పార్టీలో కూడా చాలా సీనియర్ మెంబర్స్ ఉన్నారు. అందుచేత మాకున్న ఎక్స్‌పీరియన్‌తో ఒక మ్యానిఫెస్టోను కూడా తయారు చేసుకున్నాము. ఆ మ్యానిఫెస్టో Basing on the request of the People. పాదయాత్ర సందర్భంగా వచ్చిన డిక్లరేషన్ సందర్భంగా ఇచ్చిన హామీలను బేస్ చేసుకొని, That is the basic document for Telugu Desam Party. ఆ డాక్యుమెంటును ఆధారం చేసుకొని మ్యానిఫెస్టో వచ్చినప్పుడు, ఆ మ్యానిఫెస్టో ఆధారంగానే మేము బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తున్నాం. అన్ని

సమస్యలను ఒక్క రోజునే చేశారా అంటే 2014-15 మీకు తెలుసు, 2014-15 is a critical year for us. బైఫర్కేషన్ అయ్యింది. మనకు ఆ సంవత్సరం పన్నెడు నెలలు కూడా లేదు. 10 నెలలే ఉంది. మిగతా రెండు నెలలు వేరే కంబైన్డ్ స్టేట్‌లో ఉన్నాము. అందుచేత ఆరోజున ప్రవేశపెట్టింది full pledged Budget కాదు. మన బైఫర్కేటెడ్ స్టేట్‌కి సంబంధించి ఒక పది నెలలకు సంబంధించిన బడ్జెట్. అందుచేత ఆ బడ్జెట్‌ను మనము హండ్రెడ్‌పర్సెంట్ బేస్‌గా తీసుకోలేము. ఎందుకంటే మనకు వచ్చిన రెవెన్యూస్‌గానీ, మనకు వచ్చిన ఇబ్బంది గానీ, ఇవన్నీ చూసుకున్నట్లయితే చాలా ప్రాబ్లమేటిక్‌గా ఉంది.

**సా.4.20**

తరవాత 2015-16, 2016-17 వచ్చిన తరవాత ఈ రెండు సంవత్సరాలను కూడా మేం బేస్ ఇయర్స్‌గా తీసుకున్నాం. అలా తీసుకున్నప్పుడు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత రెండున్నర సంవత్సరాల సమయంనుంచి నేను ఆర్థికమంత్రిగా ఉన్నాను కాబట్టి అవన్నీ తీసుకోవడం జరిగింది. Never in the history of our administration, అధికారంలోకి వచ్చిన తరవాత మా పార్టీ మేనిఫెస్టోను అన్ని శాఖల కార్యదర్శులకు సర్క్యులేషన్‌కు పంపించిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం.

(అధికారపక్ష సభ్యులు చప్పట్లు కొట్టారు)

ఎందుకు చెబుతున్నానంటే వారు మేనిఫెస్టో ఫాలో కాలేదని, మేనిఫెస్టోలో చెప్పినవి చేయలేదని ఈ సభలో, అప్పుడప్పుడు బయట కూడా మమ్మల్ని చాలాసార్లు కామెంట్లు చేశారు. అందుకు సమాధానంగా ఇవన్నీ చెబుతున్నాను. మేనిఫెస్టోను నేను పర్సనల్‌గా అన్ని శాఖలకు పంపించాను. మేనిఫెస్టోను తయారుచేసినపుడు కూడా నేను ప్రముఖంగా వ్యవహరించాను. అందులో నేను ముఖ్య పాత్ర వహించాను. మిగతావారు సలహాదారులుగా ఉన్నారు. మేనిఫెస్టోలో ఏ పదం ఎక్కడ ఉందో క్షుణ్ణంగా తెలుసు కాబట్టి కాపీలు తీయించి ప్రతి ఒక్క శాఖకు పంపించాను. మీరు ఏ శాఖ కార్యదర్శినైనా అడిగి తెలుసుకోవచ్చు. ఇంతకు ముందు గౌరవసభ్యులు అడిగినట్లుగా 2015-16లోనే నేనే పర్సనల్‌గా కాపీలు తీయించి సర్క్యులేట్ చేశాను. అవన్నీ మీరందరూ చదువుకొని వీలైనంతవరకు ఇవ్వమని కూడా అన్ని శాఖల కార్యదర్శులకు ఆదేశించడం జరిగింది. దానిని ఆధారం చేసుకొని 2015-16లో బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి. యువతకు సంబంధించి ఒకటి రెండు హామీలు మేనిఫెస్టోలో పొందుపరచినవి మిగిలాయి. అవి కాక ఇంకో రెండు, మూడు ఉండవచ్చు. మాకుండే రెండున్నర సంవత్సరాల కాలంలో మేనిఫెస్టోలో పొందుపరచిన హామీలు పూర్తి చేయాలి.

(వైఎస్సార్‌సీపీ సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డినుంచి అంతరాయం)

మీరంతా పూర్తిగా విన్న తరవాత ప్రశ్నలు అడిగితే నేను మరలా సమాధానం చెబుతాను. అందుకు నాకేమీ సమస్య లేదు. దయచేసి మీరు వినండి. మీ నాయకుడు నవ్వుతున్నారు. నవ్వితే మాకు నష్టం ఏమీ లేదు. ఆయన ఆరోగ్యం కూడా బాగుంటుంది.

(వైఎస్సార్‌సీపీ సభ్యుల నుంచి అంతరాయం)

మా ప్రభుత్వ హయాంలో సమాజంలో ఉండే ప్రతిఒక్కరూ కూడా సంతోషంగా ఉండాలనే మేం కూడా అనుకుంటున్నాం. మీరు కూడా సంతోషంగా ఉంటే ఫర్వాలేదు. మీరు సంతోషంగా లేకపోతే అనేక సమస్యలు వస్తాయి కాబట్టి మీరు సంతోషంగా ఉండండి. మాకు కూడా అనందంగా ఉంటుంది.

(వైఎస్సార్‌సీపీ సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డినుంచి అంతరాయం)

మీరెందుకు వెనుకనుండి కామెంట్లు చేస్తారు? మీరు నేను చెప్పినది విన్న తర్వాత కావాలంటే వివరణలు అడగండి. నేను అర్ధరాత్రి అడిగినా చెబుతాను. గతంలో మేం తెల్లవారుజామున మూడు గంటలవరకు సభను నిర్వహించి, చర్చించి బడ్జెట్ ఆమోదించుకున్నాం. సభాపతిగారు సమయం ఇవ్వాలే గాని ఎపుడైనా చెబుతాం. దయచేసి మధ్యలో అంతరాయం కల్పించవద్దు. ఆ విధంగా 2015-16వరకు చేశాం. బడ్జెట్‌లో అన్నీ పెట్టారా అంటే అన్నీ పెట్టలేం. అప్పుడు ఉండే ప్రభుత్వ ఆదాయం అంటే ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో చూడాలి. అది బడ్జెట్ ప్రాక్టీస్. మన దేశమే కాదు ఏ దేశమైనా, ఏ రాష్ట్రమైనా అదే విధానం పాటిస్తుంది. అప్పుడు వచ్చిన బడ్జెట్‌లో మేం వీలైనంతవరకు అన్నీ అటెంప్ట్ చేయడం జరిగింది. ఉదాహరణకు రుణ మాఫీ గురించి కూడా ప్రయత్నం చేశాం. రుణమాఫీలో ఎవరికి ఉండే వాదన వారికుంటుంది. మీ వాదన మీకుంటుంది, మా వాదన మాకుంటుంది. ప్రస్తుతమున్న సిస్టమ్‌లో కొంతవరకు ఇవ్వగలుగుతాం, ఇంకా కొంత చేస్తాం. నేను పూర్తిగా ఫిగర్స్ జోలికి వెళ్లడంలేదు. బడ్జెట్ ఇన్ బ్రీఫ్‌లో వివరాలన్నీ ఉంటాయి. బడ్జెట్ ప్రసంగంలోని చివరి పేజీలో కేటాయింపులుంటాయి. ఖర్చులు కావాలంటే బడ్జెట్ ఇన్ బ్రీఫ్ ఉంటబుంది. బడ్జెట్ అంచనాలు, సవరించిన బడ్టెట్ అంచనాలు ఆయా మొత్తాల రీకన్సిలియేషన్ అయిన తరవాత వస్తాయి, రిజర్వ్ బ్యాంక్ రిపోర్టు కూడా వస్తుంది. అవన్నీ పోల్చి చూసుకోవచ్చు. సవరించిన బడ్జెట్, అంచనాలలో పెట్టారు కానీ, అదంతా ఖర్చు పెట్టారా? అంటే బడ్జెట్ అంచనాలు, సవరించన బడ్జెట్ అంచనాలు, ఖర్చు పూర్తిగా నూరు శాతం కాదు. బడ్జెట్ సాధారణంగా ఫిబ్రవరి నెలలో పెడతాం.

(వైఎస్సార్‌సీపీ సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డినుంచి అంతరాయం)

జగన్మోహన్‌రెడ్డిగారూ, మీరైనా చెబితే బాగుంటుంది. మీరు అడిగిన అన్నింటికీ సమాధానం చెబుతున్నాను. మీరు బడ్జెట్ అంచనాలు, సవరించిన అంచనాల గురించి అడిగారు కాబట్టి చెబుతున్నాను. మీరు కన్విన్స్ అయితే కండి, లేకపోతే మీరు మానుకోవచ్చు. నాకు అభ్యంతరమేమీ లేదు. బడ్జెట్ అంచనాలు, సవరించిన అంచనాలు ఎందుకు చేస్తామంటే ఫిబ్రవరిలో సహజంగా బడ్జెట్ పెడతాం. ఫిబ్రవరిలో బడ్జెట్ పెట్టుకున్న తరవాత మార్చి నెలాఖరుకు ఆ మొత్తం ఖర్చు కావాలి. పాత ఖర్చులను చూసి రఫ్‌గా సవరించిన అంచనాలు తయారుచేసుకోవాలి. ఆ విధంగా సవరించిన అంచనాలు పెడతాం. ఫైనల్‌గా అకౌంట్స్ ఎపుడు వస్తాయంటే కాగ్‌వారు ఆడిట్ చేసిన తరవాత మాత్రమే వస్తాయి. అప్పుడు మీరు విమర్శిస్తే బాగుంటుంది. అందువలన ఇప్పుడు మా సమాధానం ఇలాగే ఉంటుంది. పుస్తకంలో ఎంత ఉంటుందో అంతే ఉంటుంది. 31 మార్చి వరకు సవరించిన అంచనాలు ఉంటే ఆ మొత్తం ఖర్చు పెట్టడానికి ఉంటుంది. ఒకవేళ వంద రూపాయలు కేటాయించి కేవలం 50 రూపాయలు ఖర్చు అయితే మిగిలిన 50 రూపాయలను సవరించిన అంచనాలలో పెడితే ఫైనల్ అకౌంట్స్ సమయంలో అంతకంటే ఎక్కువ కావచ్చు, తక్కువ కూడా కావచ్చు.

ఇందాక ఎస్సీ సంక్షేమ శాఖా మంత్రిగారు చెప్పారు. సబ్‌ప్లాన్ పెడితే ఇప్పటివరకు నేను సమీక్షించినంతవరకు అన్ని శాఖలు కలిపి తమ బడ్జెట్‌లో 60శాతం కూడా ఖర్చు పెట్టలేదు. కొన్ని శాఖలు పూర్తిగా ఖర్చుపెట్టాయి. కొన్ని శాఖలు బడ్జెట్‌కు మించి ఖర్చుపెట్టాయి. వాటికి రీఅప్రాప్రియేషన్ చేయాల్సి ఉంటుందని చెప్పాను. నేను సమీక్షించేనాటికి కేవలం 60శాతం మాత్రమే ఖర్చుపెట్టారు. ఆ విషయాన్నే మీరు చెబుతున్నారు. అందులో కొన్ని సమస్యలున్నాయి. కొన్ని బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. మార్చి 31లోపు వీలైనంతవరకు క్లియర్ చేస్తాం. వచ్చే ఆదాయాన్ని బట్టి బిల్లుల చెల్లింపు ఉంటుంది. ఖజానాకు వచ్చే ఆదాయాన్ని బట్టి చెల్లింపులు ఉంటాయి. కొన్నిసార్లు బిల్లుల చెల్లింపు ఆలస్యం కావచ్చు. ఈ నెలాఖరుకు బిల్లులన్నీ క్లియర్ చేస్తాం. అన్ని శాఖలు కలిపి సబ్‌స్టాన్షియల్ అమౌంట్ చూసుకొని వచ్చిన మొత్తాన్ని అన్ని శాఖలకు పంచి క్లియర్ చేయడం జరుగుతుంది. అప్పుడు మాత్రమే ఫైనల్ అకౌంట్స్ వస్తాయి. కేటాయించిన మొత్తాలు వినియోగించారా లేదా అనేది కాగ్ చూస్తుంది. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా ప్రతిపక్ష పార్టీకి చెందినవారే ఉన్నారు. వారు ఆడిట్ అభ్యంతరాలు లేవనెత్తితే పిఎసి సమీక్షించే అవకాశం ఉంటుంది. ఇది బడ్జెటరీ సిస్టంలో జరిగే విధానం. అన్ని దేశాలలోను, అన్ని రాష్ట్రాలలోనూ జరిగే విధానం ఇదే. ఈ విధానంలో మాత్రమే వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.1,56,000కోట్లు పైచిలుకు బడ్జెట్‌లో పెట్టుకున్నాం.

గత సంవత్సరం అనగా 2015-16 బడ్జెట్ గురించి గౌరవసభ్యులు, వారి పేర్లు చెప్పలేను గానీ చాలామంది మాట్లాడారు. ఒకసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోగానీ, గత మూడు సంవత్సరాల నుంచి గానీ చూస్తే నేను అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో మా పార్టీ అధికారంలో ఉన్న కాలంలో ఎక్కువ కాలం నేను ఆర్థికశాఖమంత్రిగా ఉన్నాను. ఆ తరవాత

ప్రధాన ప్రతిపక్షంలో కూడా ఉన్నాను. నేను స్టడీ చేసిన కాలంలో గత 20నుంచి 30 సంవత్సరాల కాలంలో అనగా గతంలో రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో కూడా అంటే గత కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో ఎప్పుడైనా, ఎవరైనా నూరు శాతం బడ్జెట్ ఖర్చు పెట్టిన సందర్భం ఒకటైనా ఉంటే చెప్పండి. కనీసం గత పది సంవత్సరాల సగటు చూస్తే కనీసం 85శాతం బడ్జెట్ కూడా ఖర్చు పెట్టలేదు. ప్రణాళికా వ్యయంలో చూస్తే కనీసం 15 నుంచి 20శాతం ప్రతి సంవత్సరం మిగులుతుంది. గత పది సంవత్సరాల కాలంలోనే కాదు అంతకు ముందు మేం అధికారంలో ఉన్నప్పుడు కూడా అలాగే జరుగుతుంది. దానిని ఎవరూ కాదనడంలేదు. ఎక్స్‌పెండిచర్ ప్రాసెస్ అలాగే ఉంటుంది. కానీ మొట్టమొదటిసారిగా 2015-16 బడ్జెట్ చూస్తే 110శాతం ఖర్చు పెట్టాం.

(అధికారపక్ష సభ్యులు చప్పట్లు కొడుతూ హర్షం వ్యక్తం చేశారు)

We have crossed the budget allocation, కొన్ని శాఖలలో నూరు శాతం వ్యయం చేయకపోవచ్చు. కొన్ని శాఖలు నూరు శాతం పైగా ఖర్చు చేయవచ్చు. కానీ ఓవరాల్‌గా చూస్తే మొత్తం బడ్జెట్‌లో వంద శాతానికి పైగా ఖర్చు పెట్టిన కార్యక్రమం గత 40 సంవత్సరాల కాలంలో ఒక్క తెలుగుదేశం ప్రభుత్వ పాలనలోనే అనగా 2015-106లోనే జరిగిందని మనవి చేస్తున్నాను. ఫిగర్స్ కావాలంటే కూడా చెబుతాను. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా బడ్జెట్‌లో పొందుపరచినది రూ.1,35,000కోట్లు కాగా ఇప్పటికి సవరించిన అంచనాల కింద చూపించినది రూ.1,32,000కోట్లు. ఇవి సవరించిన అంచనాలు మాత్రమే. I told the Officers also, ఇంకా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి కాబట్టి అవి చెల్లించాలి. I am sure that we are going to cross 100% expenditure of this budget. కొన్ని సంక్షేమ శాఖలలో 5నుంచి 10శాతం వరకు షార్ట్‌ఫాల్ ఉంటుంది. కనుక మేం అన్ని శాఖలకు ఆయా శాఖలలోనే రీఅప్రాప్రియేషన్ చేసుకోమని ఆదేశాలిచ్చాం. ఒక పథకం నుంచి మరో పథకానికి మార్చుకోవడానికి కూడా అంతర్గతంగా శాఖలోనే మార్చుకోవడానికి కూడా అనుమతినిచ్చాం. అప్పుడు కూడా ప్రణాళికా వ్యయం, ప్రణాళికేతర వ్యయం అని ఉండదు. ప్రణాళికేతర వ్యయం నుంచి ప్రణాళికా వ్యయానికి మార్చుకోవచ్చు. ప్రణాళికా వ్యయం నుంచి ప్రణాళికేతర వ్యయానికి అనుమతించరు. కానీ మంచి పథకమైతే మార్చుకోమని ముఖ్యమంత్రిగారు అనుమతిచ్చారు. ప్రణాళికా వ్యయం, ప్రణాళికేతర వ్యయం కలుపుకోమని చెప్పారు. ఎందుకంటే అభివృద్ధికోసం ప్రభుత్వం కేటాయించిన నిధులు నూరుశాతం ఖర్చుచేయాల్సిన అవసరముందని చెప్పినపుడు వారు జాగ్రత్తలు తీసుకున్నారు. సంక్షేమ రంగంలో వచ్చిన సమస్య ఏమిటంటే వారి శాఖల బడ్జెట్‌లో ఎక్కువ శాతం ఉపకారవేతనాలకు ఉంటుంది. అవి వెంటనే క్లెయిం చేయాలి. వాటిని ఎవరూ ఆపలేరు. అవి తప్పకుండా చెల్లించాలి 31 మార్చిలోపు ఉపకారవేతనాలు ఇవ్వవలసిందే. ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి నేను తరవాత చెబుతాను. ఇవన్నీ ఇవ్వవలసినవి కాబట్టి ఇస్తున్నాను.

**4.30 pm**

అధ్యక్షా, వెల్ఫేర్ డిపార్ట్‌మెంటులో కన్‌స్ట్రక్షన్స్ దగ్గర సమస్య వస్తోంది. బిల్డింగులు గానీ, హాస్టల్స్ గానీ కన్‌స్ట్రక్షన్ చేసేటప్పుడు సమస్య వస్తోంది. ఎందుకంటే వాళ్లకు పరిపూర్ణమైన వింగ్ ఉండదు. ఒకవేళ వింగ్ ఉన్నప్పటికీ మనకు పాత సిస్టమ్ ఇంకా కంటిన్యూ అవుతోంది. దానిని మార్చమని చెప్పాం. బడ్జెట్ శాంక్షన్ అయిన తరువాత, మేము డబ్బులు రిలీజ్ చేసిన తరువాత కొన్ని డిపార్ట్‌మెంట్లలో ఎస్టిమేట్ చేస్తారు. అక్కడ lacuna ఉంది. డబ్బులు ఇచ్చిన తరువాత ఎస్టిమేషన్ చేస్తే పుణ్యకాలం అంతా పూర్తవుతుంది. అందువలన ఈ సిస్టమ్ లేకుండా అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ చేసుకునేటప్పుడు వెంటనే మొదలు పెట్టే విధానాన్ని అవలింబించేలా అన్ని శాఖలకు చెబుతూనే ఉన్నాం. మేము ఎప్పుడు రిలీజ్ చేస్తే అప్పుడే వాళ్లు స్కీము మొదలు పెట్టడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి అడ్మినిస్ట్రేటివ్ సిస్టమ్ అంతా మార్చడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఫీజు రీయింబర్స్‌మెంటు గురించి చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంటుకు గానీ, ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్‌కు గానీ ఒక సిస్టమ్‌ను అడాప్ట్ చేశాం. గత ప్రభుత్వాల 10 సంవత్సరాల కాలంలో ఫీజు రీయింబర్స్‌మెంటు ఎంత బాకీ ఉందో ఒకసారి చెప్పండి. గత ప్రభుత్వాల 10 సంవత్సరాల కాలంలో ఇన్సెంటివ్స్ దాదాపుగా రూ.2000 కోట్లు బయట బాకీ ఉంటే, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు అవసరమనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం అన్నీ ఇండస్ట్రీలకు ఇన్సెంటివ్ ఇచ్చేయడం జరిగింది. రూ.200 కోట్లు మరలా రిలీజ్ చేస్తున్నాం. అది కాకుండా ఇంకా రూ.1400 కోట్లు నా దగ్గర పెండింగ్ ఉంది. ఇవన్నీ రిలీజ్ చేసి ఇండస్ట్రీలను డెవలప్ చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశం. MSMEs కి సంబంధించి స్పెషల్ అథారిటీ పెట్టడానికి కారణం దాదాపుగా అన్నీ MSMEs గత పది సంవత్సరాల ప్రభుత్వంలో కాదు, ఏ ప్రభుత్వంలో మొదలు పెట్టినప్పటికీ కూడా, మా ప్రభుత్వంలో మొదలు పెట్టినవి కూడా అన్నీ doldrums లో ఉన్నాయి. ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ రానట్లైతే ఇండస్ట్రియల్ సెక్టార్‌లో ఇంప్రూవ్‌మెంటు రాదు, గ్రోత్ రాదు. ఇండస్ట్రియల్ సెక్టార్ ఎందుకు ఇంపార్టెంట్ అంటే ఆ సెక్టార్ మరొక వైపు ఉపాధిని కల్పించే సెక్టార్. సర్వీసు సెక్టార్ కూడా ఎంప్లాయ్‌మెంటు క్రియేట్ చేసే సెక్టార్. ఈ రెండూ ప్రధానంగా తీసుకోవడం జరిగింది. దీనికంటే ముందు అగ్రికల్చర్ సెక్టార్. అగ్రికల్చర్ సెక్టార్‌కి వెళ్లే ముందు ఈ విషయం చెప్పాలి. పిఏసి ఛైర్మన్ గారు, గౌరవ ప్రతిపక్ష నాయకులు, మిగతా వాళ్లు కూడా అడగటం జరిగింది. ఇది సమాజానికి సంబంధించిందని నేను మొదట్లోనే చెప్పాను. సమాజంలో ఉండే సమస్యలన్నీ ప్రతిబింబించే బడ్జెట్‌గా తయారు చేసుకోవడం జరిగింది. కొంత మంది ఒప్పుకోవచ్చు, కొంత మంది ఒప్పుకోకపోవచ్చు. By and large public అంతా నాకు వచ్చిన ఫీడ్ బ్యాక్ ప్రకారం రాష్ట్రంలోని పబ్లిక్ గానీ, మేధావుల నుంచి బడ్జెట్ సమతుల్యంగా ఉంది, అందరికీ సమానంగా ఉందనే ఫీడ్‌బ్యాక్ ఒకటి వచ్చింది. సాధారణంగా ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ కూడా తీసుకుంటాము. ఈ సమాజంలో ఉండే ప్రతీ ఒక్కరినీ ఉద్యోగులతో సహా అందర్నీ బడ్జెట్‌లో టచ్ చేశాం. ఉద్యోగులకిచ్చిన బెనిఫిట్స్ కూడా దాంట్లో చెప్పడం జరిగింది. ప్రతీ ఇష్యూ బడ్జెట్‌లో టచ్ చేయడం జరిగింది. ఒకటి, రెండు ఇష్యూస్ ఏమైనా ఉన్నా అవి బడ్జెట్‌లో ఉండాలనేమీ లేదు. ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకుంటే దానికి ఎట్లా అడ్జస్ట్ చేయాలో చూసి చేస్తాం. దాంట్లో పెద్ద సమస్యేమీ లేదు. కొంత మంది సభ్యులు వెయ్యి రూపాయలు ఖర్చవుతుంటే మీరు ఐదొందల రూపాయలే పెట్టారు అని చెప్పారు. బడ్జెట్ సిస్టమ్‌లో రెండు రకాలుంటాయి. పూర్తి స్థాయిలో డబ్బులు పెట్టడం ఒకటుంటుంది. అంటే రెవెన్యూ పూర్తిగా మనకు వస్తే ఎవరికి ఎంత ఇవ్వాలో అంతా ఇచ్చేస్తాం. మనకు

రెవెన్యూ డెఫిసిట్ ఉందని సభ్యులు చెప్పారు. మనకు రెవెన్యూ డెఫిసిట్, ఫిస్కల్ డెఫిసిట్ ఉంది. ఎఫ్ఆర్‌బిఎం యాక్టు ప్రకారం ఈ డెఫిసిట్ ఎక్కువ పెరిగినా ప్రమాదం ఏర్పడుతుంది. అందుచేత డెఫిసిట్, ఫిస్కల్ డెఫిసిట్, Borrowings కంట్రోల్ చేసుకోవాలి. ఇవన్నీ కంట్రోల్ చేసుకోకపోతే మన క్రెడిబులిటీ కూడా దెబ్బతింటుంది. అందుచేత fiscal consolidation పేరుతో ఇవన్నీ చూసుకోవలసిన అవసరముంటుంది. నిన్న ఎవరో సభ్యులు మాట్లాడారు. పాపులేషన్ 5 కోట్లుంది, కానీ 5 కోట్లకు మీరు వెయ్యి కోట్ల రూపాయలే పెట్టారు కాబట్టి రూ.1000 కోట్లను 5 కోట్ల మందికి విభజిస్తే వాళ్లకు వచ్చేది ఎంత అని చెప్పారు. బడ్జెట్‌లో అట్లా లెక్కేయరు. అంచలంచెలుగా అందరికీ డెవలప్ చేసుకుంటూ వెళతారు. రోడ్డు ఉందంటే ఆ ఊరిలో ఉండే పది రోడ్లను ఒకేసారి వేయలేము. ఒక రోడ్డో, రెండు రోడ్లో వేస్తారు. మరలా తరువాత వేస్తారు. ఎందుకంటే ఈ సిస్టమ్ అట్లా నడుస్తూ ఉంటుంది. Budgetary allocations ఎట్లా ఉంటాయంటే, ఒకసారి 100 శాతం ఖర్చయ్యే చోట 100 శాతం నిధులు కేటాయించగలిగితే మనం కేటాయిస్తాం. ఒకవేళ 100 శాతం నిధులు మనమివ్వలేకపోతే టోకెన్ గ్రాంటుగా రూపాయి పెట్టినా మన అసెంబ్లీ శాంక్షన్ ఇచ్చిందని అర్థం. అసెంబ్లీ శాంక్షన్ ఇచ్చిందా లేదా అనేది ముఖ్యం. అసెంబ్లీ శాంక్షన్ లేకుండా ఎట్లా ఖర్చు పెడతారు. ఒకవేళ ఖర్చు పెడితే మనకు రాజ్యాంగం ప్రకారంగా రీఅప్రాప్రియేషన్ చేసుకునేందుకు ఒక పవర్ ఉంది. అందుకనే మనకు సప్లిమెంటరీ అకౌంట్స్ మరలా వస్తాయి. ఈ పవర్‌ను ఉపయోగించుకుని ఫైనాన్షియల్ సిస్టమ్‌ను కూడా కంట్రోల్ చేసుకోవాలనే ఉద్దేశంతో ఒక స్కీముకి వెయ్యి రూపాయలు పెట్టొచ్చు. ఒక స్కీముకి వంద రూపాయలే పెట్టొచ్చు. ఏది పెట్టినా ఆ స్కీముని ఈ సంవత్సరంలో తీసుకుంటున్నామనే అర్థం వచ్చే విధంగా బడ్జెట్ ఉంటుంది. అది కొంతమందికి క్లారిఫికేషన్. ఈ విధంగా మనం బడ్జెట్ పెట్టుకోవడం జరిగింది. బడ్జెట్‌లో మనం రూ.1,56,000లు పై చిలుకు కోట్లు పెట్టాము. అంటే దాదాపుగా 15 శాతం గ్రోత్ గత సంవత్సరం కంటే ఉంది. ఈ సంవత్సరం కూడా అంత కంటే ఎక్కువ ఖర్చు పెడతాం.

ఇందాక విష్ణుకుమార్ రాజు గారు చెప్పినట్లుగా మాకు కేంద్ర ప్రభుత్వం కూడా సాయం చేస్తోంది. రీఆర్గనైజేషన్ యాక్టు ప్రకారం ఏవైతే మనకు రావలసినవి ఉన్నాయో అవి కూడా ఇస్తున్నారు, ఇన్‌స్టిట్యూషన్స్ కూడా ఇస్తున్నారు. పోలవరానికి నిధులు కూడా ఇస్తున్నారు. EAP లో రూ.32,000 కోట్లకు సంబంధించి ప్రతిపాదనలు కూడా పంపించాం. దాంట్లో వాటర్ స్కీము గానీ, రోడ్డు స్కీము గానీ వివిధ రకాలైన comprehensive స్కీములన్నీ పంపించాం. నిన్న రూ.4000 కోట్లు రోడ్ల కొరకు ఇచ్చారనే ప్రకటన వచ్చింది. ఈ విధంగా ప్రతీ రోజూ వస్తున్నది. Crux of the problem ఏమిటంటే 2014-15 లో ఉన్న రెవెన్యూ డెఫిసిట్ మనకు రావాలి. క్యాలిక్యులేషన్ దగ్గర వాళ్లకు, మనకు తేడా వచ్చింది. C.A.G. కి Government of India కి తేడా రావడంతో ఫైనల్‌గా రూ.7000 కోట్ల కంటే ఎక్కువ ఇవ్వలేమని Government of India indication అది. మీకేమైనా ఇండికేషన్ ఉందా అని పిఏసి ఛైర్మన్ అడిగారు. ఇంత డబ్బు పెట్టేసారు, ఇండికేషన్ ఉందా అంటే ఇండికేషన్ ఉంటుంది. ఈ ఇండికేషన్ పెట్టడానికి ప్రధాన కారణం ఏమిటంటే సాధారణంగా మనం బడ్జెట్ పెట్టిన తరువాత కేంద్ర బడ్జెట్ పెట్టేవాళ్లు. ఇప్పుడు రివర్స్ అయింది. సెంట్రల్ బడ్జెట్ ముందు పెట్టారు. మన బడ్జెట్ తరువాత పెట్టాం. కాబట్టి వాళ్ల బడ్జెట్‌లో పెట్టిన స్కీములు చూసినా రాష్ట్రానికి ఏమి వస్తున్నాయి, మన రాష్ట్రానికి devolutions ఎంత వస్తాయి, Grant-in-Aid ఎంత వస్తుంది ఇవన్నీ ఎస్టిమేట్ చేసుకోవడానికి చాలా వెసులుబాటు కలిగింది కాబట్టి, అవన్నీ ఎస్టిమేట్ చేసుకుని రూ.1,56,000 కోట్లతో పూర్తి స్థాయి బడ్జెట్‌ను తయారు చేసుకోవడం జరిగింది. మనకు గ్రాంట్ ఇన్

ఎయిడ్‌లో 14th Finance Commission ప్రకారంగా 42 శాతం అన్ని రాష్ట్రాలకూ వస్తుంది. దాంట్లో మన భాగం 4.3 శాతం వస్తుంది. లేదంటే 58 శాతం Government of India కి ఉండిపోతుంది, 42 శాతం సెంట్రల్‌పూల్‌లో రాష్ట్రాలన్నింటికీ వస్తుంది. అందులో భాగంగా మనకు 4.3 శాతం వస్తుంది. అంటే దాదాపుగా రూ.30,000 కోట్లు వస్తుంది. ఇవన్నీ devolution కాకుండా గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ ఎక్కువ వస్తుంది. మన రాష్ట్రానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఎక్కువ నిధులిస్తున్నారు. ఆ స్కీములకి ఎక్కువ నిధులివ్వమని అడుగుతున్నాం. 14th Finance Commissionలో వాళ్లు చేసింది ఏమిటంటే వాస్తవానికి అన్ని రాష్ట్రాలకూ 60 : 40 రేషియో అప్లై చేశారు. ఇంతకు ముందు 75 : 25 రేషియో ఉండేది. కొన్ని 100 ఉండేది. కొన్ని 90 : 10 రేషియో ఉండేది. మొత్తం మీద 75 స్కీములన్నింటినీ క్లబ్ చేసి 24 స్కీములుగా పెట్టారు. దాంట్లో sharing pattern కూడా మార్చేసారు. ఓవరాల్‌గా దేశం మొత్తం మీద 60 : 40 రేషియో లేదా 50 : 50 రేషియో ఈ విధంగా పెట్టారు. CSS లో ఒకవైపు 42 శాతం ఇస్తామని, మరోవైపు షేరింగ్ ప్యాట్రన్ మార్చేసరికి మనకు బర్డెన్ ఎక్కువ పడింది. అందువల్ల ముఖ్యమంత్రి గారిని తప్పకుండా అందరూ అభినందించాలి. పోలవరానికి వంద శాతం నిధులు కేంద్రం నుంచి వచ్చేలా తీసుకు రాగలిగిన ముఖ్యమంత్రి మన ముఖ్యమంత్రి గారు.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు బల్లలు చరుస్తూ హర్షం వ్యక్తం చేశారు)

ముఖ్యమంత్రి గారు పోలవరం ప్రాజెక్టుకు ఎన్ని సార్లు తిరిగారో నిన్న చెప్పారు. ఏడు మండలాలను కలపడం గానీ, డబ్బులు తీసుకురావడం గానీ... పోలవరానికి వంద శాతం నిధులు ఇచ్చే పరిస్థితి లేకపోతే కేంద్ర ప్రభుత్వాన్ని కన్విన్స్ చేసి తీసుకువచ్చారు. అప్పు తెస్తారని ఇందాక ఎవరో సభ్యులు చెప్పారు. పోలవరం మీద అప్పు తెచ్చినా ఆ అప్పును కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. వడ్డీ కూడా కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. వాళ్లు ప్రాజెక్టు చేసి మనకు అప్పజెబుతారు. మానిటరింగ్ కూడా పోలవరం అథారిటీ చూసుకుంటారు. అందుచేత ఆ విధంగా మనం విజయవంతమయ్యాం. ఏడు మండలాలు మనకు వచ్చాయి. గ్రాంట్ ఇన్ ఎయిడ్ కూడా సిఎస్ఎస్‌లో వచ్చింది. 14వ ఆర్థిక సంఘం ప్రకారంగా ఈఏపి మనం కూడా ఎక్కువ భరాయించవలసి వచ్చింది. అయితే దీంట్లో ప్రయత్నం చేసిన తరువాత 90 : 10 రేషియోలో ఈఏపిలన్నీ ఇస్తామనే ఒక సూచన ఇచ్చారు. అందుకనే మనల్ని వెంటనే పంపించమంటే రూ.32,000 కోట్లకి సంబంధించిన స్కీములన్నింటికీ ప్రతిపాదనలు పంపించడం జరిగింది.

4.40PM

రెండు మూడు క్లారిఫికేషన్స్ అడిగితే ఆ క్లారిఫికేషన్స్‌ని కూడా గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు ఇచ్చాము. అది కూడా మనకు వచ్చినట్లయితే అవి కూడా యాడవుతాయి. అదేవిధంగా రెవెన్యూ డెఫిసిట్‌కి సంబంధించి ఇందాక చెప్పాను. దాదాపుగా మనకు రూ.13 వేల కోట్ల వరకు సీఏజీ వాళ్లు రఫ్‌గా ఎస్టిమేట్ చేశారు, దానిని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతోటి చర్చించాము. అయితే ఏడెనిమిది వేల కోట్లకు మించి ఇచ్చేటట్లు కనిపించడం లేదు. ఏదేమైనప్పటికీ still we are pursuing with the Government of India to get the Rs.13,000 crores. ఇప్పటికిచ్చింది

దాదాపు 3900 కోట్ల పై చిలుకు ఇచ్చారు. అంటే దగ్గరదగ్గర రూ.4 వేల కోట్లు ఇచ్చారు. మరో మూడునాలుగు వేల కోట్లు వస్తాయని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాం. అది కూడా వెనులుబాటుగా ఉంటుంది. ఆ విధంగా 2014-15 సంవత్సరానికి సంబంధించిన రెవెన్యూ డెఫిసిట్, రిసోర్స్ గ్యాప్, ఆ యాక్ట్ ప్రకారం రావాల్సినవి ఒక టెన్ ఉంటాయి. మనకు ఎప్పుడూ కూడా ఈ రెవెన్యూ డెఫిసిట్ అనేది ఈరోజేకాదు ప్రతి సంవత్సరం ఉంటుంది. అన్ని రాష్ట్రాలకూ ఉండదు. నాలుగు రాష్ట్రాలకు మాత్రమే రెవెన్యూ డెఫిసిట్ ఉంది. 14వ ఫైనాన్స్ కమీషన్, ఎండ్ ఆఫ్ ది ఇయర్ వచ్చేటప్పటికీ అన్ని రాష్ట్రాలకు సర్‌ప్లస్ అవుతున్నాయి. ఇంకా మన రాష్ట్రం డెఫిసిట్‌లో ఉంటుంది. బైఫర్‌కేషన్ అయిన తర్వాత మనం ప్రత్యేక రాష్ట్రం అయ్యాం కాబట్టి, అది ఇంకా డెఫిసిట్‌లో, రెవెన్యూ డెఫిసిట్‌లో ఉంటుందనేది 14 ఫైనాన్స్ కమీషన్ యొక్క ఎస్టిమేషన్. ఆ కమీషన్ రికెమండేషన్ ప్రకారమే ప్రతి సంవత్సరం మనకు నిధులు వస్తున్నాయి. అందుచేత ఇప్పుడే మనకు వచ్చింది ఏదైతే ఉందో, వీలైనంతవరకు రెవెన్యూ డెఫిసిట్‌లో చాలా వరకు కంట్రోల్ చేసుకుంటూ వస్తున్నాము. ఆ విధంగా కంట్రోల్ చేయడం వలన ఈ సంవత్సరం దాదాపు రూ.450 కోట్లు రఫ్‌గా రెవెన్యూ డెఫిసిట్ ఉన్నట్లు ఈ బడ్జెట్ ఎస్టిమేట్‌లో చూపించాము. అది పెరగొచ్చు లేక తగ్గొచ్చు. ఈ రెవెన్యూ డెఫిసిట్ అనేది which is all basing on revenue's inflow. మన దగ్గర నుంచి కానీ గవర్నమెంటు ఆఫ్ ఇండియా నుంచి గానీ వచ్చే ఇన్‌ఫ్లోను చూసుకొని చేస్తాం. కానీ రఫ్‌గా రూ.400 కోట్లు ఈ సంవత్సరం రెవెన్యూ డెఫిసిట్ ఉంటుందని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము. అదేవిధంగా Fiscal Deficit కూడా, Fiscal Deficit అంటే nothing but financing or borrowing. Fiscal Deficit అంటే ఓవరాల్ ఎక్స్‌పెండీచర్, ఓవరాల్ రెవెన్యూ రిసీట్స్‌ని చూసిన తర్వాత ఎంత బ్యాలెన్స్ ఉంది, ఎక్కడెక్కడ మనకు డబ్బులు లేవు అనేది తెలుసుకుంటే, తప్పకుండా Fiscal Deficit ఫైనాన్సింగ్ అంతా బారోయింగ్స్‌లో వస్తుంది. అందుచేత బారోయింగ్స్‌కి ఈరోజు బడ్జెట్‌లో రూ.23 వేల కోట్ల చిల్లర పెట్టాము. గత సారి కూడా రూ.19 వేల కోట్లు చిల్లర ఇప్పటికే బారో చేశాము. ఇంకో రెండుమూడు వేల కోట్లు బారో చేయాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా ఈ సంవత్సరం దగ్గర దగ్గర రూ.24 వేల కోట్లు బారో చేయాల్సి వస్తుంది. ఇది మన జిఎస్‌డిపికి లింక్ పెడతారు. ఎందుచేతంటే, ఫైనాన్షియల్ పేరామీటర్స్‌ని చూసేటప్పుడు, రెవెన్యూ డెఫిసిట్ జిఎస్‌టిపి ఎంత ఉంది? అదే విధంగా Fiscal Deficit జిఎస్‌టిపి ఎంత ఉందనేది చూస్తారు. Fiscal Deficit జిఎస్‌టిపి గురించి ఇందాక పీఏసీ ఛైర్మన్ గారు చెప్పారు.

Fiscal Deficit as percentage to GSTP చూస్తే, ఎఫ్ఆర్‌బిఎం యాక్ట్ ప్రకారం 3 పర్సెంటు ఉండాలి. I do agree. అది 5 పర్సెంటు, 6 పర్సెంటు ఉంటే వాళ్లే అనుమతించరు. ఇప్పుడు ఇండియాలో ఉన్న అన్ని రాష్ట్రాలు గానీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో వచ్చిన సిస్టంలో ఏమంటే, ఎక్స్‌పెండీచర్ ఓవర్‌గా అయిపోవడం వల్ల Fiscal Deficits పెరుగుతున్నాయి. ఎందుచేతంటే ఆరోజు నేను ఫైనాన్స్ మినిష్టర్‌గా ఉన్నాను. ఎఫ్ఆర్‌బిఎమ్ యాక్ట్‌ను తీసుకొచ్చినప్పుడు నేనే యాక్ట్‌ను తయారు చేశాము. అప్పుడు యాక్టును తయారు చేయడానికి కూడా, ఇట్లాగే విచ్చలవిడిగా Fiscal Deficits, Revenue Deficits విచ్చలవిడిగా పోతున్నాయి. ఫైనాన్షియల్ కండీషన్స్

విషయంలో, అన్ని రాష్ట్రాలు దెబ్బతింటున్నాయనే ఉద్దేశంతో, ఆ రోజు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను ఎంఓయుస్ ఎంటరవ్వమన్నారు. ఎంఓయుస్ ఎంటరై, మీరు కంట్రోల్లో పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. మీరు ఎఫ్ఆర్బిఎమ్ యాక్టును తీసుకురావాల్సిన అవసరం ఉంది. అలాగే సెంట్రల్లో కూడా ఎఫ్ఆర్బిఎమ్ యాక్టును తీసుకొస్తామన్నారు. ఈరోజు సెంట్రల్లో కూడా చూస్తే, ఎఫ్ఆర్బిఎమ్ యాక్ట్లో ప్రెస్క్రైబ్ చేసిన దానిని క్రాస్ అయ్యింది. అందుకనే వాళ్లు కూడా ఎమెండ్ చేయాలని చూస్తున్నారు. అదేవిధంగా ఆల్ స్టేట్ గవర్నమెంట్స్ క్రాస్ అయ్యాయి. ఎక్కువగా మనం క్రాస్ అయ్యాం. ఎందుచేతంటే, మనకు బైఫర్కేషన్లో వచ్చిన ప్రాబ్లం వల్ల, మనకు రెవెన్యూస్ తక్కువ, ఎక్స్పెండిచర్ ఎక్కువ. కాబట్టి దాదాపు 110 పర్సెంటు ఎక్స్పెండీచర్ చేశాము. ఈ చేయడంలో, ఎక్కువగా ఇరిగేషన్, రూరల్ డెవలప్మెంటు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఈవిధంగా ఏవైతే డెవలప్మెంటు ఓరియంటేషన్ డిపార్ట్మెంట్స్ ఉన్నాయో, వాళ్లు ఎక్సెస్ ఖర్చు పెట్టారు. వెల్ఫేర్ డిపార్ట్మెంట్లు కొద్దిగా లో-లెవల్లో ఎక్స్పెండీచర్ చేశారు. ఇది ఇప్పుడున్న సిస్టంలో జరుగుతున్న ఎక్స్పెండీచర్. అందుచేత Fiscal Deficit 3.2 లేక 3 పర్సెంటు ఏదైతే రీజనబుల్గా కంట్రోల్లో ఉండాలో ఆ 3 పర్సెంటును మనం క్రాస్ అయ్యాము. క్రాస్ అయ్యాం కాబట్టే, గత సారి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం జరిగింది. ఈ Three Point Percent ను క్రాస్ అయ్యాం కాబట్టి, మాకు at least point five percent పర్మిషన్ ఇస్తే, దాని వల్ల మరొక రెండుమూడు వేల కోట్లు అప్పు చేసుకోవడానికి వెసులుబాటు ఉంటుంది. దానితోబాటు మేము ఎక్స్పెండీచర్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా ఇంక్లూడింగ్ తెలంగాణా నాలుగు రాష్ట్రాలకు ఇచ్చారు. కానీ మనకు ఇవ్వలేదు, అందుకే మనం లెటర్ రాశాము. వాళ్లేదో రీజన్ చెప్పారు. ఆ రీజన్స్ కాదు, మాకు బైఫర్కేషన్ వలన సమస్యలు ఉన్నాయి. అందుచేత మాకు కూడా ఇవ్వండని రాశాము. ఆ విషయం గురించి నేను జిఎస్డిపి మీటింగ్ వెళ్లినప్పుడు జైట్లీ గారిని అడుగుతుంటే క్యాబినెట్లో పెట్టాలి, ఏదో చేస్తాం, అన్ని స్టేట్లు అడిగాయి కదా అన్నారు. అది ఏమౌతుందో చూడాలి. అది ఇస్తే కొంత వెసులుబాటు వస్తుంది. లేకపోతే తప్పకుండా పీఏసీ ఛైర్మన్ గారు చెప్పినట్లు 3 పర్సెంటు క్రాస్ అవుతాము. ఆ విధంగా క్రాస్ కావడం వలన ఒక పేరామీటర్లో మనం ఇబ్బంది పడతాము. ఎందుచేతంతే CRISIL Rating గానీ, IMF Rating గానీ, World Bank Rating గానీ ఇవన్నీ చేసేటప్పుడు ఫైనాన్షియల్ పేరామీటర్స్లో ఇవన్నీ చూస్తారు. అందుకనే We are conscious about our fiscal parameters also. అట్లాగే ఆర్డి కూడా ప్లస్ రావాలి, RD Deficit కూడా జీరోకు వచ్చేయాలి, దాంట్లో డెఫిసిట్ ఉండటానికి వీల్లేదు, సర్ప్లస్ ఉండాలనేది దాంట్లో ఉన్న ప్రధానమైన అంశం. అందుచేత ఆర్డి సర్ప్లస్కి రావాలి. అదేవిధంగా ఎఫ్డి వచ్చేసరికి 3 పర్సెంట్ లోపల ఉండాలి.

అదేవిధంగా గ్యారంటీస్ విషయంలో మేము కంఫర్ట్గా ఉన్నాము. ఒకవేళ మనం అన్ని గవర్నమెంట్లకు కూడా, ఏదైనా స్కీములు ఉన్నా, ఏదైనా కార్పోరేషన్ ఎవరు అడిగినప్పటికీ గ్యారంటీ ఇస్తున్నాము. వాళ్లు ఎక్కడైనా అప్పు తెచ్చుకుంటే వాళ్ల లెవల్లో పోతుంది గానీ, మాకు వచ్చిన రెవెన్యూ రిసీట్స్లో దాదాపు 90 శాతం వరకు గ్యారంటీ

ఇవ్వడానికి అవకాశం ఉంది. కొన్నింటిలో గ్యారంటీ ఇచ్చి ఏదో మ్యానేజ్ చేస్తున్నాం. అట్లాగే ఇంట్రస్ట్ పేమెంట్స్ కూడా ఇప్పుడు ఎక్కువ అయ్యాయి. ఎందుచేతంటే బారోయింగ్ ఎక్కువ అయ్యింది. ఇందాక గౌరవ సభ్యులు చెప్పారు. రెండు లక్షల కోట్ల పైన అవుట్‌స్టాండిగ్ డెట్ ఉందని. ఎస్.. అవుస్టాండింగ్ డెట్ ఉంది. ఆ విషయాన్ని బుక్‌లోనే మెన్షన్ చేశాము. ఎందుచేత అవుస్టాండింగ్ డెట్ ఉంది? ఈ అవుట్‌స్టాండింగ్ డెట్ రూ.2 లక్షల 16 వేల కోట్లు చిల్లర అనేది ఏదో ఈ రెండు మూడు సంవత్సరాల్లో మేము చేసింది కాదు. లేకపోతే మా ప్రభుత్వంలోనే చేసింది కాదు. ఈ అమౌంటు 1956 నుంచి వస్తున్నది. ఆ అమౌంటు అట్లా వస్తోంది. బారోయింగ్స్ రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వంలో వచ్చింది. అప్పుడు తీసుకున్నారు, చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వంలో ఇంతకు ముందు కూడా బారోయింగ్స్ చేశాము, ఇవన్నీ కలిపిన తర్వాత ఈరోజు అవుట్‌స్టాండింగ్ డెట్ ఎంత ఉందంటే బైఫర్‌కేషన్ అయ్యేనాటికి, ఈరోజుకు రెండు లక్షల 16 వేల కోట్ల పై చిలుకు ఉంది. అది ఎప్పటి నుంచో వస్తుంది ఇప్పటిది కాదు. తర్వాత మనకు అడిషనల్‌గా బర్డెన్ రావడానికి కారణమేమంటే, రీఆర్గనైజేషన్ యాక్టులో మనకు 58 శాతం పాపులేషన్, తెలంగాణాకు 42 పాపులేషన్ వచ్చింది. అదే విధంగా అప్పటికి ఉన్న అవుట్‌స్టాండింగ్ డెట్ దాదాపు లక్ష కోట్లను కూడా ఈ పాపులేషన్‌ను ఆధారం చేసుకొనే డివైడ్ చేయడం వలన మనకు అప్పు ఎక్కువ వచ్చింది, వాళ్లకు అప్పు తక్కువ అయ్యింది. అది కూడా దీంట్లో యాడయ్యింది. ఆ విధంగా యాడ్ కావడం వలన అది మనం చేయని అప్పు కాకపోయినప్పటికీ, ఆ అప్పులో మనకు 58 శాతం వచ్చింది. అది కూడా ఒక బర్డెన్. తర్వాత ఈ రెండు మూడేళ్లు మనం కూడా చాలా బారో చేశాము. ఆ విధంగా బారో చేసేటప్పటికీ ఖర్చు కూడా అట్లాగే చేయాల్సిన అవసరం ఉంది. ఉదాహరణకు గత బడ్జెట్లో పట్టిసీమ ప్రాజెక్టు లేదు. బడ్జెట్‌లో లేకపోయినప్పటికీ ఆ ప్రాజెక్టుకు రూ.1300 నుండి రూ.1400 కోట్లను ఇంటర్నల్ అడ్జెస్ట్‌మెంట్స్ చేసుకొని ఇవ్వడం జరిగింది. ఈరోజు పట్టిసీమ పూర్తయ్యింది. ఈనాడు రాయలసీమకు మిగతా అప్-ల్యాండ్ ఏరియాస్‌కి వాటర్ ఇవ్వగలిగామంటే, ఈనాడు ప్రభుత్వం యొక్క డబ్బు ఏ విధంగా సద్వినియోగమవుతుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే ఎన్నో స్కీములు, హార్టీకల్చర్‌లో రూ.10 వేల కోట్లను రుణమాఫీ చేశాము. అది కూడా మా మ్యానిఫెస్టోలో లేదు.

**4.50 p.m.**

(ఆ సందర్భంగా సభలో అధికారపక్షం వైపు సభ్యుల నుంచి చప్పట్లు వినిపించాయి)

అదేవిధంగా మా డిక్లరేషన్స్‌లో కూడా లేదు. ఎందువల్ల అంటే అగ్రికల్చర్ నందలి రైతులకు రుణమాఫీని ఎప్పుడైతే ఇచ్చామో, హార్టికల్చర్ ఫార్మర్స్‌కు కూడా రుణమాఫీ వర్తింపజేయాలనే రెప్రజెంటేషన్ ప్రభుత్వానికి రావడంతో గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా సానుకూలంగా అంశాన్ని పరిశీలించి రూ.10 వేల కోట్లు at a time ఇవ్వడం జరిగింది. అటువంటి సమస్యలు అదనంగా మాకు వచ్చాయి. అందుచేత కొన్నింటిలో ఖర్చు పెట్టలేకపోయాం, మరి కొన్నింటిలో అదనంగా ఖర్చు పెట్టడం జరిగింది. ఉదాహరణకు ఇరిగేషన్ నందు ప్రాజెక్టుల నిర్మాణానికి గానూ అదనంగా

దాదాపు రూ.20 వేల కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఎందుకంటే ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటిని సకాలంలో సత్వరమే పూర్తిచేయాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ఆ నిధులను అదనంగా ఖర్చు చేయడం జరిగింది. ఆ విధంగా ప్రభుత్వం expenditure చేసుకుంటూ వచ్చింది. అదే విధంగా Fiscal consolidation లో F.D. గానీ, R.D. గానీ, గ్యారెంటీస్ గానీ అదే విధంగా మిగతా debt గానీ, అది కూడా 25% కంటే ఎక్కువ ఉండటానికి వీలు లేదు. ఎందుకంటే as per F.R.B.M. Act, debt మరియు G.S.D.P. ratio కేవలం 25% మాత్రమే ఉండాలి. ఆ విధంగా చూసినట్లైతే మనం ఇప్పటికే ఆ రేషియోకు క్రాస్ అయ్యాం. అది దగ్గర దగ్గర 28% వరకు వచ్చింది. కానీ, దీన్ని కూడా control చేసుకోవాల్సిన అవసరముంది. దీన్ని కంట్రోల్ చేసుకుని మొత్తం borrowings ను తగ్గించుకున్నట్లైతే expenditure పడిపోతుంది. ఆ విధంగా expenditure తగ్గిపోయినట్లైతే ఆటోమెటిక్‌గా డెవలప్‌మెంట్ అనేది దెబ్బతింటుంది. అదే విధంగా వెల్ఫేర్ కూడా దెబ్బతింటుంది. అందుకనే ఆ అంశాన్ని ప్రభుత్వం ప్రధానంగా తీసుకోవడం జరిగింది. అందుకనే కొన్నింటిని క్రాస్ అయి, Government of India తో డైలాగ్ పెట్టాం. వీలైనంతవరకు మాకు ఇబ్బందులున్నాయి కాబట్టి అప్రూవల్ ఇవ్వండి అని కేంద్రాన్ని కోరడం జరిగింది. కానీ, మనకు ఇదొక ఇబ్బందే. బైఫర్‌కేషన్ వల్ల మనకు చాలా ఇబ్బందులు రావడం జరిగింది. Government of India దగ్గర్నుంచి పాజిటివ్‌గా రిప్లై వస్తుందని మేం భావిస్తున్నాం.

అదే విధంగా ఆంధ్రప్రదేశ్ హిస్టరీలో మీరు క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ తీసుకుంటే ఒక విషయం తెలుస్తుంది. ఈ సంవత్సరంలో రూ. 31 వేల కోట్లు క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ క్రింద ఖర్చు పెట్టాం. గత సంవత్సరంలో మేం ఎంత ఖర్చు పెట్టామో మీరు చూడండి? పి.ఏ.సి. చైర్మన్ గారు, మీరు అకౌంట్స్ తెప్పించుకుని చూడండి. More than 100% of capital expenditure ఖర్చు పెట్టాం. అదే విధంగా Plan expenditure కూడా more than 100% గత సంవత్సరంలో ఖర్చు పెట్టాం. అంటే, 2015-16 లో, అదే విధంగా 2016-17 సంవత్సరంలో capital expenditure ఇంచుమించు 100% ఖర్చు పెడతామనే గ్యారెంటీని ఈ హౌస్‌కు మేం ఇస్తున్నాం. ఎందువల్ల అంటే capital expenditure అనేది creation of assets క్రిందకు వస్తుంది. సరే, Assets and Liabilities ఎట్లా ఉంటుందనేటటువంటిదంతా పాత పాట. ఉదాహరణకు ఈ అసెంబ్లీ ఎంత asset అధ్యక్షా? ఇవన్నీ కూడా calculate కావు. ఆరోజున అమౌంట్ క్రియేట్ చేసేవన్నీ కూడా calculate అవుతాయి. మామూలుగా Government Assts అనేవే పెద్ద asset. అందుచేత అదంతా old theory కాబట్టి దానిని అంత పెద్దగా ఎవరూ పట్టించుకోరు. పి.ఏ.సి. చైర్మన్ గారు కూడా ఇంతకు ముందు చెప్పారు. అదే విధంగా Leader of Opposition గారు కూడా చెప్పారు. వాళ్ల నాన్న గారు, డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ప్రతిపక్షనాయకుడిగా ఉన్న కాలంలో కూడా Assets and Liabilities ఎంత పర్సంట్ ఉందనే విషయాన్ని చెబుతూ ఉండేవారు. అవన్నీ కూడా అక్కడ (CAG) కాగ్ రిపోర్ట్‌లో వస్తాయి. కానీ, అది కాదు ఇక్కడ కావల్సింది. మేం పెట్టగల్గిన అమౌంట్‌ను ప్లాన్ క్రింద ఎంత పెట్టాం? ఖర్చు ఎంత పెట్టాం? క్యాపిటల్ ఎంత పెట్టాం? ఆ capital expenditure ఎంత మేరకు ఖర్చు అవుతుందనేది

చూసినట్లైతే ఈ రెండూ కూడా బైఫర్‌కేషన్ అయిన తరువాత 2015-16 and 2016-17 సంవత్సరంలో గానీ, అదే విధంగా రేపు రాబోయే 2017-18 సంవత్సరానికి గానీ more than capital expenditure allotment గానీ, more than plan ఉండదు కాబట్టి, more than capital expenditure ఖర్చు పెడతాం. Simultaneous గా చూస్తే, రెవెన్యూ ఎక్స్‌పెండీచర్ అనేది పెరుగుతుంది. ఇందాక మీరు చెప్పింది 100% కరెక్టు. కచ్చితంగా రెవెన్యూ ఎక్స్‌పెండీచర్ అనేది పెరుగుతుంది. కానీ, ఎందుకు పెరుగుతుంది? నేను నా స్పీచ్‌లోనే చెప్పాను. ప్రభుత్వోద్యోగుల జీతాలను పెంచాం. ఎందుకంటే, జీతాలు పెంచకపోతే ఎంప్లాయిస్‌కు కోపం వస్తుంది. P.R.C. Liability and D.A. arrears ఇవ్వాల్సి ఉంటుంది. ఇవన్నీ పెరిగేసరికి అన్నీ కూడా revenue expenditure క్రిందకు, అన్నీ కూడా additional expenditure క్రిందకు వచ్చినప్పుడు ఆ revenue expenditure అంతా ఏ మేరకు తగ్గిందా అని మనం అనుకున్నప్పుడు కూడా revenue expenditure almost 80 to 85% inevitable expenditure అవుతుంది. ఇక మన చేతుల్లో ఏమీ ఉండదు. జీతాలు, పెన్షన్స్‌కు పోతాయి. అదే విధంగా మిగతావన్నీ వెళ్లిపోయే సందర్భాలు వస్తాయి. అందుచేత revenue expenditure అనేది మనకు కొంత పెరిగింది. అందువల్ల దాన్ని కూడా కంట్రోల్‌లో పెట్టుకోవడానికి ఈ సంవత్సరం నుంచి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. గత సంవత్సరం 2015-16 లో revenue expenditure ను కొంత వరకు తగ్గించాం. ఇప్పుడు కూడా మరి కొంత వరకు తగ్గించాం. భవిష్యత్తులో అంటే ఈ 15 రోజుల్లో ఎంత మేరకు పెరుగుతుందో తెలియదు గానీ ప్రస్తుతానికి గత సంవత్సరం అంటే 2015-16 సంవత్సరంలో పెట్టిన revenue expenditure, Budget estimate కంటే R.E. తక్కువగా ఉంది. మనం ఎంత వరకు సఫలీకృతమవుతామో చూడాల్సి ఉంది. అందువల్ల revenue expenditure లో R.D., F.D., అదే విధంగా గ్యారెంటీ, డెట్, borrowings వంటివన్నీ కూడా Fiscal parameters లో భాగమే. అన్నింటినీ మేం కంట్రోల్‌లో పెట్టుకుని ఇంకో ఒకటి, రెండు సంవత్సరాల కాలంనాటికి 100% Fiscal consolidation లోకి తీసుకురావాలి. మనం మన లిమిట్స్‌లో ఉండాలి. ఈ రాష్ట్రం అభివృద్ధిలో భారత దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే మొదటి స్థానంలో ఉండటమే గాకుండా, వెల్ఫేర్ నందు మనం సాధించిన ఫలితాలే గాకుండా Fiscal consolidation లో కూడా 100% first rank లో ఉండాలనేదే ప్రభుత్వం యొక్క ఆలోచన అనే విషయాన్ని నేను ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను.

(ఆ సందర్భంగా ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి సభలో చప్పట్లు వినిపించాయి)

అధ్యక్షా, per capita debt గురించి ప్రతిపక్షపార్టీ సభ్యులు చెప్పారు. Debt already borrowings లో చెప్పడం జరిగింది. ఇందాక వాళ్లు చెప్పినట్టుగానే వాస్తవంగా per capita debt రూ.38,006ల చిల్లర ఉంది. అదే విధంగా ఈ సంవత్సరం కూడా debt చూస్తే రూ. 26 వేలు per capita ఉంది. అందువల్ల ఏదైతే రూ. 38 వేల పై చిలుకు per capita debt ఉందో, నేను ఇందాక చెప్పినట్టుగా ఈ సంవత్సరం అంత కాదు ఇది. Outstanding debt లో, Outstanding debt / Population = per capita debt. అంటే, అది ఎప్పుడుది? 1956 వ సంవత్సరం

నుంచి వచ్చిన అప్పులన్నింటినీ కలిపితే, బైఫర్కేషన్ ద్వారా వచ్చిన అప్పులన్నింటినీ కూడగలుపుకుంటే ఈ రోజున ఉన్నటువంటి రూ.2,16,000.00 కోట్లు / 5 కోట్ల జనాభా = వచ్చిన మొత్తం. ఎంతో లెక్కపెట్టుకుంటే తెలుస్తుంది. దాదాపు రూ. 38,000.00 చిల్లర per capita debt వస్తుంది. అందుచేత, per capita debt and per capita expenditure, Budge పరంగా ఈ సంవత్సరం per capita expenditure చూసినట్లైతే రూ.27 వేల చిల్లర ఉంది. అందువల్ల దానికి ఈక్వల్‌గా మేం almost ఖర్చు పెడుతున్నాం. కాబట్టి అదేమీ ఆందోళన కల్గించే అంశం కాదు. అన్నింటినీ బేరీజు వేసుకోవాల్సిన అవసరముంది.

అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షపార్టీ సభ్యులు G.S.D.P and Tax ratio గురించి కూడా ప్రస్తావించారు. కానీ, G.S.D.P and Tax Ratio అనేది మన దగ్గరే కాదు, ప్రపంచ వ్యాప్తంగా ఒకే విధంగా ఉంటుంది. మన దగ్గర తరువాత వస్తోంది. ఈనాడు భారతదేశంలో ఉండే అన్ని రాష్ట్రాల్లో కూడా, భారతదేశం కూడా G.S.D.P. and G.D.P. Tax ratio only around 8% ఉంది. అదేవిధంగా ఏ స్టేట్‌ను చూసుకున్నప్పటికీ కూడా G.S.D.P. and Tax Ratio between 7.80% మేరకు ఉంది. 14th Finance Commission Report నందు కూడా అట్లాగే ఉంది. అదే విధంగా ప్రైవేట్ ఆర్గనైజేషన్ వాళ్లెవరో నివేదికను తయారుచేశారు. అందులో కూడా అట్లాగే ఉంది. కావాలంటే, నేను ప్రతిపక్షపార్టీ సభ్యులకు ఒక కాపి పంపిస్తాను, ఒకసారి చూసుకోవాల్సిన అవసరముంది. మన స్టేట్ G.S.D.P. and tax ratio దాదాపు 7.80 % వరకు ఉంది. ఇక్కడ మనం చూడవల్సిందేమిటి? మొత్తం G.S.D.P. ఈ సంవత్సరం రూ.6,99,000.00 కోట్ల పై చిలుకు. ఈ రూ.6,99,000.00 కోట్ల పై చిలుకులో మూడు సెక్టార్స్ ఉంటాయి. గౌరవ ప్రతిపక్షపార్టీ నాయకులకు తెలుసు. మూడు సెక్టార్స్ కూడా Primary Sector, Industrial Sector and Service Sector. Primary Sector నందు ఎక్కడ కూడా ట్యాక్స్ అనేది ఉండదు. అందువల్ల అగ్రికల్చర్ మీద ట్యాక్స్ లేదు. అగ్రికల్చర్ మీద నుంచి మనం ఏమి ట్యాక్స్ వసూలు చేయడం లేదు. దాన్ని మైనస్ చేయాలి. దాదాపు రూ. లక్ష కోట్ల వరకు కూడా ప్రైమరీ సెక్టార్ డబ్బు పోతుంది. అది పోతే, మిగతాది ఎంత ఉంటుంది? రూ.6,99,000.00 కోట్లలో ఆ మొత్తం పోతే, దగ్గర దగ్గర రూ.5 లక్షల పై చిలుకు కోట్లు ఉంటుంది. సుమారు రూ.6 లక్షల కోట్ల వరకు ఉంటుంది. మరొక విషయమేమిటంటే, ఇండస్ట్రియల్ సెక్టార్ నందు కూడా చాలా sick units ఉన్నాయి. చాలా వరకు close చేసినటువంటి యూనిట్స్ ఉన్నాయి. అందువల్ల ట్యాక్స్ G.S.D.P. ratio లెక్కకట్టేటప్పుడు ......

(ఆ సమయంలో గౌరవ ప్రతిపక్షపార్టీ నేత శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తన స్థానంలో కూర్చొని మైక్ లేకుండా మాట్లాడసాగారు)

మాట్లాడండి పర్వాలేదు.

**శ్రీ వైఎస్. జగన్మోహన్ రెడ్డి(పులివెందుల):** ఫిషరీస్ నందు ట్యాక్స్ ఉంది......... డెయిరీ నందు ట్యాక్స్ వేస్తారు .......

**శ్రీ యనమల రామకృష్ణుడు**: వస్తాను, ఫిషరీస్‌కు కూడా వస్తాను. ఫిషరీస్ నందు ప్రాసెసింగ్‌కు ట్యాక్స్ వేస్తారు గానీ ప్రొడక్షన్‌కు ట్యాక్స్ వేయరు. ప్రాసెసింగ్ యూనిట్ ఉంటే ట్యాక్స్ వేస్తారు. ప్రొడక్షన్‌కు ట్యాక్స్ వేయరు. మన దగ్గర చాలా మంది వ్యాపారస్తులున్నారు. నేను చెబుతాను. ప్రైమరీ సెక్టార్‌లో ఉండే అగ్రికల్చర్ నుంచి వచ్చే లక్ష కోట్ల రూపాయలు ఏవైతే ఉన్నాయో .....

ఓ.కె. మీరు చెప్పినట్టుగా డెయిరీ నందు కూడా బై ప్రొడక్ట్స్‌కు ట్యాక్స్ వేస్తారు. అదేవిధంగా ఫిషరీస్ నందు బైప్రొడక్ట్ క్రింద ఎక్స్‌పోర్ట్ చేసేటటువంటి ప్రాసెసింగ్ యూనిట్స్‌కు ట్యాక్స్ వేస్తారు. మామూలుగా మన చెరువుల్లో ఉండే చేపలకు, రొయ్యలకు ట్యాక్స్ వేయరండి. అందువల్ల ప్రైమరీ సెక్టార్ నందు ఇంచుమించుగా చాలా limited taxation మనకు తిరిగి వస్తుంది. దాన్ని కలుపుకుంటారు. అదే విధంగా Industrial sector నందు కూడా taxation limit బాగానే వస్తుంది. కానీ, ఏవైతే sick units Industrial sector నందు ఉన్నాయో, వాటి దగ్గర్నుంచి, వాటికి లాభాలుండవు కాబట్టి ఆ సిక్ యూనిట్స్ నుంచి కూడా పెద్దగా ట్యాక్స్ వచ్చేదేమి లేదు. తరువాత సెంట్రల్ పూల్‌కు వెళ్లితే, అక్కడ నుంచి కూడా మనకు అన్నీ డివైడ్ అయిన తరువాతే వస్తాయి. అందుచేత Overall గా చూసినట్లైతే, ఏ దేశం చూసినా, ఏ స్టేట్ చూసినా, ఏ ప్రావిన్ చూసినా, ఏ కంట్రీ చూసినా సరే G.S.D.P. Tax Ratio only 8% కంటే ఎక్కడ కూడా ఎక్కువగా పెరగలేదు. మనది కూడా 7.80% ఉంది. అదే విధంగా కంట్రీది కూడా around 8% ఉంది. మిగతా ఏ రాష్ట్రం చూసినా సరే, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాన్ని చూసినా సరే ఒకే విధంగా G.S.D.P. Tax ratio 8% కు మించి ఉండదు. కావాలంటే, మీకు పూర్తి సమాచారాన్ని పంపిస్తాను, ఒకసారి పరిశీలించండి. అన్ని వివరాలు కూడా 14th Finance Commission నివేదికలో ఉంటాయి. ఎక్కడైనా సరే G.S.D.P. Tax ratio అనేది 8% లోపే ఉంటుంది. ఈ G.S.D.P. Tax ratio విషయంలో గౌరవ సభ్యులు అనేదేమిటంటే, మీకు రూ. 6,99,000 కోట్లు వస్తే G.S.D.P. Tax ratio సరిగా లేదెందుకు అనే భావనతో మాట్లాడారు. కానీ, ఒక సూత్రం ఉంది. ఉదాహరణకు రూ. 100/- ల ప్రొడక్షన్ వస్తే ఒక calculation ప్రకారం, ఒక రిపోర్ట్ ప్రకారం రూ. 7/- లే ట్యాక్స్ వస్తుంది. అంటే official గా ఉన్నది చెబుతున్నాను. ఆ విధంగా రూ. 100/ చీలకు రూ. 7/- ట్యాక్స్ వచ్చినట్టుగానే మీరు అదే పద్ధతిన లెక్కవేయండి. ఎంత వస్తుందో తెలిసిపోతుంది. ఇదంతా నేను నా సొంతంగా చెప్పేది కాదు. నేనేమి పండిట్‌ను కాదండి. నేను కూడా ఈ రిపోర్ట్సన్నింటిని చదువుకున్నాను. ఆ విధంగా G.S.D.P. Tax Ratio వచ్చినప్పుడు, అదే విధంగా Tax Ratio కు G.S.D.P. ratio 7.80% గా maintain అవుతోంది కాబట్టి మనం ముందుకుపోతున్నాం. ఆ విధంగా ఆ రేషియో ఎంత వరకు maintain అవుతుంది? మనకు 19-20 వరకు 14th Finance Commission Report నందు ఇచ్చారు. అప్పటి వరకూ కూడా ఇంచుమించుగా .5 % గానీ, 1% తేడాతో G.S.D.P. tax ratio అనేది maintain అవుతుందనే విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

G.S.D.P. Tax ratio విషయానికొస్తే, మనకు ప్రైమరీ సెక్టార్ ప్రధానంగా ఉంది. గౌరవ ప్రతిపక్షపార్టీ నాయకులందరిది కూడా ఒకటే వాదన. ఇది కరెక్టు కాదు.

**5.00 pm**

ఇది cooked up story అని మాట్లాడారు. అందరినీ ఒకటే అడుగుతున్నాను. గౌరవ సభ్యులు కానీ, పిఏసీ కమిటీ ఛైర్మన్ గారిని గానీ చెప్పమనండి నేను ఆయన చెప్పిన figures ను కోట్ చేస్తున్నాను. World economy దగ్గర దగ్గర 3% ఉంది. World economy.... PAC Chairman గారూ.. వినాలి మీరు.. ప్రతిపక్ష నాయకులు కూడా వినాలి..

(ఈ సందర్భంలో ప్రతిపక్షపార్టీ సభ్యులు శ్రీ ఎ.సురేష్ మేము అడిగితే చాలా ఉన్నాయి సార్ అన్నారు. )

ఓకే.. రాసుకోండి.. ఈరోజు కాదు రేపు అడిగినా కూడా సమాధానం చెబుతాను. ఏం ప్రాబ్లమ్ లేదు, రేపు అడిగినా చెబుతాను, తెల్లవార్లు అడిగినా చెబుతాను. ఒక్కసారి వినండి అంతే... I am requesting the Leader of the Opposition to hear me. వినమంటూ ఉంటే విననంటే ఎలా.. నేను వాళ్ల చెప్పిన figures కే example చెబుతాను. World Bank GDP ఇప్పుడు చూస్తే, World Bank ప్రకారంగా కానీ various organizations ఉన్నాయి. IMF ఉంది, World Bank ఉంది, అనేక రకాలైన ప్రభుత్వ, ప్రైవేట్ ఆర్గనైజేషన్స్ ఉన్నాయి. గవర్నమెంట్ ఉంది, సీఎస్ఓ ఉంది. ఇవన్నీ ఏది చూసినప్పటికీ కూడా 0.5, 0.2percent కంటే difference ఉండదు. వారు చెప్పిన ప్రకారంగా World Bank చెప్పినా ఇంకొకరు చెప్పినా కూడా ఈరోజు world GDP.. world GDP అంటే ఏంటి అధ్యక్షా? ఈ ప్రపంచంలో దాదాపు 160 దేశాలు ఉన్నాయి. ఈ 160 దేశాల్లో కూడా.. అంటే percentages అక్కడ చూడరు. Real money value చూస్తారు. మనం RS.6,99,000/- CRORE GSDP అన్నామో, అట్లాగే ప్రతి country కి వేరే దేశాల్లో అయితే trillions లో లేకపోతే billions లో చూస్తారు, లేకపోతే మామూలుగా డాలర్స్‌లో చూస్తారు.

దగ్గర, దగ్గర 150-160 దేశాలున్న ఈ ప్రపంచంలో రకరకాల దేశాలున్నాయి అధ్యక్షా. overall గా అన్ని దేశాలకూ కలిపి rough గా three percent ఉంది. 3% కూడా ఇంకా achieve కాలేదు. Between 2% and 3% ఉంది. African countriesలో ఒకలాగా ఉంటుంది. అదే విధంగా యూరేపియన్ కంట్రీస్‌లో ఒక లాగా ఉంటుంది. They are high based countries అధ్యక్షా. అందుచేత అమెరికా The Economist Magazine చూస్తే, అమెరికన్ జీడీపి గ్రోత్ రేట్ 2.3 శాతం ఉంది. అలాగే జపాన్ చూస్తే, Top Countries అధ్యక్షా.. Top Countries చూస్తే కూడా ఇంచుమించు 1.5 percent, 1.6 percent ఉంటుంది. అదేవిధంగా చైనా చూస్తే

6.5 percent ఉంది. ఇండియా చూస్తే7.1 percent ఉంది. అదేవిధంగా ఇంకా if we see the lowest Arabian countries, i.e. Saudi Arabia వంటి countries చూస్తే, 1.5 percent, 1.2 percent అలా ఉన్నాయి. తరువాత నెగటివ్ గ్రోత్ ఉన్న కంట్రీస్ కూడా ఉన్నాయి. Venizula ఉందంటే negative growth 5.8 percent ఉంది. అదే least.

అందుచేత ఉన్నటువంటి 150-160 దేశాల్లో హెచ్చు తగ్గులు ఉంటాయి. హెచ్చు తగ్గులు ఉండి ఏదైతే రూ.100/-, 200/-,50/- amount ఉందో ఇవన్నీ కూడిన తరువాత last year ఎంత వచ్చింది, ఈ సంవత్సరం ఎంత గ్రోత్ రేట్ వచ్చిందో... అది మనకు 2-3 percent World growth rate అన్నారు. అలాగే మన దేశంలో కూడా 29 రాష్ట్రాలు, Union Territories ఉన్నాయి. Union Terriroties growth rate తీసుకుంటారు. Growth rate కాదు అధ్యక్షా real terms తీసుకుంటారు. అదే విధంగా States అన్నీ కూడా real terms ... మనది ఏవిధంగా అయితే ఆరువేల కోట్లు పై చిలుకు తీసుకున్నారో.... అట్లాగే అన్ని రాష్ట్రాలు కూడా తీసుకున్నారు. Maharashtra, Karnataka, Gujarat, Tamilnadu West Bengal ఇవన్నీ కూడా high based States. In High based States, growth తక్కువ ఉంటుంది. In low based States, growth rate ఎక్కువ ఉంటుంది. This is a fundamental principle. దీంట్లో చెప్పవలసిన అవసరం లేదు. మీకు అర్థం కాకపోతే నేనేం చేస్తాను.

నేను చెప్పేది నేను చెప్పుకుంటున్నాను, మీరు అడిగేది మీరు అడగండి. దేశంలో ఉండే 29 రాష్ట్రాలు, Union Territories అన్నింటినీ కలిపి total GDP in terms ఏది ఉందో రూ.100/- వచ్చినా రూ.90/- వచ్చినా లేదా రూ.50/- వచ్చినా క్రిందటి సంవత్సరం నుండి ఈ సంవత్సరానికి ఎంత గ్రోత్ అనేది లెక్కిస్తాం. అది చేస్తే ఆ ప్రకారం మన కంట్రీ 7.1 శాతం ఉంది. ఇంకో రిపోర్టు (సిఎస్ఓ) చూస్తే మొదట్లో 7.5 శాతం ఉంది. ఇక్కడ మనం చూడవలసింది ఒకటి ఉంది, ultimate గా వాళ్ళ arrive అయింది 7.1 per cent. మనది 11.61 per cent. మనం కూడా అన్ని జిల్లాల నుండి, అన్ని మండలాల నుండి తీసుకొచ్చుకొని కలిపి మన స్టేట్ గ్రోత్‌రేట్ కడతాం. ఇక్కడ గౌరవ ప్రతిపక్ష నాయకులను కూడా ఒకసారి ఆలోచించమంటున్నాను, World growth rate దగ్గర దగ్గర 3 per cent ఉంది. India Growth rate 7.1 percent ఉంది. రెండింటికి తేడా ఎంత అధ్యక్షా దగ్గర దగ్గర నాలుగు శాతం. India growth rate 7.1per cent ఉంది. మన growth rate 11.61 per cent. ఈ రెండింటికి తేడా ఎంత అధ్యక్షా 4 శాతం. అది ఇంత ఉంది కాబట్టి ఇదీ అలాగే ఉండాలి, లేకపోతే అది మూడు శాతం ఉంది కాబట్టి ఇది కూడా మూడు శాతం ఉండాలి, లేకపోతే అది 7.1 percent ఉంది కాబట్టి, రాష్ట్రంలోనూ 7.1 per cent ఉండాలి అంటే అది అవివేకం అధ్యక్షా. అంటే అర్థం చేసుకోవడంలో లోపం. నేనేమి economistను కాదు, ఆర్థిక మంత్రిగా పనిచేశాను, కొంత exercise చేశాను కాబట్టి చెబుతున్నాను. ( అధికారపక్షసభ్యులచే చప్పట్లు )

(ఈ దశలో ప్రతిపక్ష నాయకులు నవ్వుతూ అధ్యక్షా అంటూ తమ ముందున్న పేపర్స్‌ను చెవిలో ఉంచుకున్నారు.)

మాకు cauliflower చెవులో పెట్టే అలవాటు లేదు. మీకు మీరే తెచ్చుకొని చెవులో పెట్టుకుంటే బెటర్.
(సభలో నవ్వులు )

ఇప్పటికైనా అర్థమయ్యిందా.. అధ్యక్షా.. గౌరవ సభాపతి గారి ద్వారా వారిని అడుగుతున్నాను, ఇప్పటికైనా అర్థం అయిందా.. World Bank 3%, India 7.1% and the gap is 4%. India 7.1%, మన రాష్ట్రం 11.61 percent. The gap is 4%... so ఇది GSDP. ఎట్లా పెరుగుతుందంటే చెబుతున్నాను. Agriculture sectorకు పోదాం, నేను అన్నీ చెప్పడం లేదు కేవలం వారు చేసిన objections కు clarification చెబుతున్నాను, రిప్లై కూడా కాదు. అగ్రికల్చర్‌లో ఇందాక పిఏసీ కమిటి ఛైర్మన్ గారు మాట్లాడుతూ ఫెర్టిలైజర్స్ ఎక్కువ వాడారు వంటి చాలా విష యాలు చెప్పారు. Agriculture growth sectors లో basic గా మీరు చూడవలసింది structural changes వస్తున్నాయి. అంటే not only in between three sectors but also within the sub sectors. This fact should be noted down. ఎందుకంటే service sector ఈ సంవత్సరం పెద్దగా అనుకున్నంతగా లేదు. Even if we compare with the Government of India, Government of India గ్రోత్ రేట్ ఎంత ఉందో, మనకు కూడా service sectors అంత గ్రోత్ రేట్ ఉంది. Industrial sector కూడా 10.05 శాతం ఉంది. కానీ అది కూడా అనుకున్నంత రాలేదు. ఎందుకంటే sick units ఎక్కువ అయినాయి. అవన్నీ గుర్తించమన్నాం. Special Authority MSEP పెట్టి అవన్నీ మానిటర్ చేయాలనుకున్నాం. కొత్తగా వచ్చిన Industries కూడా ground అయ్యి Production కు వస్తే definite గా Industrial growth rate బాగా పెరుగుతుంది.

సమైక్యాంధ్రప్రదేశ్‌లో చూస్తే agriculture primary sector third placeలో ఉంది. First place లో service sector ఉండేది. Second place లో industries sector ఉండేది. Bifurcation అయిన తరువాత structural changes లో agriculture sector second placeకు వచ్చింది. First place service sectorకు వచ్చింది. Industries sector third placeకు వచ్చింది. ఎందుకు వచ్చిందంటే అధ్యక్షా... మీకు తెలుసు కదా, ours is an agriculture based economy. రాయలసీమ ప్రాంతంలో groundnut అవన్నీ బాగా పండుతా యి. Agriculture sector లో దాదాపు detailed గా analyse చేసి చూస్తే, agriculture sector is in second place ఉంది. ఎప్పటి వరకు ఉంటుందో మనం చెప్పలేం. ఇంటర్నల్‌గా చూస్తే, హార్టికల్చర్, ప్యాడీ ని డామి నేట్ చేస్తుంది. ఎప్పటి వరకు ఉంటుందో నేను చెప్పలేను. Dominate చేయడానికి ప్రధానమైన కారణం ఏమిటంటే ఈ ఫ్రూట్స్ అన్నీ కూడా ఎగుమతి అవుతున్నాయి. బాగా పండించుకోగలిగితే fruits కు డొమెస్టిక్ మార్కెట్, నేషనల్ మార్కెట్, ఇంటర్‌నేషనల్ మార్కెట్ ఉంది. హార్టికల్చర్ బాగా ఇంప్రూవ్ అయింది కాబట్టి ప్రభుత్వం ప్రమోట్ చేస్తుంది. అందువలనే హార్టికల్చర్ కింద క్రియేట్ చేశాం. అదే ప్యాడీ వచ్చేటప్పటికి అంతర్జాతీయ, జాతీయ మార్కెట్ అంతగా లేదు. నార్త్ ఇండియా అంతా గోధుమలు తింటారు. రైస్ తినేవాళ్లు చాలా తక్కువ. అందుచేత ప్యాడీకి జాతీయ

మార్కెట్ లేదు. ఆ కారణంగా రైస్‌కు రేటు కూడా సరిగా రావడం లేదు. అందుచేత MSP ఇవ్వడానికి Market intervention ఇవన్నీ అవుతున్నాయి.

**5.10 PM.**

ఈవిధంగా హార్టికల్చర్ రానురానూ paddy ను overtake చేసేటట్టు ఉంది. అదేవిధంగా అగ్రికల్చర్ సెక్టారు కూడా sustain అవ్వాలి. ఫిషరీస్ గురించి చెప్పాను. ఫిషరీస్ ఏదైతే, EMPEDA రిపోర్టును వారు కోట్ చేశారో, EMPEDA రిపోర్టులో మన స్టేట్‌లో ఉండే పోర్టులను ఏవీ కూడా చూపించలేదు. Production అంతా ఇక్కడినుంచే వస్తుంది. అదేవిధంగా చేప, ఇదంతా కూడా మనకు చెరువుల్లో వస్తుంది, తర్వాత కొన్ని కొన్ని దాదాపుగా special hatcheries ఇవన్నీ కూడా ఉంటాయి. కృష్ణపట్నం, విశాఖపట్నం వంటి మన పోర్టులున్నాయో, మన పోర్టులో వచ్చిన ప్రొడక్షన్‌ను మాత్రమే EMPEDA లో చూపించారు. Other than that, మనదగ్గర ప్రొడక్షన్ వచ్చి, మనం కొచ్చిన్ గాని, అదేవిధంగా చెన్నై గాని, అదేవిధంగా పారాదీప్ గాని ఇటువంటి పోర్టుల్లో export వెళ్తుంది. మన దగ్గర్నుంచి కూడా. అది ఒకటి.

ప్రాన్ ఇతర పోర్టుల్లో వెళ్లిందో, అది కూడా దీంట్లో పెద్దగా కౌంట్ చూపించట్లేదు. అదేవిధంగా మనకుండే ఫిషరీస్‌లో, ఎక్కువగా మనకు లోకల్ ఫిషరీస్ ప్రొడక్షన్ వస్తుంది. దాని కాస్ట్ వాల్యూను కూడా EMPEDA లో చూపించలేదు. ఇటువంటి కొద్దిగా small anomaly ఉంది గాని, almost EMPEDA, మా రిపోర్టు ఒక్కటిగానే ఉన్నాయి. ఎందుచేతంటే అవన్నీ consideration లోకి తీసుకుంటే almost ఒకటే అవుతుంది. అందుచేత Government of India వాళ్లు ఏమి చేస్తారంటే, over all Country లో, వాళ్లకు చెన్నై పోర్టు పేరు, వాళ్లు తమిళనాడులో తీసుకుంటారు. కొచ్చిన్ పోర్టువాళ్లు కేరళలో తీసుకుంటారు. పారాదీప్ వాళ్లు ఒడిశాలో తీసుకుంటారు. అందుచేత different States లో different ports ఉన్నాయి. కాబట్టి, అక్కడే production అయినట్లు వాళ్లు లెక్కలేసుకోవడంలో ఈ EMPEDA Report లో పెట్టకపోవచ్చు. అందుచేత over all గా చూస్తే, ఫిషరీస్ 30 శాతం ఎలా వచ్చింది, దీనికి ఎవరేం ఏం చెబుతారు? 30 శాతం ఎలా వచ్చిందంటే, నేను నా జేబులోంచి లెక్కేసింది కాదు. (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) మీరు కూడా లెక్కేయలేరు. మీకిస్తాను పోసి లెక్కేయండి. సెక్టార్లు ఎంతెంత వస్తుందో మీరే లెక్కేయండి. మీరే లెక్కేసి GSDP ఎంతో చెప్పండి. మీకు ఆరు నెలలు టైం ఇస్తున్నాము. మీకు ఇచ్చిన లెక్కల ప్రకారం ఆరు నెలల టైంలో మన రాష్ట్ర GSDP ఎంత ఉంటుందో చెప్పండి.

అధ్యక్షా, GSDP అనేది (1) Production, (2) Productivity, (3) Cost. ఆరోజు ఉండే కాస్ట్, ఇవన్నీ calculate చేస్తే దానికి మన production value వస్తుంది. GVA వస్తుంది.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు తన స్థానంలో కూర్చొని GVA 6.5 % దాటిందా అని అన్నారు) లేచి అడగండి చెబుతా..

(ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు మాట్లాడుతూ కూర్చొని అడగటం సభా సంప్రదాయం కాదని, విషయం లేనప్పుడు ఎందుకండయ్యా యుద్ధం చేయడం అని, అదే మీతో బాధ మాకు అని అన్నారు.)

అధ్యక్షా, అగ్రికల్చర్ సెక్టారు అని ఎందుకు అంటున్నామంటే, ఒక్క ఫిషరీస్ వాళ్లకు డిఫరెంట్ ఆలోచన ఉంది, మాకొక డిఫరెంట్ ఆలోచన ఉంది. But ఏది ఏమైనప్పటికీ కూడా, ఏ ప్రభుత్వాలు అయినా, లేకపోతే ఏ Organizations అయినా, World Bank అయినా, IMF అయినా నమ్మేది, స్టేట్ ఇచ్చిన ఫిగర్ ఏదైతే ఉందో అదే నమ్ముతారు తప్ప, మీరు చెప్పినది ఎవరూ నమ్మరు. మీరు చెప్పినది consideration లోకి తీసుకోరు. ఎందుచేతంటే మేము అన్నీ తయారుచేసిన తర్వాత ఇఖి కు పంపిస్తాము. Government of India అవన్నీ చెక్ చేసుకుంటుంది. వాళ్లకూ, మాకూ మహా డిఫరెన్స్ ఉంటే .1%, .2% ఉంటుంది. Ultimate గా State Government ఏవైతే పంపించారో అదే చేస్తారు. దానిని బట్టి వాళ్లు National GDP calculate చేసుకుంటారు.

అగ్రికల్చర్‌కు సంబంధించినంత వరకూ another important fact. మనది agro based economy. Agro based economy లో ఒకవైపు అగ్రికల్చర్ గ్రోత్ రేటు బాగుండాలి. మరోవైపు agro processing industries కూడా రావలసిన అవసరం ఉంది. ఎందుచేతంటే అగ్రికల్చర్ గ్రోత్ sustain చేయకపోతే, of the 73% population living in Rural Areas, 60% population is basing on agriculture. అందుచేత agriculture labour force ఈరోజున చూస్తే 50% వరకూ ఉంది. ఒకప్పుడు 67% ఉండేది. రూరల్ ఏరియాలో తగ్గిపోతుంది. ఎందుచేతంటే migration కు వస్తున్నారు. అందుచేత ఈ force ను మనం retain చేయాలి గానీ, లేకపోతే ఏదైనప్పటికీ కూడా వాళ్లకి livelihood కావాలంటే, ఈనాడు దేశాన్ని పోషించాలంటే Agriculture is very important factor. ఎందుచేతంటే Government of India, Food Security Act తీసుకొచ్చారు. దానిని కూడా మేము implement చేస్తున్నాం. అన్ని రాష్ట్రాలూ అమలుచేస్తున్నాయి. అందుచేత అగ్రికల్చర్ సెక్టారుని కాపాడుకోవలసిన అవసరం ఉంది. Sustainable growth rate కూడా అగ్రికల్చర్‌లో రావలసిన అవసరం ఉంది. అందుచేత World Bank theory గాని, World Bank Reports గాని, IMF Reports గాని, SSLA గాని, ఇంకా ఏవైతే మిగతా రిపోర్టులున్నాయో అవన్నీ ఇండియాకు Agriculture Sector is very safe అని చెప్పారు. 2008 లో World Economic crisis వచ్చింది, అంతకుముందు ఒకసారి వచ్చింది. ఈ crisis వచ్చినప్పుడు కూడా, ప్రపంచంలో economic crisis వచ్చినప్పుడల్లా ఇండియా సేఫ్‌గా ఉండేది. సేఫ్‌గా అంటే, మిగతా దేశాల్లో economic crisis వచ్చినప్పుడు చాలా ఇబ్బందికరమైన పరిస్థితి వచ్చింది. అక్కడ pollution అని, యూరప్‌లోని

ఇండస్ట్రీలు అన్నీ కూడా ఇంచుమించు ఇటే వచ్చేస్తున్నాయి. అక్కడ Industrial crisis మొదలైంది. ఆ విధంగా ఇవన్నీ వస్తున్నాయి. అందుచేత ఇండియా ఎందుకు సేఫ్ అంటే, we are basing on agriculture economy. అందుచేత మనకు economic crisis వచ్చినా, ఆ economic crisis లో survive అవ్వగలిగే శక్తి ఒక్క మన భారతదేశానికే ఉంది, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూడా ఉంది. అందుచేత దీనిని మనం survive చేసుకోవాలి. Sustain చేసుకోవాలనే ఉద్దేశంతోనే హార్టికల్చర్‌ను ఇండియాకే ఒక హబ్‌గా తయారుచేయాలనేది ఒక ప్లాను, అదేవిధంగా హార్టీకల్చర్‌ను ఇంప్రూవ్ చేయాలనే ఒక ప్లాను, అదేవిధంగా ఆక్వా హబ్ కూడా తయారుచేయాలనేది ఒక ప్లాను. ఈ రెండూ కూడా మనకు ..

అదేవిధంగా డైరీ కూడా అట్లానే ఉంది. ఈ సంవత్సరం గ్రోత్‌ను రక్షించేది ఒకటి డైరీ, అదేవిధంగా ఆక్వా. రెండూ కూడా గ్రోత్‌ని రక్షించాయి. అందుచేత ఈ రెండూ కూడా.. హార్టికల్చర్‌తోపాటు మనం అగ్రికల్చర్‌ని ఎందుకు రక్షించుకొంటున్నామంటే ఈనాడు ఇప్పటికే కూడా దాదాపు స్వాతంత్ర్యం వచ్చి 66 సంవత్సరాలు అయింది. 66 సంవత్సరాలు అయినప్పటికీ కూడా రాజ్యాంగంలో పేదరికం పోవాలని పెట్టుకున్నప్పటికీ, అదేవిధంగా అందరిలో సమానమైన గ్రోత్ రావాలని పెట్టుకున్నప్పటికీ ఇంకా disparities in the Society, inequalities in the regions ఇవన్నీ కూడా నడుస్తున్నాయంటే, మెయిన్ ఏంటంటే, వాళ్ల economic conditions మనం improve చేయలేకపోతున్నామనేది చాలా స్పష్టం అవుతోంది.

ఈరోజు కూడా GINI Report చూస్తే, inequalities పెరుగుతున్నాయి. Not only in India. Americaలో, యూరప్‌లో కూడా inequalities పెరుగుతున్నాయి. Economic reforms 1991 లో తీసుకొచ్చిన దగ్గర్నుంచీ కూడా పెరుగుతున్నాయి. అంటే ఆరోజు డా. మన్మోహన్‌సింగ్‌గారు, శ్రీ పి.వి.నర్సింహారావుగారు చెప్పినది ఏమంటే economic reforms వస్తే పేదరికం తగ్గిపోయి అంతా బ్రహ్మాండంగా ఉంటుందని చెబితే, ఈరోజున outcome చూస్తే ఆవిధంగా లేదు. ఎందుచేతంటే GINI report చూస్తే, మొత్తం అన్ని దేశాల్లో inequalities పెరుగుతున్నాయి. ఆ inequalities దేశాల దేశాల మధ్య, ప్రాంతాల ప్రాంతాల మధ్య పెరుగుతున్నాయి. ప్రజల మధ్య కూడా inequalities పెరుగుతున్నాయి. Main crux of the problem before the World, inequalities తగ్గడమనేది చాలా ముఖ్యం.

అదేవిధంగా పేదరికం. అమెరికా వంటి దేశాలకు పెద్ద పేదరికం లేకపోవచ్చు. ఆ దేశానికి సంబంధించినంత వరకూ అక్కడ పేదరికం ఉంది. కానీ, మన దేశంతో పోల్చితే పేదరికం లేనట్టే లెక్క. Government of India Report లో ఈరోజు మన రాష్ట్రంలో 8.5 శాతం పేదరికం ఉందని వచ్చింది.. నా రిపోర్టు కాదు అది. పేదరికం ఎంత శాతం ఉందనేది వాళ్లు Economic Survey చేశారు. Ground level లో చూస్తే ఇంకా చాలామంది పేదవారు

మనకు కనపడుతూ ఉంటారు. అందుచేత పేదరికం పోవాలంటే Agriculture Sector is very important Sector. Industries Sector అనేది... Employment creation కు Service Sector, Industries Sector.. Employment creation కు ఎంత ప్రాధాన్యత ఉంటుందో, Rural economy లో, రూరల్ ప్రాంతాల్లో పేదరికం పోవాలంటే అంత ప్రధానమైన అంశం అగ్రికల్చర్. అందుచేత అగ్రికల్చర్‌కు టాప్ ప్రయార్టీ ఇస్తున్నాం. అందుకనే అగ్రికల్చర్ బడ్జెట్ అనేది ఈ రాష్ట్రంలో రెండవ సారి ఇక్కడ ప్రవేశపెట్టడం జరిగింది. దాంట్లో దాదాపు రూ.9,900 కోట్లు దగ్గరదగ్గర అగ్రికల్చర్ బడ్జెట్‌కు ఇవ్వడం జరిగింది. అందుచేత AGRICULTURE లో within the Sectors లో ఆక్వాను బాగా పెంచాలి, హార్టికల్చర్‌ను పెంచాలి, అదేవిధంగా మనకున్న డైరీని కూడా పెంచాలి. ఈ మూడు కూడా మనకు sustainable International Market ఉన్నటివంటివి. Quality గాని మనం మెయింటెన్ చేయగలిగితే International Market, National Market, Domestic Market వస్తుంది. ఈవిధంగా Agriculture growth ను sustain చేయాలి. అగ్రికల్చర్ గ్రోత్‌ని గానీ sustain చేస్తే... మనం ఒకసారి పాత హిస్టరీని అంతా చూసినట్లయితే, ఎప్పుడైతే డ్రౌట్స్ వచ్చాయో, డ్రౌట్ వచ్చినప్పుడు ఎప్పుడూ కూడా Agriculture Sector negative growth లో పోయేది. First time in the history, ఈ సంవత్సరం డ్రౌట్ మండలాలు ఉన్నప్పటికీ కూడా అగ్రికల్చర్ గ్రోత్ పెరిగిందీ అని అంటే that is the greatness of Telugu Desam Party. (ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు బల్లలను చరిచారు.)

ప్రతిపక్షం వాళ్లు అడిగేది ఒకటే. రెయిన్ గన్స్ వాడారు, డ్రౌట్ వచ్చింది, గ్రోత్ ఎలా పెరిగింది, అదేవిధంగా irrigated area తగ్గిపోయింది, ఈ నాలుగు ప్రశ్నలు ప్రధానంగా అడుగుతున్నారు. కరవు మండలాలు 300 ఉన్నాయని అని అన్నారు. రెయిన్ గన్స్ ఎప్పుడు వాడతాము? కరవు వస్తే రెయిన్ గన్స్ వాడతాము. వర్షం పుష్కలంగా ఉంటే రెయిన్ గన్స్ పనేంటి? సింపుల్. డెల్టాలో రెయిన్ గన్స్ వాడము కదా. దానికి సంబంధించి నిన్న గౌరవ ముఖ్యమంత్రిగారు sufficient గా సమాధానం చెప్పారు. అందుచేత అగ్రికల్చర్‌లో మనం చూసుకోవలసింది, ఇప్పటివరకూ లేని గ్రోత్ ఈరోజున దాదాపు అంత శాతం రావడానికి కారణం, అగ్రికల్చర్ పట్ల ప్రభుత్వం తీసుకున్న కేర్. Agriculture Management.. అదేవిధంగా గౌరవ ఛైర్మన్‌గారు ఫెర్టిలైజర్స్ తగ్గిపోయాయి కదా, గ్రోత్ ఎలా పెరిగిందని అన్నారు. That is the greatness of the Telugu Desam Party. (ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు బల్లలను చరిచారు.)

**5.20 PM**

ఆర్గానిక్ అగ్రికల్చర్‌కు ఎందుకు వెళ్తున్నారు. కొంతమంది ఎక్స్‌పర్ట్స్, ఆవు యూరిన్ అమృతం, మీరు వాడండి, పంట బ్రహ్మాండంగా వస్తుందంటారు. మీరు కూడా ఆర్గానిక్ మెటీరియల్ ప్రతిపక్ష నాయకులు తినొచ్చండి. ఎందుకంటే, ఆరోగ్యంగా ఉంటారు. ఆర్గానిక్ అగ్రికల్చర్ ఎందుకు వస్తోంది. తమరికి కూడా తెలుసు. మీ జిల్లాలో

కూడా చేశారు. ఆర్గానిక్ ప్రొడక్ట్స్ అనేవి ఫెర్టిలైజర్స్ గానీ, పెస్టిసైడ్స్ గానీ వాడకుండా ఉండే ప్రోడక్ట్స్‌ని తినటానికి ఈనాడు ప్రజలు అలవాటు పడుతున్నారు. బహుశా ప్రతిపక్ష నాయకుడు నవ్వుతున్నాడంటే ఆయన కూడా తింటున్నాడు. ఫెర్టిలైజర్స్ వాడకుండా ఉన్నది ఎందుకని, ఆరోగ్యకరమైనదని.

అట్లాగే ఫెర్టిలైజర్స్ తగ్గించాలనేది కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ పాలసీ. ఫెర్టిలైజర్స్ కన్‌సంప్షన్ తగ్గాలి. మాది అగ్రికల్చర్ ఫ్యామిలీయేగానీ అంత డీటెయిల్డ్‌గా తెలీదు. పెస్టిసైడ్స్ కన్‌సంప్షన్ తగ్గాలి, నేచురల్ గ్రోత్ రావాలి అనే దాని మీద ప్రభుత్వం సాయిల్ టెస్టింగ్ చేయిస్తున్నారు. పుల్లారావు గారు చెప్పారు. ఆ సాయిల్ ఏ పంటకు పనిచేస్తుందనేది కూడా ఎగ్జామిన్ చేస్తున్నారు. సాయిల్‌లో మైక్రో న్యూట్రియంట్స్ పెంచినట్లైతే, సాయిల్‌కి మంచి స్ట్రెంగ్త్ వస్తే.., డెల్టాలో ఉన్న వాళ్ళకి చాలా మందికి తెలుసు. మొదటి పంట కంటే, రెండవ పంట బాగుంటుంది. పంటలు వరుసగా వేస్తే ఐదవ పంట కొద్దిగా తగ్గుతుంది. ఎందుకంటే, ఆ సాయిల్‌లో ఉండే సారమంతా కూడా ఈ పంటలు తీసేసుకుంటాయి. అంచేత, సాయిల్ న్యూట్రియంట్స్‌ని పెంచడానికి న్యూట్రియంట్స్‌ని ఇస్తున్నారు. అంచేత, మీరు ఫెర్టిలైజర్స్ వాడలేదు, పెస్టిసైడ్స్ వాడలేదు..., అంటే వీళ్ళ ఉద్దేశమేమంటే, పంటకు పురుగులన్నీ పట్టేస్తే, పెస్టిసైడ్స్ బాగా వాడుకుంటే వ్యాపారస్తులు బాగుంటారనా మీరు చెప్పేది. అది కాదు అధ్యక్షా. పెస్టిసైడ్స్ తక్కువ వాడాలి, ఫెర్టిలైజర్స్ తక్కువ వాడాలి, గ్రోత్ బాగుండాలి, సాయిల్ బాగుండాలి. మనకు వంద శాతం ప్రొడక్షన్ రావాలి.

యూజవల్‌గా మనకుండేటువంటి ప్రొడక్టివిటీ రేట్‌లో ప్యాడీకి సంబంధించి మిగతా స్టేట్స్ అన్నింటితో పోల్చుకుంటే పంజాబ్‌లో హయ్యస్ట్ ప్రొడక్టివిటీ రేట్ వస్తుంది. ఆ తరువాత హర్యానా, వెస్ట్ బెంగాల్ వస్తాయి. మనం ఎప్పుడూ కూడా 3000 కె.జి./హె., 3500 కె.జి./హె. ప్రొడక్టివిటీ దాటలేదు. ఈ సంవత్సరం 4500 కె.జి./హె. ప్రొడక్షన్ వచ్చిందంటే, హిస్టరీలో నెం.1 అధ్యక్షా. We have almost crossed Punjab, we have crossed Haryana and we have crossed West Bengal. అంటే, ఆ స్థాయిలోకి వెళ్ళాం. This is subject to correction Sir. దానితోటే సంతృప్తి పడకుండా ప్రతీ దానికీ National Bench Mark చేయండీ అని మన ముఖ్యమంత్రి గారు అంటే, State Bench Mark దాటిన తరువాత National Bench Mark, National Bench Mark దాటిన తరువాత International Bench Mark. ఆ స్పీడులో మేము వెళ్తూంటే, మా స్పీడు మీరందుకోకబోతే మేమేమి చేస్తాం. మా స్పీడు మీరందుకోవాలి. మా ఆలోచన అట్లా ఉంది. అంచేత, ఇవాళ ఐ.టి. పెట్టారు, ఐ.ఓ.టి. పెట్టారు, కమాండ్ ఏరియా పెట్టారు... అంటే, కమాండ్ ఏరియా మిమ్మల్ని కమాండ్ చేయడానికి కాదు. మా అడ్మినిస్ట్రేషన్‌ని కమాండ్ చేసుకోవడానికి. ఈవిధంగా చేస్తే అగ్రికల్చర్ ప్రొడక్టివిటీ పెరిగింది. మీరు చెప్పినట్లు యాక్యురసీ తగ్గింది. నేను దానిలో అనడం లేదు.

నిన్నో, మొన్నో ఎకనామిక్ సర్వేలో ఎవరో ప్రతిపక్ష నాయకుడు కోట్ చేశారు. ఫలానా సంవత్సరంలో, అంటే వాళ్ళ నాన్నగారి టైమ్‌లో అనుకుంటా.., వాళ్ళ నాన్నగారి టైమ్‌లో 41 లక్షల హెక్టార్లు సాగయ్యింది, ఇప్పుడు 39 లక్షల హెక్టార్లే సాగయ్యింది అని చెప్తున్నారు. అంటే రఫ్‌గా చెప్తున్నాను. మీరు హిస్టరీ చూశారా. అసలు ఆ పేజీలన్నీ చూశారా. ఒక సంవత్సరం ఎక్కువ ఉంటుంది. ఒక సంవత్సరం తక్కువ ఉంటుంది. It all depends upon the climatic changes. ఒకచోట పెరగొచ్చు. ఈరోజు మా ఏరియాలో, ఈస్ట్ వెస్ట్ ఏరియాలో, మీరు ఎవరినైనా కమిటీని పంపించండి. మామూలుగా 30 బస్తాలు ఎకరానికి అయ్యేది, ఈ సంవత్సరం దాదాపు 40 బస్తాలు, 55 బస్తాలు అయినాయో లేదో, పెద్ద రైతులున్నారు, రైస్ మిల్స్ ఉన్నాయి, అడగండి కావాలంటే, మీరు కూడా కమిటీ వేసుకొని వెళ్ళి చూడండి. అంచేత, ప్రొడక్టివిటీ ఎకరానికి వెయ్యి కే.జి.ల ప్యాడీ పెరిగింది.

(ఆ సందర్భంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు తమ స్థానంలో కూర్చుని, 'మిర్చి గురించి ఒక మాట చెప్పండి, అక్కడ యార్డులో రైతులు గొడవ చేస్తున్నారు' అని తెలిపారు)

ఎస్. ప్రాబ్లమ్స్ ఉంటాయండీ. అధ్యక్షా, వందల క్రాపులుంటాయి, క్రాపుల్లో కొన్ని క్రాపులు బాగుంటాయి. Ground nut ఈ సంవత్సరం రాయలసీమలో బాలేదు. కడపలో కూడా Ground nut production బాగలేదు. ఎందుకు బాగలేదు, మరి జగన్మోహన రెడ్డి గారు కారణమంటే, నేనేమంటాను ? అలా అనడం లేదు. Because of climatic changes, climate system లో వర్షాలు లేవు కాబట్టి, అనంతపూర్ గానీ, కడపలో గానీ Ground nut బాగలేదు. రేటు అనేది, మార్కెట్ మీద ఆధారపడి ఉంటుంది. అది నేషనల్ మార్కెట్ గానీ, ఇంటర్నేషనల్ మార్కెట్ గానీ. Yield వస్తుంది.

('ప్రొడక్షన్ కూడా లేదు' అని ప్రతిపక్ష సభ్యులనడం వినిపించింది)

మార్కెట్ అనేది, ఇక్కడి మార్కెట్ కాదు కదా. ఎక్కడికో వెళ్తుంది. ఈ మధ్యన చైనా వెళ్ళాం. అక్కడ గుంటూరు మిర్చి పెట్టారు. అక్కడో మిర్చి ఉంది. మన గుంటూరు మిర్చి కంటే చాలా హాట్ మిర్చి ఉంది. అది నోట్లో పెట్టలేకపోయాం. గుంటూరు మిర్చే చాలా బెటర్ అనిపించింది.

ఈనాడు ప్రపంచవ్యాప్తంగా కాంపిటేషన్ ఉంది. ఆ కాంపిటేషన్‌లో ప్రొడక్ట్స్ తయారు చేస్తున్నారు. ఆ ప్రొడక్ట్స్ ఏది బాగుందంటే, దాని మార్కెట్ వాల్యూ, ఇంటర్నేషనల్ మార్కెట్‌ను ఎవరైతే క్యాచ్ చేస్తారో, వాళ్ళకి ఉంది. ఒకప్పుడు మన ప్యాడీ బాగుండేది. వియత్నాం ప్యాడీ బాగుండేది కాదు. ఇప్పుడు వియత్నాం మనల్ని overtake చేసింది. ప్రపంచవ్యాప్తంగా కూడా జపాన్ రైస్ తింటారు. ఎంచేతంటే, ప్రపంచవ్యాప్తంగా తినడానికి sticky rice కావాలి.

మన రైస్ తినరు. అంచేత మనకి మార్కెట్ లేదు. ఇవన్నీ factors. ఇవన్నీ కూడా అడ్రెస్ చేయాలి. అది Government of India address చేయాలి. మనం కూడా address చేయాలి. But, ultimate గా assurance ఇస్తాం, అటు ఎం.ఎస్.పి. ఇవ్వడంలోగానీ, రైతులను ఆదుకోవడంలో గానీ, అగ్రికల్చర్ ప్రొడక్షన్‌లో గానీ, Agriculture sustainable growth తయారు చేయడంలో గానీ, ఈ రాష్ట్రం, ఈ ప్రభుత్వం అన్నింటికంటే ముందుంటుంది. తప్పకుండా Agriculture లో sustainable growth తీసుకువస్తామని మరొక్కసారి మనవి చేస్తున్నాను.

రెండవది industry sector.

(ప్రతిపక్ష సభ్యుల నుండి ధరల స్థిరీకరణ నిధి గురించి చెప్పండి అని అడగడం వినిపించింది)

Let me complete. మేము ఆ ఫిగర్స్ అన్నీ కూడా బడ్జెట్‌లో పెట్టాము. మీముందే ఉన్నాయి. చూసుకోండి. Don't waste my time.

అధ్యక్షా, తరువాతది ఇండస్ట్రీస్ సెక్టార్. ఇండస్ట్రీస్ సెక్టార్ ఎందుకు important అంటే, ఈ సెక్టారులో మనకి, నిన్ననే substantial గా answer చేశాను. మళ్ళీ అంత జోలికి వెళ్ళడం లేదు. కొన్ని గ్రౌండ్ అయ్యాయి. కొన్ని గ్రౌండ్ కాబోతున్నాయి. అదేవిధంగా కొంత మంది రాకపోవచ్చు. మొత్తం overall గా చూస్తే, 11 వేల చిల్లర ఎం.ఓ.యు.లు అయ్యాయి. దానిలో 50 శాతం వచ్చినప్పటికీ కూడా, దాదాపు 16 లక్షల కోట్లలో ఇంచుమించు భారతదేశంలో ఏరాష్ట్రంలో కూడా, including Gujarat, average చూసుకుంటే only 5% materialise అయ్యాయి. కానీ, ఇక్కడ 50 % materialise అవుతున్నాయి. అది మా ప్రభుత్వం మీద ఇన్వెస్టర్స్‌కు ఉన్నటువంటి నమ్మకమని మీకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. (అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ముఖ్యమంత్రి గారితోటి నేను కూడా తిరిగా, అన్ని దేశాలూ తిరిగా. సి.ఐ.ఐ. సమ్మిట్‌లు నా ఆధ్వర్యంలో కంప్లీట్ చేశా. ఈరోజు వాళ్ళ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. ఎందుకంటే, ఒకటి లీడర్‌షిప్, రెండవది sustainable Government. మా గవర్నమెంటుని ఎవరూ ఏమీ చేయలేరు. మాకు absolute power ఉంది. Absolute గా development చేస్తున్నాం, absolute గా మేము కార్యక్రమాలు చేస్తున్నాం. ఏమైనా ఉంటే, పాత చరిత్రని అడుగుతున్నారు. పాత చరిత్రను మర్చిపోండి అని మేము చెప్తున్నాం. మీరు మర్చిపోలేకపోయినప్పటికీ కూడా మేము వాళ్ళని మర్చిపోమని చెప్తున్నాం. ఎంచేతంటే, మేము కొత్త ప్రభుత్వం వచ్చాం. మీరు ఇన్వెస్ట్‌మెంట్ చేయండి అనంటే ఇన్వెస్ట్‌మెంట్ చేస్తున్నారు. అందుకనే 16 లక్షల కోట్లు పైగా ఇన్వెస్ట్‌మెంట్ చేయడానికి ఈరోజు సిద్ధంగా ఉన్నారు. దానిలో 50 శాతం వరకు మెటీరియలైజ్ అవుతుంది. మీరు... మొదట్లోనే కాదు. పిల్ల పుట్టగానే 20 సంవత్సరాలు

వచ్చేయాలంటే ఎలా? పిల్ల పుట్టగానే 20 సంవత్సరాలు రావండి. 19 సంవత్సరాలు అయిన తరువాత ఇరవయ్యో సంవత్సరం వస్తుంది. అంచేత, 19 సంవత్సరాలు అవ్వాలి కదా, 20వ సంవత్సరం రావడానికి. స్ట్రాటజీ ప్రకారంగా నడుస్తుంది. ఆవిధంగా చేయాలి.

దానిలో ముఖ్యంగా ఎంప్లాయ్‌మెంట్. ఎంప్లాయ్‌మెంట్ గురించి మేనిఫెస్టోలో ఏమి చెప్పారో వారు చాలా సార్లు చదువుకున్నారు. మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారంగానే మేము చేయబోతున్నాం. దానికి పాలసీ తయారుచేశాం. డ్రాఫ్ట్ పాలసీ తయారైంది. దానిని ముఖ్యమంత్రి గారు అప్రూవ్ చేయాలి. చేసిన తరువాత ప్రతి యూత్‌కు కూడా.. ఉద్యోగం లేని, ఉద్యోగం అంటే ప్రైవేట్ సెక్టార్‌లోనూ ఉద్యోగం ఉండొచ్చు, లేకపోతే గవర్నమెంట్ సెక్టార్‌లో మేమిచ్చిన 30,000, 40,000 పోస్టులలో ఉద్యోగం ఉండొచ్చు. ఏదీ రాకుండా మిగిలిపోయిన వాళ్లు ఖాళీగా ఉన్నట్లు లెక్క. ఆ ఖాళీగా ఉన్న వాళ్లకు మేము అలవెన్సు ఇస్తామన్నాం. అది మేము చేయబోతున్నాం. దానికి ఇనీషియల్‌గా రూ.500 పెట్టాం. రూ.500 కోట్లు పెడితే మీకు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) ఏమిటి అభ్యంతరం. రూ.500 కోట్లు కాదు రూ.10,000 కోట్లు ఖర్చు పెడతాం. మీకేంటి అభ్యంతరం. మా మేనిఫేస్టో ప్రకారం మేము చేస్తున్నాం. రేపు ఎలక్షన్లు వచ్చినపుడు మీరూ చెప్పకోండి మీరు ఏమిచేశారో. 100 శాతం మేము రూ.500 కోట్లు పెట్టాం. ఇంకా ప్రతీ సెక్టార్‌లో కూడా యూత్ ఉంటారు.

**5.30 pm**

ఎవరికైతే జాబులు లేవో జాబులు లేని వారికి కూడా అలవెన్సులు ఇస్తాం. అలవెన్సే కాదు ఇందాక ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు, అలవెన్సు ఇస్తూనే వాళ్లు కూడా సొసైటీకి సేవ చేయాలనే ఆలోచన జరుగుతుంది. సొసైటీలో ఉన్న రుగ్మతలు పోవడానికి వాళ్లు కూడా ఉపయోగపడాలి. ఆవిధంగా జాబు వచ్చిన తరువాత వారు వెళ్లిపోతారు. ఆ అలవెన్సును ఇంకొకళ్లకు ఇస్తాం. ఈవిధంగా రొటేట్‌గా జరుగుతుంది. ఆవిధంగా ఈ రాష్ట్రంలో ఉన్న unemployment నంతటిని కూడా అతి త్వరలోనే తీర్చేసే శక్తి ఒక్క చంద్రబాబు నాయుడు గారికే ఉందనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

(ఈ సందర్భంలో 'రూ.105 తో ఎలా బ్రతకాలి' అని ప్రతిపక్ష సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు)

(ఈ సందర్భంగా అధికార, విపక్షాల నడుమ వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

ఎస్సీ సబ్‌ప్లాన్‌లో పేదరికం పోవాలి, equal growth రావాలి, inclusive growth రావాలనే ఉద్దేశంతో ఈ సెక్టార్స్‌పై concentrate చేసి.. ఉదాహరణకు per capita income Rs.1,22,000 crores. తెలంగాణతో

పోల్చుకుంటే తక్కువగా ఉన్నాం. మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే.. చాలా రాష్ట్రాల కంటే మన కంటే ఎక్కువగా ఉన్న రాష్ట్రాలున్నాయి, మన కంటే తక్కువగా ఉన్న రాష్ట్రాలున్నాయి. రూ.1,22,000 లో dispute ఉన్నప్పటికి కూడా ఈనాడు మన per capita income ప్రతి ఒక్కరికి. మీకు రూ.1,22,000, నాకూ రూ.1,22,000, జగన్మోహన్ రెడ్డి గారికి ఎన్ని ఆస్తులున్నా, ఎన్ని కంపెనీలున్నా ఆయనకీ రూ.1,22,000. నేను మొదటి నుంచి కూడా చెబుతున్నాను. per capita income calculations అనేది పెద్దోళ్లకు వచ్చిన ఆదాయంతో కలిపి చిన్నోళ్లకు కూడా వచ్చిందనేది నేనే కాదు చాలమంది Economists doubt express చేస్తున్నారు. ఇప్పుడుండే methodology system ను adopt చేయాలి కాబట్టి మనకు రూ.1,22,000, లాస్ట్ టైం రూ.1,09,000. 13 శాతం పైన మనకు గ్రోత్ per capita income లో పెరిగింది. Per capita income లో పెరగడమే కాకుండా, Rural Agriculture Sector లో ఎక్కువగా పెరిగింది. Agriculture Sector లో దాదాపు రూ.30,000 కోట్లు పెరిగింది. Agriculture Income పెరగడంతో Rural Areas లోనున్న Rural Economy లో ఎప్పుడైతే Per capita income పెరిగిందో రూ.30,000 కోట్లు.. గత సంవత్సరంలో నుంచి ఈ సంవత్సరం Agriculture Growth తీసివేస్తే అర్థమవుతుంది. ఎప్పుడైతే రూ.30,000 కోట్లు పెరిగాయో అదంతా కూడా Rural Areas లో, అంటే Service Sector Rs.40,000 ఇటౌట్టుట పెరిగింది. ఇందులో Urban Area లో ఉండేది ఎక్కువగా ఉంటుంది. అదేవిధంగా Industrial Sectors లో కొంత పెరిగింది. Primary Sector లో 2nd place లో రూ.30,000 కోట్లు పెరిగిందంటే Rural Areas లో ఉండే పేద వాళ్ల ఎకానమి పెరుగుతుందనేది కనపడుతుంది. Rural and Urban కు ఉన్న disparities తగ్గించుకుంటూ రావాలి.

ఇంకో పాలసీ, ఎక్కువగా 50% Urbanization చేయాలనుకుటుంది ఈ ప్రభుత్వం. ఆ 50% Urbanization మనకు civil amenities provide చేస్తే.. అదేవిధంగా పరిశ్రమలు వస్తే Rural Areas లో కూడా ancillary industries చిన్న పరిశ్రమలు గానీ, పెద్ద పరిశ్రమలు గానీ వస్తే ఇక్కడ ఎకానమి కూడా పెరుగుతుంది. Overall గా GSDP, GDP అనేవి అభివృద్ధికి సూచికలు. అభివృద్ధి సూచిస్తుంటే అభివృద్ధి ఉండడానికి వీలు లేదని అంటారు వీళ్లు (ప్రతిపక్షంను ఉద్దేశించి). నాకు అర్థం కావడం లేదు. నేను పార్లమెంటులో చూశాను, House of Commons కు వెళ్లాను, అదేవిధంగా US Congress కు వెళ్లాను, యూఎన్ఓకు వెళ్లాను, అన్ని చోట్ల చూశాను. ప్రభుత్వ లెక్కలలో చిన్న చిన్న సమస్యలు ఉంటే చెబుతారు తప్ప, అసలు అభివృద్ధే లేదనేది ఏ ప్రతిపక్షం కూడా ప్రపంచంలో ఎక్కడా కూడా చెప్పరు. దానిపై కామెంట్స్ చేస్తారు. మన రాష్ట్రంలో 11.61 అభివృద్ధే కాదు, అభివృద్ధి చెందలేదని నమ్మిస్తే Investors రారు, నిరుద్యోగం పోదు అనే రీతిలో చెబుతున్నారు. తరువాత GST వస్తుంది. ఇంకో రెండు ఇష్యూలున్నాయి అవి చెప్పేస్తాను.

మనం GSDP బాగా చూపిస్తున్నామో.. దిల్లీకి డబ్బులివ్వడానికి GSDP కి సంబంధం లేదు. అది Re-orgnization Act ప్రకారంగా మకు రావలసినవి మనకు రావాలి. అదేవిధంగా పార్లమెంటులో ప్రధానమంత్రి ఇచ్చిన హామీ ప్రకారంగా మనకు రావలసినవి ఉన్నాయి. దానికి GSDP కి సంబంధం లేదు. అభివృద్ధి చేస్తుంటే వారు ఆనందపడుతున్నారు. NREGS భారతదేశంలో highest ఖర్చు పెట్టింది రూ.6,000 కోట్లకు పైనా ఖర్చు పెట్టిన రాష్ట్రం ఏదంటే ఆంధ్రప్రదేశ్.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అది ఏ రాష్ట్రంలో ఖర్చు పెట్టలేదు. మీరు రూ.6,500 కోట్లు ఖర్చు పెట్టారు కాబట్టి వచ్చే సంవత్సరం ఇవ్వమని Government of India అనదు. Next Year Rs.7,000 crores above మనకు ఇవ్వడానికి, ఇస్తారని నమ్ముతున్నాం. ఇవ్వడానికి రెడీగా ఉన్నారు. ఇవన్నీ కూడా conversion పెట్టాం. Delhi కి GSDP కు సంబంధం లేదు. Delhi కి GSDP కు ఏమంటే CSO కు పంపిస్తాం, వాళ్లు అప్రూవ్ చేస్తారు. అఫీషియల్‌గా మనకు వస్తుంది, వెళ్లిపోతుంది, ఇది ప్రాసెస్ తప్ప అంతేగానీ మీకు GSDP పెరిగింది కాబట్టి మీకు డబ్బులివ్వమనే పరిస్థితి లేదు. మనకు 14th Finance Commission లో combined state లో మనకు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అయింది కాబట్టి ఆ parameters క్రింద మీకు తక్కువగా వస్తుందని దానికి 42 శాతంలో 4.3 శాతం ఆరోజు ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చారు. విభజన అయిన తరువాత కూడా ఇంచుమించు అదే శాతం 4.3 శాతం వచ్చింది, including all taxes i.e. service tax etc. అంచేత దీని pattern వేరు. విభజన అయిన తరువాత grand-in- aid, centrally sponsored schemes ఇవన్నీ కూడా అడిషనల్‌గా వచ్చేవి ఉన్నాయి. రెగ్యులర్‌గా వచ్చేవి కూడా ఉన్నాయి. ఇది ప్రాసెస్ అధ్యక్షా.

ఇంకో argument పెట్టారు. మీకు special category status రాదు కాబట్టి ఉద్యోగాలు రావు, పరిశ్రమలు రావు. మరి రూ.16 లక్షల కోట్లు Industrialists investments చేస్తామన్నప్పుడు Special Category Status (SCS) లేదు కదండీ. Special Category Status లేకుండానే రూ.16 లక్షల కోట్లు మేము పెడతామని వచ్చినపుడు..

(ఈ సమయాన 'రెండుసార్లు అసెంబ్లీలో తీర్మానం చేసి ఎందుకు పంపించారు' అని ప్రతిపక్ష సభ్యులు ఆళ్ల రామకృష్ణా రెడ్డి అన్నారు)

Special assistance ఇస్తాము, దానికి equivalent amount ఇస్తామంటే ఒప్పుకున్నాం. Special Category Status ఏ రాష్ట్రానికి ఇవ్వడం లేదు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

నిన్న already Central Cabinet GST ని approve చేసింది. GST Council already మేము approve చేశాం. మూడు బిల్స్ అప్రూవ్ చేశారు. 3 bills approved viz.,Central GST (CGST), Integrated GST (IGST), Compensation ఇచ్చే Bills approve చేశారు. మూడు బిల్స్ కూడా నిన్న అప్రూవ్ చేశారు. బహుశా త్వరలో పార్లమెంట్‌లో పెడతారు. పార్లమెంట్‌లో పాస్ అవగానే అవసరమైతే మన ఈ సెషన్‌లోపుగా అవి పాస్ అయిపోతే, మన GST ని SGST అంటాం. State GST ని కూడా ఇక్కడ పెట్టుకోడానికి ప్రయత్నాలు చేస్తాం. లేదంటే Special Session పిలిచి SGST ని పాస్ చేస్తాం. SGST జూలై 1వ తేదీ నుంచి వస్తుంది. అందులో Special Category Status, Tax Incentives ఏమీ ఉండవు. నచ్చితే రూ.100 కోట్లు industrial incentives గా పెట్టుకోవచ్చు. అంతేగానీ tax incentives అన్నీ కూడా తీసివేయడం జరిగింది. వాటిని Government of India కూడా తీసేసింది. జూలై 1వ తేదీ నుంచి GST వస్తే ఏ incentives కూడా ట్యాక్స్ రూపంలో ఉండవు. పాత వాటికి ఏంచేస్తారని అడిగాం. Government of India 58% ఇస్తుందని, రాష్ట్రాలు 42 శాతం భరాయించుకోవాలని కేంద్రం చెప్పింది. అది కుదరదని అన్నాం, ఎంచేతనంటే Central Industrial policy ప్రకారంగా పెట్టుకున్న పరిశ్రమలుంటే 100 శాతం వాళ్లే భరాయించుకోవాలి. State Industrial policy ప్రకారంగా పెట్టుకుంటే మనం భరాయించుకోవాలి. అదికూడా GST లో tax incentives ఎవరికీ ఇవ్వడానికి అందులో ప్రపోజల్ లేదు. అంచేత దానికి కావలసిన అమౌంట్స్ పెట్టి డైరెక్టుగా వారికి సబ్సిడీ రూపంలో ఇచ్చేటట్లు చేస్తాం అధ్యక్షా.

అదేవిధంగా.. సభ్యులందరూ అలసిపోయినట్లు ఉన్నారు.. SCP, TSP, SC sub-plan, Tribal sub-plan.. వాళ్లు 10 సంవత్సరాలు తీసుకున్నారు. మనం 4 సంవత్సరాలు తీసుకున్నాం. గౌరవ సభ్యులు ఒకసారి చూడాలి. పది సంవత్సరాలలో State Plan Expenditure చూస్తే, ఇంచుమించు 2013-14 వరకు రాజశేఖర్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తరువాత రూ.22,633.2 కోట్లు average per year expenditure చేశారు. అదే ఈ 4 సంవత్సరాలలో, ఇప్పుడున్న ప్రభుత్వంలో చూస్తే సంవత్సరానికి యావరేజ్ రూ.46,357.75 కోట్లు ఖర్చు పెట్టారు. రూ.27,000 కోట్లు పైచిలుకు ఎక్కడ, రూ.46,000 కోట్లు పైచిలుకు ఎక్కడ. మేము నాలుగు సంవత్సరాలలో ఎంత ఖర్చు పెట్టాం. మీరు (ప్రతిపక్షంనుద్దేశించి) పది సంవత్సరాలలో ఎంత ఖర్చు పెట్టారు. ఇవి మీరు చేసే ఘనకార్యాలు. దీని గురించి ఊరికే గొప్పలుగా చెప్పకుంటున్నారు.

(ఈ సందర్భంలో 'ఒక్క చుక్క మంచినీళ్లు కూడా ఇవ్వలేదు మీ ప్రభుత్వం, మంచి నీళ్లు లేవు' అని ప్రతిపక్ష సభ్యులు శ్రీమతి వంతల రాజేశ్వరి అన్నారు)

ఇవన్నీ ప్రభుత్వ లెక్కలు, మీ లెక్కలు కాదు, మీ లెక్కలు కూడా చెబుతా వినండి.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

SC Sub-plan లో రూ.3,750 కోట్లు an average 10 years లో ఖర్చు పెట్టారు. రూ.6,998 an average ఈ మూడు సంవత్సరాలలో ఖర్చు పెట్టాం. అదేవిధంగా Tribal Sub-plan చూస్తే రూ.1,865.5 కోట్లు an average 10 years లో ఖర్చు పెట్టారు.

**సా.5.40**

ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత యావరేజ్ మీద చూస్తే, రూ.2439కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. అదేవిధంగా పర్సంటేజ్ లెక్కల్ని చూసినా యావరేజ్ మీద ఎస్సీ సబ్‌ప్లాన్ కింద 12.83శాతం మీ ప్రభుత్వంలో ఖర్చు పెడితే పదిసంవత్సరాలలో ఇప్పుడు ఈ ప్రభుత్వంలో 15.68శాతం ఖర్చు పెట్టాం. అదేవిధంగా ట్రైబల్ సబ్‌ప్లాన్ కింద చూస్తే, కొద్దిగా 5.34శాతం మేము ఖర్చుపెడితే 6.59 శాతం ఆరోజున పదిసంవత్సరాలలో యావరేజ్ మీద ఖర్చు పెట్టారు. These are the figures in the Government.

( మంచినీరు కూడా లేదు అని ప్రతిపక్షసభ్యుల నుండి వినబడింది)

ఎవరు dispute చేస్తారు. కేకలేస్తే ఫిగర్‌లు మారిపోవండీ. మీ దగ్గర ఉంటే ఉండవచ్చు వేరే..అందుచేత ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రధానమైన అంశాలు ఏమిటంటే ఈ రాష్ట్రంలో పేదరికం ఉండడానికి వీలు లేదు. ఈ రాష్ట్రంలో కరవు ఉండడానికి లేదు. ఈ రాష్ట్రంలో inequalities ఉండడానికి లేదు. ఈ రాష్ట్రంలో సమస్యలు ఉండడానికి లేదు. అందుచేత ప్రజలకు ఉండే సమస్యలన్నీ తీసుకువచ్చి ఈనాడు వీలైనంతవరకూ బడ్జెట్ ఎలొకేషన్ చేశాం. అందుచేత ఈ బడ్జెట్‌ని గౌరవసభ్యులందరూ పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

(ప్రతిపక్షసభ్యులు వారి స్థానాలలో నిలబడి అంతరాయం వ్యక్తం చేశారు)

**మిస్టర్ స్పీకర్:** కూర్చోండమ్మా ప్లీజ్..

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి:** అధ్యక్షా, గౌరవమంత్రివర్యులు డిటైల్డ్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చారు. కాకపోతే...

(అధికార, ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

2014-15గురించి మంత్రివర్యులు చెప్పారు కానీ, క్లారిఫికేషన్ .. మొట్టమొదటి నుంచి కూడా 2014-15 నుంచి ఎప్పుడు కూడా starting year after re-organisation of the State ఇది లోటుబడ్జెట్ స్టోరీ. ఎప్పుడు కూడా ఏది స్టార్ట్ చేసినా ఓం భూః భూర్భువః టైప్‌లో లోటు బడ్జెట్ అని స్టార్ట్ అవుతుంది. ఇది యాక్చువల్‌గా చూసినట్లైతే ఫిగర్స్ క్లారిఫికేషన్స్ రెవిన్యూస్ జూన్ 2,2014 నుంచి 31 మార్చి, 2015 వరకూ లెక్కవేసినట్లైతే టోటల్ స్టేట్ రెవిన్యూస్ వచ్చేసి రూ.1,16,737కోట్లు. అందులో ఆంధ్రప్రదేశ్ భాగం వచ్చేసి రూ.65,695 కోట్లు. తెలంగాణా భాగం వచ్చేసి రూ.51,042కోట్లు. ఇది శాతంతో చూసుకుంటే 44%, 56% మనకి రావలసింది 58శాతం. 58శాతం బదులు 56శాతం వచ్చింది. తెలంగాణా రావలసింది 42శాతం. 42శాతం బదులు 44శాతం వచ్చింది. Therefore differenc వచ్చేసి రూ.2012కోట్లు. రూ.2012కోట్లకు గాను, మనకి రెవిన్యూ డెఫిసిట్ ఉంటుంది కాబట్టి 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం 5సంవత్సరాలు కలిపి రూ.22,000కోట్లు వచ్చేటట్లుగా ఏర్పాటు చేశారు. అదికాక దాదాపు రూ.3000 చిల్లర కోట్లు మధ్యలో రూ.2000 చిల్లర కోట్లు ఒకసారి రెండు, మూడు విడతలుగా రెండు మూడు సంవత్సరాలుగా సపరేట్‌గా కేంద్రప్రభుత్వం ఇవ్వడం జరిగింది. కాబట్టి ఈ షార్టేజ్ ఆఫ్ మనీ అనేది ఎక్కడనుంచి వస్తోంది అనేది అయితే అర్థం కావడం లేదు.

మనం ఎందుకంటే లెక్కవేసుకున్నప్పుడు రెవిన్యూ షార్టేజ్, బడ్జెట్ షార్టేజ్ ఇప్పుడు బడ్జెట్ అనేది మనం ఎంత పెట్టుకుంటే అంత. ఎంత పెంచుకుంటే అంత పెరిగినట్లు. ఒకవేళ re-organisation of State కాకుండా ఉండుంటే మనకి వచ్చేది అయితే same ఇదే ఫిగర్ కదా రూ.1,16,737కోట్లు, కాబట్టి ఎక్కడ నుంచి వచ్చింది డిఫరెన్స్ అనేది మాత్రం ఇంతవరకూ మూడు సంవత్సరాలకు కూడా క్లారిటీ రావడం లేదు. Nobody is able to give clarity on this particular point for the past three years.

సెకండ్ పాయింట్ FRBM ప్రకారం 6.1శాతం రికార్డు అయ్యింది అనేది CAG observation అది ఒక grave irregularity. Actually అది యాక్ట్ ఉల్లంఘన. ఈరోజు ఆర్థిక శాఖా మంత్రివర్యులగారు, we are asking the Centre for flexibility, flexibility ఇంతవరకూ enactment ప్రకారం ఎంత ఉంది? ప్రత్యేక పరిస్థితుల్లో 0.25శాతం ఇంకా ఒక ప్రత్యేక పరిస్థితుల్లో 0.5శాతం maximum flexibility given will be only 3.5% 3.0 ఎక్కడా, 3.5 ఎక్కడా, 6.1 ఎక్కడా? flexibility అనేది ఒక పాయింట్.

Next comes outstandings. Public outstandings మన debt. ఇప్పుడు దానికి ఆర్థిక శాఖమంత్రివర్యులు గారు ఏమంటున్నారంటే మొట్టమొదటి నుంచి కూడా 1953 నుంచి carry forward up కదా అంటున్నారు.

(అధికారపక్షసభ్యులు 1956 నుంచి అని అన్నారు)

1953 నుంచో 1956 నుంచో ఎంతైనా ఉండనీ మేము అడిగేది ఏమంటే 2014-15 **re-organisation of the State** అయినప్పుడు రూ.97,000కోట్లు మాత్రమే మన రాష్ట్రానికి సంబంధించిన అప్పు. రూ.97,000కోట్లు నుంచి మూడు సంవత్సరాలలో అప్పు రూ.2,16,000 కోట్లకు చేరుకుంది..అంటే టోటల్ అప్పు 60సంవత్సరాలు కలిపి రూ.97,000కోట్లు అయితే ఈ మూడు సంవత్సరాలలో రూ. 1,20,000కోట్లు దానికి **add** అయ్యింది ఈ పాయింట్‌కి క్లారిఫికేషన్. దీని తరువాత నెక్స్ట్ పట్టిసీమ.

చాలా గర్వంగా, ఘనంగా పట్టిసీమ గురించి కూడా చెప్పారు. ఇప్పుడు ఎప్పుడు అడిగినా కూడా పట్టిసీమ గురించి ఏమంటారంటే ఇది **only temporary**, 2018కి పోలవరం తయారవుతుంది. ఇది ఒక ఛాలెంజ్‌గా టేకప్ చేశాం. అన్నీ తయారవుతున్నాయి సంతోషమే... మాకు మొట్టమొదటి నుంచి రాజశేఖర్‌రెడ్డిగారి ఆశ కూడా పోలవరం కంప్లీట్ కావడమే. దాదాపు **canal system** అంతా కూడా ఎక్కువ శాతం రాజశేఖర్‌రెడ్డిగారు కంప్లీట్ చెయ్యడం జరిగింది. ల్యాండ్ అక్విజిషన్ అంతా కూడా రాజశేఖర్‌రెడ్డిగారి టైమ్‌లో కంప్లీట్ చెయ్యడం జరిగింది. మనకు కృష్ణా-డెల్టాకు వాటర్ రావాలి. వైజాగ్ సిటీకి వాటర్ రావాలి. ఇవన్నీ కూడా రాజశేఖర్‌రెడ్డిగారి కల, ఆశ కాబట్టి స్టార్ట్ అయ్యింది. కంప్లీట్ అయితే అందరికంటే ఎక్కువ సంతోషించేవాళ్లం మేము. పోలవరం కంప్లీట్ అయ్యేవరకూ మూడు సంవత్సరాలు మాత్రమే ఇది టెంపరరీ అని మీరే చెప్పారు. 2018కి పోలవరం కంప్లీట్ అవుతుంది అని మీరే చెబుతున్నారు. టెంపరరీ ఈ మూడు సంవత్సరాల కోసం రూ.1300కోట్లు **plus excess** రూ.1600కోట్లు అవసరమా అని అడిగితే దానికి మళ్లీ ఏమంటారు? ఈ పంపులు తీసి ఇంకొకచోట పెడతామని చెప్పి మళ్లీ మీరే చెబుతున్నారు. దీనికి క్లారిటీ అడుగుతున్నాం. ఎందుకంటే **expenditure** పెట్టేటప్పుడు ఎందుకోసం పెడుతున్నాం? మూడు సంవత్సరాల కోసం అని మీరే చెబుతున్నారు. 2018కి కంప్లీట్ అవుతుందని చెప్పి..

**Next Capital Expenditure** ఆర్థికశాఖామంత్రివర్యులగారు ప్లాన్ ఎక్స్‌పెండీచర్ గురించి మాట్లాడుతూ చాలా గర్వంగా 100శాతం ఏదైతే ఉందో 100శాతాన్ని కూడా దాటాం అని అన్నారు. కరెక్ట్ 103శాతానికి వచ్చింది. **Congratulations.** కాకపోతే టోటల్ **Capital Expenditure** ఎంత? **Particular** సంవత్సరం మన **budget expenditure** లో 15శాతం **Capital Expenditure.** టోటల్ రూ.100లో రూ.15లు మాత్రమే క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ అయితే ఆ రూ.15లు ఖచ్చితంగా రూ.15లు వరకూ చేరుకోగలిగాం, దానికి కూడా మమ్మల్ని **congratulate** చెయ్యమని అడిగితే ఇక **congratulate** చేస్తాం కాదంటామా, ఓ.కే. దానికి కూడా **congratulations.**

నెక్స్ మనకి GSDP గురించి వచ్చి ఫిగర్స్ జిఎస్‌డిపి, జిడిపి ఈ ఫిగర్స్ అన్నీ కూడా ఒక రకమైన అంచనాల ద్వారా వస్తాయి. కానీ దానికి కౌంటర్ చెక్ చెయ్యడానికి ఏదో ఒకటి కౌంటర్ పాయింట్, కౌంటర్ చెక్ ఉంటుంది. మేము అడిగే కౌంటర్ పాయింట్, కౌంటర్ చెక్ ఏమంటే ఎప్పుడైతే జిఎస్‌డిపి, జిడిపి బాగుందంటే అర్థం ఏమి? మూడు రంగాలు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి అని. ప్రోగ్రెస్ ఉన్నప్పుడు ఆటోమేటిక్‌గా పన్ను కూడా దానితోపాటు పెరుగుతుంది. కేంద్రప్రభుత్వానికి డైరెక్ట్ పన్ను, ఇన్‌డైరెక్ట్ పన్ను ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వానికి మేజర్‌గా ఇన్‌డైరెక్ట్ ట్యాక్స్‌లు ఉంటాయి. ఎట్లాంటివి VAT కానీ, Excise కానీ, Stamps & Registraion కానీ ఉంటాయి. మరి 7.1శాతం రికార్డు అయినది almost అంతా ఇన్‌డైరెక్ట్ ట్యాక్సే. 7.1శాతం జిడిపి ఏదైతే కేంద్రప్రభుత్వం రికార్డు చేసిందో దానికి 24శాతం ఇన్‌డైరెక్ట్ ట్యాక్స్ గ్రోత్ రికార్డు అయ్యింది. మరి కేంద్రప్రభుత్వం 7.1శాతానికి, 24శాతం గ్రోత్ రికార్డు అయినప్పుడు మనం ఏదైతే 11శాతం అని చెప్పకుంటున్నామో దానికి 8శాతం మాత్రమే కనపడుతోంది ఎట్లా అనేది ప్రశ్న.

ఆర్థికశాఖామంత్రివర్యులుగారు బేస్ ఇయర్స్ గురించి చెప్పారు. ఇప్పుడు వేరే వేరే రాష్ట్రాలకు వేరే వేరే బేస్ ఉండదు. మాకు తెలిసి దేశానికి అంతా ఒకటే బేస్. ఒకటే బేస్ constant prices లెక్కవేసేటప్పుడు 2011-12 బేస్ ఇయర్‌లో చూసుకుంటాము తప్ప గోవాకి ఒక బేస్, పాండిచ్చేరికి ఒక బేస్ ఎక్కడనుంచి వచ్చాయో మాకైతే తెలియదు.

జిడిపి, జిఎస్‌డిపికి వచ్చేటప్పటికీ కౌంటర్ చెక్ చేసేదానికి ఇంకొకటి కూడా అడుగుతున్నాం. మనకు కొత్త రాష్ట్రం, బ్రహ్మాండమైన పరిపాలన అని మీరు చెబుతున్నారు సంతోషం. మా అందరికీ కావలసింది మంచి పరిపాలనే. పక్క రాష్ట్రం తమిళనాడు with చెన్నై గ్రోత్ కంటే, కర్నాటక with బెంగుళూరు గ్రోత్ కంటే, మహారాష్ట్ర with బొంబే గ్రోత్ కంటే, ఎట్లా మనం ఇంత గ్రో అయ్యాము? ఈ దేవ రహస్యం ఏమి అనేది కౌంటర్‌చెక్‌లు చూస్తే, దానికి just figures అంచనాలు అని చెబుతున్నారు తప్ప, క్లారిటీ రావడం లేదు.

సర్వీస్ రంగం తగ్గిందన్నారు. ఆటోమేటిక్‌గా తగ్గుతుంది. ఎందుకు తగ్గదు. I.T contributes major portion of service. మన కొత్త రాష్ట్రంలో ఐ.టి అనేది లేకపోతే ఆటోమేటిక్‌గా తగ్గుతుంది. మరి అగ్రికల్చర్ గ్రోత్ గురించి మాట్లాడినప్పుడు మేము ఒక పాయింట్ ఏమి అడుగుతున్నామంటే జనరల్‌గా అగ్రికల్చర్ అంటూ బాగుందంటే ఆటోమేటిక్‌గా fertilizer consumption దానితోపాటు ఒక కౌంటర్ చెక్. ఇది ఒక ఇండికేటర్. మనకి 2015-16లో 36లక్షల టన్నుల ఫెర్టిలైజర్ వాడితే 2016-17 – రబీ కేవలం 15లక్షల టన్నులు మాత్రం ఉంది. ఇది ఎట్లా అనేది ఒక ప్రశ్న. దానికి ఏమంటున్నారు అంటే సేంద్రీయ అగ్రికల్చర్ చేస్తాం. ఎన్ని సేంద్రీయ చేస్తే మళ్లీ టోటల్ అగ్రికల్చర్ అవుతారు అనేది పాయింట్.

**సా.5.50**

ఆర్గానిక్‌కి వచ్చేసరికి 3శాతం. అది అంతకుమించి ఏమి ఉంటుంది. ఫిషరీస్ గురించి వచ్చేసరికి చేపలు.. చేపల మీద ఇంత కంటే టైమ్ ఎవ్వరూ ఈరాష్ట్రంలో కేటాయించరు. చేపలకు సంబంధించి 30వేల కోట్లు ఆ సంవత్సరం జరిగింది దాంట్లో 14వేల కోట్ల రూపాయలు ఎక్స్‌పోర్టు జరిగింది. 14వేల కోట్లు, 30వేలకోట్లలో లెక్కవేస్తే 45శాతానికి వస్తుంది. క్లారిఫికేషన్స్ సార్...

**మిస్టర్ స్పీకర్ః** మీరు మొత్తం రిపీట్ చేస్తున్నారు.

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ రెడ్డి ః** లేదు. ఇది క్లారిఫికేషన్ ... ఆన్సర్ వచ్చిన వాటికి నేను క్లారిఫికేషన్‌అడగడం లేదు అయితే మేము అడిగేది ఏమంటే, ఇప్పుడు 45శాతం ఎక్స్‌పోర్టులు 14వేలకోట్ల రూపాయలు అవుతుంది. ఈ45శాతం ఎక్స్‌పోర్టులు కూడా ఆసంవత్సరానికి లెక్కవేస్తే international market price డౌన్ అయ్యింది. 5డాలర్లు నుంచి 4డాలర్లలకు పడిపోయింది. కాబట్టి రేటు పడిపోయినప్పుడు జివిఏ అడిషన్ ఎట్లా జరిగిందనేది కూడా దేవరహస్యమే... అర్థం కావడం లేదు. ఇంక పెరుగుదల అనేది 12 నుంచి 14శాతం ప్రతీ సంవత్సరం పెరుగుతుంది అది ప్రత్యేకమైనది కాదు. ఎప్పుడు చూసినా కూడా 12 నుంచి 14శాతానికి పెరుగుతుంది. తరువాతది ఎంప్లాయ్‌మెంట్..

ఎంప్లాయిమెంట్ విషయానికి వస్తే, ఇప్పుడు ఎంప్లాయిమెంట్ గురించి ఇంత గర్వంగా చెప్పుకుంటున్నారు. నిజంగా ఎంప్లాయిమెంట్ విషయానికి వస్తే, ఎస్ఎల్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టులు ఎక్కడైన విన్నమా... ఇది 27వేల ఆరువందలమంది ఒక చోట ఎంప్లాయిమెంట్ అంటే లక్ష మంది ఎస్ఎల్ ఇన్‌ఫ్రా అనే ఒక కంపెనీ ఉంది అంటా వాళ్లు లక్ష మంది ఎంప్లాయ్‌మెంట్ అంటా? స్పాట్ హెల్త్ సర్వీసులు, క్యాన్సర్ సర్వీసులు ఈరెండు సర్వీసులు కలిపి 12వేలు +15వేలు టోటల్ 27వేల మంది వీళ్లు పేషంట్లా? ఎంప్లాయ్‌మెంటా అనేది డౌట్ వస్తోంది. ఏదైనా పొరపాటున పేషంట్ల సంఖ్య ఎంప్లాయ్‌మెంట్‌లో వేస్తున్నారేమో అని.. రాగమయూరి గురించి మా కర్నూలు వాళ్లను ఎవరు అడిగిన చెబుతారు. ఇక్కడ 10వేలు.. దీని గురించి వచ్చేసిందని గొప్పగా చెప్పుకుంటున్నారు. ఎన్నిసార్లు చెప్పినా కూడా సెంట్రల్ గవర్నమెంట్‌కు సంబంధించి ఐఈఎం పార్ట్ బి గురించి ఎప్పుడూ సమాధానం మాత్రం రాదు. డిసెంబర్ 16వరకు సెంట్రల్ గవర్నమెంట్ డిఐపిపి నుంచి వచ్చినది కేవలం దేశ వ్యాప్తంగా ఒక లక్ష కోట్ల రూపాయలు మాత్రమే కాంక్రీట్‌గా క్రిస్టలైజ్ అయింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 11వేల 395కోట్లు మాత్రం కాంక్రీట్‌గా క్రిస్టల్ అయిందంటే అసలు వేలల్లో సంఖ్యలు చెబుతున్నారంటే లక్షలే, ఒక లక్ష, రెండు లక్షలు, మూడు లక్షలు, పది లక్షలు .. దాటిపోయి

లక్షలే ఉన్నాయి తప్ప వేల సంఖ్య కూడా లేదు. మళ్లీ దానికి సపోర్టింగ్ .. ఇప్పుడు మీటింగ్‌కు వచ్చిన్నారు. .. పెట్టినారు అంటే .. పెట్టుబడి క్రిస్టలైజ్ అయిందా లేదా గ్రౌండ్ అయ్యిందా లేదా అది అడిగితే చెప్పరూ గానీ ఇవన్నీ చెబుతారు. దాని తరువాత ...

అసలు ఆరోజు మ్యానిఫెస్టోలో పెట్టింది ఏమిటి? ప్రతీ ఒక్క ఇంటికి ఉపాధి కల్పిస్తాం. ఉద్యోగం ఇస్తాం లేదంటే రెండువేల రూపాయలు ఇంటికి వస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పిల్లలు అయితే 2000x 12నెలలకు టోటల్ 24,000 రూపాయలు సంవత్సరానికి ప్రతీ ఇంటికి వస్తాయని లెక్కలు వేసుకొని సంతోషంగా ఉన్నారు. ఓట్లు వేశారు... ఆ ఇంటు ఇంటు లెక్కవేస్తే ఒక లక్ష... పదిహేడు లక్షల..

(అధికారపక్ష సభ్యులనుంచి అంతరాయం)

ఒక కోటి డెభ్భై అయిదు లక్షల ఇళ్లు x రెండువేలు అని లెక్క వేస్తే 3500కోట్లు ఒక్క నెలకే అవసరం ఉంటుంది. అది keep up చేయాలంటే.. అంటే 40వేల కోట్ల రూపాయలు సంవత్సరానికి మనకు అవసరం ఉంటుంది. దీని కేటాయింపు పరిస్థితి ఏమనేది అది ఎవరూ దీనికి క్లారిటీ చెప్పడం లేదు.

(అధికారపక్ష సభ్యులనుంచి అంతరాయం)

ఎస్సీ అండ్ సబ్‌ప్లాన్ దానిని విత్ ఫిగర్స్ చూపిస్తాం. ఎస్టీ ప్లాన్ చూసినట్లయితే బడ్జెట్ ఈయర్ మనకు అకౌంట్స్ 2015-16. బడ్జెట్ 2016-17కు సంబంధించి 3,099కోట్ల రూపాయలు దగ్గర దగ్గరగా చూపించారు. దాంట్లో రివైజ్డ్ ఎస్టిమెట్‌కు వచ్చేసరికి 3085 కోట్ల రూపాయలు దగ్గర దగ్గరగా చూపించారు. మా లీడర్ అన్నీ లెక్కలు కూడా మొత్తం గుర్తుపెట్టుకున్నారు. ఇక్కడ 3099 చూపిస్తారు. actualగా ఇంతవరకు లెక్కవేస్తే 3093కోట్ల రూపాయలకుగానూ only 2,187కోట్లరూపాయలు మాత్రమే as on March 3rd వరకు ఖర్చయింది. అంటే ఇంచుమించు 63శాతం మాత్రమే..

ఇది ఎస్సీ సబ్‌ప్లాన్‌కు సంబంధించి.. టోటల్ 8724కోట్ల రూపాయలు.. మన ప్రస్తుత బడ్జెట్‌లో 2017-18లో 8432కోట్ల రూపాయలు రివైజ్డ్ ఎస్టిమెట్స్‌లో ఆల్‌రెడీ చూపించారు. ఈరోజు 5617 కోట్ల రూపాయలు అంటే 59శాతం మాత్రమే ఖర్చు అయింది కానీ, ఆల్‌రెడీ ఆర్ఈలో మాత్రం 8వేల చిల్లర ఖర్చయిందని చూపిస్తున్నారు. ఈ టైప్ ఆఫ్ మానిప్యులేషన్ ఆఫ్ ఫిగర్స్ ఉంటే ఇంక దీనికి ఏమి చెప్పగలుగుతాం. ఇంకా దానికి సమాధానం ఏమి ఉండదూ.

అధ్యక్షా, బీసీకి సంబంధించి 2014-15వ సంవత్సరానికి చూసినట్లయితే ఇది LAQ లో వచ్చినది. రిప్లై.. 2014-15కు గానూ బీసీ ఫండ్స్ కు సంబంధించి బడ్జెట్‌లో యాక్చువల్‌గా అలోకేషన్ 2665 చేశారు. 2242 మాత్రమే ఖర్చుపెట్టారు. 2015-16కు గానూ 3195కేటాయించడం, 2573 మాత్రం ఖర్చు పెట్టడం. ఏదైనా ఫిగర్స్ ఇచ్చేటప్పుడు ఒక క్లారిటి, ఒక నిజాయితీ ఉండాలి. ఉరికినే ఫిగర్స్ ఇచ్చుకుంటూ పోతే ఇది ఐవాష్ కోసం .. లాస్ట్ సార్ ఇంకా రెండే పాయింట్లు ... 15వ ఫైనాన్స్ కమిషన్ దానిగురించి కూడా ఆర్థిక మంత్రివర్యులు చెప్పారు. దానికి క్లియర్ కట్ రిప్లై ఇచ్చేస్తాను.

(ఆసందర్భంలో కొందరు సభ్యులు 15ఫైనాన్స్ కమిషన్ కాదు 14వ ఫైనాన్స్ కమీషన్ అని అన్నారు)

14వ ఫైనాన్స్ కమిషన్ సారీ...మేము ఇవి ఎక్కువ చూపించవద్దని చెబుతున్నామంటే, వాళ్లు ఏమంటారంటే, మీకు ఏమైనా బాధ అని అంటారు. ఎవరికి బాధ ఉంటుంది. మనమందరం లక్షణంగా ఉంటే అందరికి సంతోషమే కదా. అక్కడ కోట్లు కోట్లు జిఎస్‌డిపిలో చూపిస్తే రేపొద్దున15వ ఆర్థిక సంఘం వచ్చినప్పుడు సిఫారసులు చేసేటప్పుడు డిఫరెంట్ వెయిటేజ్ పాయింట్స్ పారామీటర్స్ ప్రకారం సిఫారస్సులు వస్తాయి. Distance from income అనేది ఉంటుంది... దాని ప్రకారం చూస్తే.. గుజరాత్ రాష్ట్రం మనకంటే కూడా టాక్స్ రూపంలో ఎక్కువ ఇచ్చినా కూడా ఈరోజు వాళ్ల కేటాయింపు చూడండి. 2017-18గానూ ఆంధ్రప్రదేశ్‌కు 4.3షేర్ వస్తే, 29,138కోట్ల రూపాయలు వస్తే గుజరాత్‌కు వాళ్ల షేర్ వచ్చి 3.0మాత్రమే ఉంది. 20897మాత్రమే కేటాయింపు ఉంది. ఎందుకంటే, Gujarat even though financially it is doing well, ఇంకా చాలా టాక్స్ కాంట్రిబ్యూషన్‌లో ఉన్నా కూడా (బెల్) weightage point ఉంటుంది, కాబట్టి మనం ఆల్‌రెడీ బాగున్నామని చెప్పినప్పుడు మనకు 15వ ఆర్థిక సంఘం ఇచ్చే డబ్బులు పొరపాటున... లాస్ట్ రెండు పాయింట్లు.. ఇది అయిపోయిన తరువాత ఇంకొకటి ఉంది. 4 పాయింట్ నుంచి 3 దాదాపు 15 శాతం తేడా వస్తే ప్రతీ సంవత్సరం దాదాపు ఐదు వేల కోట్ల రూపాయలు తేడా వచ్చే ప్రమాదం ఉంది. దీని గురించి కూడా మనం జాగ్రత్త పడాలి. ఇది కేవలం అప్పు కోసం చూపిస్తున్నారు లేకపోతే ఈఫిగర్స్ ఎందుకు చూపిస్తాం. అప్పు ఎక్కువ చేసినా రేపొద్దున ప్రాబ్లమని ... very last point ప్లాన్ గురించి మాట్లాడారు. ఇంతకుముందు కేటాయింపులు ఎంత? ఇప్పుడు కేటాయింపులు ఎంత? అసలు ప్లాన్ Enactment 2013-14వ సంవత్సరంలో జరిగింది. 2012-13లో జరిగిన దానికి మాకే చెబుతారు. ప్రభుత్వ పరిపాలనలో మేము లేకున్నా మమ్మల్నే అంటారు. మా చేతుల్లో ఏమి లేకున్నా... లాస్ట్‌కి ఎసిడిపి గ్రాంట్ లేకున్నా Constituency ని నువ్వు ఎందుకు డెవలప్ చేయడంలేదని అంటారు. ఉత్తి చేతులు పెట్టి, ఇంట్లో ఉరికినే కూర్చోబెట్టుకొని, తల మీద కప్పు లేకుండా, కట్టుకోవడానికి బట్టలు లేకుండా పెట్టి నువ్వు ఎందుకు చేయడం లేదని అంటే ఏమి చేయాలి. (బెల్)

జీఎస్టీ లాస్ట్ సార్.... మనకు 127 Constitutional Amendment ప్రకారం జీఎస్టీ వచ్చింది. జీఎస్టీలో very clear గా ఏమంటున్నారు. The GST Council will have special powers to take certain decisions regarding taxation of the Special Category States అని చెబితే, ఈరోజు ఏమి సంబంధం, ఏమి లాభం .. స్పెషల్ కేటగరి స్టేట్ అయిన దాని వలన మీకు ఏమి వస్తుందని అంటారు. ఆ ఏమి రానప్పుడు, ఆ జీఎస్టీ latest Constitutional Amendment లో GST Council కు ప్రత్యేక హోదా రాష్ట్రాలకు ప్రత్యేకమైన ట్యాక్స్ రూల్స్ ఫ్రేమ్స్ చేసేదానికి చట్టం చేశారు. ఎందుకు వాళ్లకు ఇచ్చారు. ఇవన్నీ క్లారిఫికేషన్స్ చెప్పాలి. (బెల్)

**శ్రీ యనమల రామకృష్ణుడు :** మీ మెంబర్ సబ్‌స్టాన్షియల్‌గా అడిగారు.

(ఆ సందర్భంలో డా.సురేష్ వారి స్థానంలో నిలబడి మైకు ఇవ్వమని గౌరవసభాపతిని అడిగారు)

(ఆ సందర్భంలో ఒక్కనిమిషం కాదు గంట తీసుకోండని యనమల రామకృష్ణుడు గారు అన్నారు)

**డా. ఆదిమూలపు సురేష్:** అధ్యక్షా, మీరు అన్ని చెప్పగలరూ (యనమల రామకృష్ణుడిని ఉద్దేశించి అన్నారు) సార్. ఇప్పుడు గౌరవ మంత్రివర్యులు సమాధానం ఇస్తూ, yes అప్పులు ఉన్నాయి. తలసరి అప్పు పెరుగుతూ ఉంది. ఈ లయబిలిటీస్ తరువాత interest payments కూడా పెరుగుతున్నాయని చెబుతున్నారు. ఇక్కడ 2017-18లో ప్రధానంగా ఈ repayment of loans and interest payment కు సుమారు 15శాతం టోటల్ ఎక్స్‌పెండిచర్‌లో ఖర్చుపెడుతున్నారంటే 22792కోట్లరూపాయలు దీని కోసం ఖర్చు పెడుతున్నారు.

**6.00 p.m.,**

ఇక్కడ ప్రధానంగా 2017-18 సంవత్సర కాలానికి repayment of loans and interest payment కు గానూ సుమారు 15% total expenditure లో ఖర్చ పెడుతున్నారు. అంటే, రూ.22,792.00 కోట్లు దీని కోసం ఖర్చు పెడుతున్నారు. ఇది మంచిదా, లేకపోతే చెడ్డదా అని చెప్పేదానికంటే ముందు, F.R.B.M. చట్టం ప్రకారం 3% ప్రకారం ప్రభుత్వం చేస్తున్నట్టుగా మన ఫైనాన్స్ మినిస్టర్ గారు ఇందాక చెబుతూ వారు F.R.B.M. చట్టంలోని ప్రొవిజన్ గురించి కూడా చెప్పడం జరిగింది. ఏమిటంటే, there is also one important provision which the State Government should take note of it. In Andhra Pradesh Fiscal Responsibility and Budgetary Management (F.R.B.M.) Act ప్రకారం, they should also provide some annual targets to progressively reduce the outstanding liabilities revenue deficit and fiscal deficit of the State Government. So what are the annual targets that they are progressively reducing

it sir. గౌరవ మంత్రివర్యులు చెబుతూ ఈ చట్టాన్ని కూడా మేమే చేశామనే విధంగా చెబుతున్నారు. నాకు తెలిసినంతవరకు F.R.B.M. Act, 2005 అని అందరూ చెబుతుంటారు. మరి 2005వ సంవత్సరంలో వారు ఎక్కడ ఉన్నారో మనకు తెలియదు.

అధ్యక్షా, నేను దీంట్లో ప్రధానంగా చెప్పేదేమిటంటే, తలసరి అప్పు గత ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనాల ప్రకారం.......

**మిస్టర్ స్పీకర్:** త్వరగా ముగించండి. ...... ఇంతకు ముందు అదే మాట్లాడారు, మరల అదే అంశంపైన మాట్లాడుతున్నారు.

**శ్రీ ఆదిమూలపు సురేష్:** ఆస్తుల కల్పనకు తలసరి అప్పును వెచ్చించాలి. అప్పులు ఆస్తుల కల్పనకు వెచ్చించకపోతే తలసరి అప్పు పెరుగుతూ పోతుంది. This is what we are actually requesting them, let them progressively reduce it sir. What is the annual target that they are providing? తరువాత ఈ ఇన్వెస్టిమెంట్స్ గురించి గౌరవ ఆర్థిక శాఖామాత్యుల వారు మాట్లాడుతూ, రూ.15 లక్షల కోట్లు, 48%, Hit target అని చెప్పడం జరిగింది. కానీ, సూటిగా మేం ఒకటే ప్రశ్న వారిని అడుగుతున్నాం. నిజంగానే ఇన్వెస్ట్‌మెంట్స్‌పై వారి దగ్గర ఏమైనా డేటా ఉంటే ఇవ్వమనండి. ఈ investments various stages కాదు, ఏవైతే ఇన్వెస్ట్‌మెంట్స్ రూ. 15 లక్షల కోట్లు వచ్చాయో, అందుకు సంబంధించిన భూ కేటాయింపుల అంశం పరిశీలనలో ఉందా? భూ కేటాయింపులు జరిగాయా? అనుమతులిచ్చారా? అందుకు సంబంధించిన శంకుస్థాపనలు జరిగాయా? అందునిమిత్తం machines and plant equipment fix అయ్యిందా? దాంట్లో trail production గానీ, actual production ఏమైనా జరిగిందా? ఈ హెడ్స్ క్రింద వాళ్లు total గా రూ.15 లక్షల కోట్లరూపాయల మేరకు ఏవైతే ఇన్వెస్టిమెంట్స్ జరిగాయో అందుకు సంబంధించిన పూర్తి వివరాలను సభకు తెలియజేయవల్సిందిగా మీ ద్వారా గౌరవ ఆర్థిక శాఖామాత్యుల వారిని కోరుతున్నాను.

**MR. SPEAKER:** Yes, Finance Minister garu..........

**శ్రీ యనమల రామకృష్ణుడు:** అధ్యక్షా, Almost అన్ని అంశాలపై వివరంగా నేను నా రిప్లైలో టచ్ చేశాను. ఒకటి, రెండు అంశాలు తప్ప మిగతావన్ని కూడా కవర్ అయ్యాయి.

డా. ఆదిమూలపు సురేష్: (తన స్థానం వద్ద నిల్చొని) అధ్యక్షా, నేను అడిగిన అంశాలపై వివరంగా చెప్పమనండి. అధ్యక్షా..........

**మిస్టర్ స్పీకర్:** సురేష్ గారు దయచేసి కూర్చోండి. చెప్పింది చాలు, ఇక కూర్చోండి మీరు. Please, stop it there must be an end. Minister garu, please continue........

**శ్రీ యనమల రామకృష్ణుడు:** అధ్యక్షా, ఆయన బాగా చదువుకున్నాడు. ఐ.ఆర్.ఎస్. పాస్ అయ్యారు. అందుచేత బుక్ ఇచ్చాం. రాత్రి ఇంటికి వెళ్లినాక శుభ్రంగా బుక్‌లో ఆ వివరాలను చూసుకోండి. దీంట్లో ఏమి మార్పులు లేవు. దీంట్లో అన్ని వివరాలున్నాయి. ఫైనల్‌గా మీకు ఇంకో బుక్ ఇస్తాం. ఆ బుక్ నందు కూడా వివరాలున్నాయి. అన్ని వివరాలను చూసుకుని స్టడీ చేయండి. Non-Tax Revenue ఎంత? Tax Revenue ఎంత? అనే వివరాలన్ని కూడా Budget in brief క్రింద మీకిచ్చిన బుక్‌లో ఉంటాయి. అప్పటికి కూడా మీకు తెలియకపోతే, మీ ప్రతిపక్షనాయకులను అడగండి. బెటర్‌గా ఉంటుంది. ఆయన బాగా చెబుతారు.

అధ్యక్షా, ఇంచుమించుగా అన్ని కూడా పాత ఇష్యూస్ ఉన్నాయి. కొత్తగా రెడ్డి గారు చెప్పినవి ఏమి లేవు. ఎందుకంటే, నేను చెప్పినవన్ని మళ్లీ రిపీట్ చేసి వారు అడగడం జరిగింది. ఒకటి,రెండు ఇష్యూస్ గురించి కొత్తగా వారు అడగడం జరిగింది.

అధ్యక్షా, 2014-15 సంవత్సరంలో Fiscal deficit is 6.10% as per the CAG Report. కాగ్‌కు సంబంధించిన రిపోర్ట్స్ అన్నింటిని, ఆడిట్ అబ్జెక్షన్స్‌ను పి.ఏ.సి. ఛైర్మన్ గారే చూస్తారు. బహుశా ఆయన నెక్స్ట్ టైమ్ పి.ఏ.సి. ఛైర్మన్‌గా ఉంటారో, లేదో అనుమానమే గానీ, కాగ్ రిపోర్ట్స్‌ను ఆయన చూస్తారు కాబట్టి ఎప్పుడైనా వాటిని చూడవచ్చు. All Departments Officials ను పి.ఏ.సి. సమావేశానికి పిలిచి మీరు ఎగ్జామిన్ చేయండి. మీకే అన్ని వివరంగా తెలుస్తాయి. అదే విధంగా Fiscal Deficit to G.S.D.P. for 2015-16 సంవత్సరానికి 3.58%. అందువల్ల 2014-15 సంవత్సరానికంటే 2015-16 సంవత్సరంలో Fiscal Deficit శాతం .58% పెరిగింది. ఇప్పుడు మేం బడ్జెట్‌లో పెట్టింది అంటే 2016-17 సంవత్సరంలో దాదాపుగా 3.50% గా ఉంటుందని మేం అనుకుంటున్నాం. అదే విధంగా 2017-18 సంవత్సరంలో పెట్టిన దాన్ని 3%కు తీసుకురావడానికి మేం ప్రయత్నం చేస్తున్నాం. ఇవి Fiscal Deficit కు సంబంధించిన డీటైల్స్.

ఆయన అడిగిన రెండవ అంశం, 2014-15 లో లోటు గురించి మాట్లాడారు. లోటు లేకుండా అని నేను ఆన్సర్ క్రింద చెప్పడం జరిగింది. లోటు ఇంకా ఉంది అని ఆయన మాట్లాడితే ఇక నేను చేయగల్గిందేమి ఉంది? దీంట్లో ఒకటే పాయింట్. ఆయన చెప్పింది కరెక్టే. 58:42 రేషియో ప్రకారం ఆ 58% పాపులేషన్‌ను బేస్ చేసుకుని మనకు అమౌంట్స్ ట్రాన్స్‌ఫర్ అవ్వాలి. అందువల్ల 58% అమౌంట్స్ మనకు ట్రాన్స్‌ఫర్ కావాలి, తెలంగాణ రాష్ట్రం 42% అమౌంట్స్‌ను తీసుకోవాలి. కానీ, ఆయన లెక్కల ప్రకారం చూస్తే 56% మనకు వచ్చింది, 44% వాళ్లకు

వెళ్లింది కాబట్టి 2% వ్యత్యాసం మనకు తగ్గింది. ఆ తగ్గిన 2% వాళ్లకు వెళ్లింది. ఇది **un-settled** అంటే **un-appropriated amount** కొంత ఉంది. ఆ మొత్తం రూ.33 వేల కోట్ల వరకు దగ్గర దగ్గర రఫ్‌గా ఉంది. అది కనుక సెటిల్ అయితే మనకు ఈక్వల్‌గా రావడానికి అవకాశం ఉంటుంది.

అధ్యక్షా, **F.R.B.M.** గురించి చెప్పాను. అదే విధంగా **Debt** గురించి కూడా చెప్పాను. ప్రతి సంవత్సరం **add** అవుతుంటుంది. నేను ఇంతకు ముందే చెప్పాను. ఈ సంవత్సరం కూడా రూ.23 వేలు గానీ, రూ. 24 వేల కోట్లో అప్పు క్రింద తీసుకురావల్సి వస్తుంది. అప్పు తీసుకోనిదే పనులు జరగవు. పట్టిసీమ గురించి వారు చెప్పారు. పట్టిసీమ ప్రాజెక్టును మీరు చూడవల్సింది టెంపరరీగా కాదు. పట్టిసీమ ప్రాజెక్టు పర్మనెంటే. అక్కడున్న పంపుసెట్లు ఏవైతే కొన్నామో, వాటిని వేరే చోట ఉపయోగించుకుంటాం. ఆ విషయాన్ని వారు కూడా చెప్పారు. ఆన్సరు దాంట్లోనే ఉంది. పంపు సెట్స్ ఏవి వేస్ట్ కావు. కాలువలు ఆల్‌రెడీ ఉన్నాయి. కాలువల ద్వారా నీళ్లు రావడానికి ఒకటో, రెండు సంవత్సరాల కాలం పట్టినా ఆ సంవత్సరంలో వచ్చే ఆయకట్టు ఎంత ఉంది? ఆ సంవత్సరంలో ప్రొడక్షన్ ఎంత వచ్చింది? ఆ ప్రొడక్షన్ వాల్యు ఎంత వచ్చింది అనేదాన్ని వివరంగా చూస్తే ఆ మొత్తం దాదాపుగా రూ.3 వేల కోట్లకు దగ్గర దగ్గరగా వస్తుంది. మనం పట్టిసీమ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.1300.00 కోట్లు ఖర్చు పెడితే రూ.3 వేల రూపాయల వాల్యు ప్రొడక్షన్ మనకు అగ్రికల్చర్ నందు వస్తుందంటే, అది ప్రాఫిటా, లాసా అనేది మీరు లెక్క వేయాలి. బహుశా, మీరు వ్యాపారాలు చేస్తున్నట్టు ఉన్నారు. ఈ ప్లస్, మైనస్ చేస్తే మీకు తెలుస్తుంది.

తరువాత **capital expenditure** గురించి ఆల్‌రెడి వాళ్లు చెప్పారు. **1.30%** చేశాం. అభివృద్ధి గురించి ఇందాక చెప్పాను. సరే, దీంట్లో దేవ రహస్యం ఉందా, దెయ్యాల రహస్యం ఉందా అనేది వేరే విషయం. మాది దేవ రహస్యం కావచ్చు, మీది దెయ్యాల రహస్యం కావచ్చు. దీంట్లో ఎవరేమి చేస్తారు? ఉన్న వాస్తవాన్ని, ఉన్న ఫిగర్స్‌ను చెబితే దేవ రహస్యం అనే విధంగా గౌరవ ప్రతిపక్షపార్టీ నాయకులు అనడం కరెక్టు కాదు. మీరు దేవ రహస్యం అంటే, నేను దెయ్యాల రహస్యం అని అంటాను అంతే. అంతకంటే ఏమి దీంట్లో లేదు. అదే విధంగా అగ్రికల్చర్ గ్రోత్,ఫర్టిలైజర్ గ్రోత్ గురించి ఇందాక చెప్పాను.

అధ్యక్షా, ఎంప్లాయిమెంట్ గురించి చెప్పారు. ఎంప్లాయిమెంట్ గురించి పి.ఏ.సి. చైర్మన్ గారు చాలా బాగా చెప్పారు. ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని చెప్పారు. సంతోషంగా ఉన్న ప్రజలను మీరు ఎందుకు బాధపెడుతున్నారు? ప్రజలను సంతోషంగా ఉండనీయండి. అందు నిమిత్తం ఇంకా మీరేమైనా సూచనలు, సలహాలను ప్రభుత్వానికి ఇవ్వాలనుకుంటే, ఇవ్వండి. రేపు పాలసీని తయారుచేసేటప్పుడు వాటిని పరిగణనలోకి తీసుకుని ప్రజలు ఇంకా సంతోషంగా ఉండేట్టుగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

అధ్యక్షా, తరువాత వారు I.E.M. గురించి చెప్పారు. I.E.M. లో రెండు ఉంటాయి. Registered and Un-Registered రెండు కూడా I.E.M. లో ఉంటాయి. కానీ, మీరు రిజిష్టర్డ్ వరకే చెప్పారు. Un-Registered కూడా చూస్తే same figure వస్తుంది.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి:** అధ్యక్షా....... I.E.M. ......

**శ్రీ యనమల రామకృష్ణుడు:** ఓ.కె. రేపు ఇండస్ట్రీ డిమాండ్ సభ ముందుకు వస్తుంది. ఇంకా క్లారిటీతో చెబుతామండి. తప్పకుండా మీ డౌట్స్‌ను క్లియర్ చేస్తాం.

హౌసింగ్ విషయానికొస్తే, హౌసింగ్ కొంత వరకు స్లో అయిందని మేమే ఒప్పుకుంటున్నాం. ఇప్పుడిప్పుడే అన్ని గ్రౌండ్ అవుతున్నాయి. ఫాస్ట్‌గా చేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా పది లక్షల ఇండ్లను ఈ ప్రభుత్వం నిర్మిస్తుందని చెప్పడం జరిగింది. అందు నిమిత్తం హౌసింగ్ కు గానూ ప్రస్తుత బడ్జెట్‌లో రూ. 1400.00 కోట్లకు పైగా కేటాయింపులు కూడా ఇవ్వడం జరిగింది. Perfect గా హౌసింగ్ నిర్మాణం జరుగుతుంది.

వాస్తవానికి ఈ హౌసింగ్ డిలే కావడానికి కూడా మీరే కారణం. గత పది సంవత్సరాల్లో నేనే దానికి చైర్మన్. మీ పది సంవత్సరాల హయాంలో 14 లక్షల ఇండ్ల నిర్మాణంలో పెద్ద అవినీతి జరిగింది. ఇంటి స్థలాలు లేకున్నా ఇండ్లు కట్టుకున్నట్టుగా చూపించారు. ఇండ్లు కట్టుకోకున్నా ఇండ్లు కట్టినట్టుగా తప్పుడు లెక్కలు చూపించి బిల్స్‌కు సంబంధించిన పేమెంట్స్ వారి హయాంలో చేశారు. ఆరోజున మీ నాన్న గారి గవర్నమెంట్‌లో ఇచ్చిన మెమో చూస్తే అన్ని వివరాలు తెలుస్తాయి. ''మీరు డబ్బులు పే చెయ్యండి'' అని ఆనాటి ప్రభుత్వం ఇచ్చిన మెమోలో ఉంది. కానీ, ''ఎవరికి పేమెంట్ ఇవ్వాలి'' అంటే, కాంగ్రెస్ పార్టీ వాళ్లందరికి ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్స్ పేమెంట్ చెయ్యండి అన్నట్టుగా ఆ మెమో అర్థం ఉంది. మేం మామూలుగా విచారణ చేయలేదు. జియో ట్యాగింగ్ పెట్టి అక్కడ వాస్తవానికి ఇళ్లు ఉందా, లేదా అని చూస్తే 14 లక్షల ఇండ్లు అక్కడ క్షేత్ర స్థాయిలో కనబడలేదు. దాదాపు రూ. 5 వేల కోట్లు. ఆయన ఈ ఐదు వేలు, ఐదు వేలు అని అంటున్నారు కదా! ఆ ఐదు వేల కోట్ల రూపాయలను మీరు తిరిగి ప్రభుత్వానికి ఇస్తే, మళ్లీ ఆ ఐదు వేల కోట్ల రూపాయలను ఇండ్ల నిర్మాణానికి ఖర్చుచేసేట్టుగా చూడటం జరుగుతుంది.

అదే విధంగా 14th and 15th Finance Commission గురించి వారు మాట్లాడారు. Each Finance Commission criteria వేరే ఉంటుంది. 14th Finance Commission criteria 15th Finance Commission కు ఉండకపోవచ్చు. రాజ్యాంగపరంగా Finance Commission కు Criteria fix చేసేటప్పుడు అన్ని స్టేట్స్‌ను

కన్సిడర్ చేస్తారు. అందుకే నేను దాదాపు 10th Finance Commission గురించి చూస్తున్నాను. 10th Finance Commission దగ్గర్నుంచి మీరు అన్ని చూస్తే ఒక క్రైటీరియాకు ఒక క్రైటీరియా సంబంధం ఉండదు. కామన్‌గా ఉండే క్రైటీరియా poverty, పేదరికం ఉంటుంది. అందుచేత మేం ఏమని అన్నామంటే, ఇప్పుడు లేటెస్ట్ సెన్సెస్‌ను పరిగణనలోకి తీసుకోకండి. 1971 సెన్సెస్‌ను తీసుకుంటే, మాకు న్యాయం జరుగుతుందనేటటువంటి first argument చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో మాత్రమే. ఆ క్రైటీరియాను తీసుకుని మనం ముందుకుపోయాం. ఆ ప్రకారం ఈ Finance Commissions ద్వారా ఎక్కువ లబ్ధి పొందే North Eastern States నష్టం పొందే South Eastern States. దీన్ని కూడా టేకప్ చేస్తున్నాం. ఇది కూడా చేస్తాం. రేపు 15th Finance Commission criteria fix చేసే సమయంలో మీరు కూడా రిప్రజెంట్ చేయండి. ఎందువల్ల అంటే వాళ్లు ప్రతిపక్షపార్టీని కూడా అప్రోచ్ అవుతారు. గవర్నమెంట్‌ను కలుస్తారు అదే విధంగా అపొజిషన్‌ను కలుస్తారు కాబట్టి అప్పుడు కూడా మన స్టేట్ మీద మీకు ఇంట్రస్ట్ ఉంటే రెప్రజెంట్ చేయవచ్చు. అదే విధంగా G.S.D.P. కౌన్సిల్ నందు నేను మెంబర్‌ను.

**సా.6.10**

వారు ప్రతిపక్షంలో ఉన్నారు కాబట్టి వారు కలుస్తారు, అపుడైనా వారికి మన రాష్ట్రం పట్ల ఆసక్తి ఉంటే వారు రెప్రజెంట్ చేయవచ్చు. జీఎస్టీ కౌన్సిల్‌లో నేను కూడా సభ్యుడినే. నాకు తెలియని విషయాలు ఛైర్మన్‌గారు చెబుతారు. పార్లమెంట్‌లో ఆమోదం పొందిన తరవాత డ్రాఫ్ట్ కమిటీకి పంపిస్తారు. ఆ కాపీలు కూడా చూడండి. ఇప్పటికే జీఎస్టీ కౌన్సిల్‌లో అన్నీ డిసైడ్ చేశారు. దానిలో ఇన్సెంటివ్స్ ఉండవు. స్పెషల్ స్టేటస్ కూడా ఉండదు. పార్లమెంట్‌లో జీఎస్టీ చట్టం పాసైన తరవాత అన్ని రాష్ట్రాలకు కూడా పంపిస్తారు. అపుడు కూడా మీరు చూసుకోవచ్చు. రీపేమెంట్ గురించి కొందరు సభ్యులు అడిగారు. దాని గురించి ఇంతకు ముందే చెప్పాను. రూ.10వేల కోట్లు రీపేమెంట్ చేయాలి. అది మనకు భారమే. ఆ భారాన్ని మనం తగ్గించుకోవాలంటే ఫలానా మొత్తం తగ్గించుకోవాలి. ఇంకా మిగిలిన అప్పులను తగ్గించుకోవాలంటే దానిమీద కట్టే వడ్డీ తగ్గించుకోవాలి. గౌరవసభ్యులందరూ, ముఖ్యంగా ప్రతిపక్ష నాయకులు బడ్జెట్‌కు ఆమోదం తెలపవలసిందిగా కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్:** అచ్చెన్నాయుడు గారూ,

(వైకాపా సభ్యులు శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డిగారు తనకు అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

Sufficient discussion is over. Number of clarifications is given.

**SRI B.RANJENDRANATH REDDY:** Sir, after the Constitutional amendment 122, number 279 (a)(iv) The Goods and Services tax council shall make recommendations to the Union and the States on special provision with respect to the States Arunachal Pradesh, Assam, Jammu and Kashmir, Meghalaya, Manipur, Mizoram, Nagaland, Sikkim, Tripura and Himachal Pradesh and all the special category states. అధ్యక్షా, నేను ప్రభుత్వానికి ఒక సూచన చేస్తున్నాను. గత సమావేశంలో కూడా ఆర్థికశాఖమంత్రిగారు చాలా హుందాగా చెప్పగానే ప్రతిపక్షశాసనసభ్యులందరం వెళ్లి వారిని కోరాం. శాసనసభ్యులకు బడ్జెట్‌లో స్పెషల్ ఫండ్ రైట్ రాయల్ ఎన్నుకోబడిన తరవాత నియోజకవర్గ అభివృద్ధి నిధులను ప్రతిపక్షశాసనసభ్యులకు ఇవ్వకుండా ప్రభుత్వం నచ్చిన విధంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేరుతో ఇస్తున్నారు. అలా ఇస్తే ఇచ్చారు కానీ, కనీసం ఎన్నుకోబడిన శాసనసభ్యులకు న్యాయం చేయమని కోరుతున్నాను. గతంలో కలిసినపుడు ఆర్థికశాఖమంత్రిగారు ఏమన్నారంటే మీరు రెప్రజెంట్ చేయండి, అడగనిది అమ్మ అయినా పెట్టదని అన్నారు. ప్రతిపక్ష శాసనసభ్యులందరూ వెళ్లి అడిగారు కాబట్టి వారికి న్యాయం చేయమని కోరుతున్నాను. ఆ నిధులను వచ్చే ఆర్థిక సంవత్సరానికైనా బడ్జెట్‌లో పొందుపరచమని కోరుతున్నాను. నా సూచనపై సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాను.

**శ్రీ యనమల రామకృష్ణుడుః** అధ్యక్షా, వారు చెప్పిన విషయాలకు సమాధానం చెప్పాలంటే జీఎస్టీ కౌన్సిల్ వాటిని డిసైడ్ చేస్తుంది. ఆ ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. అది 14వ ఆర్థిక సంఘానికి సంబంధించిన అంశం. ఇంతకు ముందు ప్రత్యేక హోదా ఇచ్చిన రాష్ట్రాల గురించి చెప్పారు. 2017తో అవన్నీ పూర్తవుతాయి. కానీ ఇక ముందు ఇవ్వరని చాలా స్పష్టంగా చెప్పారు. జీఎస్టీ కమీషన్ మీ ముందుకు వస్తుంది. అపుడు మీరు చెప్పదలచుకున్న విషయాలన్నీ చెప్పండి. దానిలో ఎవరూ ఏమీ చేసేది ఏమీ లేదు. జీఎస్టీ కౌన్సిల్ ఏమి చెబితే అదే చేయాలి. విష్ణుకుమార్‌రాజుగారు మాట్లాడుతూ ఆర్థికంగా అత్యంత వెనుకబడిన తరగతుల వారి గురించి చెప్పారు. అత్యంత వెనుకబడిన తరగతులవారికి కూడా ఈ బడ్జెట్‌లో కేటాయింపులు చేశాం. రాజుగారి కోరిక ఏమిటంటే, అగ్రకులాలైన క్షత్రియులు, కమ్మ, రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ కులాలకు కూడా కేటాయింపులు పెట్టమని కోరారు. ఆ విషయం గురించి ముఖ్యమంత్రిగారితో మాట్లాడి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. గత దశాబ్ద కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కాలంలో నియోజకవర్గ అభివృద్ధి నిధులలో చాలా అన్యాయాలు జరిగాయి కాబట్టే దానిని ప్రస్తుతం తీసివేశాం. భవిష్యత్తులో కూడా తీసుకొనే ప్రశ్న తలెత్తదు.

(వైకాపా సభ్యులు శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డిగారు తనకు అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

కూర్చోండి రెడ్డిగారూ. మన రాష్ట్రానికి చాలా ఆర్థిక ఇబ్బందులున్నాయి. ముఖ్యమంత్రిగారికి గత సంవత్సరం అనగా 2015-16లో ఎస్‌డిపి కింద ముఖ్యమంత్రిగారి విచక్షణాధికారం కింద రూ.500కోట్లు పెట్టడం జరిగింది. అది

మా ప్రభుత్వంలో ప్రారంభమైనది కాదు. గతంలో కిరణ్‌కుమార్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభమైనది. అపుడు కూడా ఆ నిధి కింద రూ.500కోట్లు కేటాయించారు. ఆ నిధి నుంచి ముఖ్యమంత్రిగారు మా పార్టీ శాసనసభ్యులలో కూడా కొంతమందికే ఇచ్చారు. చాలామందికి రాలేదు. కొంతమందికి మాత్రమే వచ్చింది. జోగేశ్వరరావులాంటివారు వెంటపడితే అలాంటివారికి పది మందికి మాత్రమే ఇచ్చారు. మిగతావారికి ఎవరికీ రాలేదు. 2016-17లో కూడా ఆ నిధి కింద రూ.500కోట్లు కేటాయించాం గానీ ఎవరికీ ఇవ్వలేదు. 2017-18లో కూడా ఎస్‌డిపి కింద పెట్టాం గానీ ఎవరికైనా ఇస్తారో, లేదో కూడా తెలియదు. అది విచక్షణాధికారం కాబట్టి ముఖ్యమంత్రిగారే నిర్ణయించాలి.

**శ్రీ కె.అచ్చెన్నాయుడు (టెక్కలి):** అధ్యక్షా, జగన్మోహన్‌రెడ్డిగారు మాట్లాడుతూ బడ్జెట్‌పై సమాధానం సభలో ఇస్తుంటే ముఖ్యమంత్రిగారు మనవడి పుట్టిన రోజు ఫంక్షన్‌కు హైదరాబాద్ వెళ్లారని ఎవరో బయటినుంచి రాసి ఇస్తే కనీస ఆలోచన లేకుండా వెంటనే దానిని చదివారు. నేను బయటికి వెళ్లి టీవీలో ముఖ్యమంత్రిగారు ఏ ఫంక్షన్‌కు వెళ్లారా అని చూశాను. మధ్యాహ్నం ఒంటి గంటవరకు సభలో ఉండి, ఒకటిన్నర గంటవరకు ఛాంబర్‌లో ఉండి ఎప్పుడో నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీలో స్నాతకోత్సవ ప్రసంగం చేయడానికి వెళ్లారు. అది ఈరోజు నిర్ణయించిన కార్యక్రమం కాదు. ఎప్పుడో నిర్ణయించిన అతి ముఖ్యమైన కార్యక్రమానికి ఈరోజు ముఖ్యమంత్రిగారు హాజరైతే దానిని కూడా ప్రతిపక్ష నాయకులు వక్రీకరించి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొత్తగా ఏర్పడి కుటుంబాన్ని హైదరాబాదులో వదలి రోజుకు 20గంటలు రాష్ట్రం గురించి పనిచేస్తున్న నాయకుడు ఈ దేశంలో ఎక్కడైనా ఉన్నారా అని అడుగుతున్నాను. హైదరాబాదు విడిచిపెట్టి బస్సులో ఉండి కూడా మన రాష్ట్రం అభివృద్ధి చెందాలని, కొత్త రాష్ట్రమని కష్టపడి పనిచేస్తుంటే ఎప్పుడో నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీలో స్నాతకోత్సవ ప్రసంగం చేయడానికి వెళితే దానిని మనవడి పుట్టిన రోజు ఫంక్షన్‌కు వెళుతున్నారని అన్నారు. ఒకవేళ ఇన్సిడెంటల్‌గా జరిగితే తప్పులేదు. కానీ గతంలోనే ఎప్పుడో నిర్ణయించిన ఒక కార్యక్రమానికి వెళితే దానిని కూడా వక్రీకరించి మాట్లాడుతున్నారంటే ఇలాంటివారిని ఏమనాలో అర్థం చేసుకోవాలి. ఎవరో బయటి నుంచి రాసి ఇస్తే అటువంటి తప్పుడు సమాచారం ఇవ్వడం మంచిది కాదని తెలియజేస్తున్నాను.

**MR.SPEAKER:** The House is adjourned to meet again at 9-00 a.m. tomorrow.

(The House then adjourned at 6.16 p.m. to meet again at 9-00 a.m. on 22-03-2016)

— — —

**“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”**